# సర్వసహా
# పరమ వందనీయ మాతా భగవతీ దేవి శర్మ
# దివ్య చరిత్ర

( సెప్టెంబర్ 2002 అఖండ జ్యోతి మాస పత్రిక అనువాదం)

తెలుగు సేత

డాక్టర్. మారెళ్ళ శ్రీ రామకృష్ణ ఎమ్. ఎస్. సి. పిహెచ్. డి.





**“ సర్వసహా**

**పరమ వందనీయ మాతా భగవతీ దేవి శర్మ**

**దివ్య చరిత్ర”**

అనువాదం

డాక్టర్. మారెళ్ళ శ్రీ రామకృష్ణ ఎమ్. ఎస్. సి. పిహెచ్. డి.

ప్రథమ ముద్రణ

మార్గశిర పూర్ణిమ : దత్తజయంతి

(19-12-2002)

ప్రతులు : 2000

**వెల :**

ప్రతులకు:

1) **అపూర్వ పబ్లికేషన్స్, ఆర్. కె. ఇన్ఫోసిన్,**

లాయరు పేట, ఒంగోలు

& 237536, 98494 52369

**2) విజయా విశ్వనాధ్,**

16-2-71/65, ఆంధ్రాబ్యాంక్ కాలనీ,

మలక్ పేట, హైదరాబాద్ - 500 036.

& 55821954.

# ముందుమాట

ఈ చరాచర సృష్టికి మాతా పితరులైన పార్వతీ పరమేశ్వరుల గురించి కుమార సంభవ మహా కావ్యంలో మహాకవి కాళిదాసు -

**వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే।**
**జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ॥**
**అని వర్ణిస్తారు. ఇదే విషయాన్ని ఆది శంకరులు**
**శివ శక్త్యాయుక్తో యది భవతి శక్తః ప్రభవితుం**
**నచేదేవో దేవం నఖలు కుశలః స్పందితుమపి॥**

అని శివశక్తుల అద్భుతమైన కలయికను అఖండ చేతనత్వంగా సౌందర్యలహరిలో కీర్తించారు. అంతేకాకుండా సృష్టిలో ఈనాటి వరకూ అందించబడిన జ్ఞాన విజ్ఞానమంతా పార్వతీ దేవికి పరమేశ్వరుడు ఉపదేశించిందే. అలా పార్వతీ పరమేశ్వరులు లోకకళ్యాణార్థం మాతా పితరులుగానే కాకుండా గురు శిష్యులుగా కూడా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారు. ఈ అద్భుతమైన కలయికయే తిరిగి మానవ జాతిపై అనంత ప్రేమానురాగాలతో మానవులలో కొడిగట్టిపోతున్న ఆధ్యాత్మిక జ్ఞాన జ్యోతులను తిరిగి దేదీప్యమానంగా ప్రకాశింప చేయుటకు-

**పండిత శ్రీరామ శర్మ ఆచార్య**

**మాతా భగవతీ దేవిగార్లగా**

అవతరించి గృహస్త్రాశ్రమంలో ఉంటూనే కుటుంబ బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తూనే మానవ కళ్యాణానికి అహర్నిశలూ తమ తన్, మన్, ధన్‌లను పూర్తిగా వెచ్చించి **'ఋషి ప్రణాళికలను'** ప్రపంచానికి అందించే గురుతర బాధ్యతలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించారనేది భౌతిక దృష్టికి





కనిపించే ఒక కోణం మాత్రమే.

ఆంతరికంగా వారు చేసిన సాధనలు, సంస్థను అభివృద్ధి చేసిన తీరూ, మానవ జాతికి అందించిన జ్ఞానం, వైజ్ఞానిక పరంగా దానిపై చేసిన ప్రయోగాలు, తద్వారా పొందిన ఫలితాలను స్పష్టంగా అందించారు.

ఆ ఋషి యుగ్మం ఈ సృష్టిలోని సకల ప్రాణులను ఆత్మవత్ సర్వభూతేషుగా ప్రేమించి వారి జీవితాలకు తగిన దిశానిర్దేశక గమ్యాలను చూపించారు. అంతే కాకుండా ఋషుల ప్రణాళికను ఎంతో అద్భుతంగా వ్యవస్థీకృతం చేసి సామాన్య మానవునికి సైతం అందించడానికి వీలుగా దానిని రూపొందించి, చివరి క్షణాల వరకు తమ జీవితాలను దానికొరకు వినియోగించి తాము ధన్యులవ్వటమే కాకుండా అందరి జీవితాలు ధన్యమయ్యేవిగా చేశారు.

ఆ ఋషి యుగ్మాన్ని గురించి చెప్పాలంటే సాక్షాత్ ఆ ఆదిశేషునికి కూడా శక్యం కాదు. అలాంటిది మనం చెప్పాలంటే నిజంగా అది ఒక సాహసమే. కానీ ఆ ఋషి యుగ్మాన్ని సాక్షాత్ మాతా పితరులుగా భావించి చంద్రునికో నూలుపోగు అన్న భావనతో ఈ చిన్న ప్రయత్నం చేస్తున్నాం.

ప్రఖర ప్రజ్ఞ, సజల శ్రద్ధలకు ప్రతీకలైన పూజ్య గురుదేవులు, మాతాజీలు ప్రాచీన కాలపు ఋష్యాశ్రమాలకు ప్రతీకలుగా నిలిచి మాతృ ప్రేమను మాతాజీ అందిస్తే అనంతమైన ప్రఖర జ్ఞాన్నాన్ని గురుదేవులందించారు. ఈ ప్రక్రియ కాల ప్రవాహంలో నిరంతరం సాగుతూనే ఉంటుంది. ఉదయం నిద్ర లేస్తూనే ఈఋషి యుగ్మమును తలచుకొని

**మాతాజీ నుంచి - ప్రేమ, ఓర్పు, క్షమా, శాంతిని**

**గురుదేవుల నుంచి - అనంతమైన శక్తిని, అఖండమైన జ్ఞానాన్ని**

పొందుతున్నామనే భావనతో నమస్కరించుకుంటూ నిద్రలేస్తే వారి రక్షణ వలయంలో ఆరోజంతా సుఖంగా సాగిపోతుందనేది ఒక అక్షర సత్యం.

సౌందర్యలహరిలో జగద్గురువు ఆది శంకరులు చెప్పినట్లుగా

**శివ శక్త్యాయుక్తో యది భవతి శక్తః ప్రభవితుం**

అన్న ప్రమాణమాధారంగా గురుదేవుల వెనుక అండగా నిలిచి తన అనంతమైన, అఖండమైన సాధననంతటిని తనలోనే గుప్తంగా దాచుకొని ఒక సామాన్య గృహిణి లాగా వ్యవహరించే మాతాజీని గురించి చెప్పాలంటే అది సాధ్యమయ్యే పనికాదు. శక్తి స్వరూపిణి **మాతాజీ విశ్వ జనని.** స్వయంగా గురుదేవులుకూడా ఆమెను **'మాతాజీ'** అనే పిలిచేవారు. ఆమె తనకుకూడా మాతృమూర్తియని, ఆమె లేకపోతే తన ఈ భౌతిక శరీరం యొక్క మనుగడ అసాధ్యమయ్యేదని గురుదేవులు శిష్యులకి పదేపదే చెపుతూండేవారు.

ఆమె సకల ప్రాణికోటికి మాతృమూర్తి. ఆమె ప్రేమ, ఆత్మీయత ఎంత ఉన్నత మైనవంటే -ఒకసారి గురుదేవుల సాధనా కాలంలో పంచగవ్య సాధనా నిమిత్తం ఒక కపిల గోవును మాతాజీ సాకేవారు. ఆ ఆవు యొక్క పాలు, మజ్జిగ మాత్రమే స్వీకరించి గురుదేవులు సాధన చేసేవారు. కాలక్రమంలో ఆ గోవు మరణించింది. ఆ గోవు యొక్క వియోగం ఆమెను ఎంతలా కృంగదీసిందంటే ఆమె దాదాపు వారం రోజులపాటు నిద్రాహారాలు మాని దాని కొరకు పరితపించారు. అంతటి కరుణామూర్తి మాతాజీ.

కేవలం మానవుల పట్లేకాక ఆమె సకల జీవుల పట్లా అంటే పిల్లులు, కోతులు, కుందేళ్లు ఇవన్నీ ఆమె సంరక్షణలో, ప్రేమలో తమ జీవితాలను ధన్యం చేసుకున్నాయి.





గురుదేవులకి శ్రద్ధాంజలీ సమారోహ కార్యక్రమం ఏర్పాటు చేసినప్పుడు దాదాపు 20ఎకరాల నేలను చదునుచేసి షామియానాలు వెయ్యవలసి వచ్చినప్పుడు ఆమె తన ఆరోగ్యం సజావుగా లేనప్పటికీ మాతాజీ **" పిల్లలని తన ఉనికితో ఉత్సాహపరిచే నిమిత్తం"** ఆ 20 ఎకరాల నేలని తిరిగి వచ్చింది. ఆ సందర్భంలో ఒక శిష్యుడు వచ్చి మాతాజీ మీ కెందుకింత శ్రమ అని అనగా 'ఈ ప్రాంతమంతా విషనాగుల ఆవాసం. వాటి ప్రదేశాలను మనం ఆక్రమించాం. పిల్లలకి వాటి వలన ఏ ప్రమాదమూ సంభవించకుండా ఉండాలని- వాటిని ఈ ప్రాంతం వదిలి వెళ్లమని కోరాను. అవి నా కోరిక మన్నించి ఈ ప్రాంతాన్ని వదిలి దూరంగా వెళ్ళిపోయినవని చెప్పారు. అప్పుడు ఒక శిష్యుడు వాటిని చంపవచ్చుకదా! అన్నాడు. దానికామె గంభీరంగా వాటినెందుకు చంపాలి? అవీ నా సంతానమేకదా! అన్నారు. ఈ మాటలలో ఆమె మాతృహృదయం ఎంత ఉదాత్తమైనదో బోధపడు తున్నది కదా?

శిష్యులంటూండేవారు - గురుదేవులు అడిగితేనే ఇచ్చేవారు. కానీ మాతాజీ యొక్క ప్రేమ ఎంత గొప్పదంటే తమ పిల్లలకి ఎప్పుడు, ఏది, ఎంత అవసరమో గమనించి వారికది సమకూర్చిపెడుతూ తమ పరిజనుల బాగోగులు చూసుకునేది.

**ఆమె పదేపదే ఏం చెప్పేవారంటే - నాతో ప్రత్యక్షంగా కలిసి నా ఆశీస్సులు తీసుకున్న వారికి మాత్రమేకాదు. అమ్మాయని నన్ను పిలిచే బిడ్డలందరి యోగ క్షేమాలు నేను వహిస్తాను. అది నా శరీరమున్నప్పుడే కాదు. నా ఈ శరీరం లేకపోయినా నా ఆశ్వాసన మీకు నిరంతరం లభిస్తూనే ఉంటుందని స్పష్టంగా చెప్పారు.**

మాతాజీ ఒక సామాన్య గృహిణిగా ఆశ్రమానికి వచ్చే సాధకులందరికి స్వహస్తాలతో స్వయంగా వండిన ఆహారమును ఎంతో ప్రేమా ఆత్మీయతలతో

వారి యోగ క్షేమాలను ముచ్చటిస్తూ తినిపించే భోజనం వారిలోని కుసంస్కారాలను తొలగించి, తన ప్రాణ సుధను నింపి వారిని సంస్కారవంతులుగా చేసేది. మరి ఆమె ఆదిశక్తి కదా!

ఒకానొక సందర్భంలో ఒక కార్యకర్త దుర్గా సప్తశతి పారాయణ సర్వాభీష్ట సిద్ధినిస్తుందంటారు కదా ! మరి మీరుకూడా జగన్మాతే కదా! మీ చరిత్ర పారాయణ చేసినా మాకలాంటి ఫలితాలు రావాలి కదా? అని అడుగగా అవును నాయనా రాబోయే రోజులలో గురుదేవుల జీవిత చరిత్రను, నా చరిత్రను పారాయణ గ్రంథాలుగా ఉపయోగించుకుని పారాయణ చేస్తే వారు గురుసత్తా ఉనికిని ప్రత్యక్ష్యంగా అనుభూతి చెందుతారని మాతాజీ స్పష్టంగా చెప్పారు.

దీనికి కారణమేంటంటే ఆమె తండ్రిగారైన జస్వంత రావుగారు, తల్లి రామప్యారీ గారు నిరంతరం దుర్గా సప్తశతి పారాయణ, నవార్ణ మంత్ర జపం చేసేవారు. అలాంటి యోగ సాధనా ఫలితంగా జన్మించిన మాతాజీ జీవిత చరిత్ర సప్త శతి పారాయణ ఫలితాలనివ్వటంలో ఆశ్చర్యమేముంది? ఇలా వ్రాస్తూ పోతే ఇదే ఒక మహద్గ్రంథంగా అవుతుంది. కనుక ఆ మాతృమూర్తి ఆశీస్సులందరికీ లభించి అందరూ ప్రేమమూర్తులు కావాలని ఆశిస్తూ

ఇట్లు

శ్వేత ద్వీప వాసులు, ఒంగోలు.





**కృతజ్ఞతలు**

భాద్రపద పూర్ణిమ మాతాజీ శ్రద్ధాంజలి పర్వదినము. ఈ పర్వదిన సందర్భంగా సెప్టెంబర్ నెల హిందీ అఖండ జ్యోతిని **" మాతృ సత్తా విశేష సంచికగా'** ప్రచురించారు. ఇందులో మాతాజీ జీవితం యొక్క విశేషాలు సంపూర్ణంగా ఇవ్వ బడ్డాయి. మాతృసత్తా యొక్క విశిష్టతను తెలుగు ప్రజలకి అందించడానికి పూజ్య గురుదేవులు **డాక్టర్ మారెళ్ళ శ్రీరామకృష్ణ** ఎమ్. ఎస్. సి. పిహెచ్. డి. గారు ఎంతో మధురంగా దానిని ఆంధ్రీకరించారు.

ఈ పుస్తక ప్రచురణకి తమ సహాయ సహకారాలందించిన వారందరికీ మా కృతజ్ఞతలు. ముఖ్యంగా తెలుగు సేత ఇచ్చిన తక్షణమే దానిని డి.టి.పి. చేసి ఇచ్చిన ఎల్. లక్ష్మి రాజ గోపాల్ గారికి, వారికి సహకరించిన జి. శ్రీ రంగనాథ్ ప్రసాద్ గారికి, ప్రూఫ్‌లు దిద్ది ఇచ్చిన శ్రీమతి ఎమ్. సీతామహలక్ష్మి గారికి, శ్రీమతి టి. భాస్కర వల్లి, టి.ప్రసాద్ గారికి, కుమారి ఎమ్. శ్రీదేవిగారికి, శ్రీమతి తేజగారికి, మరియు ప్రచురణకు సహకరించిన విజయా విశ్వనాథ్, బి.జయలక్ష్మి, వై.హెచ్.ఎస్.ప్రసాద్, చిరంజీవి ఎమ్. సుకృత, చిరంజీవి జి.అనుపమ గార్లకి మా కృతజ్ఞతాభి వందనాలు.

**శ్రీ మేరెడ్డి ఇంద్రసేనా రెడ్డి గారు,** అడ్వకేట్, **శ్రీ మారెళ్ళ విశ్వనాద్ ప్రసాద్ గారు,** అడ్వకేట్, **శ్రీ బండారు పెంటయ్యగారు,** ఈ పుస్తక ప్రచురణకు, నిరంతర స్ఫూర్తికి, అందించిన ఆర్థిక సహాయ సహకారాలకి మా ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు.

అందముగా ముద్రించి సకాలములో అందించిన **సాయి కృష్ణ ప్రింటర్స్** ప్రొప్రైటర్ రాంబాంబు గారికి మా కృతజ్ఞతలు.

.

ఇట్లు

**ఎమ్. విజయా విశ్వనాద్,** హైదరాబాద్ మరియు **ఎల్. రాజ్యలక్ష్మి ,** ఒంగోలు.

## సప్తాహ పారాయణ విధి

మాతాజీ ఒకసారి ఇలా ప్రశ్నించబడింది: మాతాజీ దేవీసప్తశతి మాత ఆదిశక్తి యొక్క చరిత్ర కథయేనా! దీనిని పఠించుట అన్నది ఒక ఉత్కృష్ట సాధనగా చెపుతారు. లక్షలాదిమంది ప్రతీరోజు దీనిని పఠించి తమ మనోవాంఛితములను పొందుచున్నారు. అదేవిధంగా తమ పిల్లలు మీ యొక్క జీవితకథను ఒక పారాయణ రూపంలో చేసుకోవచ్చునా! **"నాయనా! సమయం వచ్చినప్పుడు మా ఇద్దరి జీవిత కథ అందరి సమక్షంలోకి వస్తుంది. ఈలీలా ప్రసంగములను చదువుట స్వయంగా గురుసత్తాను సాక్షాత్కరింప చేసుకొనటతో సమానము. అదీకాక నేను అమ్మను. నన్ను ఎవరైనా ఎప్పుడైనా, నేను ఉన్నా లేకపోయినా, ఈశరీరము లేకపోయినప్పటికీ కూడా గుర్తుచేసుకుంటే చాలు సమీపంలో ఉంటాను. వారి కష్టములను శమింపచేయుటకు ప్రయత్నము చేస్తాను. యోగక్షేమములను వహిస్తాను."** - (ఈ పుస్తకంలోని 150వ పేజీ చూడండి.)

సప్తాహ పారాయణ గురువుల యొక్క ఆశీస్సులను అందచేస్తుందని మనందరి అనుభవము. వందనీయ మాతాజీ చరిత్రను ఈ క్రింద తెలిపిన విధంగా సప్తాహ పారాయణ చేసుకొనవచ్చును.

శుక్రవారం నాడు స్నానాదికాలు ముగించుకుని, నిత్య సాధనలు పూర్తి చేసుకుని, మాతాజీ, గురుదేవుల ఫొటోలను వేదికపై నుంచి, వారికి షోడశోపచార పూజ చేసి "ఓం శ్రీ మాతృసత్తాయై నమః" అనే అష్టాక్షరీ మంత్రాన్ని 108 సార్లు జపించి, పుస్తకానికి పూజ చేసి పారాయణ మొదలు పెట్టాలి.





1) మొదటి రోజు : 1వ అధ్యాయం నుంచి 6 అధ్యాయం వరకూ.

ఫలితాలు : సత్ సంతతి ప్రాప్తి, దూరమైన పిల్లలు దగ్గరకి రావడం, చిన్న పిల్లల భవిష్యత్ నిర్మాణము.

2) రెండవ రోజు : 7వ అధ్యాయం నుంచి 12వ అధ్యాయం వరకూ.

ఫలితాలు : గతములో చేసిన తప్పుల నివారణ, పెళ్లి కాని వారికి పెళ్లి అగుట, కుటుంబ కలహాలు తీరుట, అందరితో కలిసి జీవించుట, ఆధ్యాత్మిక జగత్తులో మొదటి అడుగులు వేయగలుగుట.

3) మూడవ రోజు : 13వ అధ్యాయం నుంచి 17 అధ్యాయం వరకూ.

ఫలితాలు : అన్నింటిలోనూ ఆత్మను చూడగలుగుట, సాధనలను చేయడానికి వీలు కలుగుట, కుండలినీ జాగరణ యొక్క ప్రాథమిక స్థితి, సాధనకు అనుకూల పరిస్థితులు ఏర్పడుట.

4) నాలుగవ రోజు : 18వ అధ్యాయం నుంచి 21వ అధ్యాయం వరకూ.

ఫలితాలు : ప్రమోషన్లు, పెద్దల అనుగ్రహము, అనుకోని ఆనందకరమైన పరిస్థితులు ఏర్పడుట, సద్గురువు ద్వారా తీవ్ర సాధనలు స్వీకరించుట.

5) ఐదవ రోజు : 22వ అధ్యాయం నుంచి 26వ అధ్యాయం వరకూ.

ఫలితాలు : మాతృశక్తి యొక్క అనుగ్రహము, కుండలినీ జాగరణ ద్వారా గురు చేతనత్వముతో సంపర్కము, కర్తవ్యములను మహాతపస్సుగా చేయగలుగుట, జాతి పునరుద్ధరణకు తగిన వాతావరణము కల్పించుకొనగలుగుట.

6) ఆరవ రోజు : 27వ అధ్యాయం నుంచి 31వ అధ్యాయం వరకూ.

ఫలితాలు : విదేశీయాత్రకు తగిన వాతావరణం ఏర్పడుట, పరిస్థితులు ఒక క్రమపద్ధతిలో పడుట, మహామాత యొక్క అనుగ్రహ ఆశీస్సులు లభించుట.

7) ఏడవ రోజు : 32వ అధ్యాయం నుంచి 33వ అధ్యాయం వరకూ.

ఫలితాలు : నిత్య జీవితములో ఆధ్యాత్మిక జీవనము జీవించే మార్గము లభించుట.

ప్రతీరోజు ఆ రోజు పారాయణ పూర్తి అయిన తరవాత లలితా సహస్రనామం చదివి, యధాశక్తి అన్నదానము, దక్షిణా ఇవ్వండి. ( దీనికి అంశదానము, సమయ దానము బాగా ఉపయోగపడతాయి.)

దీనితో పాటు కలిపి, పూజ్యగురుదేవుల జీవన చరిత్రను ఇలానే చదివితే అద్భుతమైన ఫలితాలు లభించటమే కాక, గురుసత్తా ఆశీస్సులు పరిపూర్ణముగా లభిస్తాయి.

మీ

శ్రీరామకృష్ణ




# సర్వసహా

# పరమ వందనీయ మాతా భగవతీ దేవి శర్మ

# దివ్య చరిత్ర



విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | అమ్మ | 1 |
| 2. | అన్ని సంవేదనల మూలము - మాతృతత్వము | 3 |
| 3. | దివ్యజ్యోతి యొక్క అవతరణ వేళ | 8 |
| 4. | విశిష్టమైన సంవత్సరములో అవతరించిన మహాశక్తి | 14 |
| 5. | బాల్య లీలలు | 17 |
| 6. | బాలక్రీడలో తొంగి చూసే దివ్యభావనలు | 22 |
| 7. | ధ్యాన తీవ్రతలో దర్శించిన గతము | 27 |
| 8. | ఆరాధ్యునితో కలిసే భావ భూమిక | 32 |
| 9. | మాతృత్వముతో పాటు చేపట్టబడిన అలౌకిక దాంపత్యము | 37 |
| 10. | కుటుంబానికే కాదు అందరికీ మాతాజీయే | 42 |
| 11. | మాతృత్వపు పైట చెంగు విస్తరించినది | 47 |
| 12. | యుగశక్తి ప్రాణప్రతిష్ట గాయత్రీ తపోభూమిలో | 52 |
| 13. | కణ కణములలో నిండిన " ఆత్మవత్ సర్వభూతేషు" భావం | 57 |
| 14. | ఆరాధ్యసత్తా యొక్క సాధనా సంగిని | 62 |
| 15. | శివశక్తుల యొక్క అద్భుత అంతర్ మిలన | 68 |
| 16. | సంచాలనా సామర్థ్య లౌకిక ప్రాకట్యము | 74 |
| 17. | దివ్యసాధనా స్థలిని ఎన్నుకొనుట | 79 |
| 18. | భావపూర్ణ వీడ్కోలు తీసుకుని శాంతికుంజ్‌కి వచ్చుట | 85 |







| | | |
|---|---|---|
| 19. | ప్రగాఢమవుతున్న సిద్ధిధాత్రి 'అమ్మ' యొక్క సాధన | 90 |
| 20. | గురుదేవుల పునరాగమనము మరియు ప్రాణప్రత్యావర్తన శిబిరం | 95 |
| 21. | శాంతికుంజ్ యొక్క సమగ్ర సంచాలన | 100 |
| 22. | సంతానం మీద ప్రేమ, ఆశీర్వచములు కురిపించే తల్లి | 106 |
| 23. | మహాశక్తిలో లీనమగుటకు శివుడి సంకల్పము | 111 |
| 24. | భావ విహ్వల, వియోగము యొక్క మహాతపము చేసే మాతృమూర్తి | 116 |
| 25. | మహాశక్తి మహిమ ప్రకటీకరించబడినది | 121 |
| 26. | సంస్కృతి - సంవేదన రాష్ట్రవ్యాపి విస్తారము | 126 |
| 27. | ప్రవాసీ పరిజనులు మమతత్వము నిండిన ప్రేమను పొందిరి | 131 |
| 28. | మహామాయతన యోగమాయను సమీకరించుకుంటున్నారు | 136 |
| 29. | మహామిలన కొరకు మహా ప్రయాణ సమయము | 141 |
| 30. | తన యొక్క సంతానమునకు మా యొక్క ఆశ్వాసన | 146 |
| 31. | శిష్యుల యొక్క కరుణామయ యాచన - క్షమా ప్రార్థన | 152 |
| 32. | గురుసత్తా ప్రయాణము తరువాత మాతృసత్తా సందేశము | 157 |
| 33. | సంతానముల సంకల్పము చరణములపై - అనురక్తి కొరకై భావమయ కామన | 177 |

# అమ్మ

అమ్మ యొక్క స్నేహిల స్మరణతో మనందరి మనఃప్రాణాలు విలక్షణ పులకింతతో నిండుతుంది. అనేక అనుభూతులు, అగణిత స్మృతులు, అసంఖ్య భావనలు, అంతఃకరణ ప్రాంగణంలో అనాయాసంగా వర్షిస్తాయి. మధుర స్మృతుల సఘన మేఘాలు మళ్లీ మళ్లీ అంతర్గగనంలో కమ్ముకుని, అమ్మ ప్రేమ యొక్క జీవన-జలము, దప్పికగొన్న, ఎండిపోయిన ప్రాణముల మీద వర్షిస్తాయి. మన అమ్మ, ఎక్కడో సదూర లోకాలలో కాదు, మన దగ్గరే, చాలా దగ్గరే ఉందన్న భావము కలుగుతుంది. ఆమె కొంగు మనల్ని స్పృశిస్తుంది. ఆమె ఆశీస్సుల నీడలో మనందరి జీవితము సురక్షితంగా ఉన్నది.

అమ్మా! నీవు తప్ప పిల్లలమైన మాకు ఇంకెవరు ఉన్నారు? అప్పుడు ఇప్పుడు, సమయ-అసమయాలలో మేము నిన్ను మాత్రమే పిలుస్తాము. జీవితములో ఎదుర్కొన్న ప్రతీ దెబ్బ, ప్రతీ దుఖము, ప్రతీ నొప్పిలో, హే మాతా! మాకు కేవలము నువ్వే గుర్తుకు వస్తావు. కన్నీళ్లతోనూ, బాధలతోనూ వికలమైన మా జీవితాలకు, నీ యొక్క నిరంతర స్మృతి మాత్రమే ఔషధి. మా యొక్క లోటుపాట్లు, మూర్ఖత్వాలు, తప్పులన్నింటినీ కూడా, చూసి చూడకుండా వదిలేసి మమ్మల్ని నీ దరికి చేర్చుకుంటావు.

అమ్మా! నీ క్షమా గుణం అపారం. దానికి సీమ లేదు, షరతు లేదు.





క్షమయే నీ స్వభావము. పువ్వు నుంచి సుగంధము, దీపము నుంచి వెలుతురు ఎలా ప్రవహిస్తాయో, నీ నుంచి క్షమ అలా ప్రవహిస్తుంది. అమ్మా! సృష్టి యొక్క ప్రతీ స్థూల, సూక్ష్మ విధానాలలో, ప్రతీ చిన్న పెద్ద తప్పుకి, లేక అపరాధానికి ఏదో ఒక శిక్ష నిశ్చితముగా ఉన్నది. సృజేత యొక్క కఠోరకర్మ విధానంతో అందరూ బంధింపబడి ఉన్నారు. చివరకి స్వయంగా సృజేత కూడా కర్మ ఫలం యొక్క హస్తరేఖలను స్వీకరిస్తాడు. కానీ హే క్షమామయి! నీ యొక్క క్షమాశక్తితో, జీవితములోని మహాపాతకాలు కూడా క్షణంలో నశిస్తాయి. ఇది సృష్టి యొక్క సమస్త విధానాల కంటే, అనేక రెట్లు సమర్థవంతమైనది.

అమ్మా! ఈ మహామంత్రమే మా ప్రాణము. అమ్మా! అమ్మా!! అని జపిస్తూనే, నీ యొక్క కృపా కిరణాల వృష్టి మా మీద కురిసింది. జీవితములో అలౌకిక అనుభూతుల యొక్క అనేక సుఅవసరాలు లభించాయి. నీ యొక్క లీలా కథ పుణ్యస్మరణ కూడా దీనిలో ఒకటి. అమ్మా! ఇప్పుడు మాపై దయ చూపించు. ఈ పుణ్యకథ నీ యొక్క అమిత ప్రభావముతో నీ పిల్లలందరికీ, నీ యొక్క అవిరళ భక్తి యొక్క వరదానము ఇస్తూ మాతృతత్వ బోధ ఇచ్చుగాక.

## అన్ని సంవేదనల మూలము - మాతృతత్వము

మాతృతత్వము జీవితానికి, ప్రపంచానికి, సమస్త సంవేదనలకి మూలతత్వము. సృష్టి యొక్క అన్ని సంవేదనలు మాతృత్వ సారము వలన అంకురితమవుతాయి. సృష్టిలోని అన్ని సంభావనలు ఇక్కడ నుంచే ప్రకటీకృతమౌతాయి. జగత్తు విస్తరించడానికి కారణం ఈ పూర్ణత్వములోని ఒక్క అంశమాత్రమే. ఈ సత్యమునే వైదిక ఋషులు **"ఏకాంశేన స్థితి జగత్"** అని తెలిపారు. ఇదే సృష్టి యొక్క అర్థం. దీని నుంచే జీవితము యొక్క వివిధ రూపాలు జన్మిస్తాయి. దార్శనికులు దీనినే జీవితము మరియు జగత్తు యొక్క అన్ని అనివార్య తత్వములను ధారణ మరియు పోషణ చేసే "మూలప్రకృతి" అన్నారు. ఇదే ఋగ్వేదంలో వర్ణించబడిన ఆదిమాత. "అదితి" స్వయముగా 'అనాది, అనంతము మరియు అవిభాజ్యము' అయినప్పటికి అన్ని లోకాలకు జన్మ మరియు జీవితమును ఇస్తున్నది. చివరికి అన్నీ ఇందులోనే విలీనమైపోతాయి. విశ్వబ్రహ్మాండమును సంచాలితము చేసే ఆదిశక్తే ఈ మాతృతత్వమును ప్రపంచానికి పరిచయము చేస్తుంది.

అన్ని యోగసాధనల పరాకాష్టే ఈ మాతృతత్వము యొక్క అవగాహన. యోగము యొక్క విభిన్న తత్వములు, విధివిధానములు, అనుశాసనములు ఈ పరమపూర్ణతను తెలుసుకొనుటకు, పొందుటకు ఏర్పడినవే. చిత్తవృత్తి నిరోధముతో మాతృతత్వము యొక్క చిత్‌శక్తి ప్రకాశితమై ఆవిర్భవిస్తుంది. దీనిలోనే సాధకులకు తమ స్వరూపము అవగాహన అగుటయే గాక అనేకానేక యోగ విభూతులు లభించును. సాధకుల సాధన మరియు సిద్ధి యొక్క ఆధారభూమిదే. ఇదే యోగుల యొక్క కుండలినీ శక్తి. దీని యొక్క జాగరణతో యోగసాధకులలో మహాశక్తి యొక్క అభివ్యక్తికి అనేక మార్గాలు తెరవబడతాయి. మాతృతత్వము యొక్క అనుగ్రహముతోనే యోగసాధకుడు సమర్థుడు అవుతాడు. అనేకానేక సిద్ధులు మరియు విభూతులు, అతనిని అనుగమనము, మరియు అనుసరణ చేస్తాయి. అతనిలో కైవల్యప్రభ ప్రకాశిస్తుంది.





మాతృతత్వము యొక్క సంపూర్ణత, యోగగమ్యము, జ్ఞానగమ్యము మరియు ధ్యాన గమ్యము అయినప్పటికి దాని యొక్క సామాన్య పరిచయం జీవికి పుట్టుకతోనే వస్తుంది. ప్రతీ ప్రాణి మాతృతత్వము యొక్క సజల భావానుభూతులలోనే జీవనము పొందుతాడు. అతని తల్లే అతనికి అన్నీ. అతని హృదయము నుండి వెలువడే మొదటి పిలుపే 'అమ్మ'. పెదవుల నుంచి వెలువడే మొదటి శబ్దమే 'అమ్మ'. అన్ని సంబంధాలు, అన్ని బంధుత్వాలు, అన్ని సంవేదనలు మాతృతత్వము చుట్టూరా తమ అస్తిత్వమును అల్లుకుంటాయి. అన్నింటికి కేంద్రము అమ్మయే. ఎవరు తల్లికి దగ్గర వారో, వారితోనే ఘనిష్టతను అనుభూతి చెందుతారు. తల్లి యొక్క సంవేదన విస్తారములో జీవన సంవేదనలు విస్తారం పొందుతాయి. జన్మించిన కాలంలో ఈ ఒక్క జీవన సత్యమే తన సంపూర్ణ తీవ్రతలో పూర్తి అస్తిత్వము స్పందితము అవుతుంది. ప్రతీ శిశువు యొక్క జీవితము మాతృమయము. అన్నీ అర్థం చేసుకోవడానికి మనం కష్టపడక్కరలేదు. మాతృతత్వమే అతని కొరకు సుఖము, సురక్ష, ఆనందము మరియు ప్రేమ ఇవన్నీ మాతృతత్వము యొక్క పర్యాయ పదములు.

ఈ భావానుభూతులు స్థిరముగా ఉండవు. జీవన చేతనత్వము బహిర్ముఖము అవుతున్నకొద్ది, నెమ్మది నెమ్మదిగా ఇవి విలీనమైపోతాయి. అహంతా (నేను) సుధృఢము అవగానే తల్లి గర్భములో తన జీవితాన్ని గట్టిగా కట్టివేసి ఉన్న సంబంధ, సంవేదనలు బలహీనమైపోతాయి. నేను అనబడే అహంకారము జన్మనిచ్చిన తల్లి నుంచి దూరం పెంచుతుంది. జీవాత్మ యొక్క అంశ తనని తాను పరమపూర్ణము అని దంభము పెంచుకుంటుంది. విస్మృతి యొక్క ఆచేతనత్వము వల్ల జీవన చేతనత్వము పూర్తిగా చుట్టబడిపోతుంది. **"విద్యాః సమస్తాస్తవ దేవి బేధాః స్త్రియాః సమస్తాః సకలాం జగత్సు"** అనగా 'ఓ మాతా! ప్రపంచంలోని సమస్త విద్యలు మరియు ప్రపంచంలోని సమస్త స్త్రీలందరూ నీ స్వరూపములే.' అనే సూత్రము మర్చిపోతారు. మాతృతత్వమునకు దూరమైన జీవనము తెలియని చీకట్లలో దారితప్పి

వెతుకులాడుతూ ఉంటారు.

ఈ చీకటి నుంచి బయట పడడానికి ఒకే ఒక ఉపాయము ఉంది. అది మాతృతత్వము పట్ల అవిరళమైన అనురాగం. ఇదే మహా యోగసాధనకు ప్రారంభదశ. జీవితాన్ని పూర్ణత్వమువైపు ఇదే తీసుకువెడుతుంది. మరియు పరాకాష్టగా పూర్తి వరదానాన్నిస్తుంది. వైదిక ఋషుల నుంచి మహాయోగి శ్రీ అరవిందుల వరకూ ఈ మార్గాన్నే అనుసరించారు. ఈ మార్గమును అనుసరించే వారు పూర్ణత్వము యొక్క వరదానముతో లాభాన్వితులయ్యారు. ఋగ్వేదములోని అనేక మంత్రాలతో పాటు శ్రీఅరవిందుల మంత్రకావ్యమైన 'సావిత్రీ'లోని అనేకానేక పంక్తులు ఈ సమాధి సత్యము యొక్క సాక్షులు. మహాయోగి శ్రీఅరవిందులు తమ మంత్రకావ్యమైన 'సావిత్రి' యొక్క మూడవ పర్వమును -**"భగవతీ శ్రీ మాతా పర్వము"** - అని పేర్కొన్నారు. దీనిలోని మాతృత్వము యొక్క అత్యంత గూఢమైన మరియు అనుభూతిపరమైన వివరణ ఉన్నది.

పరమపూజ్య గురుదేవుల యొక్క అనుభూతి కూడా ఉంది. ఆయన ఒకచోట కాదు, అనేకచోట్ల ఇలా అన్నారు. "మాతృతత్వ సాధన మాత్రమే జీవితమును సంస్కారవంతము మరియు పరిష్కృతము చేస్తుంది"(పేజీ-5). దీనివల్లే జీవితము సమర్థవంతము, శక్తివంతము అవుతుంది. దీని గురించి చెప్తూ అప్పుడప్పుడు ఆయన కొన్ని ముఖ్యమైన విషయములను తెలిపారు. ఆయన ఇలా అన్నారు. "కాలప్రవాహములో సామాన్యము మరియు అసామాన్య క్షణములు ప్రవాహితము అవుతూ ఉంటాయి. సామాన్య క్షణాలలో మానవుడు మాతృతత్వాన్ని కోరుకుంటాడు. తల్లి యొక్క పరమపూర్ణత అవగాహన చేసుకునేందుకు యోగసాధనలో నిమగ్నం అవుతాడు. ధ్యానము మరియు జ్ఞానసాధనలు చేస్తూ ఆదిమాతను తన జీవితానికి పూర్ణత్వము యొక్క వరదానము ఇమ్మని ప్రార్థన చేస్తాడు."

అసామాన్య క్షణాలలో తన గర్భము నుంచి జీవితమును - జగత్తును





ప్రసవించే మాతృమూర్తే స్వయముగా యత్నశీలము అవుతుంది. సృష్టిని సుసంస్కారితము చేయుటకు ఆమే స్వయముగా యుగశక్తి రూపంలో అవతరిస్తుంది. దారి తప్పిన తన సంతానానికి దారి చూపుటకు వస్తుంది. ఆమె యొక్క దైవీ చేతనత్వము మానవ చేతనత్వము ద్వారా అభివ్యక్తము అవుతుంది. మహాదేవి స్వయముగా మానవ శరీరధారియై తన యొక్క అనేకమంది బిడ్డలను ప్రేమతో లాలిస్తుంది. ఆదిశక్తి యుగశక్తి రూపము ధరించి సన్మార్గాన్ని చూపిస్తుంది. జగన్మాతకు ఎవరి యొక్క ఆదేశములతో పనిలేదు. తానే స్వయంగా జీవించి జీవిత తత్త్వమును, సత్యమును బోధిస్తుంది. తన పిల్లలను చేయి పట్టుకుని జీవితమును, జీవించే కళను నేర్పుతుంది.

సృష్టి యొక్క చరిత్రలో ఈ క్షణములు చాలా మహిమాన్వితమైనవి. అగణితమైన ఆర్తుల పిలుపుకు సమాధానముగా కరుణామయి మాత అవతరించుటకు సంకల్పించును. ఆది జనని తన లీలా భూమిగా ఎన్నుకున్న ఆ దేశము, భూమియొక్క ఆ ప్రాంతము ఎంతో ధన్యమైనవి. ఏదో రూపముగా ఆమె యొక్క స్వజనులు మరియు పరిజనులుగా దగ్గరయిన వ్యక్తులు కూడా చాలా పుణ్యశీలురు. భక్తితో పెల్లుబుకుతున్న హృదయాలతో తమ శ్రద్ధా భక్తులను తల్లి చరణాల మీద పోసి మాతృతత్వము యొక్క అర్చన, వందన చేసే వ్యక్తులు వీరందరి కంటే చాలా ధన్యులు. వీరేకాక ఆ దివ్య జనని లీలా గాథలను స్మరణ, చింతన చేస్తూ అవగాహన చేసుకుంటూ, ఆమె యొక్క జ్యోతిర్మయి చేతనత్వముతో ఏకాత్మ సాధన చేసేవారు కూడా చాలా అదృష్టవంతులే.

సాధన యొక్క ఈ భావపూర్ణ స్వరములకు స్పందించుట కొరకే కదా భావమయి మాతా భగవతీ అవతరించేది. అందులకే మాతృతత్వము యొక్క విశుద్ధ చేతన ఘనీభూతమై స్థూలరూపంలో ఆవిర్భవిస్తుంది. మానవుని జన్మజన్మాంతరాల ఆధ్యాత్మిక కోరికలకు జవాబు ఇవ్వడానికే మాతృతత్వము యొక్క దివ్యజ్యోతి జన్మిస్తుంది. దానియొక్క కాంతితో లోకముల యొక్క బాహ్య ఆవరణయే కాక ప్రాణుల యొక్క అంతఃకరణము కూడా ప్రకాశింపబడుతుంది.

యుగశక్తి యొక్క అవతరణ వల్ల వాతావరణములో అలౌకిక సుగంధము వ్యాపిస్తుంది. జాగృతి ఆత్మలు తమ అంతఃకరణాలలో అత్యంత అద్భుత స్పందనలను అనుభవిస్తాయి. ఆదిశక్తి దివ్యజ్యోతి జన్మమహోత్సవము చేసుకొనుటకు ఋషులు, దేవతలు, సిద్ధగణాలు సక్రియులౌతారు. సృష్టియొక్క సమస్త దివ్యశక్తులలో ఒక విలక్షణ చేతనత్వము వ్యాప్తి చెందుతుంది. ఆదిశక్తియైన మాతాజీ యొక్క అవతరణ కాలములో ఈ విధమైన పరిస్థితులు ఏర్పడినవి.

జీవితము యొక్క కష్టముల తుఫానులలో దుఃఖితుడైన ఒక నావికుడు ఓడ దిగి బయటికి వచ్చాడు. సముద్రమధ్యములో కదలకుండా స్థిరముగా ఉన్న రాయి యొక్క స్వచ్ఛతను చూసి అతనికి కొంచెం శాంతి లభించింది. కొంచెం ముందుకు వెళ్లి ఎత్తుగా ఉన్న ప్రదేశమునుంచి అన్నివైపులా చూశాడు. సముద్రము యొక్క తరంగాలు అన్ని వైపుల నుంచి ఆ రాయి మీద నిరంతరము దెబ్బలు కొడుతున్నాయి అని గమనించాడు. అయినా ఆ శిలాఖండము యొక్క మనస్సులో దోషము లేదు, ద్వేషము లేదు. సంఘర్షణలమయ జీవితము పొందిన దానికి విసుగు లేదు. ఉత్తేజన లేదు. చనిపోవాలి అని కూడా అది ఎప్పుడూ కోరలేదు.

ఇది చూసి నావికుడి హృదయము శ్రద్ధతో నిండిపోయినది. అతను శిలాఖండమును అడిగాడు. ఓ శిలాఖండమా! నీ వేపు అన్ని వైపుల నుంచి ఆక్రమణ జరుగుతున్నా నీవు నిరాశకు లోబడలేదా? ఆ శిలాఖండము యొక్క ఆత్మ నెమ్మదిగా ఇలా చెప్పింది. నిరాశ - మృత్యువు ఒకే నాణము యొక్క రెండు రూపాలు. మేము ఒక క్షణమైనా నిరాశ చెందితే దూరము నుంచి వచ్చిన అతిథులకు విశ్రాంతి ఇవ్వడానికి, వారికి స్వాగతము ఇవ్వలేకపోదుము. నావికుని మనస్సు ఒక మెరుస్తున్న ప్రేరణతో నిండిపోయినది. జీవితములో ఎన్ని కష్టాలు వచ్చినా, నేను ఈ శిలాఖండము వలే జీవిస్తాను. తద్వారా మాది కాకపోయినా రాబోయే తరములకు మానవత్వ ఆదర్శములు రక్షింపబడుగాక.





## దివ్యజ్యోతి యొక్క అవతరణ వేళ

దివ్యజ్యోతి జన్మించే ఘడియలు దగ్గర పడ్డాయి. మాతృతత్వము మానవీయరూపము ఆకారము ధరించుచున్నది. ఆదిశక్తి యొక్క యుగశక్తి రూపముగా అవతరణ యొక్క సంకల్పము సూక్ష్మ జగత్తులో తీవ్రరూపము ధరించుచున్నది. 'సావరియా బహారే సముదాయలో' ఆగ్రాలో పండిత జస్వంత్ రావు పరివారంలో దీని స్పందనలు తీవ్రవేగముతో ఘనీభవించుచున్నవి. ఇంటి యొక్క వాతావరణములో దివ్యత్వము యొక్క భిన్నతరంగాలు ప్రతీ క్షణము తరంగిమౌతున్నవి. ఒక అలౌకికమైన సువాసన ఇంటి యొక్క మూలననుంచి వరండా నుంచి ఉండి ఉండి వచ్చుచున్నది. కుటుంబంలోని అందరి మనస్సు, అంతఃకరణములు ఉల్లాసముతో నిండి ఉన్నవి. ఒక గుర్తించని ఆనందము అందరిలోనూ వ్యాపించి ఉన్నది.

గత కొలది నెలల నుంచి జరుగుచున్న ఈ మార్పులను అందరికంటే ముందు జస్వంతరావు గుర్తించారు. జస్వంతరావు అత్యంత సరళ స్వభావము గల ఆధ్యాత్మిక ప్రకృతి కల వ్యక్తి. ఆయన సహధర్మచారిణి రామప్యారీ శర్మ భర్తకి అనుకూలంగా జీవించే భక్తురాలు. ఆమె యొక్క కోమలత్వమును, సేవాగుణమును, కుటుంబ సభ్యులు, బంధువర్గములోని వారు అందరూ పొగిడేవారు. చుట్టుపక్కల ఉన్న పెద్దవాళ్లు మాటిమాటికీ ఆమె యొక్క ఉదాహరణ ఇచ్చేవారు. వారిలో వారు చర్చించుకుంటు న్నప్పుడు జస్వంతరావు భార్యను చూడండి- ఇంటినీ, కుటుంబాన్ని, పిల్లల్ని ఎంత బాగా చూసుకుంటుందో! జప,తప,పూజ కూడా ఎంత బాగా చేస్కుంటుందో అని

అనేవారు. ఈ ప్రశంసావాక్యాలతో యధార్థత యొక్క సార్థకత ఉన్నది.

ఈ బ్రాహ్మణ దంపతుల యొక్క పుణ్య చరిత్ర మరియు తపఃపరాయణత చూసి వీరు ప్రాచీన కాలములోని **సుతపా మరియు పృశ్నిలాగా** అనిపించేది. మాతా భగవతీ యొక్క ఉపాసన వీరిరువురకు చాలా ఇష్టము. జస్వంతరావుగారు నిత్యము నియమముగా దేవీ సప్తశతీ సంపూర్ణ పారాయణ చేసేవారు. ఆయన ఇల్లు వాకిలి ప్రతీరోజు జగన్మాత యొక్క మహిమా స్తోత్రములతో ప్రతిధ్వనించేది. సప్తశతి సంపూర్ణ పారాయణతో పాటు గాయత్రీ మంత్రము మరియు నవార్ణ మంత్రము మీద కూడా ఆయనకి పూర్తి నమ్మకము ఉండేది. “ఓం ఐం హ్రీం క్లీం ఛాముండాయై విచ్చే” మంత్ర జపము చేస్తూ పూర్తిగా దానిలో లీనం అయిపోయేవారు. దేవీ సప్తశతి పారాయణ కాలంలో ప్రతీరోజు ఆయన కంటి నుంచి భావబిందువులు వర్షించేవి. అప్పుడప్పుడు రామప్యారీ తన భర్తని ఈ భావాశృవుల గురించి అడిగేది. ఈ ప్రశ్నకు జవాబు ఇస్తూ ఆయన గద్గద స్వరంతో ఇలా అనేవారు. “ నేను పారాయణ చేస్తున్నప్పుడు ఆ తల్లి చిన్న బాలిక రూపంలో కూర్చున్నట్టు అనిపించేది. మంత్రజపం చేసేటప్పుడు కూడా అనిపిస్తుంది. అప్పుడప్పుడూ ఆ చిన్న బాలిక రూపంలో ఆ జగజ్జనని నా ఒళ్లో కూర్చున్నట్టు అనిపించేది”.

భర్త యొక్క ఈ మాటలు విని రామప్యారీ భావనిమగ్న అయ్యేది. ఆమె ఈ విధముగా మౌనంగా ఉండుట చూసి జస్వంతరావు ‘నీవు మౌనం ఎందుకు వహించావు?’ అని అడిగేవారు. ఒకటికి రెండు సార్లు అడిగినప్పుడు నెమ్మదిగా ఇలా చెప్పేవారు. ‘నాకు ఈ మధ్య అతివిచిత్రమైన కలలు వస్తున్నాయి. ఒకటి రెండు రోజు క్రిందట నేను ఒక స్వప్నము చూసాను. నేను హిమాలయాలలో





ఉన్నాను. శ్వేత, శుభ్ర, హిమశిఖరములు చాలా భవ్యముగా ఉన్నాయి. అప్పుడే ఆ హిమశిఖరములలో ఒక దేవి ఆవిర్భవించింది. నిజంగా ఆమె దేవీలాగే ఉంది. నెమ్మదిగా ఆమె ఒక చిన్న బాలిక రూపము ధరించి నా చేయి పట్టుకుని ఇలా “ అమ్మా! నేను నీ ఇంటికి రాబోతున్నాను” అన్నది. ఇవ్వాళ కూడా నేను ఒక కల చూశాను. చిన్ని చిన్ని ఎనిమిది మంది ఆడపిల్లలు ఒక అత్యంత అందమైన పిల్లను తీసుకుని నా వద్దకు వచ్చారు. మేము నీకు ఈమెను ఇవ్వడానికి వచ్చాము అని నాతో చెప్పారు. ఈ రోజు నుంచి నీవు ఈమె తల్లివి. అంతేకాక మా యొక్క తల్లివి కూడా. ఎందువల్లనంటే మేము ఈమె యొక్క అంశలము.

భార్య యొక్క ఈ మాటలు విని జస్వంతరావు గారు కొన్ని క్షణములు అంతర్లీనమయ్యారు. తన భార్య గర్భవతి అని ఆయనకు తెలుసు. అందువల్ల స్వప్నములు ఆమె గర్భము యొక్క దివ్యత్వమును తెలుపుతున్నాయి అనిపించింది. అంతేకాక చాలా రోజులనుంచి ఆయన ఇంటి వాతావరణములో వచ్చుచున్న ఆధ్యాత్మిక మార్పుల చిహ్నములను గమనించారు. తన యొక్క జీవితములో ఏదో ఒక దివ్య సంఘటన జరగబోతోంది అని ఆయనకు అనిపించింది. ఆయన ఈ విధముగా ఆలోచనా సముద్రంలో మునుగుట చూసి రామప్యారీ ఇలా అన్నది “ మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు?” అని అవిడ ప్రశ్నించింది. ఏమీ చెప్పరెందుకు? ఏమీ మాట్లాడరెందుకు? భార్య యొక్క ఈ ప్రశ్నతో ఆయన ఆలోచనా శృంఖల చెదిరినది. తన ఆలోచనలనుంచి బయటకి వస్తూ రామప్యారీతో ఇలా అన్నారు. “ఈసారి మాతా భగవతీ జగదంబిక స్వయముగా నా మీద, నీ మీద, మన సంపూర్ణ పరివారము మీద అనుగ్రహించడానికి అవతరించుచున్నది అని అనిపిస్తోంది.”

జస్వంతరావు యొక్క ఈ మాటలు విని రామప్యారీ భావవిహ్వాలురాలైనది. అమె కంటిలో నీరు నిండింది. ఆమె మనస్సులోనే ఆదిమాతా జగదంబకు ప్రణమిల్లింది. లేచి నిలుచుంది. ఆమె ఇంకా పూర్తి చేయవలసిన ఇంటి పనులు చాలా ఉన్నాయి. కానీ ఈ రోజు ఆమె ఇంటి పనులు చేస్తూ తనలో ఒక అద్భుత ఆనందధార మందగతిలో ప్రవహిస్తోంది అని అనుభూతి చెందింది. ఆమె రోమరోమము ఆమె అస్తిత్వము యొక్క ప్రతి అణువు దీని ద్వారా తడిసింది. పనిచేస్తూ మధ్యలో తన ఇరువురు పుత్రులు దీన్‌దయాల్ మరియు సున్‌హరీలాల్ మరియు కూతురు ఓంవతిని చాలా ప్రేమగా చూసుకుంది. తన లోపల నుంచి పెల్లుబు కుతున్న ఆనందసరితా ప్రవాహమును తన పిల్లలకి కూడా పంచాలి అని అనుకున్నదేమో. రాత్రి నిద్రించు వేళలో మరల దివ్యభావానుభూతులు ఆమెను చుట్టు ముట్టాయి. దివ్యలోకాల నుంచి సమస్త దేవగణాలు, దేవతలు, సూక్ష్మ శరీరధారులు, ఋషులు మరియు సిద్ధ జనులు ఆమె గర్భం మీద పుష్పవృష్టి కురిపిస్తున్న భావన కలిగింది. ఇప్పుడు ఇది ఒక రోజు విషయంగా కాక నిత్యకృత్యముగా మారింది. గర్భావధి పూర్ణత్వం వేపుకు వెళ్తున్న కొలది ఈ భావానుభూతులు ఇంకా ఎక్కువ అవడం మొదలుపెట్టాయి. ఆమె ప్రాణాలలో పులకింత ఎక్కువ అవుతోంది. ఆమె యొక్క నిర్మల అంతర్ చేతన ఇంకా ఎక్కువ ఉజ్వలదీప్తితో ప్రకాశితమవుతున్నది.

కాలచక్రము తిరుగుతూ దేవతలు, ఋషులు నిశ్చయము చేసిన విధముగానే జస్వంతరావు, రామప్యారీ  మరియు సంపూర్ణ విశ్వమానవత నిరీక్షించుచున్న దివ్యముహూర్తము ఆసన్నమైనది. (ఆశ్వీజ, కృష్ణ, తృతీయ సంవత్సరం 1982కి సరియైన 20)1926 సెప్టెంబరు 20వ తారీఖున ప్రాతఃకాలంలో





8 గంటల దరిదాపులలో దివ్యజ్యోతి అవతరించినది. పండిత జస్వంతరావు శర్మ ఆ సమయములో దేవీ యొక్క నవార్ణ మంత్రము జపిస్తున్నారు. ఆయన ధ్యానంలో మాత యొక్క రూపము ప్రత్యక్షముగా ఉన్నది. ఆయన హృదయంలోతులలో ఉపస్థితం అయి ఉన్న ఆదిమాత ఆయనను ఆశీర్వదించుచున్నది. అప్పుడే ఆయన చెవులలో ఒక వృద్ధ స్త్రీయొక్క ఈ వాక్యాలు ఇలా విన్పించాయి. "లేడీ లాయల్ ఆసుపత్రిలో సరిగ్గా 8గంటలకు నీకు ఆడపిల్ల పుట్టినది". కానీ ఆశ్చర్యం ఏమిటంటే ఆస్పత్రిలో ఈ జనన వార్తతో పాటు ఆయన హృదయంలో ఇంకొకటి కూడా మారుమ్రోగింది.

చాలా స్పష్టముగా తన హృదయములో ఆయన " శ్రీదేవ్యధర్వశీర్ష్యమ్" లోని ఈ మంత్ర ధ్వని విన్నారు.

**"అహమానన్దాదౌ, అహం విజ్ఞానా విజ్ఞానే ! అహం బ్రహ్మ బ్రహ్మణీ వేదితవ్యే ! అహం పంచభూతాన్య పంచభూతాని! అహం అఖిలం జగత్!"**

అనగా నేను ఆనందాన్ని మరియు ఆనందంకాని దాన్ని.  నేను విజ్ఞానాన్ని మరియు అవిజ్ఞానాన్ని.  నేను తప్పని సరిగా తెలుసుకోవలసిన బ్రహ్మను మరియు బ్రహ్మము కాని దాన్ని. పంచీకృతము మరియు అపంచీకృతీ మహాభూతములు నేనే. ఈ కన్పించుచున్న మొత్తము జగత్తును నేను.

ఈ స్పష్ట మంత్రధ్వని తన అంతర్ చేతనలో విన్న జస్వంతరావుకి ఆదిమాత ఆవిర్భవించటమే కాక తన అతి స్పష్టమైన పరిచయాన్ని కూడా ఇచ్చినది. ఆయన ఆదిమాతకు ప్రణమిల్లి పూజాసనము మీద నుండి లేచి బట్టలు మార్చుకుని లేడీ లాయల్ ఆసుపత్రికి బయల్దేరారు. ఆయన తన జ్యోతిష్య విజ్ఞానం యొక్క సార్ధకత కూడా నిరూపించుకొనవలసి ఉన్నది.

రాణాపత్రాప్ వన పర్వతాలలో తన చిన్న పరివారముతో స్వాతంత్ర్యము కొరకు యుద్ధము చేస్తూ తిరుగుతున్నారు. ఒకరోజు తింటానికి ఏమీ లేని పరిస్థితి ఏర్పడినది. కొన్ని గోధుమలను విసిరి పిండి చేసి ఆయన ధర్మపత్ని తయారు చేసిన రొట్టెను అడవి పిల్లి తీసుకుని వెళ్లిపోయినది. చిన్న పిల్ల ఆకలి ఓర్చుకొనలేక ఏడుపు మొదలు పెట్టింది. రాణాపత్రాప్ ధైర్యం సన్నగిల్లింది. ఈ విధముగా పిల్లలు ఆకలితో తల్లడిల్లటం చూసి ఆయన వ్యాకుల పడ్డాడు. మనస్సులో శతువ్రుతో సంధి చేసుకుని సుఖంగా ఉండవచ్చు కదా అనుకొన్నారు.

ఆయన గంభీరంగా ఆలోచించడం చూసిన రాణికి తన పతిదేవుని బాధ అర్థం అయ్యింది. రాణి పోత్సహిస్తూ ఇలా చెప్పింది. 'ఓ పాణ్రనాధా! కర్తవ్యపాలనే మానవ జీవితం యొక్క సర్వోపరి సంపద. ఎలాంటి పరిస్థితులలోనూ దానిని పోగొట్టుకొనకూడదు. మొత్తము కుటుంబము ఆకలితో ఉన్నా లేక చనిపోయినా కర్తవ్యమును వదలకూడదు. నిజమైన వ్యక్తులు కష్టములకు కానీ బాధలకు కానీ వెరవరు. వారికి కేవలము కర్తవ్యమే గుర్తుంటుంది. మరి మీరు ఇంకొకటి ఎందుకాలోచిస్తున్నారు?

వడలిపోయిన పత్రాపుని మొహము మళ్లీ వికసించింది. పియ్రే! నువ్వు నిజవే చెప్పుచుంటివి. సాధారణ జీవితము తుచ్ఛ జీవులుకూడా జీవించగలవు. కానీ కర్తవ్యము యొక్క గీటురాయి మీద మనిషి మాతమ్రే పరీక్షింపగలడు. ఈ పరీక్షా కాలంలో మనము నిరాశపడితే ఉత్తీర్ణులవ్వలేము. అడవిలోకి వెళ్లి రాణా ఆహారమును తీసుకుని వచ్చారు. రెట్టింపు ఉత్సాహముతో స్వాతంత్ర్యము కొరకు పయ్రత్నములు మళ్లీ మొదలు పెట్టారు.





# విశిష్టమైన సంవత్సరములో అవతరించిన మహాశక్తి

తండ్రి యొక్క జ్యోతిష్య జ్ఞానము అమ్మాయిని వడిలోకి తీసుకుంటూనే సార్ధకమయ్యింది. ఆయన బాలిక యొక్క జన్మ ముహూర్తమును మనస్సులోనే గుణించారు. హోరా, లగ్నము, గ్రహముల గతి, వాని యొక్క భావదశ యొక్క లెక్కలు చూసి ఆయన మొహంలో ఆనందరేఖలు వెల్లివిరిసాయి. జ్యోతిష్యపరంగా చేసిన ప్రతీగణన ఒకదాని తర్వాత ఒకటి ఒకే తథ్యము వైపు వేలు చూపించుచున్నవి. దేనిగురించి అయితే ఆయన ధ్యానములో అనుభూతి చెందారో, సాధనా కాలములో మరియు జ్యోతిర్విద్య యొక్క దీర్ఘ అధ్యయనంలో ఆయనకి ఆ తధ్యానుభూతి మళ్లీ మళ్లీ అనుభూతిలోకి వచ్చింది. ఏమిటి అనగ 1926 వ సంవత్సరము, అత్యద్భుతమైన ఆధ్యాత్మిక శక్తి యొక్క అవతరణ సమయము అని తెలిసినది. కానీ ఏ విధంగా? ఈ ప్రశ్నకి వారికి జవాబు దొరికేది కాదు.

కానీ ఆయన సాధన మరియు జ్యోతిర్విద్య ద్వారా తెలుసుకున్న అనుభూతులకు చరిత్ర సాక్ష్యము. ఈ సంవత్సరం వసంత పంచమి నాడు ప్రపంచములోని అతి గొప్ప ఆధ్యాత్మిక సంఘటన జరిగిపోయినది. పరమపూజ్య గురుదేవులు (15ఏళ్ల శ్రీరామ్) తన హిమాలయివాసి మహాగురుదేవుల మార్గదర్శనంలో అఖండ సాధనా దీపమును ప్రజ్వలితము చేశారు. ఆయన 24 సంవత్సరముల, 24 గాయత్రి మహా పురశ్చరణ శృంఖల ఈ సంవత్సరమే ప్రారంభింపబడినది. అంతేకాక శ్రీ అరవింద ఆశ్రమం పాండిచ్చేరీలో మహాయోగి అరవిందులు పూర్ణయోగం యొక్క విశేష సిద్ధిలో సాఫల్యం పొందుతున్నారు. ఈ సంవత్సరం యొక్క చివరి నెలలలో అతి మానసిక చేతన పృధ్విపై అవతరించినది. మరియు మహాయోగి అరవిందులు అతి మానసిక చేతన

అవతరణ కొరకు పరిపూర్ణ ఏకాంత సాధనలోకి వెళ్లారు.

ఏ ఆధ్యాత్మిక శక్తి అవతరణ యొక్క సాక్షిగా నేడు జస్వంతరావుగారు ఉన్నారో, పై రెండు సంఘటనల కంటే ఈ బాలిక జననం చాలా ముఖ్యమైనది. ఎందువల్లనంటే ఇక్కడ ఆధ్యాత్మిక మహాశక్తి స్వయముగా స్థూలదేహము ధారణ చేసి అవతరించినది. ఆదిమాత స్వయముగా తన లీలా భూమిలో ఆవిర్భవించినది. నీలాకాశములో సూర్యదేవుడు చాలా ఆశ్చర్యంతో ఈ దృశ్యమును చూచుచున్నారు. ఆయన యొక్క శతసహస్ర కిరణాలు అప్పుడే అవతరించిన జగదంబ యొక్క అర్చన, వందన సౌభాగ్యము పొందుతున్నవి. పూర్తి వాతావరణంలో స్నిగ్ధమైన శాంతి, శీతలత్వము మరియు మధురమైన వాసన వ్యాపించుచున్నది. పృథ్వి యొక్క ఈ చిన్న గ్రామము తీర్థభూమిగా మారినది. ఇక్కడ ఈ క్షణములో అనేక మార్పులు జరుగుచున్నవి.

జస్వంతరావుగారి మనోభూమి మాత్రము మార్పులేకుండా ఉన్నది. ఆయన సువాసనతో కూడిన మొగ్గలాంటి కమనీయకాంతులు విరజిమ్ముతున్న తన కూతుర్ని ఒళ్లోకి తీసుకుని చూస్తూ ఉన్నారు. పక్కింటి ఆవిడ ఆయనను పలకరించకపోతే, ఆయన ఇలా ఎంత సేపు ధ్యానంలో ఉండిపోయేవారో తెలియదు. "ఏం ఉందని అమ్మాయిలో, అలా చూస్తున్నావు అప్పటి నుంచి?" ఆయన ఈవిధంగా అన్నారు "ఈ అమ్మాయి చాలా అదృష్టవంతురాలు. ఈవిడ వేలాదిమందికి రోజూ కడుపునిండా ఆహారాన్ని ఇస్తుంది. అని కొంత ఆలోచించి ఇలా అన్నారు. 'ఈమె అందరి భాగ్యములు రాసే భగవతి'.

ఈయన చెప్పిన నిగూఢ విషయములు ప్రక్కంటామెకు అర్థం కాలేదు. ఆవిడకి తెలిసినది ఏమిటంటే- ఈనాడు లోకంలో మొగపిల్లవాడు పుట్టడం





మంచిది, ఆడపిల్ల పుట్టడం అంత ఆనందదాయకంకాదు అని. అందువల్ల అమ్మాయి పుడితే జస్వంతరావుగారు ఇంత ఆనందంగా ఎందుకు ఉన్నారో అన్నది ఆమెకు అర్థం కావడం లేదు. ఆయన మాటలలో తన అమ్మాయికి భగవతి అని పేరు పెట్టారాయన అని అర్థమైంది. ఆమె ఆయన వడిలోంచి బిడ్డను తీసుకుని లేడీ లాయల్ ఆసుపత్రిలో విశ్రాంతి తీసుకుంటున్న తల్లి పక్కన పడుకోబెట్టింది. తన అమ్మాయికి పెట్టిన పేరు తల్లి చెవిలో కూడా పడినది. ఆమె చాలా ప్రేమగా తన కూతుర్ని చూసుకుంది. నిరంతరము చిరునవ్వుతో చంచలముగా ఉన్న తన చిన్నారి కూతురు యొక్క మొహంలోకి చూస్తూ, నవ్వుతూ చూస్తూన్న తన చిన్నారి కూతురు కళ్లలో ఉన్న సమ్మోహన శక్తిని చూసి ఆశ్చర్యపోయింది. ఆహా! ఎంత అందమైన కళ్లు. సాక్షాత్ దేవీ నేత్రములే. నా ఈ చిన్నారి తల్లి నిజముగా మాతా భగవతీయే. తల్లి యొక్క మమత్వములో, తండ్రి యొక్క స్నేహమయి లాలనలలో చంద్రుని కళలవలే భగవతి రోజురోజుకి వర్ధిల్లసాగింది. స్వజనులతో ఆమె చిన్నతనము కొనసాగింది.

**దగ్గరలో ఉన్న నూతిని చూసి చెరువు- నీలాంటి ఒకటి, రెండు కాక అనేక బావులు నాలో ఇమిడిపోతాయి అంది. తమ్ముడూ! విస్తరించడమే కాదు లోతు కూడా ఉండాలి అని బావి సంక్షిప్తముగా జవాబు ఇచ్చింది.**

# బాల్య లీలలు

స్వజనులతో గడిపిన ఈ చిన్నతనపు ఘడియలు చాలా తియ్యటి గుర్తులు. అప్పుడప్పుడు ఈ సంఘటనలలో అలౌకికత్వము తొంగి చూసేది. భగవతి తన తల్లికే కాక అన్నదమ్ములందరికి చాలా ముద్దు. అతి సామాన్యమైన రూపము, రంగు ఉన్నప్పటికీ ఆమెలో ఒక దైవత్వంతో కూడిన ఆకర్షణ ఉండేది. చుట్టుపక్కల వాళ్లు, బంధువులు, మిత్రులు ఈ దైవీ ఆకర్షణకు లోనయ్యేవారు. ఆమె వీరందరికి అతి ప్రియమైన "లాలి". వ్రజక్షేత్రంలో ఈ శబ్దము అత్యంత ప్రేమాస్పదమైన చిన్న పిల్లలకి వినియోగించేవారు. కథలలో, కింవదంతులలో ఈ శబ్దమును మొట్టమొదట "బర్సరాన్"లో రాధారాణిని పిలవడానికి వినియోగించారు అని తెలుపుతారు. వృషభానునందిని తన తల్లి తండ్రులకు, తన అన్న శ్రీదామాకు మాత్రమే కాక మొత్తము బర్సాన్ యొక్క 'లాలి'. పరమపురుషుని ఆహ్లాదినీ శక్తిని అందరూ 'లాలి' అని ప్రేమతో పిలిచేవారు.

భగవతీకి కూడా ఈ సంభోధన లభించింది. జన్మనిచ్చిన తల్లి రామప్యారీ, తండ్రి జస్వంతరావు, అన్నలు దీన్‌దయాల్ మరియు సున్‌హరిలాల్, అక్క ఓంవతీ అందరూ ఆమెను లాలీ అనే పిల్చేవారు. చుట్టుపక్కల వాళ్ల నాలికల మీద ఈ సంభోధనే ఆడుచున్నది. లాలి అందరిది. అందరి ప్రేమ సహజంగానే ఆమె మీద కురిసేది. చిన్నపిల్లలు సాధారణంగా అల్లరి చేస్తూ, చంచలంగా ఉంటారు. కానీ ఈ లక్షణాలు ఏమీ ఆమెలో లేవు. అత్యంత అమాయకత్వంతో కూడిన అత్యంత శాంత ప్రవృత్తి ఆమెది. చిన్న చిన్న అడుగులు వేస్తూ మాట్లాడడం మొదలు పెట్టగానే, అమ్మను అమ్మ అని, తండ్రిని దాదా అని పిలవడం నేర్చుకుంది. చిన్ని అడుగలు వేస్తూ వచ్చే తమ ప్రియమైన లాలిని జస్వంతరావు





అత్యంత ప్రేమతో ఎత్తుకునే వారు. ఆమె ప్రతీ కోరికను తీర్చడం తన అదృష్టంగా భావించి చేసేవారు. ఆయనకు ఆమె- ఆయన యొక్క దివ్య అనుభూతుల సాకార రూపంగా కన్పించేది.

కాలము అనే రథము మీద స్వారీ చేస్తున్న భగవతి యొక్క చిన్నతనము నలువైపులా వాతావరణంలో జీవితము యొక్క మధుర సంగీతము సృష్టిస్తూ ముందుకు సాగుతున్నది. ఈ మాధుర్యములో హఠాత్తుగా ఒక విషాద స్వరము పలికినది. జన్మధాత్రి మాత తన ప్రియమైన లాలిని 4 సంవత్సరముల వయస్సులో వదిలేసి కన్ను మూసింది. కేవలం జ్వరము వలన మాత్రమే ఆమె అసువులు బాసింది. భగవతి యొక్క బాలనేత్రములలో కన్నీళ్లు వచ్చాయి. ఆ చిన్ని హృదయంలో భావనల తుఫాను రగిలింది. మాతృవియోగము యొక్క ఆ ఘడియలు ఆమెకు చాలా దారుణంగా ఉన్నాయి. నాల్గు సంవత్సరాల పిల్లకు తల్లే కదా అంతాను. ఆ తల్లే లేకపోతే? కానీ నిజము నిజమే కదా. తన తల్లి యొక్క జ్ఞాపకాలలో ఆమె చాలా రోజులు ఏడ్చినది. కానీ ఈ అత్యంత బాధాపూరిత సమయంలో కూడా ఆమె అంతరిక చేతన సక్రియముగా, సచేతనంగా ఉన్నది. అక్కకి, అన్నలకి ఇది చాలా ఆశ్చర్యముగా ఉండేది. ఎందుకంటే అప్పుడప్పుడు ఈ చిన్న లాలి వాళ్లను ఓదార్చేది.

అప్పుడప్పుడు ఆమె ఏమీ మాట్లాడకుండా మఠం వేసుకుని కూర్చునేది. ఆమెను ఇటువంటి భావమగ్నదశలో చూచి కుటుంబ సభ్యులకు ఆశ్చర్యంగా ఉండేది. వారికి ఈమె యొక్క ఆంతరిక పరిస్థితిని గురించి ఏమీ తెలియదు. ఇంత చిన్నపిల్ల ఎందుకు ఏకాంతములో ఇంత శాంతముగా కూర్చుంటున్నదో వారి ఆలోచనలకు అందేది కాదు. ఒకరోజు పెద్దన్న దీన్‌దయాల్ ఆమె ఇలా కూర్చుండుట చూసి అడిగాడు- 'లాలి, నీవెందుకు ఇంత శాంతముగా కూర్చుని ఉంటావు? మిగతా పిల్లలతో పాటు ఎందుకు ఆడుకోవు? ఎప్పుడు ప్రపంచ

భారం మొత్తం నీ మీదే ఉన్నట్టు కూర్చుంటావు?' శాంతి నిండిన పెద్ద పెద్ద కళ్లతో పెద్దన్నను చూస్తూ ఆప్రశ్నకి ఆమె ఇలా జవాబిచ్చింది "నిజము అంతే కదా! మొత్తము ప్రపంచభారం నామీద కాక ఇంక ఎవరి మీద ఉంటుంది?" ఈ మాటలు దీన్‌దయాళ్‌కు ఏమీ అర్థం కాలేదు. కానీ ఈ వాక్యాలు ఆమెకు చిన్నతనం నుంచే ఆమె భవిష్యత్తు బాధ్యతలను గురించి పరిపూర్ణ జాగురూకత ఉన్నది అనే సత్యాన్ని తెలుపుచున్నవి.

ఈ రోజుల్లోనే దీన్‌దయాళ్‌కు పెళ్లయ్యింది. అతని భార్య అనగా భగవతీ యొక్క పెద్ద వదిన చాలా స్నేహశీల స్వభావము కలది. మరియు ప్రేమపూర్ణ హృదయము కల స్త్రీ. తన చిన్నారి మరదలని చాలా ప్రేమతో పెంచింది. జాగ్రత్త తీసుకుంది. ఆమె హృదయానికి నిరంతరము నా చిన్నారి మరదలు ఒక దేవి అనిపించేది. తన మరదలు యొక్క పారదర్శక కళ్లలో ఆమెకు అలౌకికమైన పారలౌకికమైన కాంతి కనిపించేది. తన మరదలు అనే మాటలలో ఆమె యొక్క ఈ విశ్వాసము ఇంకా సుదృఢమయ్యేది. అలాంటి ఒక సంఘటన ఆమె(వదిన) తండ్రి ఆమెను తీసుకు వెళ్లేటప్పుడు జరిగింది. 10, 15 రోజుల క్రిందట ఈ ఆశయముతో రాయబడిన ఉత్తరము అందినది. దానిలో ఆయన సునిశ్చయముగా వచ్చి తీసుకువెళ్లే తిథి ఇవ్వబడినది. కానీ ఆ తిథికి ఆయన రాలేకపోయారు. ఏ విధమైనటువంటి కబురు రాలేదు.

అందువల్ల ఆమె(వదిన) చాలా బెంగలో ఉండేది. ఎవరికీ ఏమీ చెప్పకపోయినా చాలా ఉదాసీనంగా ఉండేది. ఇంటి పనులను, బాధ్యతలను నిర్వహిస్తూ ఆమె ప్రతి క్షణమూ ఆవేదన చెందుతూ ఉండేది. మనస్సులోని ఈ బాధ ముఖములో ప్రతిబింబించేది. ఒకరోజు భగవతి ఆమెను మెల్లగా అడగనే అడిగింది "ఏమి వదినా! ఈ మధ్య మీరు ఇంత చికాకుగా ఉన్నారు అని?' ఆమె ఏమీలేదు లాలి అని జవాబు ఇచ్చింది. అప్పుడు భగవతి చిరునవ్వుతో





ఇలా అనెను 'ఏమీ లేకపోవడం ఏమిటి, చెప్పమంటావా? మెల్లిగా గంభీరంగా ఇలా అంది-' మీ నాన్నగారు రాలేదని నీవు భాధపడుతున్నావు కదా, కానీ మీరు ఎక్కువ బాధ పడవద్దు. ఆయనకి చాలా తీవ్రజ్వరం రావడం వల్ల రాలేకపోయారు. ఆయన ఉత్తరం రాసారు కానీ, సకాలంలో మనకి అందలేదు. ఇవ్వాళ ఆయన రావడానికి బయలుదేరుతున్నారు. రేపు వచ్చేస్తారు. ఉత్తరం కూడా ఇవ్వాళ మీకు అందుతుంది'.

తన చిన్నారి మరదలి మాటలు విని ఆమె చాలా ఆశ్చర్యము పొందింది. ఎందువల్లనంటే తన మనస్సులోని మాటలు ఆమె ఇంటిలో ఎవ్వరికి చెప్పలేదు. ఆమె ఆశ్చర్యము నిజంగానే పోస్టుమాను వచ్చి ఉత్తరం ఇవ్వడం వల్ల వృద్ధి పొందెను. ఉత్తరములో లాలి చెప్పినట్టుగానే అన్నీ రాసి ఉన్నాయి. రెండవరోజు ఆమె తండ్రి ఆమెను తీసుకువెళ్లుటకు వచ్చెను. ఆయన వస్తూనే ఇంట్లో వారికి తన ఆరోగ్యం గురించి తెలిపారు. అవన్నీ కూడా ఆమెకు ప్రేమ పాత్రురాలైన చిన్నారి మరదులు చెప్పినట్లే ఉండెను.అప్పటి నుంచి ఆమె మామగారి వలె భగవతీ ఒక దైవీ శక్తి అవతారమని ధృడపడినది. ఆమె హృదయంలో తన మరదలి మీద ప్రేమ మొదటి నుంచి ఉండేది. ఇప్పుడు గౌరవము, శ్రద్ధ కూడా పెరిగింది.

భగవతి మనస్సులో తన వదిన మీద విశేష ప్రేమ ఉండేది. తన వయస్సుకి తగినట్టు ఆమెకు ఇంటిలోని చిన్న చిన్న పనులలో సహాయపడేది. అప్పుడప్పుడు వదినతోనూ, అక్కతోనూ కలిసి బొమ్మలాట ఆడేది. ఇది ఆమెకు చాలా ఇష్టమైన ఆట. అబ్బాయి బొమ్మ, అమ్మాయి బొమ్మ చేసి అలంకరించే బాధ్యత వదినది. దానికొరకు ఆమె ఎప్పుడూ రంగు రంగుల బట్టముక్కలని సమకూరుస్తూ ఉండేది. దానితొ ఆమె తన లాలి యొక్క బొమ్మల్ని అందంగా తీర్చిదిద్దేది. అబ్బాయి బొమ్మకి జ్వరం వస్తే వైద్యుడిని పిలిచేవారు. మూలికలు అరగతీసి మందు తయారు చేసేవారు. ఈ విధంగా మందు తిని పత్యము చేసి పెళ్లి కుమారుడు

ఆరోగ్యవంతుడు అయ్యేవాడు. దానితోపాటు చిన్నారి భగవతి యొక్క నవ్వు మళ్లీ వినిపించేది. బొమ్మ పెళ్లిళ్ల ఆట ఆమె చిన్నతనపు నిజమైన సహచరి. ఈమె ఈ ఆటలో ఇంటిలోని ప్రతీవారు తప్పని సరిగా పాలుపంచుకొనవలసి వచ్చేది. ఒకసారి పెండ్లి కుమారునికి అనారోగ్యము వస్తే మందు ఇప్పించటం. ఇంకోసారి అమ్మాయి పెండ్లి, మరొకసారి నూతన గృహానికి కావల్సిన ఏర్పాట్లు ...ఈ విధంగా అనేక పనులు చేసి, చేయించు టలో ఆమె చిన్నతనం ఆటలలో ఉల్లాసమయంగా గడిపేది. మహాశక్తి యొక్క ఈ లీలలో ఆమె దివ్యలీల కూడా అప్పుడప్పుడు బహిర్గతం అయ్యేది. ఆటలలోనే అనేకానేక దివ్యాభావాలు అంకురించి, పెరిగి ఈ సృష్టి యొక్క విశాల ప్రాంగణంలో వెదజల్లబడేవి. క్రీడామయి శాంత భావనతో వాటిని చూస్తూ ఉండేది.


**నన్ను ఇంటింటికి తీసికెళ్ళండి - పరమ పూజ్య గురుదేవులు**

పరమపూజ్య గురుదేవుల మూర్తిమంతమైన స్వరూపము ఆయన వాఙ్మయము. దీనిని ఇంటి ఇంటికీ తీసుకు వెళ్లడానికి నిష్టావంతులైన పరిజనుల అవసరం ఉన్నది. ఈ పనిని చేయడానికి మేము యోగ్యులము అనుకునే వారు క్రింది వివరాలతో "అఖండజ్యోతి సంస్థాన్,' మథురకు" వివరంగా తెల్పండి. సమయదాన అవధి 2 నెలలు. టోలీలు ప్రతీ నెల 1 తేదీన మరియు 15వ తేదీన బయలుదేరతాయి. వివరాలు, పేరు, చిరునామా, ఎస్.టి.డి. కోడ్‌తో పాటు, ఫోన్ నెంబరు, చదువు వివరాలు, వయస్సు, మిషనుతో ఎప్పటి నుంచి సంబంధం ఉంది? మిషనుకి సంబంధించిన యోగ్యతలు, చేసే ఉద్యోగము, వ్యవసాయము, ఎప్పటి నుంచి ఎప్పటి వరకూ సమయదాను ఇవ్వగలరో తెలుపగలరు.






## బాలక్రీడలో తొంగి చూసే దివ్యభావనలు

భగవతీ యొక్క బాలక్రీడలలో ఆమె దివ్యభావనలు తొంగి చూసేవి. ఆమె ఆడే అనేక ఆటలలో ఆమెకు ఇష్టమైనది "శివపూజ". ఈ ఆట ఆవిడ రోజుకి కనీసం ఒక్కసారైనా ఆడి తీరేది. అప్పుడప్పుడు ఆమెకి ఇష్టమైన ఈ ఆట రోజుకి రెండు, మూడు సార్లు ఆడేది. ఆటకి ప్రారంభం భగవాన్ మహాదేవుని ప్రతీక చిహ్నం తయారు చేయడం ద్వారా మొదలు అయ్యేది. తన అక్క ఓంవతి మరియు చిన్ననాటి స్నేహితురాలు సుఖమతితో కలిసి మట్టితో శివప్రతీక తయారుచేసేది. దానిని విధి పూర్వకముగా స్థాపించిన తరవాత దానిని పుష్ప, దీప, నైవేద్య మరియు బిల్వ పత్రాలతో పూజ చేసే క్రమం మొదలిడేది. ఈ పూజ చాలా భక్తిగా, ప్రేమగా చేసేవారు. పూజ అయిన తరవాత అందరూ భగవాన్ శివుని యొక్క పంచాక్షరీ మంత్రము "ఓం నమః శివాయ" జపం చేసేవారు.

ఆటలో పాలుపంచుకునే మిగితా బాలికలు చేసే జపము చాలా తొందరగా సమాప్తం అయిపోయేది. కానీ భావసమాధిలో మునిగిపోయిన భగవతి చాలా సేపు 'ఓం నమః శివాయ' మంత్ర జపం చేసేది. ఒకొక్కసారి గంటలు గంటలు గడిచేవి. ఆటలో పాల్గొనే మిగితా బాలికలకు విసుగు వచ్చేది. అలసి పోయేవారు. ఒకొక్కసారి ఆమెనలాగే ఒంటరిగా వదిలేసి మౌనంగా వెళ్లిపోయేవారు. ఆ రోజు లేక మరుసటి రోజు మళ్లీ కలిసినప్పుడు వాళ్లు భగవతీని అడిగేవారు "శివపూజ చేస్తూ ఉంటే ఏమవుతుంది'? జపం చేయడానికి కళ్లు మూసుకున్న నీవు లేచే ప్రసక్తే లేదా? మేము కూడా నీతో పాటు పూజకి కూర్చుంటున్నాము కదా! ఇలా మైమరిచి పోవడం లేదే. జవాబుగా భగవతీ యొక్క చిన్నారి మొహం మీద ఒక రహస్యాత్మకమైన చిరునవ్వు వెలసింది.

ఈ చిరునవ్వులో దాగి ఉన్న రహస్యాలు ఆమెతో పాటు ఆడే బాలికలకు తెలియదు. ఎవరికి ఈ పూజ, మహాశక్తి యొక్క ఆరాధ్యదైవమైన ఆ మహాశివుని కొరకు ఉన్న ఆంతరిక అనురాగము యొక్క అభివ్యక్తి అని తెలిసేదికాదు? ఈ పూజలో ' ప్రీతిపురాతన లఖైన కోయీ' పూర్తిగా సార్థకము అవుతుంది. అప్పుడప్పుడు ఆమె పెద్ద వదిన ఆమెను అడుగుతూ ఉండేది- "లాలి! నువ్వు ఇంతసేపు పూజలు ఎందుకు చేస్తున్నావురా? ఎప్పుడు చూసినా శివుని యొక్క చిత్రము, ప్రతీక ముందు కళ్లు మూసుకుని కూర్చుని ఉంటావు." వదిన యొక్క ఈ ప్రశ్నలకు జవాబుగా ఆమె నవ్వేది. ఇలా జవాబు ఇచ్చేది. 'అరే నేను ఏమీ పూజలు చేయుట లేదు. ఇది ఆట మాత్రమే, కానీ అన్ని ఆటలలో ఈ ఆట నాకు చాలా ప్రియమైనది'. ఆమె యొక్క ఈ మాటలకు ఎవరూ ఏమీ అనేవారు కాదు. ఇలాగే రోజూ ఈ ఆట కొనసాగుతూ ఉండేది.

ఈ ఆటలో క్రొత్తదనం కలపడానికి తన నాన్న జస్వంతరావు సహాయం తీసుకునేది. ఆమె ఆయనను శివపురాణంలోని గాథలు వినిపించమని కోరేది. శివుని లీలా చరిత్ర వినడం ఆమెకు చాలా ఇష్టం. భగవాన్ మహాకాలుని దివ్య చరిత్ర వినుచున్నదని తెలియలేదు. ఆమె మనోప్రాణాలకు, అంతరాత్మకు చాలా సుఖాన్నే చేకూర్చేది. ఆమె మళ్లీ మళ్లీ వాటిని వినిపించమని అడిగేది. జస్వంతరావుగారు కూడా తన గారబుపట్టీకి చాలా రసవంతముగా శివుని లీలలు వినిపించేవారు. అయనకి ఎప్పటికీ ఆ లీలామయి ఆయన ముందే స్వయముగా బాలరూపములో ఉండి తన యొక్క ఆరాధ్య దైవము, మరియు తన సర్వస్వమూ అయిన శివుని చరిత్ర చెప్పుచున్నది. ఈ ఆంతరికమైన భావసత్యము ఎవరికీ తెలిసేది కాదు. ప్రత్యక్షముగా తెలిసే సత్యం ఏమిటంటే వినేవారు, చెప్పేవారు ఇద్దరూ భగవంతుని లీలలు వినేవారు, వింటూ, చెప్పుకుంటూ భక్తి రసంలో మునిగిపోయేవారు.





ఈ శివలీలలలోని ఏదో ఒక అంశము శివపూజలో జోడించబడేది. ఒకసారి శివరాత్రి యొక్క ప్రసంగము కలపబడితే, ఇంకోసారి శివ వివాహ కథ కలపబడేది. ఈ విధంగా ఆటలో నూతనత్వము వచ్చేది. తనతోకూడా ఆడుకునే బాలికలలో ఉత్సాహము వచ్చేది. అందరూ ఆటకి కావలసిన వాతావరణము పూర్తిగా కష్టపడి తయారు చేసుకునే వారు. ఆమె చిన్ననాటి స్నేహితురాలు, సుఖమతి ఆమె సహచరే కాక, అనుచరి కూడా. ఆమెను మాతాజీ చాలా ప్రేమతో "సుఖమన్" అని పిలిచేవారు. తన ప్రాణప్రియ సఖి భగవతికి ఏది ఇష్టమో, సుఖమన్ అదే చేసేది. భగవతీ సాన్నిధ్యం వల్ల ఆమెకు కూడా శివపూజలో పరిపూర్ణమైన విశ్వాసము ఏర్పడినది. శివపూజకి సంబంధించిన ఏ పనినైనా ఆమె చాలా ఆనందంగా చేసేది.

భగవతికి ఈ ఆటలో అనేక దివ్యఅనుభూతులు వచ్చేవి. కానీ వాటి రహస్యము, అర్థము పూర్తిగా ప్రకటితము అయ్యేవి కావు. శివపూజ చేస్తూ భావమగ్నమైనప్పుడు ఆమె అంతఃచేతనలో అనేక దృశ్యాలు కనిపిస్తూ ఉండేవి. ఆమెకు ఇలా అనిపించేది. శివభగవానులు ఒక తెల్లని పొడుగైన సన్నని శరీరధారి అయిన యువకునిగా రూపము దాల్చినట్టు కనిపించేవారు. మొదట ఈ యువకుని రూపము అస్పష్టంగా కనిపించేది. కానీ తరవాత చాలా స్పష్టంగా రూపం కనిపించేది. ఈ యువకుడు సాధారణంగా ఆమెకు ఒక చిన్న గదిలో పూజా వేదిక మీద ప్రజ్వలితమై ఉన్న సాధన వేదిక మీదున్న దీపం ముందు ధ్యానస్థితిలో ఉండి కనిపించేవాడు. అతని ముఖమండలము మీద ఆమెకు అపూర్వమైన తేజస్సు కనిపించేది. ఈ దృశ్యము ఆమెకు అంతర్ మనస్సులో మళ్లీ మళ్లీ కనిపించేది.

మళ్లీ మళ్లీ ఈ దృశ్యాన్ని చూసి ఆమె అశ్చర్యచకితురాలు అయ్యేది. శివపూజ చేస్తుంటే ఈ విచిత్రానుభూతి ఎందుకు వస్తోంది అని ఆలోచించుకునేది.

అప్పుడప్పుడు మనస్సులో శివుడు స్వయంగా అవతరించాడా అని ఆమెకు అనిపిస్తూ ఉండేది. ప్రభువు స్వయంగా తన సృష్టిలో యుగప్రత్యావర్తనము చేయుటకు ఒక నూతనయుగ ప్రవర్తన చేయుటకు వచ్చాడా అనిపించేది. తన ఈ ఆలోచనల గురించి, ఆవిడ మళ్లీ మళ్లీ ఆలోచిస్తే ఇది నిజము అనిపించేది. ఆమెకు ఆ మహాయోగి యువకుని రూపములో శివుని స్వరూపము ప్రత్యక్షం అయ్యేది. మనస్సులోనే అతనిని శివశివా అనుకుంటూ నమస్కారము చేసుకునేది. పంచాక్షరీ మంత్రమైన ఓంనమఃశివాయ జపం చేస్తూ ఆమె ప్రగాఢ భావదశలోకి వెళ్లినప్పుడు ఆమె మనోపటలము మీద ఈ దృశ్యము ప్రత్యక్షం అయ్యేది.

రోజు రోజు తన అంతః చేతనలో వచ్చే సాధనలో లీనమైన ఈ యువకునకు ఆమె పేరు కూడా పెట్టారు. "మహాయోగి శివ్". ఇది ఆమె తన భావసమాధిలో సాక్షాత్కరించిన సత్యానికి ఇచ్చిన పేరు. ఈ "మహాయోగి శివ్" ప్రతీరోజు ఆమె అంతర్భావనలలో ప్రత్యక్షమైనప్పటికీ, ఇతను ఎవరు? ఎక్కడ? మరి ఏమి చేస్తాడు? అనేది ఆమెకు తెలియలేదు. కానీ ఎప్పుడు ఆమె ధ్యానంలోకి వెళ్లినా, లేక తన శివపూజలలో ధ్యానమగ్నం అయినా, ఆమె హృదయంలో ఈ మహాయోగి శివ్ ఎవరైనప్పటికీ ఖచ్చితంగా ఈయన భగవాన్ శివుడే అన్న తీవ్ర స్ఫురణ ఆమెకు కలిగేది. అంతేకాక ఏదో విధంగా తన భవిష్యత్తు కూడా ఈయనతో తప్పని సరిగా జోడింపబడి ఉంది అని స్పష్టం అయ్యేది. వీరిద్వారా చెయ్యబడే ఏదో ఒక పనిలో సహకరించడానికే తను జన్మించిందేమో అని అనుకునేది.

ఆటలాటలలోనే ఆమె శివపూజ మొదలు పెట్టింది. ఆ పూజ ఆమెను దివ్య భావానుభూతులలో ముంచేస్తోంది. ఈ అనుభూతులు ఆమెను జీవితము మరియు భవిష్యత్తు గురించి జాగురూకము చేశాయి. ఆమె బాలక్రీడలో దివ్యత్వము యొక్క తత్వములు ఘనీభవిస్తున్నాయి. ఈ విధంగా ఆమె క్రీడామయమగు చిన్నతనము, కిషోరావస్థకు వెళ్లుచున్నది. ఆటలలోనే యోగసాధన





యొక్క ఏ తత్వములు అంకురితము అయ్యాయో అవి ఇప్పుడు పల్లవిస్తున్నాయి. ఆమె హృదయంలో సాధనామయి జీవితం కొరకు తీవ్ర అభిలాష ప్రారంభము అయ్యింది. తన ఆరాధ్య దేవుని కలవడానికి పిలుపు తీవ్రమగుచున్నది. ఈ పిలుపులో భక్తి యొక్క పరాకాష్ట, ప్రేమ యొక్క తరళత మరియు అనురాగము యొక్క సజలత ఉండేది. బాలిక భగవతి ఒక ప్రఖర యోగసాధకురాలిగా రూపాంతరము చెందుతున్నది. ఆమె ప్రభువు గురించి భావమయి పిలుపులో తన యోగ సాధన యొక్క స్వరసంగీతము మారు మ్రోగుతోంది.

**భోధిసత్త్వుడు ఒక అందమైన కమలములతో నిండిన సరోవరము దగ్గర కూర్చుని గాలి పీల్చుకున్నారు. కమలము యొక్క మనస్సు దోచుకునే అందము ఆయనను అత్యధికంగా ఆకర్షించింది. ఇక కూర్చుని ఉండలేక, లేచి సరోవరములో దిగి దగ్గర ఉన్న జలజము యొక్క సుగంధము పీల్చుకుని ఆనందించాడు. అప్పుడు ఒక దేవకన్య స్వరము వినిపంచింది. "నీవు ఏమీ ఇవ్వకుండానే ఈ పుష్పముల సురభి పీల్చుకుని ఆనందిస్తున్నావు. ఇది దొంగతనము. నీవు సువాసనను దొంగిలిస్తున్నావు." తథాగతుడు ఈ మాటవిని చకితుడు అయ్యాడు. అప్పుడే ఒక వ్యక్తి వచ్చి సరోవరములో దిగి, నిర్దయగా కమల పుష్పములను తుంచుతున్నాడు. చాలా సేపు ఆ వ్యక్తి పుష్పములను తుంచాడు, వంచాడు, నలిపాడు. కానీ అతనని ఎవ్వరూ ఆపకపోగా, వద్దు అని కూడా చెప్పలేదు.**

**అప్పుడు బుద్ధదేవుడు ఆ కన్యని ఇలా పశ్నించాడు. "దేవీ నేను కేవలం వాసన చూసాను. పుష్పములను అపహరించలేదు. కానీ నీవు నన్ను దొంగ అన్నావు. కానీ ఈ మనిషి ఎంతో కఠోరముగా పువ్వులను తుంచి, సరోవరమును పాడుచేసి అందవిహీనముగా చేసాడు. నీవు ఏమీ అనడం లేదేమిటి?" దేవకన్య గంభీరమై ఇలా చెప్పింది. హే తపస్వీ! లోభము, తృష్ణలతో నిండి ఉన్న సంసారములో ఉన్న మానవుడు, ధర్మము మరియు అధర్మములలో తేడా తెలుసుకొనలేడు. అందువల్ల వాని మీద ధర్మ రక్షణ భారము లేదు. కానీ ఎవరైతే ధర్మరతులో, సత్యాసత్యాల వివేకం కలవారో, నిత్యము అధికమైన పవితత్ర, మహానత సాధించడానికి నిరంతరం పర్యుత్నిస్తూంటారో వారు చేసే చిన్న తప్పు కూడా మహా పాతకము అవుతుంది.**

## ధ్యాన తీవ్రతలో దర్శించిన గతము

శివపూజ ఆటలో పొందిన భావానుభూతులు ఆమె వయస్సు పెరుగుతున్న కొద్దీ ఇంకా ప్రగాఢమవ్వడం మొదలు పెట్టాయి. కిశోరావస్థకు చేరిన భగవతీ యొక్క మనఃప్రాణాలలో మరియు అంతఃకరణలో ఒక పిలుపు జనించింది. ఆమె ప్రాణాలు తన శివుడిని పిలుస్తున్నాయి. ఉండిఉండి మనస్సు ధ్యానచేతనలో చూసిన దృశ్యాలను మళ్లీ మళ్లీ చూసేది. అనేక రకాల ప్రశ్నలు అంతఃకరణాలను తొలిచేవి. నేను రోజూ ధ్యానంలో చూసే ఈ మహాయోగి శివ్ ఎవరు? అని ఆమె ఆలోచించేది. ధ్యానము చేస్తున్నప్పుడు శివుని బదులు ఈ సుదర్శన వ్యక్తిత్వము గల మహాయోగి యొక్క రూపము ఎందుకు ప్రకటితమౌతోంది? నిజంగానే భగవాన్ శివుడు పృధ్వీపై అవతరించాడా? ఇలాంటి అనేక ప్రశ్నలు ఆ రోజులలో ఆమె అంతః చేతనలో అంకురిత మయ్యేవి. ఈ ప్రశ్నలకు జవాబు పొందటకు ఆమె తన ధ్యాన సాధన ఇంకా తీవ్రతరము చేయుటకు నిశ్చయించుకొనెను.

ఈ నిశ్చయముతో ఆమెలో ఒక విచిత్రమైన భావపరివర్తన జరిగింది. ఇంటిలోని సభ్యులందరూ దీన్ని అనుభూతి చెందారు. ఈ రోజులలో ఆమె దినచర్య అస్తవ్యస్తమై పోయింది. కానీ ఈ బాహ్య అస్తవ్యస్తతలో ఒక అంతరిక సువ్యవస్థ సాకారం అగుచున్నది. ఆమె తన ధ్యాన సాధనలో ఎంతలా మునిగి ఉండేదంటే లేవటము, స్నానం చేయడము, భోజనం చేయడం లాంటివికూడా మర్చిపోయేది. కుటుంబ సభ్యులకు ఆమె యొక్క ఈఆంతరిక పరివర్తన గురించి ఏమియూ తెలియడం లేదు. పెద్దవదిన తల్లివలే ఆమెను సంరక్షించింది. ఆమె లాలికి ఈవిధంగా తెలియచెప్పేది- “లాలీ! నీవు ఇది వరకూ ఇలా లేవు.





ఏమయ్యింది నీకు ఇప్పుడు? నీవు ఇది వరకు పొద్దున లేచి స్నానం చేసి తయారయ్యి ఆడుకునే దానివి, ఇంటి పన్లు చేసేదానివి. కానీ ఈరోజులలో నిన్ను గురించి నీవు పట్టించుకోవట్లేదు అని అనిపించుచున్నది”.

వదినగారి ఈ మాటలు విని ఆవిడ నవ్వుతూ దాటివేసేది. ఏదో విధంగా ఆవిడ్ని మరిపించింది. ఆమెకు తెలుసు. సువ్యవస్థిత రీతిలో ఆమె కూర్చుని, రేయింబవళ్లు ధ్యాన సాధన చేస్తే అందరూ ఖంగారు పడతారని. ఆమె తన కుటుంబ సభ్యులలో ఎవర్నీ ఖంగారు పెట్టదలచుకోలేదు. అందువల్ల ఆమె ఈ విచిత్రమైన విధానాన్ని పాటించింది. రోజురోజుకి ఆమె ధ్యాన సాధన యొక్క లోతులలోకి ప్రవేశించుచున్నది. ప్రతీ క్షణం అనేక దివ్యానుభూతులు ఆవిడని చుట్టుముట్టి ఉండేవి. బయటికి ఎంతో సామాన్యంగా కన్పించినప్పటికీ, ఆమె ఆంతరిక జీవితమంతా అసామాన్యము, అలౌకికము అయిపోయినది.

ఒక విశేష ప్రసంగములో ఆమె తన యొక్క శిష్యులకు ఆరోజుల గురించి కొన్ని ముఖ్యవిషయాలు చెప్పింది. సాధనా, తపస్సు గురించి చెప్తూ ఆమె ఇలా అంది. “ఈ విషయాలు ఎంత గోప్యంగా ఉంచితే అంత మంచిది. సంసారానికి దీనిగురించి తెల్పటము, చూపించడము వల్ల ఏమి లాభము? గురువుగారు లోకశిక్షణ చేయవలసి ఉంది కనుక మీ అందరికి నేర్పించాలి కనుక వారి గురించి ఈ చిన్నచిన్న విషయాలు చెప్పాను. ఆయన చేసిన విశేష తపస్సుల గురించి ఇంకా ఏమీ తెలియదు. నా గురించి అసలు ఎవరికీ ఏమి తెలియదు. నిజానికి నా సాధన 11, 12 ఏండ్ల వయస్సులోనే మొదలైనది. ఇందులో ఏ విధమైన ప్రదర్శన ధోరణి లేదు. నిద్రపోతున్నప్పుడు, మెలకువగా ఉన్నప్పుడు, నిల్చుని, కూర్చుని, తింటూ, తాగుతూ నిరంతరము ధ్యానించేదాన్ని. శరీరము గురించి ఏమీ తెలిసేది కాదు. ఆ రోజులలో చాలా విచిత్ర స్థితిలో ఉండేదాన్ని”.

అస్తిత్వము యొక్క ప్రతీ కణములో అణు, పరమాణువులలో నిబిడీకృతమైన అవ్యక్తనాదము ఆమెకు అన్ని వేళలా వినిపించేది. ఒకసారి భేరీనాదము వినిపిస్తే, ఇంకోసారి మృదంగము, వేరోకసారి వీణ, ఇంకోసారి శంఖధ్వని వినిపిస్తూ ఉండేది. అవన్నీ కలిసి ఒక అద్భుతమైన వాద్యబృందముగా ఏర్పడి అలౌకికమైన సంగీతము వినిపించేది. ఆమె దేహములో, మనస్సులో సర్వత్రా అణుపరమాణువుల యొక్క విద్యుత్ కణాల నృత్యము మరియు ఘూర్ణిత నిరంతరము వినిపిస్తూ ఉండేది. ఈ లీలామయికి తన అంతఃకరణములో ఈ అణుపరమాణువుల నిరంతర వేధన, ధ్వంసన మరియు కొత్త కొత్త సముదాయాలుగా ఏర్పడి అనంత పదార్థముల సృష్టి, వికాసము మరియు లయము యొక్క చిత్రములు కనిపించేవి. ఆమె చిత్‌శక్తి యొక్క చైతన్యతలో అన్నీ స్పష్టంగా కన్పించేవి. ఈ రోజులలో ఆమెకు తన జన్మ మరియు జీవితము యొక్క అనేక రహస్యములు సాక్షాత్కారించినవి.

ధ్యాన తీవ్రతలో ఆమె సాధనకు సంబంధించిన అనేక దివ్య దృశ్యము లను తిలకించెను. గంగానది తరంగాలు మరియు మందిరములోని ఘంటా నినాదనములతో పాటు కనిపించిన అనేక దృశ్యాలు చాలా అస్పష్టంగా ఉండేవి. క్రమక్రమంగా దక్షిణేశ్వర మందిరములో రామకృష్ణ పరమహంసతో జీవించిన దృశ్యము స్పష్టంగా కనిపించెను. పరమహంస దేవునితో పాటు ఆమె భక్తులు శిష్యులతో చుట్టుపెట్టుబడి ఉండడం గమనిం చింది. అందరూ ఆమెను చూసి 'మా' అని భక్తితో ప్రణమిల్లినట్లు కనిపించేది. ఈ అద్భుత దృశ్యావళిని చూస్తూ ఆమె తనని తాను మర్చిపోయినది.

హఠాత్తుగా ఆమె ధ్యానస్థ చేతనలో దృశ్య పరివర్తన జరిగింది. గంగా తరంగాలు మందిరములోని గంటల రవళి అలాగే ఉన్నవి. కొన్ని దృశ్యములు మారాయి. అంతే, ఆమెకు బెనారస్‌లో ఎక్కడో ఉన్నట్టు కనిపించింది. సంత్ కబీర్ యొక్క జీవితముతో, తన జీవితము ముడిపడి ఉన్నదా అని అనిపిస్తోంది. అతి పేదవాడుగా





ఉన్న కబీరుతో పాటు ఆమె ఉన్నది. అనేకులు ఆమెకు శ్రద్ధతో నమస్కరిస్తున్నారు. ఆయన గుడిసె వద్దకు యోగులు, ధనములేని వాళ్లు, చదువులేని వాళ్లు జ్ఞానం పొందడానికి వచ్చేవారు. లోతైన ధ్యానంలో ఉబికి వస్తున్న ఈ దృశ్యాలను ఆమె గమనిస్తూ ఉండేది. ఈ కాలశూన్యతలో కాలభోద యొక్క ప్రశ్నే లేదు.

ఇక్కడ కూడా దృశ్యపరివర్తనలు ఉన్నవి. చిత్‌శక్తి యొక్క లీలావిలాసం ఇక్కడ కూడా సక్రియముగా ఉన్నది. ధ్యానం యొక్క ఈ భావభూమిలో ఎవరైతే కబీరో ఆయన శ్రీరామకృష్ణ పరమహంస అని, ఆయనే అనేక సంవత్సరాల బట్టీ ఆమెకు కన్పిస్తున్నటువంటి మహాయోగి అని స్పష్టమైనది. ఈయనతోనే తన భవిష్యత్తు యొక్క సూత్రము బంధింపబడి ఉన్నది అని తెలిసినది. ఆ రెండు జన్మలలో సుపరిచతము అయిన సాన్నిధ్యము ఆమెకు ఈ జీవితములో కూడా దొరకనున్నది అని తెలిసినది. సంత్ కబీర్ యొక్క లీలా సహచరి, "లోయీ", శ్రీరామకృష్ణ పరమహంస యొక్క లీలా సంగిని "శారదా" ఈమె. ఏ ఆత్మ చేతన లోయీగా జన్మించినదో, శారదగా జీవించినదో, ఆమె భగవతీ నామరూపము స్వీకరించి, దేహము ధరించినది.

అనేక సంవత్సరాల తీవ్ర ధ్యాన సాధన తర్వాత ఆమెకు తన ప్రశ్నలకు జవాబు దొరికినది. ఆమె జీవనచర్య మళ్లీ బాహ్యరూపంగా సువ్యవస్థితమయ్యింది. కుటుంబ సభ్యులందరికీ ఆస్వాస్థత లభించింది. ఒకే మార్పు మొదటికీ ఇప్పటికీ వారికి కనిపించింది. వారి లాలి పొద్దున్న తొందరగా స్నానం చేసి శివపూజతో పాటు నియమంగా ధ్యానం చేయడం మొదలు పెట్టింది. తన ఆరాధ్యునితో కలవడానికి ఆమె యొక్క తీవ్ర ఉత్కంఠ ఉన్నదని ఎవరికీ తెలియలేదు. నిరంతరము ఉత్పన్నమవుతున్న ఈ ఆంతరిక పిలుపు గురించి కుటుంబ సభ్యులు ఎవ్వరికీ తెలియదు. ఈ మధ్యన కాలచక్రం వేగముగా తిరుగుచున్నది. ఆ రోజులలో పద్ధతి ప్రకారము జస్వంతరావు శర్మ తన ముద్దుల కూతురి యొక్క

వివాహము గురించి చింతించడము మొదలు పెట్టారు. కిశోరి భగవతీ యొక్క అంతర్‌చేతనలో పెల్లుబుకుచున్న అలౌకిక జ్యోతి సాగరంలో ఒక పిలుపు సఘన స్వరంతో మారుమ్రోగుచున్నది. ఆరాధ్యుని చరణముల మీద ఆమె అనురాగము నిరంతరము వృద్ధి చెందుచున్నది. ఆమెలో ఆధ్యాత్మిక ప్రేమ బీజాలు అంకురించడము మొదలిడినవి.

**మహాకాలుని యొక్క సందేశము**

పరమపూజ్య గురుదేవులు జీవితాంతము జనకళ్యాణకరమైన సాహిత్యాన్ని రచించారు. ఆయన తపస్సు మరియు జ్ఞానం యొక్క సారాన్ని ఆయన సాహిత్యంలో అందించారు. అందరి వద్దకూ ఈ జ్ఞానగంగను అందించాలి. అందువల్ల పండిత శ్రీరామశర్మ ఆచార్యుని యొక్క వాఙ్మయాలు ముద్రించి అందింప బడ్డాయి. లక్షలమంది వీటిని చదివి జీవితాన్ని ధన్యం చేసుకున్నారు. ప్రతీ ఇంటిలోనూ వాంఙ్మయ స్థాపన జరగాలి. కుటుంబాలకి ఇది అమూల్యమైన వారసత్వంగా అందించాలి.

భగవంతుడు మీకు ధనాన్ని ఇచ్చినట్లయితే జ్ఞానం యొక్క దానాన్ని చేసి పుణ్యం పొందవచ్చు. విశిష్ట శుభకార్యాలకి, కొంతమంది వ్యక్తులు గుర్తుగా కూడా పూజ్యగురుదేవుల వాఙ్మయాలను, పుస్తకాలను గ్రంథాలయాలలో, విద్యాలయాలలో స్థాపించాలి. వివాహ, జన్మదిన మరియు మిగిలిన శుభకార్యాలలో ఈ పుస్తకాలను పారితోషికంగా ఈ అమూల్య సంపదను అందించాలి. మీరు చేసే ఈ జ్ఞానదానం రాబోయే తరాలవారికి సన్మార్గాన్ని అందిస్తుంది. అంతే కాక వారి జీవితాలు ధన్యమవుతాయి. శాస్త్రాలలో ఈ విధముగా చెప్పబడినది.

"సర్వషామేర్ దానానాం బ్రహ్మదానం విశిష్యతే
వార్యాన్న గోమహీ వాసస్తిలకాంచన సర్పిషామ్" ( మనుస్మృతి 4/233.)

"జలం, అన్నము, గోవులు, పృథ్వి, వస్త్రములు, బంగారము మరియు నెయ్యి వీటన్నిటి దానంకంటే జ్ఞానదానం చాలా ఉన్నతమైనది"

"శ్రేయాన్ద్రవ్యమయాద్యజ్ఞా జ్ఞానయజ్ఞః పరంతప।
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే "॥ (గీతా 4/33)

"హే పరంతప! దవ్య యజ్ఞం కంటే జ్ఞానయజ్ఞం శ్రేష్ఠమైనది. ఎందుకంటే ఎన్ని కర్మలయితే ఉన్నాయో, అవన్నీ జ్ఞానంతోనే సమాప్తి అవుతాయి. జ్ఞానదానం అన్నింటికంటే చాలా పుణ్యాన్ని ఇస్తుంది. శుభాల్ని కలిగిస్తుంది."





## ఆరాధ్యునితో కలిసే భావ భూమిక

ఆరాధ్యుని చరణాలలో భగవతీ యొక్క ప్రీతి దృఢమౌతున్నది. ఆమె హృదయంలో నిరంతరము భక్తి యొక్క అంతర్‌ధార ప్రవహించుచున్నది. ధ్యానసాధనలో తన పూర్వ జన్మల కథ స్పష్టమైనాకే ఆమెలో ఒక విలక్షణ భావపరివర్తన వచ్చినది. ఇంతకు ముందు కూడా ఆవిడ చాలా ప్రశాంత ముగా ఉండేది. కానీ ఇప్పుడు ఈ శాంతి ఇంకా ఘనీభూతమైనది. ఈ రోజులలో ఆమె పూర్తిగా, శాంతముగా, అచంచలంగా ఉండి తన దైనిక క్రియాకలాపాలలో లీనమై ఉండేది. ఆమె దినచర్యలో పెద్ద వదినకు ఇంటి పనులలో సహకరించుట, రామా యణము, మహాభారతము మొదలగు ధర్మగ్రంథముల స్వాధ్యాయము, తన నియమిత ధ్యానసాధన చేసుకొనడం ముఖ్యమైనవి. ఇంటిలో అందరికంటే చిన్నపిల్ల అయినప్పటికీ, కుటుం బంలోని అందరి సభ్యుల బాగోగులను చూసుకునేది. ఎవరికి, ఎప్పుడు, ఏది, ఎంత అవసరమో దానిని చాలా జాగ్రత్తగా గమనించేది.

ఆమె ఇరువురు అన్నలు, దీన్‌దయాళ్ మరియు సున్నరీలాల్ ఆమె గుణములతో సంతుష్టులై ఉండేవారు. వదిన ఆమెను చూసి గర్వపడేది. ఈ మధ్యకాలంలో పెద్దక్క ఓంవతి యొక్క పెళ్లి అయిపోయినది. ఎప్పుడో తప్ప ఆమె వచ్చేది కాదు. ఆమె తన చెల్లెలిని చాలా ప్రేమించేది. అందువల్ల వదినతో, తండ్రితో పట్టుబట్టి లాలిని కొద్దికాలం తనతో పంపించమని బలవంతం చేసేది. ఇక్కడ ఉంటే ఎక్కడికీ వెళ్లదు కదా. స్థలం మారటం వలన ఆమె మనస్సుకు కూడా ప్రశాంతత లభిస్తుంది. ఓంవతి యొక్క మంకుపట్టుకు ఎలాగోలాగా జస్వంతరావు ఒప్పుకునేవారు. భగవతి కొద్దిరోజులు తన అక్క యొక్క అత్తవారింటికి

వెళ్ళివచ్చేది. అక్కడ కూడా ఆమె దినచర్య ఇలాగే ఉండేది. అక్కకి ఇంటిపనులలో సహకరించుట మరియు తన ధ్యానసాధన యొక్క క్రమం యధావిధిగా కొనసాగిస్తూ ఉండేవారు.

ఆ రోజులలో కుటుంబ సభ్యులు ఆమె కొరకు మంచి యోగ్యుడైన వరుడ్ని వెతకటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. పెద్ద అన్న దీన్‌దయాళ్ తండ్రి జస్వంతరావుల మధ్య దీని గురించి విస్తారంగా చర్చలు జరుగుతూ ఉండేవి. ఈసారి లాలి అక్క ఓంవతి ఇంటి నుంచి తన ఇంటికి తిరిగి వచ్చేసరికి కుటుంబం యొక్క దగ్గరి బంధువు కిషన్ ప్రసాద్‌గారు వచ్చి ఉన్నారు. అప్పుడు ఆయన ఒక వరుడి గురించి చెప్తున్నారు. పండిత్ జస్వంతరావు మరియు ఆయన పెద్ద కొడుకు దీన్‌దయాళ్ చాలా ఓర్పుతో, ఉత్సుకతతో ఆయన మాటలు వింటున్నారు. ఆయన చెప్పే మాటలలోని కొన్ని మాటలు భగవతీ చెవిలో కూడా పడ్డాయి. ఆయన ఇలా అంటున్నారు- "జస్వంత్ ఇటువంటి పిల్లవాడు ప్రపంచం అంతా వెతికినా నీకు దొరకడు. వీరు ఆవల్‌ఖేడ్‌లో ఉంటారు. చుట్టుపక్కల ఊళ్లలో వారిది పెద్ద జమిందారి. వీరు వంశపారంపర్యంగానే ధనవంతులు.

ఈ మాటలకు అడ్డుపడుతూ జస్వంతరావు గారు ఇలా అన్నారు. " నా గురించి వారికి ఉన్నది ఉన్నట్లు చెప్పావు కదా? ప్రశ్నకి జవాబుగా కిషన్ ప్రసాద్ ఇలా అన్నారు. 'ఇందులో దాచడానికి ఏం ఉంది? నేను కుర్రాడు యొక్క అన్న రాం ప్రసాద్‌తో మాట్లాడాను. నేను వారికి చెప్పేశాను. జస్వంతరావు యొక్క పూర్వీకులు అహమద్‌పూర్ (ఖైర్, అలీగడ్)లో ఉండేవారు. అక్కడే వారికి ఇల్లు, పంట భూములు ఉండేవి. వారి ముత్తాతల కాలంలో 12 ఊళ్లకి (జోత్‌లకి) జమిందారుగా ఉండేవారు. వారి కుటుంబానికి మంచి పేరు ఉండేది. కానీ వారి తండ్రి శ్రీపరసాదీ లాల్ శర్మ కాలంలో పరిస్థితులు విషమించాయి. రైతుల క్లిష్ట పరిస్థితులు చూసి ఆయన సిస్తు (పన్ను) తీసుకోలేదు. మెల్లి మెల్లిగా జమిందారీ అంతరించి పోయింది."కిషన్ ప్రసాద్ యొక్క ఈ మాటలు అందరూ జాగ్రత్తగా వింటున్నారు.





ఆయన ఇలా కొనసాగించారు. "మీరు నలుగురు అన్నదమ్ములని రాంప్రసాద్‌కి చెప్పాను. జస్వంత శర్మ, బల్వంత శర్మ, రాందయాళ్ శర్మ, వాసుదేవ ప్రసాద్. ఈ నలుగురి అన్నదమ్ముల మధ్య ఒక చెల్లెలు రామశ్రీ ఉండేది. ఆమెకి పెళ్లి అయ్యింది. ఆమె తన కుటుంబాన్ని తాను చూసుకుంటుంది".

కిషన్‌ప్రసాద్ తన ధోరణిలో తాను వేగంగా చెపుతూనే ఉన్నారు. తన ధోరణిలో ఉన్న ఆయన వినేవాళ్ళు వరుడి గురించి తెలుసుకోవడానికి ఉత్సాహపడుతున్నారు అనేది గమనించలేదు.దీనదయాళ్ గుర్తు చేసినప్పుడు ఆయన మాటల ధోరణి మార్చాడు. ఆయన ఇలా అన్నారు. 'అరె! వరుడు గురించి ఏమి అడగాలి? పండిత్ రూప్‌కిశోర్ శర్మగారి కొడుకు. ఇంక పండిత్. రూప్‌కిశోర్ పేరు చుట్టుపక్కలవాళ్లకి తెలుసు. ఆయన సుపుత్రుడే ఈయన. పేరు శ్రీరామ్. తపస్సు, సాధన, చదువు అన్నింట్లోను మొదటే ఉంటాడు. కొన్నాళ్లు ఇక్కడే ఆగ్రాలో ఉండి "సైనిక్" అనే పత్రికలో పని చేశారు. ఇప్పుడు మధురలో ఉండి స్వయంగా పత్రిక నడుపుకుంటున్నారు. కాలదేవత, ఆయన మొదటి భార్యను తీసుకుపోయింది. ఆమెద్వారా ఆయనకి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఓంప్రకాష్, దయావతి మరియు శ్రద్ధ. కానీ మన లాలీ ఎంత గుణవంతురాలంటే అంతా తేలికగానే నిభాయించ గలదు."

కిషన్‌ప్రసాద్ యొక్క ఈ మాటల మీద ఇంటిలో చాలా రోజులు చర్చలు జరిగాయి. రకరకాల ఆలోచనలు, చర్చలు అనేకసార్లు జరిగాయి. మొదటి భార్య చనిపోవుట, తద్వారా ముగ్గురు పిల్లలు ఉండుట అనేది దీన్‌దయాళ్‌కి కొంచెం రుచించలేదు. ఈ విషయం మీద తండ్రి జస్వంతరావుతో చాలాసేపు మాట్లాడాడు. మాటలలోనే ఆయన ఇలాగ కూడా అడిగారు. 'దాదా! నీ జ్యోతిష్యం ఏమి చెప్తోంది'? జవాబుగా జస్వంతరావు గంభీరులై ఇలా అన్నారు. "చూడు, మొదటినుంచి నేను లాలి, దేవీ అంశ అనే నమ్ముతున్నాను. ఆమె వివాహము ఒక సాధారణ వ్యక్తితో పొత్తు కుదరదు. అతను ఎంత పెద్ద ధనవంతుడైనా సరే.

మన లాలికి సుయోగ్యుడైన వరుడు తపోనిష్ఠుడై, ఆధ్యాత్మిక విద్యా జ్ఞాత అవ్వాలి. నాకు ఈ కుర్రవాడు అన్నివిధాల లాలికి తగినవాడు అనే అనిపిస్తున్నాడు. పండిత్ జస్వంతరావు మాటలు దీన్‌దయాళ్‌కు రుచించాయి. చివరకి తండ్రి, పుత్రులిద్దరూ కలిసి కన్య యొక్క వదినకు ఈ విషయాలన్నీ తెలిపి, లాలి అభిప్రాయము తెలుసుకోమని ఆమెను అడిగారు. ఏమి జరిగినా లాలి యొక్క ఇష్టంతోనే జరగాలి అని నిర్ణయించుకున్నారు.

వదిన తన భర్త, మామగార్ల యొక్క ఆజ్ఞానుసారం తన ముద్దుల మరదలితో అన్ని విషయాలు చర్చించింది. ఆమె అన్ని మాటలు చాలా శాంతముగా విన్నది. మాటలు అన్నీ చెప్పడం అయిన తరవాత, ఆమె ఒక్క క్షణం తన అంతర్‌చేతనను ఏకాగ్రం చేసింది. ఈ ఏకాగ్రతతో సత్యము స్పష్టంగా గోచరించింది. ఎవరితో అయితే తన వివాహము గురించి చర్చలు జరుగుతున్నాయో, ఆయన యొక్క పనిలో సహకరించడానికే తను దేహము ధారణ చేసినదని స్పష్టంగా అర్థమైంది. క్రిందటి జన్మలలో భర్తగానూ, మార్గదర్శకుడిగానూ ఉన్న తన ఆరాధ్యదైవమే ఈసారి కూడా తన భర్త కాబోతున్నాడు. తన అంతర్‌చేతన యొక్క విషయాలన్నీ కూడా ఆమె గోప్యంగానే ఉంచింది. ప్రత్యక్షముగా ఆవిడ ఇంతే చెప్పింది. "వదినా! దాదాకి నీవు చెప్పు, ఆయన చెప్పినది నాకు ఇష్టమే. ఆయన చేయబోతున్న దానిలో నా జీవితము మంగళమయంగా అవుతుంది".

లాలి యొక్క ఆ అంగీకారము, స్వీకృతి తెలుసుకొని కుటుంబ మొత్తము ఆనందించింది. ఉత్సాహ తరంగాలు ఇల్లు అంతా వ్యాపించాయి. వరపక్షము నుంచి కూడా స్వీకృతి వచ్చేసింది. మంగళమయి పరిణయము కొరకు ఏర్పాట్లు మొదలు పెట్టారు. (ఫాల్గుణ, శుక్ల, సప్తమి, విక్రమ సంవత్సరం, 2001కి సరియైన) 18 ఫిబ్రవరీ 1945నాడు వివాహము నిశ్చయింపబడినది. పెళ్లిరోజు నిర్ధారింపబడగానే పండిత జస్వంతరావు మనస్సులో ఆనందంతో పాటు ఒక బాధ కూడా కలిగింది. ఆయనకు, జగదంబ పార్వతి పితృగృహము వదిలి భగవాన్





భోలేనాథ దగ్గర నివసించడానికి వెళ్లడానికి సంకల్పం తీసుకున్నదని అనిపించింది. తన బాధను మనస్సులోనే దాచుకుని జస్వంతరావు కూతురి వివాహ ఏర్పాట్లలో మునిగి పోయారు. అందులో గ్రామస్తులైన జ్వాలా ప్రసాద్ గారు చాలా ప్రధాన పాత్ర వహించారు. ఆయన మధ్యవర్తిత్వములోనే ఇవన్నీ జరిగినవి.

అనుకున్న తిధిలో వివాహము సంపన్నమయినది. వివాహము చాలా సాధారణంగా ఎటువంటి ఆడంబరాలు లేకుండా జరిగింది. ఇది మానవత్వమునకు జీవన ఆదర్శాన్ని నిరూపణ చేసే ఋషియుగ్మము యొక్క మంగళ పరిణయము. ఇది తపస్సు మరియు శ్రద్ధ యొక్క కలయిక. జ్ఞానము మరియు భక్తి యొక్క అద్భుతమైన సాయుధ్యము. భగవతీ మరియు శ్రీరామ్ ఈ శుభఘడియలలో తమ ఆదర్శ మార్గాన కలిసి నడవడానికి సంకల్పితులు అయ్యారు. ఆమె ఆరాధ్యుని చరణముల సామీప్యములో భగవతీ జీవితములో ఒక సరికొత్త ఆయామము తెరుచుకుంది. 'మా' యొక్క మాతృత్వము అభివ్యక్తి చెందుతున్నది. మాతృత్వపు సజల భావనలు రూపుదిద్దుకొనుటకు తయారు అవుతున్నాయి.

---


**అవసరం**

గాయత్రి పరివారంలోని ఉత్సాహవంతులైన కర్మచారి యువకులు ఎవరికయితే మార్కెటింగ్‌లో అనుభవం ఉన్నదో, ఇంటి ఇంటికీ వెళ్లి వాఙ్మయ గ్రంథాల ప్రచార, ప్రసారం చేయగలరో వారు అవసరము. వారికి కనీసపు డిగ్రీ అవసరము. బ్రాహ్మణోచితమైన నిర్వహణకి కావాల్సిన పరిస్థితులు ఉంటాయి.

పేరు, చిరునామా, వయస్సు, చేయుపని, తండ్రి పేరు, చిరునామా, ఆయన చేయు పని, కుటుంబ వ్యక్తుల వివరాలు, దీనిని పంపు వ్యక్తి యొక్క రాశి, పాస్‌పోర్టు సైజు ఫోటోతో పాటుగా మిగిలిన వివరాలతో వారి ప్రార్థనా పత్రాన్ని దగ్గరలో ఉన్న గాయత్రీ శక్తి పీఠంలో చూపించి, వారి అనుమతితో పంపించవలసినది.

**వ్యవస్థాపకులు, అఖండ జ్యోతి సంస్థాన్, మధుర.**

## మాతృత్వముతో పాటు చేపట్టబడిన అలౌకిక దాంపత్యము

అమ్మ యొక్క మాతృత్వము ఆవల్‌ఖేడాలో కాలుపెడుతూనే పొంగి పొరలినది. అప్పగింతలయ్యాక పెళ్లివారు ఇక్కడికి తిన్నగా వచ్చారు. పూర్వీకుల గడవ, తన ఆరాధ్యుని జన్మస్థలం మరియు ఆయన యొక్క ప్రారంభిక తపః స్థలంలోకి పెళ్లికూతురిగా పల్లకీ దిగారు మాతాజీ. ఎరుపురంగు జరీ అంచు గల ఎంబ్రాయడరీ చీర కట్టుకున్న అన్ని సౌభాగ్య చిహ్నాములతో దిగుచున్న ఆమె సాక్షాత్తు జగదంబవలెనే అనిపించుచున్నది. హిమవంతుని పుత్రిక పార్వతి తన పితృగృహము వీడి భగవాన్ భోలేనాధ్‌తో పాటు తన అత్తవారింటికి వచ్చే దృశ్యము ఆ క్షణములలో సాకారమైనది. బాలమండలి శివగణముల వలె ఆమెవంక అత్యంతా శ్రద్ధ మరియు ఆశ్చర్యములతో చూచుచున్నారు. తాయిజీ (ఆమె అత్త మరియు పూజ్య గురుదేవుల తల్లి) శుభ శకునములు గల అన్ని లోకాచారములు పూర్తి చేయుటలో నిమగ్నమై ఉన్నది. ఇది పూర్తి చేయుటకు చాలా సమయము తీసుకున్నది. ఒకదాని తర్వాత ఒకటి అన్ని రీతి రివాజులు, విధివిధానాలు పూర్తి అయిపోయాయి.

ఆ తరవాత ఆమెను ఒకచోట చాప వేసి కూర్చోపెట్టారు. పిల్లలు ఆమెను ఇంకా చుట్టబెట్టే ఉన్నారు. ఈ పిల్లలలో దగ్గర బంధువుల పిల్లలతో పాటు దయ మరియు ఓం ప్రకాష్ కూడా ఉన్నారు. శ్రద్ధ అప్పటికి చాలా చిన్నపిల్ల. ఆమె ఈ బాలమండలిలో లేరు. కేవలము ఆశ్చర్యము మాత్రమే. ఈ పిల్లల మనస్సుల్లో మెదలుతున్నది. దీనికి వశీభూతులై వారిలో వారు చాలా నెమ్మదిగా మాట్లాడు కుంటున్నారు. అప్పుడే దయా ముందుకు వెళ్లి దగ్గరగా నుంచుంది. అప్పుడు భగవతి ఆ చిన్నారి చేయి పట్టుకుని, తన దగ్గర కూర్చోబెట్టుకుని, చాలా ప్రేమగా ఇలా అంది. "అమ్మా! నేను నీకు అమ్మను తల్లీ, నా నుంచి నీవు ఏవిషయములోనూ, ఏ విధముగా సంకోచించవలసిన పనిలేదు".

ఈ మాటలు దయకు చాలా ధైర్యానిచ్చాయి. చాలా మెల్లగా





తడబడుతున్న స్వరంతో దయ "అమ్మా" అనిపిలిచింది. ఈ ఒక్క అక్షరము తల్లీ, పుత్రికల ఇరువురి అంతర్ భావనలను ఏకీకృతము చేసింది. అపరిమితమైన తీయదనము వారి జీవితములో ఇంటిలో వెదజల్లబడినది. అమ్మ ఉన్నది అన్న భావన ఎంత ఆశ్వాసన, బలము, విశ్వాసము, నిశ్చింతత, ఆలంబనము, చేయూతనిస్తుందో దయా యొక్క ముఖమండలము మీద స్పష్టంగా కనిపించింది. ప్రసన్నతా దీప్తిని చూసి తెలుసుకోవచ్చు. ఈ కొద్ది కాలంలోనే, ఆమె తన మనస్సులో మా! - మా! అనే ఏకాక్షరీ మహామంత్రము స్మరించుచున్నది. 'మా' యొక్క ప్రేమ యొక్క తరళత ఆమె యొక్క అంతఃస్థలనమును భావసిక్తము చేసినది. ఆమెను చుట్టుకుని, ముడుచుకొని దగ్గరగా కూర్చుంది.

దయ యొక్క ఈ భావముద్ర ఓంప్రకాష్‌ను ఆశ్చర్యంలో పడవేసింది. అతనికి తన చెల్లెలు అకస్మాత్తుగా ఇంత ఆనందంగా ఎందుకు కనిపించుచున్నదో అర్ధం కాలేదు. కొన్ని నిమిషములలోనే ఆమె మీద ఏ మ్యాజిక్ జరిగింది? ఇలా ఆలోచించుకుంటూ అతను కూడా ధైర్యము చేసి ముందుకు వెళ్లాడు. అప్పుడు అతను నిక్కరు, చొక్కా వేసుకుని ఉన్నాడు. కొన్ని అడుగులు వేసి ఆమె దగ్గరకి వెళ్లినుంచున్నాడు. ఇంతలో తాయీజీ అటువైపు నుంచి వెళుతుంది. తన స్వభావానుసారం ఆమె పెద్దగొంతుకతోనే అన్నది. "నుంచుని ఏం చూస్తున్నావు. వంగి మీ అమ్మ కాళ్లు ముట్టుకో". తాయీజీ గొంతుక విని కొద్దిగా జంకుతూ, ఓం ప్రకాష్ వెళ్లి పాదాలకు నమస్కరించాడు.

అతను చరణములను స్పృశిస్తున్నప్పుడే మాతాజీ, "నీవు ఏ క్లాసు చదువుతున్నావు?" అని అడిగారు. చాలా నెమ్మదియైన గొంతుకతో ఓంప్రకాష్ ఈ ప్రశ్నకు జవాబిచ్చాడు. "నా పేరు ఓంప్రకాష్. నేను ఏడవక్లాసు చదువుతున్నాను."ఈ ప్రశ్న జవాబు మాతాపుత్రులిద్దరినీ భావముల కోమల తంతువులతో కలిపింది. తన ప్రధమ కలయిక యొక్క అనుభూతులను గుర్తు చేసుకుని ఈనాడు కూడా ఓంప్రకాష్‌గారి కళ్లు చెమ్మగిల్లుతాయి. ఆయన ఏమంటారంటే, **"కుపుత్రో జాయతే క్వచిదపి కుమాతా నభవతి"** అనే

దానిని సార్ధకం చేస్తూ అమ్మ తన యొక్క ఈ పుత్రుని మీద ఎప్పుడూ కరుణ చూపించేది. లెక్కపెట్టలేనన్ని తప్పులను నవ్వుతూ విస్మరించేది. ఆ క్షమామయి అన్ని అపరాధాలను క్షణంలో క్షమించి, నిరంతరము తన స్వభావమైన కోమలత, మృదులత నాకు పంచి పెట్టేది.''

ఓంప్రకాష్ మరియు దయాలతో కలసి, 'మా' శ్రద్ధను కలిసింది. తన యొక్క ఈ పుత్రికకు పూర్తి ప్రేమను పంచింది. ఆమె మీద అసీమ ప్రేమను కురిపించింది. కొలది రోజులలోనే ఈ ముగ్గురు 'మా'తో కలిసిపోయారు. మాతాజీ కూడా తన హృదయంలో స్థానమిచ్చింది. ఇంటి వాతావరణం ఆమె వచ్చిన కొన్ని రోజులలోనే మారిపోయింది. ఆకురాలు కాలంలోనే వసంత దేవత వచ్చిందా! అన్నట్లు అనిపించింది. ఇంటి పనులు, పిల్లలను చూసుకొనుటలో ఒక విశిష్టత కనిపించేది. అన్ని వైపులా సౌందర్యము, సువ్యవస్థ కనిపించింది. ఈ మార్పు ప్రతీ ఒక్కరి మనః ప్రాణాలను, అంతఃకరణాలను స్పృశించింది. ఈ స్పర్శ అనేకులలో సజల భావనలను రేకెత్తించింది.

తన ఆరాధ్యుని అంతఃచేతన, అంతర్ భావనలతో మొదటే కలిసినది. ఆమె ధ్యానదృశ్యముల యొక్క ప్రతీ క్షణములో, ప్రతీ నిమిషములో ఒక అపూర్వమైన అలౌకికత ఉన్నది. ఇది సామాన్య వివాహితులైన దంపతుల కలయిక కాదు. పతిపత్ని యొక్క సామాన్య సంసారికుల కలయికలాంటి స్థూలముగు లౌకిక దృష్టి ఇక్కడ లేదు. పరమ పురుషుడు, ప్రకృతి మాతాలాంటి అద్భుతమైన కలయిక ఇది. ఈ కలయికలో సర్వేశ్వరుడైన సదాశివుడు మరియు భగవతి మహాశక్తి యొక్క అలౌకికత ఉన్నది. నూతన సృష్టి యొక్కసృజన బీజారోపణ ఈ కలయికలోని క్షణములోనే జరిగినది. ఈశ్వరుని గురించి ధ్యానము మరియు చర్చల మధ్యలో వీరిరువురు కలిసి కూర్చున్నప్పుడు భవిష్యత్తులో జరగబోవు నూతన సంభావనల గురించి చర్చించుకునే వారు. ఆమె ఆరాధ్య దైవము ఆమెను ఈ క్రొత్త భూమికకు తయారు చేస్తున్నారు.

ఇది గురుదేవుల యొక్క తీవ్రసాధనా కాలము. గాయత్రీ మహా పురశ్చరణల





శృంఖల తమ అంతిమ చరణములలో ఉన్నది. అఖండజ్యోతి మాసపత్రిక నియమపూర్వకముగా వెలువడుచున్నది. ఈనాటి విశాలగాయత్రి పరివారము అప్పుడు అఖండ జ్యోతి పరివారముగా అంకురించుచున్నది. దీనిని సవ్యముగా పోషించడనికి, పాలించడానికి, భరించడానికి ఒక తల్లి అవసరము. 'అమ్మ' అనగా ఒకరిద్దరు సంతానానికి జన్మనిచ్చుటకే సీమితము కాదు. జన్మ ఇచ్చినంత మాత్రాన ఎవ్వరూ అమ్మ కాలేరు. తన సంతానాలకు శ్రేష్ట సంస్కారాలను ఇచ్చేదే అమ్మ. వారిలో తమ ప్రాణములు పోసి వారి భావ వికాసము చేయాలి. వారిని విశ్వఉద్యాన వనంలోని శ్రేష్టమైన పుష్పములు గల వృక్షములుగా వికసింపచేయుటకు అవసరమైన ఎరువు మరియు నీటి వ్యవస్థ చేయాలి.

ఈపని అంత సులువైనది కాదు. దీనికొరకు అత్యంత కఠోర సాధన మరియు ఆధ్యాత్మ ఉపార్జిత ఆత్మశక్తి అవసరం. తన రాబోవు కాలానికి అనుసారంగా మాతా భగవతీ ఈ రోజులలో ఇదే చేయుచున్నది. తన ఆరాధ్యుని సంసర్గములో అనేక గోప్య మంత్రములు, బీజాక్షరాలు, యోగము యొక్క గహన ప్రక్రియల జ్ఞానము ఆమెకు ఈ కాలములోనే ఇవ్వబడినవి. ఆమె యొక్క తన విశిష్టమైన సాధనలు ఒకప్పుడు తపస్యులలో ఉత్తముడైన శ్రీరామ్ అఖండ సాధనా దీప ప్రజ్వలను చేసినప్పటి నుంచే మొదలిడినవి. కానీ ఇక్కడ ఆమె సాధనాకాలము చాలా తక్కువ ఉన్నది. అఖండ జ్యోతి యొక్క ప్రచురణ వల్ల పరమపూజ్య గురుదేవులు మధురలో ఉండడము అనివార్యము అయినది. మొదట కొన్ని సంచికలు ఆగ్రా నుంచి ప్రచురించిన తరవాత ఇప్పుడు అఖండజ్యోతి మధుర నుంచి ప్రచురింప బడుతోంది. సాధకులు, జిజ్ఞాసువులు, ఆగంతకుల యొక్క రాక పెరిగింది. మధురలో ముందు తీసుకున్న అద్దె ఇల్లు ఇరుకైనది. నూతన పరిస్థితులకు అనురూపంగా నేడు ఉన్న అఖండ జ్యోతి ఇల్లు అద్దెకు తీసుకున్నారు. మాతా భగవతీ, తాయీజీ పిల్లలు తన ఆరాధ్యునితో పాటు, అఖండ జ్యోతి సంస్థాన్ (నేడు ఘియామండీలో ఉన్న ఇల్లు) యొక్క ప్రాంగణములోకి వచ్చి నివసించారు.

## తపోభూమి యొక్క స్వర్ణజయంతి సంవత్సరంలా గురుసత్తా యొక్క విగ్రహ స్థాపనా సమారోహము

ఈ సంవత్సరము గాయత్రి తపోభూమి స్థాపించబడిన స్వర్ణజయంతి సంవత్సరము. 24 లక్షల 24 మహాపురశ్చరణలు సంపూర్ణంగా పూర్తి చేసి పరమపూజ్య గురుదేవులు దీని యొక్క పూర్ణాహుతి, తల్లి ఆద్యశక్తి గాయత్రి యొక్క విగ్రహ స్థాపన గాయత్రి జయంతి, 22 జూన్ 1953 నాడు గాయత్రి తపోభూమిలో చేసారు. ఇంతకు ముందు 24 రోజులు నీరు మాత్రే తీసుకుని ఉపవాసం చేసారు. తపస్సు యొక్క పృష్టభూమిలోఈ విరాట్ అఖిల విశ్వ గాయత్రి పరివారం నిలబడింది. ఈ స్వర్ణజయంతి సంవత్సరంలో గాయత్రి మహామంత్ర లేఖనము అభియానాన్ని తీవ్రగతి ఇవ్వబడుతోంది. దీనివల్ల మొత్తం భారతదేశంలో గాయత్రిమయ వాతావరణం తయారవుతుంది. అన్ని భాషలలో ఈ మంత్రలేఖన పుస్తకాలు గాయత్రి తపోభూమిలో దొరకుతాయి. దీనితో పాటు జ్ఞానమందిరాల స్థాపన కూడా జరుగుతుంది. శరత్ పూర్ణిమ (21 అక్టోబరు) శుభసందర్భంలో గాయత్రి తపోభూమిలో ఆద్యగాయత్రి దేవి విగ్రహం యొక్క రెండువైపులా రెండు కక్షలలో పరమపూజ్య గురుదేవులు, పరమ వందనీయ మాతాజీ యొక్క విగ్రహాల యొక్క స్థాపన ఒక సాదా శపథ ఆయోజనతో చేస్తున్నారు. 20,21,22 అక్టోబరు తారీఖులలో జరగబోయే ఈ కార్యక్రమానికి ప్రాణవంతులైన కార్యకర్తలు ఎవరైతే విశిష్టమైన బాధ్యతలు స్వీకరించగలరో వారిని రావలసిందిగా ఆహ్వానిస్తున్నారు. ఇందులో కనీసము 100 మంది వ్యక్తుల చేత మంత్ర లేఖనము చేయించుట, మిషన్ యొక్క నాలుగు పత్రికల్ని కనీసం ఏభై మంది పాఠకుల్ని పెంచడం, తన తపస్సు యొక్క పరిమాణాన్ని పెంచుట, సప్త ఆందోళనలలో ఏదో రెండు ఆందోళనలు ఈ సంవత్సరంలో పూర్తిచేయటానికి దగ్గరగా తీసుకురావాలి. అంతేకాక స్వయంగా సమయదానం సంవత్సరానికి 3 నెలలు ఆ క్షేత్రంలో కాని, బయటగాని ఇవ్వవలెను. ఈ విశేషమైన బాధ్యతని ఎవరైతే నిర్వహించగలరో వారే ఇందులకు రావలసింది. ఇది జన ఆందోళన కాదు. శపథం తీసుకుని, ప్రాణాల్ని పణంగాపెట్టే సంకల్ప అనుష్టానము. ఈ సంకల్పాన్ని తీసుకుని ఏ సాధకులు గాయత్రి తపోభూమికి వస్తున్నారో వారు వస్తున్న సూచనను గాయత్రి తపోభూమి, మధురకు త్వరలో పంపించవలసింది.





## కుటుంబానికే కాదు అందరికీ మాతాజీయే

అఖండ జ్యోతి సంస్థానం యొక్క ప్రాంగణంలో మాతా భగవతీ అందరికీ "మాతాజీ" అయింది. చుట్టుప్రక్కలున్న పిల్లలేకాక, అఖండ జ్యోతి కార్యాలయానికి వచ్చి వెళ్ళే వారందరూ ఆమెను మాతాజీ అనటం మొదలెట్టారు. ఇక్కడికి రాగానే ఆమె అనేక బాధ్యతలను ఒకేసారి తీసుకుంది. ప్రేమ, సదాశయములు, సహిష్ణుత, శ్రమశీలత యొక్క ప్రకాశ కిరణముల పుంజము ఆమె వ్యక్తిత్వమును ఇంకా ఎక్కువగా కాంతివంతం చేయసాగింది. ఆమె అందరికంటే చివర పడుకుని అందరికంటే ముందు లేచేది. ఆమె నిద్రలేచే సమయం నిశ్చితముగా ఉన్నప్పటికి నిద్రకు ఉపక్రమించే కాలం స్థిరంగా ఉండేదికాదు. ఎందువల్లనంటే ప్రతిరోజు క్రొత్తక్రొత్త పనులు వచ్చి కాలాతీతమయ్యేది. ఏపనీ లేకపోయినా సమయా సమయాలు చూడకుండా వచ్చే ఆగంతకులకు భోజన వసతి ఏర్పాటు చేయటంలోనే సరిపోయేది. రాత్రి పడుకోవటానికి ఆలస్యం అగుటకు కారణం ఏమి అయినా ఆమె ఖచ్చితంగా 3గంటలకు నియమపూర్వకంగా మేలుకొనేది.

నిద్రలేచాక నిత్యకర్మలు పూర్తిచేసుకుని ఆమె యోగసాధనకు కూర్చునేది. ఆమె పూజావేదిక మీద ఎల్లప్పుడూ పరమపూజ్య గురుదేవులు మరియు గాయత్రీమాత చిత్రము ప్రతిష్టితమై ఉండేవి. వారే ఆమె యొక్క జీవిత సర్వస్వం, ఆరాధ్యదైవాలు. తన ఆరాధ్య దైవమైన భర్తలోనే ఆమె జగన్మాత గాయత్రి యొక్క అనుభూతి పొందేది. ఈ పటము యొక్క పంచోపచార పూజ చేశాక ఆమె కొన్ని విశిష్ట ప్రాణాయామ ప్రక్రియలు చేసేది. అవి పూర్తైపోగానే గాయత్రి మంత్ర జపం ఆమె అంతశ్చేతనలో జరగటం మొదలెట్టేది. ఆమె కఠిన సాధనలతో జాగృతమూ, చైతన్యమూ అయిన గాయత్రీ మహా మంత్రం యొక్క ప్రతి బీజాక్షరము యొక్క స్ఫోటన ఆమె అస్థిత్వం యొక్క విభిన్న గుహ్య కేంద్రములలో

జరుగుతూ ఉండేది. ఆమె చేసే గాయత్రీ జపము ఈ అద్భుత ప్రణాళికలో జరిగేది. అనంతరం ఆమె ధ్యానస్థమయ్యేది. ధ్యానము యొక్క భావదశలో తన మహాశక్తి స్వరూపం యొక్క పరిపూర్ణతలో నిమగ్నమై ఉండేది. సాధన యొక్క ఈక్రమము సాధారణంగా సూర్యోదయము వరకు జరిగేది.

ఆ తరువాత ఇంటి పనులు, కార్యాలయము యొక్క మిగతా బాధ్యతలూ మొదలయ్యేవి. ఈ పనులను కూడా ఆమె ఖచ్చితంగా యోగ సాధనలకంటే తక్కువగా తీసుకునేది కాదు. ఏ పని అయినా సరే అది చిన్నది అయినా పెద్దది అయినా నిజమైన భక్తి భావముతో భగవానునికి అర్పణచేసి చేస్తే అది నిజమైన యోగ సాధనగా మారుతుంది అని చెప్తూ ఉండేది. తద్వారా ధ్యాన సమాధిలో జరిగేటట్టే యోగ విభూతులు ప్రకటితమౌతాయి. మాతాజీ యొక్క ఈ మాటలు శబ్దములు మాత్రమే కాదు. ఆమె అనుభూతుల యొక్క సత్యదర్శనం. తను చేసే ప్రతిపని ద్వారా ఆమె నిరంతరం సాధన చేస్తూ ఉండేది. స్వార్థము మరియు అహంకారముల విషాక్తత వల్ల సాధారణముగా మనం చేసే ప్రతిపనీకూడా కలుషితమౌతుందని ఆమె అంటూ ఉండేది. ఈ రెండు ఉన్నంత వరకు ఏ పనీకూడా యోగముగా మారదు. వీటి బదులు తమ ఆరాధ్యుని పట్ల నిష్ఠ మరియు సమర్పణా భావనలు పనిలో సమావిష్టమైతే అంతా మారుతుంది. అటువంటి స్థితిలో ఎవరైనా ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా అంట్లుతోమటం, చీపురుపట్టి ఊడవటం, కడగటంలాంటి తుచ్ఛము అనుకునేటటువంటి పనులు కూడా ధ్యాన సాధనగా మారతాయి.

ఈ అనుభవం యొక్క సత్యము ఆమె జీవితంలో రోజూ ప్రకటిత మయ్యేది. అంట్లుతోమటం, ఇల్లు ఊడ్చటంతొ పనులు మొదలెట్టి వండటం, అందరికి వడ్డించటంకూడా తానే స్వయంగా చేసేవారు. ఇంట్లో కుటుంబ సభ్యులేకాక వచ్చిపోయే వారి సంఖ్య ఎప్పుడూ ఉండేది. వచ్చేవారి సంఖ్య ఖచ్చితంగా తెలిసేదికాదు. ఒకసారి 5,10మంది అయితే ఒకొక్కసారి 30,40మంది





వరకుఅయ్యేవారు. ఎలాంటి పరిస్థితి అయినా వీరందరికీ భోజన వ్యవస్థ అన్నపూర్ణవలె మాతాజీయే చేయవలసి వచ్చేది. తన యొక్క ఈ బాధ్యతలను ఆమెచాలా ఉత్సాహంగా నిర్వర్తించేది. భోజనము చేసే వారికి వండిన భోజ్య పదార్థాలతోపాటు తల్లి ప్రేమ యొక్క అలౌకిక ప్రేమకూడా లభించేది. నిరంతరం శ్రమపడాల్సి వచ్చేటటువంటి ఇంటి పనులలో ఎప్పుడూ ఆమె విసుక్కోవటం కానీ కోపగించు కోవటంకాని చేయటం ఎవరూ చూడలేదు. స్నేహమయ చిరునవ్వుతో ఆమె నిరంతం పనులలో నిమగ్నమై ఉండేవారు.

ఇంటి పనులు అధికమవటం వలన పరమపూజ్య గురుదేవులు మాతాజీకి సహకరించడానికి ఒక మహిళను ఏర్పరచారు. మధురలోని బైరాగ్‌పూరా పేటలో నివశించే ఒక భర్తృ విహీనురాలు ఈమె. ఒక ఇరుకు గదిలో తన చిన్నిపిల్లవాడితొ ఏ విధమైన ఆధారం లేక ఆర్థిక సహాయం లేకుండా ఉన్న ఒక మహిళ. ఆమెను పనులకు నియోగించుకున్నారు. అప్పుడామె వయస్సు 20, 22 సంవత్సరాలు ఉండి ఉండవచ్చును. కానీ పేదరికం వల్ల ఆ చిన్న వయస్సులోనే ఆమె వృద్ధురాలుగా కనిపించేది. పొడుగైన చామనఛాయకల ఈ మహిళ కాలిన కర్రవలె కనపడేది. బలహీనతవలన ఆమె కళ్ళు, బుగ్గలు లోతుకు పోయాయి. ఆమె పేరు గులాబీ. కానీ అఖండజ్యోతి సంస్థానములో ప్రతిమాటకి ఆమె 'ఏజూ' అనే అలవాటువలన ఆమె పేరు 'ఏజూ' అని పెట్టేశారు. అందరూ ఆమెను ఆపేరుతోనే పిలిచేవారు.

'ఏజూ' కొన్ని రోజులలోనే మాతాజీ యొక్క అత్యంత ప్రియ సహాయకురాలిగా మారింది. ఆమె యొక్క ఆరోగ్యం పట్ల, ఆహారం పట్ల మాతాజీ శ్రద్ధ వహించటం వలన కొలది రోజులలోనే దీనముగా, బలహీనముగా ఉండే ఆమె ఆరోగ్యంగా, పుష్టిగా, అందంగా కనిపించటం మొదలిడింది. వీధిలొ ఇష్టమొచ్చినట్లు తిరిగే ఆమె కొడుకును మాతాజీ బడిలో చేర్పించెను. ఆమె, ఆమె కొడుకు ఇద్దరూ ధన్యులయ్యారు. 'ఏజూ' యొక్క సహకారం వలన పనితీవ్రత పెరిగిందేకానీ

మాతాజీ పడే శ్రమలో ఏమీ తగ్గుదల రాలేదు. ఆమె ఇంటి యొక్క సామాన్య పనులలో కాక అఖండజ్యోతి కార్యాలయములోని పనులలో కూడా సహకరించేది. పరిజనులకు అఖండ జ్యోతి ప్రతిక యొక్క రేఫర్‌లమీద స్టాంపు లంటించటం, పంపించటం బాధ్యత తనే స్వీకరించారు.

పత్రిక చదివేవారు మరియు పరిజనుల యొక్క ఉత్తరాలు కార్యాలయానికి వస్తూ ఉండేవి. వాటికి జవాబివ్వటానికి గురుదేవులకి సహాయం చేయుట మాతాజీకి అత్యంత ప్రియమైన పని. గురుదేవుల దగ్గిర కూర్చుని తన ముందు ఉత్తరముల రాసి పెట్టుకునేది. ఒక్కొక్క ఉత్తరం గురుదేవులకు చదివి వినిపించేది. ఆయన జవాబిచ్చేవారు. పత్రోత్తరముల ఈపని చాలా తీవ్రగతిలో జరిగింది. మాతాజీ ఉత్తరం చదువుతున్నప్పుడే గురుదేవులు దానికి జవాబిచ్చేసేవారు. ఒక్కసిట్టింగ్‌లో సుమారు 100 ఉత్తరములకు జవాబివ్వటం అయిపోయేది. ఆరోజులు గుర్తుచేసుకుంటూ మాతాజీ ఇలా అనేది -" గురుదేవులు రోజల్లా తీరికలేకుండా పని చేసేవారు. ఆయన రాత్రంతా సాధనా, సమాధిలో గడిపేవారు. ఈ ఉత్తరములురాసే సమయంలోనే నేనూ- ఆయనా కలుసుకునేవారము. ఆక్షణాలలో అప్పుడప్పుడు ఇంటి విషయాలు మాట్లాడుకోవటానికి వీలుండేది.

ఇంటివిషయాలు, కుంటుంబ విషయాల నుండి గురుదేవులు నిశ్చింతగా ఉండేలా మాతాజీయే పూర్తి బాధ్యత వహించారు.. బంధువులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మొదలగు వచ్చే వారి మంచి చెడ్డలేకాక తగిన మర్యాదలు, ఆహారం గురించికూడా పూర్తి బాధ్యత ఆమె ఒంటరిగా నిభాయించుకునేది. ఆమె యొక్క ప్రేమపూర్ణ వ్యవహారం కుటుంబ సభ్యులను మరియు బంధువులను సంతృప్తి పరచేవారు. అఖండ జ్యోతి సంస్థానములో నివాసమున్న ఈ మొదటి సంవత్సరాలలోనే ఆమె ఇద్దరి బిడ్డలకి జన్మనిచ్చింది. ఆమె పవిత్ర గర్భమునుండి ముందు మృత్యుంజయ శర్మ ఆతరువాత శైలబాల జన్మించారు. విశ్వ జనని తన గర్భములో పెంచిన ఈ విశిష్ట ఆత్మలు నిజముగా ధన్యులే.





ఇంటిలో ఈ పిల్లలను ఆమె సతీష్ మరియు శైలో అని పిలిచేవారు. కుటుంబ సభ్యులు వీరిని ఈ పేర్లతోనే పిలిచేవారు. తన పిల్లల భావ వికాశ శిక్షణతోపాటు ఆమె దైనందిన క్రియాకలాపాలు యధావిధిగా కొనసాగాయి.

ఆరోజులలో ఆమె పనిచేసే వేగం, పరిమాణము చూసి బంధువులు, కుటుంబ సభ్యులు ఆశ్చర్య చకితులయ్యేవారు. వారికి ఆశ్చర్యమేమిటంటే మాతాజీ ఇంత పని చేస్తున్నా ఎందుకు అలసిపోరు? ఒక్కొక్కసారి ఆమె చేసే పని అనేక వ్యక్తులు సామూహికంగా శ్రమపడి చేస్తేనేకానీ అయ్యేదికాదు.

ఏజూ ఒక్కొక్కసారి ఆమె రాత్రి - పగలు ఇలా పనిలో నిమగ్నమైఉండే రహస్యాన్ని అడిగేది. ఈప్రశ్నకు జవాబుగా మాతాజీ నవ్వేసేది. ఒక్కోసారి గంభీరురాలై ఇలా చెప్పేవారు " **మనసులో సమర్పణ తీవ్రముగా ఉంటే వజ్రము కూడా పువ్వువలే మారుతుంది.**" నేను చేసే ఏపని అయినా అది అంట్లు తోమటం కానీ ఊడవటం కానీ లేక ఆచార్యజీ దగ్గర కూర్చుని ఉత్తరాలు వ్రాయటానికి సహాయ పడటంకానీ నన్ను నేను ఆయన చరణాలకు అర్పించుకునే విధానాలు మాత్రమే. నేను ఎంత ఎక్కువ పని చేస్తే నన్ను నేను ఆయనకు అంత ఎక్కువగా సమర్పించు కుంటున్నాను అని అనిపిస్తుంది. ఇలాగ అనేక పనుల మధ్యన ఆమె మాతృత్వము కూడా తీవ్రగతిలో విస్తరణ పొందు చున్నది. ఆమె వాత్సల్య సంవేదన నిరంతరం వికశించుచున్నది.

మహా యోగిని లల్లేశ్వరి కాశ్మీర దేశపు అతి గొప్ప సాధిక. ఆమె సాధన 14వ శతాబ్దములో కాశ్మీరాన్నే కాక ఆసియాలోని అతి పెద్ద భూభాగాన్ని ప్రభావితం చేసింది. ఒకసారి ఆమె మహాత్ముల మధ్యలో కూర్చునున్నది. ఒక జిజ్ఞాస కల్గిన మహాత్ముడు ఆమెనిలా అడిగాడు 'సర్వశ్రేష్ట ప్రకాశమేది? జగద్విఖ్యాతమైన తీర్ధమేది? సర్వోత్తముడైన బంధువు ఎవరు? అనంత సుఖమునకు మార్గమెట్టిది? అని. అనేకులు రకరకాల జవాబులిచ్చారు. కానీ అవి ఎవరికీ నచ్చలేదు. లల్లేశ్వరి సహజముగా ఇలా జవాబిచ్చింది 'ఆత్మజ్ఞానమే సర్వశ్రేష్ట ప్రకాశం. ఆత్మలోనే లీనమై ఉండుట అతి పవిత్ర తీర్ధం. ఈశ్వరుడే సర్వోత్తమ బంధువు. ఈశ్వరమయ మవటమే పరమ సుఖం.

## మాతృత్వపు పైట చెంగు విస్తరించినది

మాతృత్వ విస్తారము యొక్క సజల సంవేదనా స్పర్శతో వచ్చి వేళ్ళే వారు అప్రయత్నంగానే తన్మయులయ్యేవారు. అఖండజ్యోతి సంస్థానమునకు వచ్చిన వారు తమ సొంత తల్లి వద్దకు వచ్చిన అనుభూతికి లోనయ్యేవారు. వీరిలో ఎంతోమందికి మాతాజీ వారి అమ్మకంటే ఎక్కువ ప్రేమ మూర్తా! అని అనిపిస్తుంది. సొంత తల్లి అయినా అప్పుడప్పుడు అలసటకి, విసుగుకి లేక పనిలో వ్యస్తత వలన తన పిల్లలను పట్టించుకోకపోవచ్చుగాని మాతాజీ యొక్క ప్రేమలో ఎప్పుడూ తగ్గుదల రాలేదు. సొంత తల్లే పిల్లలు పెద్దయ్యాక అంతగా పట్టించుకోదు. కానీ మాతాజీకి పిల్లలు పిల్లలే, వారు పెద్దవారు కావచ్చు, చిన్న వారుకావచ్చు. అసలామె తన పిల్లలను చూసుకొనుటకే అవతరించిందా అనిపించేది.

ఇల్లు , కుటుంబ బాధ్యత కానీ, కార్యాలయములో ఉన్న పని వత్తిడికానీ ఎంత ఉన్నా మాతాజీ యొక్క మాతృత్వపు పైట చెరగు ఎన్నటికీ చిన్నదయ్యేదేకాదు. రోజురోజుకు అది విస్తరించుచూ వ్యాపించుచున్నది. ఈరోజులలోనే ఆమె ఓంప్రకాశ్ మరియు దయ యొక్క జీవితాలను సవరించింది. సతీష్(మృత్యుంజయశర్మ) మరియు శైలో( శైలబాల)కూడా పెద్దవారవుతున్నారు.వారి చదువు సంధ్యల గురించికూడా ఆమె చూసుకోవల్సి వచ్చేది. సాధారణంగా పిల్లలు అల్లరి చేస్తారు, విసిగిస్తారు. ఈ పిల్లలూ అలాంటి వారే. కాని మాతాజీకి కొట్టడం, తిట్టడంమీద నమ్మకం లేదు. అలసట లేకుండా ప్రేమతో పిల్లలకి నచ్చచెప్పటమే ఆమె విశ్వాసము. ఏరోజు వారికి విషయం పూర్తిగా అర్థమౌతుందో ఆరోజే వారు అల్లరి చెయ్యటం మాని వేస్తారు.

దీనిని ఆచరించటం చెప్పినంత సులభం కాదు. ఇది చాలా కష్టసాధ్యం మరియు విసుగుతో కూడినపని. దీనికొరకు చాలా సహనం, ధైర్యము మరియు ప్రేమ





అవసరం. అప్పుడప్పుడు చాలా కఠినమైన పరిస్థితులు ఏర్పడతాయి. మాతాజీ యొక్క మాతృత్వంకూడా కొన్ని క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొనవల్సి వచ్చింది. అది 1951వ సంవత్సరం, మార్చినెల. ఓంప్రకాశ్ ఇంటర్ పరీక్షలు వ్రాస్తున్నాడు. రెండవ మీటింగ్‌లో ఇంగ్లీష్ రెండవ పేపరు వ్రాయాలి. తన గదిలో కూర్చుని చదువుకుంటున్నాడు. పొద్దున సుమారు 7.30 అయ్యుంటుంది. అబ్దుల్ లతీఫ్ ట్రేడిల్ మిషన్ నడుపుతున్నాడు. మాతాజీ బంధువులలో ఒకరైన 'చందా' కంపోజ్ చేస్తున్నారు. ఇంతలో సతీష్ పైనుండి వచ్చారు. ఆయన చెయ్యి ప్రమాదవశాత్తు మిషన్‌లో పడింది.

భయ్యా!!! చందా గట్టిగా అరిచాడు. ఓంప్రకాష్ పరిగెట్టుకుంటూ వచ్చాడు. సతీష్ మౌనంగా ఉండటం చూశాడు. ఆయనని ఒళ్ళోకి తీసుకుని శిరస్సును చేతితో నిమిరారు. ఆయనకు దెబ్బ తలకి తగిలిందేమో అనిపించింది. అప్పుడు చందా ఏడుస్తూ భయ్యా!! చెయ్యి!! చేతిని చూస్తే అరచేయి సగం తెగిపోయి వేళ్ళు వేలాడుతున్నవని గమనించారు. ఈ హృదయ విదారక దృశ్యము చూసి ఆయన తాయిజీని మరియు మాతాజీని పిలిచారు. ఇరువురూ పరుగుపరుగున వచ్చిరి. ఓంప్రకాష్ నిక్కరూ, బనియనూ రెండూ నెత్తురుతో తడిసిపోయి ఉన్నవి. మధురలో సివిల్ సర్జన్ ఎస్.కె. ముఖర్జీకి చూపించారు. ఆయన ఆగ్రాకి తీసికెళ్ళమని సలహా ఇచ్చారు. అంతేకాక ముఖర్జీగారు చెయ్యి తీసివేయవలసి వస్తుందని అనుమానంగా చెప్పారు.

ఈలోపుగా పరమపూజ్య గురుదేవులుకూడా వచ్చేశారు. ఆయనతోపాటు రఘునాథ్ అగర్వాల్, శ్యామలాల్ మరియు కాంపౌండర్ జగదీష్ యొక్క తమ్ముడు లక్ష్మణ్‌కూడా ఉన్నారు.మందువేసి కట్టుకట్టి ఇంజక్షన్‌కూడా ఇచ్చారు. సతీష్ స్పృహలో లేరు. ఎవరికీ ఏమి చెయ్యాలో పాలుపోవటంలేదు. అప్పుడు మాతాజీ డాక్టరు ముఖర్జీతో ఇలా అనెను- " డాక్టరుగారు మీరు భగవంతునిపై

నమ్మకముంచి ఇక్కడే ఏమి చేయగలరో చెయ్యండి''. పూజ్య గురుదేవులు కూడా మాతాజీ మాటలను సమర్ధించారు. శస్త్రచికిత్స చేశారు. మాతాజీ చాలా ధైర్యంగా ఆపరేషన్ ధియేటర్ బయట నుంచునున్నది. కొద్దిసేపటిలో శస్త్రచికిత్స పూర్తైంది. సతీష్‌ను వార్డులోకి తెచ్చారు. పరిస్థితులు చక్కబడుటకు చాలా రోజులు పట్టింది. ఈ సంఘటన మచ్చ ఈనాటికీ మృత్యుంజయ శర్మ చేతిమీదున్నది. కానీ మాతాజీ మమకారం పెరుగుతూ ఉన్నది. ఆమె చాలా ఓర్పుతో పిల్లల వ్యక్తిత్వ నిర్మాణం చేయుచున్నది.

మాతాజీ మమకారం ఆరోజులలో చాలా వైపులకు విస్తరించేది. ఆమెకు సతీష్, శైలో అంటే ఎంత ప్రేమ ఉండేదో అంతే ప్రేమ అబ్దుల్ లతీఫ్‌మీద కూడా ఉండేది. ఈ ముస్లిము యువకుడు అఖండ జ్యోతి సంస్థాన్‌లో మెషిన్ మెన్‌గా పనిచేసేవాడు. పత్రిక అచ్చు అయ్యేటట్లు చూసేవాడు. (అ॥జ్యో॥పే.నెం.22)తన కుటుంబ సభ్యులతోపాటు మాతాజీ అతనికి భోజన వ్యవస్థకూడా చూసేది. చాలా నియమం ప్రకారం మధ్యమధ్యలో టీ, ఫలహారాలు కూడా పంపిస్తూ ఉండేది. ఆమె యొక్క వ్యవహారం వచ్చే బంధువులకి నచ్చేదికాదు. కొందరు నిర్మొహమాటంగా ఇలా అనేవారు - '' అబ్దుల్ లతీఫ్ భోజన వ్యవస్థ చెయ్యటం తప్పుకాదు. కానీ కనీసం మీరతని పాత్రలు వేరుగా ఉంచాలి. మనం బ్రాహ్మణులంకదా! కొంత ఆచార వ్యవహారములు జాగ్రత్తగా పాటించాలి''. బంధువుల ఈ మాటలకి ఆమె జవాబుగా ఇలా అనేవారు ''మడి ఆచారము అనగా అంటరానితనం కాదు. మన ఆలోచనలు, పనులు దోషరహితంగా పవిత్రంగా ఉండాలని అర్ధం అని వివరించారు.

ఆమె యొక్క ఈమాటలు ఎవరికీ అర్ధమయ్యేవికావు. ఆమె చాలా వివరించి చెప్పినప్పటికి బంధువులిలా వత్తిడి తెస్తూనే ఉన్నారు. తమయొక్క సనాతన ఛాందసాన్ని ఆమె నెత్తిన రుద్దడానికి ప్రయత్నించేవారు. బంధువుల నుండి





పెరుగుతున్న వత్తిడి ఆమె వద్దపనిచేసే ఏజూకూడా వారిని మీరు ఎందుకు ఒప్పుకోరు? అని అడిగేటట్లుచేసింది. వారు నిజమే చెపుతున్నారుకదా! అతను మహ్మదీయుడేకదా! అతని గిన్నెలు వేరుగా పెట్టటంలో తప్పేమిటి? ఏజూ యొక్క ఈ మాటలు మాతాజీని బాధించాయి. ఆమె లేచి వెళ్ళి అబ్దుల్‌లతీఫ్ తినేసి వదిలేసి గిన్నెలు పెట్టిఉన్న గదిలోకి వెళ్ళింది. ఆఎంగిలి గిన్నెలను అంట్లుతోమే చోటుకి తీసుకొచ్చింది. ఏజూ ఇంకా ఏదైనా అర్ధం చేసుకోవటానికి ముందే ఆమె ఇలా అన్నది. '' ఇన్ని రోజులబట్టీ నువ్వు నాదగ్గిరున్నావు. కానీ నీకు నేను ఏమీ అర్ధకాలేదు. నేను కేవలం తల్లిని. హిందువులకీ తల్లినే, మహ్మదీయులకీ కూడా తల్లినే. నాకు ఓంప్రకాష్, సతీష్ ఎలాగో అలాగే అబ్దుల్‌లతీఫ్‌కూడా అంతే.

ఆమె మాటలు విన్న ఏజూ దిగ్భ్రాంతి చెందింది. కొంతసేపటి వరకు ఏమి చెప్పాలో తెలియలేదు. ఆమె జవాబిచ్చేలోపు మాతాజీ అబ్దుల్‌లతీఫ్ యొక్క ఎంగిలి గిన్నెలను తన చేతులతోనే కడిగేసింది. ఏజూకి ఆవిడ మానవ మాత్రురాలిగ కనిపించలేదు. దేవత అనిపించింది. కొన్ని రోజుల తరువాత ఈ విషయం అబ్దుల్ లతీఫ్‌కి ఎలా తెలిసిందో తెలిసింది. అంతావిన్న అతనికన్నులలో కన్నీరు ఉబికింది. కన్నీరు నిండిన కళ్ళతో రెండు చేతులూ జోడించి మాతాజీకి నమస్కారం చేస్తూ ఇలా అనెను '' మీరు నిజంగా అమ్మే. మీస్థాయి దేవదూతలకంటే పెద్దది. మీరు ఫాతిమా బి కంటే పవిత్రురాలు.'' చేతులు జోడిస్తూ ఇలాంటి ఎన్నో మాటలు అతను భావవిహ్వాలుడై అన్నాడు. ఆమె అక్కడనుండి వెళ్ళిపోయిన తరువాత ఆమె నుంచున్న స్థలం నుండి మట్టిని తీసుకుని శిరస్సున ధరించాడు. సాష్టాంగ ప్రణామం ఆచరించాడు.

కొన్ని విలక్షణ క్షణాలలో మాతృత్వం యొక్క ఈఅనంత విస్తార పరిచయము ఆమె స్వయంగాకూడా ఇచ్చేది. ఒకసారి ఒక ప్రఖర గాయత్రీ సాధకుడైన రామసంజీవ అఖండ జ్యోతి సంస్థానమునకు వచ్చెను. గత కొద్ది

సంవత్సరములనుండి అనేక కఠోర నియమములు పాటిస్తూ ఆయన గాయత్రీ అనుష్టానం చేయుచుండెను. అఖండజ్యోతి సంస్థానమునకు వచ్చినప్పుడు మాతాజీ వడ్డించిన భోజనం తినే సౌభాగ్యం పొందెను. భోజనం చేస్తూ మాతాజీని చూస్తూ ఆయన ఏదో అనుభూతులకు లోనైరి. ఎందుకో హఠాత్తుగా ఆయన నోటినుండి "అమ్మా! నీవు ఎటువంటి అమ్మవు?" అనే ప్రశ్న వెలువడింది. ఈప్రశ్నకు జవాబుగా మాతాజీ " నాయనా! తల్లి అలాగ ఇలాగ ఉండదు. అమ్మ అమ్మే." తరువాత మెల్లిగా ఇలా అంది. " నేను నిజంగానే అమ్మను నాయనా. గురుదేవుల పత్ని రూపంలో తల్లినికాను. కేవలం సతీషు మరియు శైలా యొక్క తల్లినికాను. అందరి అమ్మనూ నేనే." మాతాజీ ఈ మాటలు విన్న గాయత్రీ ప్రఖర సాధకుడైన రామసంజీవునకు ఈరోజు గాయత్రీ తత్త్వము, సత్యము సాక్షాత్కరించిందా! అని అనిపించింది. గాయత్రీమాత తనముందే నిలబడి ఉన్నదని అనిపించింది. తరువాత ఆయన యొక్క సక్రియ ప్రేరణతోనే గాయత్రీ తపోభూమి నిర్మించబడింది.

**సోదరి నివేదిత స్వామీ వివేకానందునితో కాళిమాత యొక్క తాత్త్విక స్వరూపమును తెలుసు కొనుటకు ఒక పశ్న అడిగింది. స్వామీజీ ఆపశ్న విని కొన్ని క్షణాలు ఆలోచనలలో నిమగ్నమయ్యారు. తరువాత నెమ్మదిగా ఇలా అన్నారు. ఇది తెలుసుకొనుట అంత తేలికకాదు. అయినా నీకు మాతృత్వం తెలుసుకొనుటకు నిజమైన కోరికుంటే ఈదేశపు స్త్రీలను మాతృ భావనతో సేవించు. నీకు తత్త్వబోధ జరుగుతుంది. నివేదిత అటులనే చేసెను. ఈసాధనలో ఒకరోజు ఆమెకు కాళీమాత స్వరూపం యొక్క తత్త్వానుభూతి అయినది. తనయొక్క సుప్రసిద్ధ కవిత " కాళి ది మదర్"లో ఈ అనుభూతిని వివరించింది.**





# యుగశక్తి ప్రాణప్రతిష్ఠ గాయత్రీ తపోభూమిలో

గాయత్రీ తపోభూమి నిర్మాణం చేయవలెననే మూల ప్రేరణ మాతాజీ అంతఃకరణములో అంకురించింది. ఒకరోజు ప్రొద్దున్న ధ్యానం యొక్క భావదశలో ఆమె జగన్మాత, యుగశక్తి గాయత్రీ రూపంలో ఒక మందిరంలో ఉన్నట్లు దర్శించింది. అనేకమంది మాత యొక్క పూజ, అర్చనా చేయుచున్నారు. తద్వారా ఆ తల్లినుండి ప్రజ్ఞ, మేధ, సద్బుద్ధిలతోపాటు తమ కష్టములనుండి ముక్తిచెందే వరదానాలుకూడా పొందుతున్నారు. జగదాంబ యొక్క ఈ మందిరంలో ఇంకొక విశేషం మాతాజీ తన ధ్యానంలో గమనించారు. ఈ మందిరం ఇతర సామాన్య మందిరములవలె కేవలము పూజ, అర్చనా జరిగే స్థలంకాదు. ఇక్కడనుండి లోకహితం కోరే అనేక గతివిధుల సంచాలన జరుగుతున్నది. సద్జ్ఞానం యొక్క లెక్కలేనన్ని ధారలు " ధియో యోనః ప్రచోదయాత్" సందేశం ప్రసారితం చేస్తూ భువన వ్యాప్తమగుచున్నది. ఇక్కడనుండే భగవాన్ మహాకాలుడు తన యుగ ప్రత్యావర్తన ప్రక్రియ యొక్క శుభారంభం చేయుచున్నారు. ఈ అద్భుత అనుభంలో మునిగిఉన్న మాతాజీ ఆరోజు సాధననుండి కొంచెం ఆలస్యంగ బయటికి వచ్చింది.

సాధనానంతరం తన నిత్య నియమానుసారం ఆమె ఇంటి మరియు అఖండ జ్యోతి కార్యాలయంలోని ముఖ్యమైన పనులు యధావిధిగా నిర్వర్తించింది. ఆ తరువాత పరిజనుల నుండి వచ్చిన ఉత్తరములు చదివి వాటికి జవాబిచ్చే కార్యక్రమం మొదలైంది. ఈపని పరమపూజ్య గురుదేవులు మాతాజీ కలిసి చేసేవారు. మధ్యలో కొన్ని మాటలుకూడా మాట్లాడు కునేవారు. ఆరోజు ఉత్తరం విప్పుతూ మాతాజీ తన అనుభూతులను కూడ గురుదేవులకు చెప్పింది. మాతాజీ మాటలువిన్న తరువాత పరమపూజ్య గురుదేవులిలా అన్నారు. ఇవాళ నాకుకూడా సాధన చేస్తున్నప్పుడు నా మార్గదర్శకుని నుండి ఇలాంటి సందేశమే వచ్చింది.

ఈ సందేశానుసారము, దేశము యొక్క విభిన్న భాగాలనుండి అనేకమంది సాధకులు వచ్చి నిజమైన ఆధ్యాత్మ సాధన చేయగలిగేటటువంటి ఒక కేంద్రము స్థాపించ వలసి ఉన్నది. వారికి ఆధ్యాత్మిక తత్త్వదర్శనము యొక్క నిజమైన స్వరూపము అనుభూతిలోకి రావాలి. అంత మహత్తర కార్యము ప్రారంభించడానికే భగవంతుడు మనల్ని పృధ్వీమీదకి పంపాడు.

మాతాజీ మరియు గురుదేవుల మాటలలోని సారం ఒకటే. తమ మాటలయ్యాక ఒకరినొకరు చూసుకుని పనిలో నిమగ్నమయ్యారు. ఆరోజునుంచీ గాయత్రీ తపోభూమి నిర్మాణ సంకల్పం సక్రియము అయినది. దాని కొరకు ఉపయుక్తమైన భూమిని వెతకటం మొదలెట్టారు. ఇంట్లో అప్పుడు 6,000 రూ॥ మాత్రమే ఉన్నవి. వాటినుపయోగించి భూమిని కొనుగోలు చేసే ఆలోచన చేశారు. అప్పుడు మధురలో కిశోరి రమణ కాలేజీని ఆనుకొని జీర్ణావస్థలో ఉన్న ఒక గాయత్రీ మందిరం ఉండేది. అది కొంచం ఎత్తైన ప్రదేశంలో ఉండటం వలన గ్రామస్థులు దీనిని "గాయత్రీ టీలా" అనేవారు. కొందరు దీనిని కొనమని సలహా ఇచ్చారు. కానీ కుదరలేదు. ఎందుకంటే అది ఎత్తైన ప్రదేశంలో ఉండటమేకాక క్రిందనుంచి చాలా కోసుగా ఉన్నది. పైన ఉన్న స్థలం చాలా స్వల్పం. ఈ కారణం వలన ఈ స్థలం తీసుకొనబడలేదు.

భూమి కొనుగోలు చేయుటకు " మండి రాందాస్"లోకూడా చాలా ప్రయత్నాలు చేశారు. కానీ ఎక్కడా దొరకలేదు. నెలల తరబడి చేసే ఈ ప్రయత్నాలు సానుకూలం అవకపోవటం వలన మాతాజీ తను ఖాళీ ప్రదేశం వెదుకుటకు ప్రయత్నించింది. ఒకటి రెండు రోజులు ఈవిధంగా ప్రయత్నించడంలోనే ఆమెకు ఒకచోటనుండి ప్రకాశపుంజము బయటికి రావటం కనిపించింది. ఆ స్థలం యొక్క ఆధ్యాత్మిక స్పందనలు ఆమెకు తన అంతశ్చేతనలో అనుభవంలోకి వచ్చాయి. ఒకరోజు గురుదేవులతోపాటు బయటికి వెళ్ళినప్పుడు ఆమెకు ఈభూమి ప్రత్యక్షంగా కనిపించింది. ఈస్థలం మధురనుండి సుమారు 1కిలోమీటరు దూరంలో మధుర -బృందావనం మార్గంలో ఉంది. అప్పుడు అక్కడ ఒక బావి, హాలు మరియు





ఒక వరండా ఉండేది. ఈస్థలం రోడ్డుకి చాలా దగ్గరగా ఉంది. మాతాజీ ఈస్థలమును గురుదేవులకు చూపించి తన ధ్యానానుభూతిని వివరించినప్పుడు గురుదేవులు కొంతసేపు కళ్ళు మూసుకుని భావసమాధిలోకి వెళ్ళారు. తన తల్లీనతనుంచి బయటికి వచ్చాక ఇలా అన్నారు." మీరు సత్యమునే చెప్పుచున్నారు. ఈస్థలం ఒకప్పుడు మహర్షి దూర్వాసుని తపోభూమి, ఇప్పటికీ ఆయన తపస్సు యొక్క ప్రభావం ఉన్నది. ఈభూమి మన కార్యక్రమాలకు సరిపోతుంది. " ఒకప్పుడు బాల్యంలో ఆయన ఈస్థలమునకు వచ్చారు కూడా.

దీనిని కొనుగోలు చేయుటకు అవసరమైన ప్రయత్నాలు చేయబడినవి. ఎవరి పేరుమీద ఆకాయితం ఉన్నదో అతను సులభంగానే రాజీ అయినాడు. కొద్దిరోజులలో అవసరమైన ప్రభుత్వ క్రియాకలాపాలు పూర్తిచేసుకుని భూమిని రిజిస్టరు చేయించిరి. ఈవిధంగా భూమియొక్క సమస్య తీరిన తరువాత క్రొత్త సమస్య వచ్చిపడింది. భూమిని కొన్న తరువాత వారి దగ్గిర ఒక్క చిల్లిగవ్వకూడా లేదు. భూమిపై ఏదైనా కట్టి దానిని ఉపయోగించుకొనుటకు ధనం అత్యంత అవసరం. తపోమూర్తి గురుదేవులు ఇతరులను అడగటం కానీ తన అవసరములు అందరికీ తెలుపుటకానీ ఆయన తపో నియమములకు విరుద్ధములు. ఆకాలంలోకూడా ఆయనను తెలిసి గుర్తించి ఆయనమీద ఆస్థా, నిష్ఠా మరియు భక్తి ఉన్నవారు చాలామంది ఉండేవారు. ఆయన కనుసైగ చేస్తేచాలు ధనరాశి ఆయన కాళ్ళమీద వచ్చి పడేది. కానీ ఇది ఆయన తపోనిష్ఠ, జీవవ మర్యాదలకు విరుద్ధం. కానీ ధనం అవసరమేకదా!!

ఈ అవసరమును మాతాజీకూడ గమనించుచున్నది. ఆమె కొద్దిసేపు ఆలోచించి ఒక్కక్షణం ఆలశ్యం చేయకుండా తన దగ్గరున్న అన్ని నగలు మరియు డబ్బు గురుదేవుల చరణములపై పెట్టెను. ఏమీ చెప్పకుండ, ఏవిధమైన సంకేతమూ ఇవ్వకుండా, ఏవిధమైన మాటాలేకుండా మౌనంగా మాతాజీ తన సర్వస్వం ఇచ్చివేసెను. గురుదేవులు ఒక్కసారి నెమ్మదిగా "మీరిలా ఎందుకు చేస్తున్నారు? ఏదోవిధంగా ధనం యొక్క వ్యవస్థ జరుగుతుందికదా!" గురుదేవుల

ఈమాటవిన్న మాతాజీ ఏమీ అనలేదు. ఆమె కన్నులలో నీరుతిరిగెను. ఆమె యొక్క భావ సంవేదన చూసి గురుదేవులు ఏమీ అనలేకపోయారు. మౌనంగా మాతాజీ సమర్పించిన ఈనిధిని స్వీకరించారు. గాయత్రీ తపోభూమి నిర్మాణము, మరియు గాయత్రీ పరివార్ సంఘటన కొరకు మాతాజీ యొక్క ఈ అంశదానం అపూర్వం.

సాధారణ స్త్రీలలో తమ ఆభూషణములమీద విశేషమైన మోహం చూస్తూ ఉంటాం. వయసుతో పాటు ఈమోహం పెరుగుతుందే తప్ప తగ్గదు. మొదట తమకొరకు ఆతరువాత కూతురు లేక కోడలు కొరకు ఆభూషణములు చేయించటం జరుగుతూ ఉంటుంది. ఈ ప్రక్రియ ఎక్కడా ఆగదు. జరుగుతూనే ఉంటుంది. కానీ మాతాజీ స్త్రీయొక్క సహజ బలహీనతను వదులుకొని అత్యంత సాధారణముగా ఈ అద్భుత కార్యాన్ని చేసి చూపించింది. ఆమె ఇలా ఎందుకు చేయగలి గిందంటే - నిజమైన శృంగారము శరీరం వల్లకాదు. వ్యక్తిత్వం వలన అవుతుంది అనే సత్యం తరచి తరచి లోతుగా తెలుసుకొనెను. ఈ సత్యమును గుర్తించిన మాతాజీ ఆరోజు తన ఆభూషణములను ఇచ్చివేయుటయేకాక అప్పటినుండి బహుమూల్య వస్త్రములను కూడా ధరించటం మానివేశారు. ఈవిధంగా ఆంతరికమేకాక బాహ్య తపశ్చర్య యొక్క అన్ని నియమములను పాటించడానికి సంకల్పించారు.

ఆక్షణములో వనవాసం చేస్తూ శ్రీరామచంద్రమూర్తితోపాటు సీతమ్మ తల్లి వెళ్ళుటకు తపస్వీ వేషం ధరించిందా! అనిపించెను. ఏ కళ్ళు ఈ దృశ్యాన్ని చూసాయో అవి ధన్యమైపోయాయి. ఎవరు భావజగత్తులో ఈ క్షణములో ఈదివ్య దృశ్యమును సాక్షాత్కరించుకుంటున్నారో వారిమీద కూడా మాతా భగవతి మరియు శ్రీరాములయొక్క అద్భుతమైన కృప ఉంటుంది. తపోనిరతులైన ఈఋషి యుగ్మంయొక్క సంకల్పం రూపుదాల్చుచున్నది. గాయత్రీ తపాభూమి తన స్వరూపం పొందుచున్నది. దీనియొక్క ఊర్జాకేంద్ర రూపంగా యుగశక్తి మాతా గాయత్రీ మందిరం మాతాజీ తన ధ్యాన స్థితిలో ఎలా చూసెనో అలాగే





నిర్మించబడింది. యుగశక్తి ప్రాణప్రతిష్ఠకి ముందు మాతాజీ తన ఆరాధ్యునితో కలిసి విశేష సాధనలలో సంలగ్నమై ఉండెను. ఈ శుభఘడియలలో 2400 తీర్ధములలో నీరు మరియు 2400 పవిత్ర స్థలములనుండి రజము(మట్టి) తీసుకురాబడింది. అంతేకాక రహస్యముగా కొన్ని దివ్య ప్రక్రియలు చేయబడ్డాయి. తద్వారా జగన్మాత చేతన ఈ మహామందిరములో నిరంతరం జాగృతంగా ఉండి, ఈస్థానముయొక్క అమోఘ ప్రభావము అందరికీ దీర్ఘకాలం అనుభవంలోకి వస్తూ ఉంది.

మందిర నిర్మాణముతోపాటు మిగతా అన్ని కార్యక్రమములు, సంచాలనా వ్యవస్థకూడా అక్కడ నుంచే చేయబడినది. పవిత్ర యజ్ఞశాలలో దివ్య అగ్ని స్థాపించబడినది. సాధనా సత్రాలతోపాటు అనేక యోజనలు అక్కడనుంచే నిర్వహించబడుచున్నవి. సుదూర ప్రాంతములనుండి ప్రజలు రావటం మొదలిడిరి. ఎవరు ఇక్కడికి వచ్చినా వారందరి సామూహిక పరిచయం ఒక్కటే. వీరందరూ మాతాజీ పిల్లలు. వీరందరి మనసులు తమ తల్లికొరకు ఆరాట పడుచున్నవి. వీరందరి ప్రాణములు తమ తల్లిని ఆర్తితో పిలుచుచున్నవి. తల్లియొక్క ప్రేమ, మమత్త్వము, వాత్సల్యము అయస్కాంతమువలె వారినిక్కడికి ఆకర్షించుచున్నవి. మాతాజీకూడా తమ పిల్లలకు సుసంస్కారములను ఇచ్చుటకు సంసిద్ధురా లైంది. తన పిల్లల చేతనత్వం ఉత్తరోత్తరా నిర్మలము, పవిత్రము, పరిష్కృతం అగుటకు ఆమె నిరంతరం ప్రయత్నించుచున్నది. దానికొరకు ఏది అవ1సరమో ఆమె నిరంతరం దానినే చేయుచుండెను.

**ఎవరి వద్దనైతే పురాతన లేక 30 సం॥ల కిం్రదటి 'ఆయుర్వేద సంబంధ సాహిత్యము' ఉంటే వాటిని ధర్మార్థ కార్యముల కొరకు దానం చేయుటానికి ఇచ్ఛకులై ఉంటారో వారు దేవ సంస్కృతి విశ్వవిద్యాలయమునకు కులపతి లేక కుల్ సచివ్‌తో ఉత్తర పత్ర్యుత్తరములు జరుపుకోండి. అంతేకాక "సంస్కృతి శోధ సంబంధి" ఏవిధమైన సాహిత్యము లేక పతిక్రలు పుస్తకాలయమును దానం చేయదలచుకున్నారో వారికి కూడా స్వాగతమే. ఇటువంటి భావ పూరిత సహయోగమువలన విశ్వవిద్యాలయ చరితల్రో వారి పేరుకూడా అంకిత మౌతుంది.**

# కణ కణములలో నిండిన " ఆత్మవత్ సర్వభూతేషు" భావం

తన పిల్లలను సంస్కారవంతులను చేయడానికి మాతాజీ నిరంతరం ప్రయత్నిస్తూ ఉండేది. గాయత్రీ తపోభూమి మరియు అఖండ జ్యోతి సంస్థాన్‌లో నివశించేవారు, పనిచేసేవారు మరియు వచ్చి వెళ్ళేవారు అందరూ ఆమె పిల్లలే. వీరందరికీ ఆమె సొంతతల్లే. తల్లి ఎవరు? అనేదాని మీద ఆమెకు ఒక విశేషమైన నిర్వచనం ఉండేది. మాటల మధ్యలో ఆమె ఇలా అంటూండేవారు - " జన్మనిచ్చే ఆమె జననికానీ సంతానమునకు సంస్కారమునిచ్చి వారి జీవితములను మంచి మార్గంలోకి సరిదిద్దడానికి ప్రతినిముషము, ప్రతీక్షణము ప్రయత్నించే ఆమే తల్లి. తన పిల్లలను పైకిలేపటానికి, వారిని ముందుకు తీసికెళ్ళడానికి వారి ఆంతరిక వికాశము కొరకు తల్లి రాత్రి పగలు శ్రమిస్తుంది. ఉత్తమ సంస్కార బీజారోపణతోనే మానవ జీవితం నిజంగా సవరించబడుతుంది. దీనితోనే తల్లి యొక్క మాతృత్వ సాధన సఫలత ప్రామాణికమౌతుంది". ఆమె ఇలా అంటూండేది " నేను మీ అందరి జననికాను. కానీ మీ అందరికి మంచి సంస్కారమిచ్చే నిజమైన తల్లిని."

తన కథానుసారం ఆమె నిరంతరం ఈలక్ష్యమువైపే ప్రయత్నశీలురాలై ఉండేది. ఆమె మాటలలో, చేతలలో ఆమె దగ్గరికి వచ్చే ప్రతివారికి ఈసత్యము కనిపిస్తూండేది. ఆమెద్వారా పెట్టబడే భోజనములో ఇది చాలా ఎక్కువ పరిమాణములో కనిపించేది. పరమపూజ్య గురుదేవులు పరిజనులకు, కార్యకర్తలకు చాలా స్పష్టంగా తెలిపేవారు.ఆయన ఇలా అనేవారు " మీరు మాతాజీని సాధరణ వ్యక్తి అని అనుకోకండి. ఆమె శక్తి స్వరూప. ఆమె మహాశక్తి. తన ఆధ్యాత్మిక ఐశ్వర్యమును దాచుకొని అతిసాధారణముగా జీవించుచున్నది. ఆమెను గుర్తించుట మరియు ఆమెను సవ్యంగా అర్థం చేసుకొనుట అంత





సులభం కాదు. మీయొక్క పనులు ఆమె ఎంత సులభంగా చేసిపెట్టగలదో అంత బాగా నేనుకూడా చేయలేను. ఈ నిజమును మీరెంత అర్థం చేసుకుంటారో నాకు తెలీదు. కానీ నిజమేమిటంటే ఆమె సంపర్క మాత్రంతో పూర్వ జన్మల కషాయ కల్మషములు, కలుషిత సంస్కారములు నశించబడతాయి. వ్యక్తిత్వములో నూతన దివ్య సంస్కారముల బీజారోపణ జరుగుతుంది."

ఈ సంబంధంగ పరమపూజ్య గురుదేవులు ఇంకా చాలా చెప్పేవారు. మాతాజీ భోజనము చూడటానికి చాలా సాదాగా, సాధారణంగా ఉంటుంది. కానీ మీరెట్టి పరిస్థితులలోను అలా అనుకోవద్దు. ఆమె భోజనములో అసాధారణ ప్రాణ ఊర్జ నిండి ఉంటుంది. అది కడుపు నింపటమేకాక, ఆత్మనుకూడా తృప్తి చెందిస్తుంది. మీకు అనుదానము నివ్వడానికి, మిమ్మల్ని సుసంస్కారవంతులను చేయడానికి ఆమె ఉపయో గించే విధానములు అద్భుతమైనవి. ఆమె ఎప్పుడు ఏవిధంగా చేస్తుందో ఆమెకే తెలుసును. కానీ ఇది నూటికి నూరుపాళ్ళు నిజం. ఆమె వంటింటినుంచి వచ్చే భోజనం ఆమెద్వారా చేయబడే శక్తి సంప్రేక్షణ. దివ్య సంస్కార బీజారోపణ చేయుటకు అత్యంత సమర్థమైన మాధ్యమం. ఇది ఆమెద్వారా ఉపయోగించబడే అతి ఇష్టమైన మాధ్యమము.

మాతాజీ వంట ఇంటిలో వేలాదిమంది, లక్షలాదిమంది భోజనం చేసి ఉంటారు. ఆమె సంపర్కములోకి ఇంతకంటే ఎక్కువమంది వచ్చి ఉంటారు. కానీ పైన చెప్పబడిన ఈ నిజమును అత్యంత తక్కువమంది తెలుసుకొని ఉంటారు. కానీ బుద్ధి దీనిని గ్రహించలేకపోయినా దీని భావానుభూతి చాలామంది పొంది ఉంటారు. ఒక్కొక్కసారి ఈ అనుభూతి ఎంత తీవ్రంగా ఉండేదంటే దానిని అనుభవించిన వాడు దానిని తెలుపకుండా ఉండలేక పోయేవాడు. దీనిని గురించి ఇతరులకు చెపితేనే అతనికి సంతృప్తి. ఠాకూర్ హనుమంత్ సింగ్ అనుభూతికూడా ఇలాంటిదే. దీనిని ఆయన గాయత్రీ తపోభూమిలో ఒక శిబిరములో వచ్చిన ఇతరులకి తెలిపెను. దీనిని విన్న వారికి ఈరోజుకీకూడా మొత్తం వివరణ అలానే

గుర్తున్నది.

ఠాకూర్ హనుమంత్ సింగ్ రాజస్తాన్ యొక్క బాడ్‌మేర్ దగ్గర నివశించేవాడు. ఆయన పూర్వీకులు చాలా పెద్ద భూస్వాములు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జమిందారీలు లేకపోయినా ఆయన ఐశ్వర్యములో ఏమీ తగ్గుదల రాలేదు. ఠాకూర్ సాహెబ్‌లో ఐశ్వర్యము మరియు విలాసత జన్మ వలన అనేక దుష్ప్రవృత్తులు ఈయన వ్యక్తిత్వములో నిండి ఉండేవి. ఆయన ధర్మపత్ని, కుటుంబ సభ్యులు ఆయన యొక్క ఈదుర్గుణములు, దుష్ప్రవృత్తులకు చాలా బాధపడేవారు. ఎలాగో వారికి తెలియకుండా కుటుంబ సభ్యులకు అఖండ జ్యోతి ప్రతి ఒకటి చేత చిక్కింది. అందులో గాయత్రీ తపోభూమి మరియు అక్కడ జరిగే శిబిరములను గురించి వివరాలు ఇవ్వబడ్డాయి. విషయాలన్నీ చదివిన తరువాత కుటుంబ సభ్యులు మరియు ఆయన ధర్మపత్ని ఠాకూర్‌ను అక్కడకు తీసుకువెళ్ళాలని నిర్ణయించుకున్నారు. వీరందరూ. ఠాకూర్ సాహెబ్‌తో మాట్లాడారు. ముందువద్దన్నా తరువాత ఆయన ఒప్పుకున్నారు.

నిర్ణయించుకున్న తిథికి వారందరూ గాయత్రీ తపోభూమికి చేరుకున్నారు. ఆరోజులలో వచ్చేవారు గాయత్రీ తపోభూమిలో ఉండి, ఆహారము అఖండ జ్యోతి సంస్థానములో తీసుకునేవారు. ఈ నియమానుసారం ఠాకూర్ సాహెబ్‌కూడా తన కుటుంబ సభ్యులతోపాటు భోజనము చేయుటకు అఖండజ్యోతి సంస్థానమునకు వెళ్ళారు. మాతాజీ స్వయముగా తన చేతులతో వడ్డించి భోజనము చేయించారు. కోడి మాంసం, త్రాగుడుకు అలవాటు అయిన ఠాకూర్ సాహెబ్ ఇలాంటి సాదా భోజనము చేయుట అలవాటు లేనప్పటికి ఎందుకో ఆయనకు ఈ భోజనములో ఏదో అద్భుతమైన రుచి అనిపించింది. భోజనము చేసిన తరువాత తపోభూమికి తిరిగి వెళ్ళారు. కుటుంబ సభ్యులు ఎంత బ్రతిమాలుతున్నా ఆయన శిబిరములోని ఏ కార్యక్రమములోనూ పాలుపంచుకొనలేదు. కానీ భోజన వేళకు అందరితోపాటు మాతాజీ దగ్గరికి వచ్చేసేవారు.





ఠాకూర్ సాహెబ్ ఇలా అన్నారు " ఆ భోజనములో ఏముందో నాకు తెలియదు, కానీ ఏదో అద్భుతము ఉంది. రెండు, మూడు రోజులలోనే నాలో అద్భుత భావపరివర్తన జరిగింది. నిరంతరం నాకనుల ముందు మాతాజీ సౌమ్యమూర్తి కనిపించేది. తప్పుడు ఆలోచనలు, తప్పుడు భావనలు మనసులోకి వచ్చేవేకావు. ఒకవేళ పాత అలవాట్ల వల్ల వచ్చినా మనసులో తీవ్రమైన సిగ్గు అనిపించేది. మాతాజీ అన్నీ చూస్తోంది అనిపించేది. నేను ఇలాంటి నీచ ఆలోచనలెలా చేయగల్గుతున్నానని అనుకునేవాణ్ణి. ఇంటికి తిరిగి వెళ్ళిన తరువాత పాత అలవాట్లవైపు మనసు వెళ్ళనేలేదు. కానీ మిత్రులు వాళ్ళేకదా! వాళ్ళ బలవంతంకూడా అలానే ఉండేది. అందువల్ల ఒకసారి వాళ్ళతోపాటు వెళ్ళవల్సి వచ్చింది. నేను ఎంత వద్దని చెప్పినా వారు బలవంతంగా మాంసం, మధ్యం ఇప్పించారు.

" దీని తరువాత పరిస్థితి విషమించింది. కక్కులు, విరోచనాల పరంపర మొదలైంది. ఎలాగో ఇంటికి చేర్చారు. రోజురోజుకి బాధ పెరిగింది. డాక్టరు మందుల ప్రభావం పనిచేయలేదు. ఠాకూర్ సాహెబ్ ప్రమాదమునకు ఇంటిలోని వారందరూ గాభరాపడిరి. కానీ ఆయనకు ఏవిధముగానూ భయం అనిపించలేదు. ఆయనకు నిరంతరం మాతాజీ తల దగ్గర కూర్చుని తల నిమురుతూ ఇలా చెప్తునట్లు అనిపించేది. '' నాయనా! ఇది జబ్బుకాదు. లోపలున్న నీకుసంస్కారములను కడిగి వేయుటకు జరిగే ప్రక్రియ. ఇంక నీలో భోజనము ద్వారా నేను అందచేసినవి మాత్రమే ఉంటాయి. నీవు భయపడవలదు. త్వరలోనే అంతా సర్దుకుంటుంది. " నిజముగా అలాగే జరిగింది. కొద్దిరోజులలో ఆయన పూర్తి ఆరోగ్యవంతులయ్యారు. అప్పటినుండి ఆయన జీవనక్రమము పూర్తిగా మారిపోయెను. పూర్వం కలిసి ఉండే మిత్రులు వదిలిపోయారు.

మళ్ళీ గాయత్రీ తపోభూమి శిబిరానికి ఆయన వచ్చారు. ఆయన తన అనుభూతులను విస్తారముగా అందరికీ చెప్పేవారు. మారిన ఆయన జీవన

క్రమము చెప్పబడుతున్న సత్యములను ప్రమాణితము చేయబడుతున్నది. బ్రహ్మముహూర్తములో నియమముగా గాయత్రీ సాధన, ప్రొద్దున్నే హవనము ఆయన జీవనములో అనివార్య అంగములుగా అయినవి. మాతాజీ ద్వారా ఇవ్వబడిన దివ్యసంస్కారములు ఆయనను సంపూర్ణముగా మార్చివేసినవి.

తన అనుభవాలను వివరిస్తూ ఇలా అనేవారు " శ్రేష్ట సాధకులకు పూజ్య గురుదేవులు మార్గదర్శకులు. ఆయన అవతారమూర్తి. కానీ మనలాంటి నికృష్ట జనులకు, అనేక విధములైన మాలిన్యములు అంటుకున్న సంతానమునకు మాతాజీయే అంతా. ఆమెతప్ప మనకి ఎవరు మేలు చేయగలరు? గురువు మార్గదర్శకుడు. ఎప్పుడూ సాధకుని పాత్రత చూచును. కానీ తల్లికి ఆమె పిల్లలు ఎప్పుడూ సత్పాత్రులే. మలమూత్రములతో అంటబడున్నా తల్లి వారిని ఎప్పుడూ ఎత్తుకొనుటకుకానీ, సంస్కారవంతు లను చేయుటకుకానీ ఏవిధమైన సంకోచమూ ఉంచుకోదు. దీనికొరకు ఆమెకు అపారమైన ప్రాణశక్తిని ఖర్చుచేయవల్సి వచ్చినప్పటికీ వెనుకాడదు. అనేక కష్టములను ఆమె భరించవలసి వస్తుంది. చాలా ప్రసన్నముగా మాతాజీ ఇవంతా భరిస్తుంది. దీనికి కావల్సిన శక్తి ఆమె తన ఆరాధ్యుని సాధనాసంగినిగా ఉండటం వల్లనే పొందేది.

**శారదామాత బాగ్‌బజారు మఠంలోని తన గదిలో మంచముమీద కూర్చుని ఉండెను. సేవకులు ఉత్తరం చదివి వినిపించుచుండెను. ఒక శిష్యుడు అత్యంత బాధతో జపధ్యానములలో మనసు లగ్నం అగుటలేదు అని వ్రాసెను. ఉత్తరము వినిన మాత ఇలా అంది " అరే! ఇదేమిటి జపధ్యానములలో మనసు లగ్నం అగుటకు ముందు ఠాకూర్ (రామకృష్ణ పరమహంస) యొక్క పని చేయవలెను. ఇలాచేసి చూడండి మనసు ఎలా లగ్నం అవుతుందో! మనుష్యుడు ఠాకూర్ పనిచేసి ఆయన భావములో మునగరు. మాల తిప్పితే సాధన అనుకుంటారు. ఇది ఎలా పొసుగుతుంది!**





## ఆరాధ్యసత్తా యొక్క సాధనా సంగిని

మాతాజీ తన ఆరాధ్యుని యొక్క నిజమైన సాధనా సంగిని. పూజ్యగురుదేవులు ఆమెకు గురువు, మార్గదర్శకులు, ఇష్టులు, ఆరాధ్యులు అన్నీ. ఆమె జీవితం తన ఆరాధ్యుని శ్రీచరణములలో సమర్పించబడిన సురభిత పుష్పము వంటిది. రోజూచేసే ప్రతిచిన్న పెద్దపని మరియు ప్రతి క్రియాకలాపముల ద్వారా ఆమె ప్రాణము తన ఆరాధ్యుని మహాప్రాణములో సమాహితమౌతూ ఉండేది. బాహ్యముగా ఇల్లు, కుటుంబం, బంధువులు, మిత్రులు, అఖండజ్యోతి సంస్థాన్ మరియు గాయత్రీ తపోభూమి మొదలగు అనేక లౌకిక బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నప్పటికీ ఆమె ఆంతరిక జీవితం ఈ లౌకికతను ఏవిధముగానూ స్పృశించేది కాదు. పూర్తిగా అలౌకికముగా ఉండేది. సాంసారిక కర్తవ్యములను పూర్తి మనసుతో చేసే సార్ధక ప్రయత్నము చేస్తూ ఉన్నప్పటికి ఆమె ఆంతరిక భావనలలో ఎక్కడా సాంసారిక విషయముల లేశ మాత్ర గంధముకూడా ఉండేదికాదు.

తన పూర్తిరోజు క్రియాకలాపాలలో నిమగ్నమై ఉన్న ఆమె మనసులో రాత్రి చేయబోయే విశిష్ఠ సాధనల కొరకు తయారవుతూ ఉండేది. వచ్చిపోయే వారిపని, పత్రిక మరియు ఇతర సాహిత్యముల ప్రచురణ, గాయత్రీ తపోభూమి యొక్క అనేక క్రియాకలాపాల వలన పరమపూజ్య గురుదేవుల పని చాలా ఎక్కువ అయిపోయినది. మాతాజీకి దీనిలో సమానముగా పని ఉండేది. అందువల్ల పొద్దున్న సూర్యోదయము నుంచి రాత్రియొక్క మొదటి ఝాము వరకు సాధన చేయటానికి ఏవిధముగానూ సమయం దొరికేదికాదు.అందువల్ల గురుదేవులు అర్ధరాత్రి నుండి పొద్దున వరకు సాధన చేయుటకు నిర్ణయించారు. రోజంతా

జరిగే క్రియాకలాపాలను చూస్తే ఇది చాలా ఉపయుక్త సమయము. కానీ దీనివల్ల ఆమెకు నిద్రపోవుటకు అతి కష్టముమీద 3,4 గంటలు దొరికినవి. కానీ మాతాజీకి అర్ధరాత్రికంటే కొంచం ముందు లేచి గురుదేవులతోపాటు కూర్చుని సాధన చేయుటలో ఎంత ఆనందము లభించేదంటే ఇతర కష్టములు నగణ్యము అనిపించేవి.

ఆమె నియమిత సమయములో స్నానాదికములు ముగించుకుని పూజ గదికి చేరుకునేది. అక్కడ గురుదేవులు ఈమె కొరకు నిరీక్షిస్తూ ఉండేవారు. ఆసనము మీద కూర్చోగానే ఆరాధ్యుని అనుగ్రహము ఆమెమీద అవతరించేది. ప్రాణసంచారము యొక్క అనేక గుహ్య క్రియలు ఆమెలో జరిగేవి. గోపనీయ బీజమంత్రముల స్ఫోటనతో సూక్ష్మచేతన యొక్క దివ్యకేంద్రములలో అపారశక్తి సముద్రాలు ఎగసిపడేవి. కానీ ఇవి ప్రారంభిక క్షణాలలో జరిగే విషయము. వీటి అనుభవము ఆమెకు ఇదివరకు కూడా కొన్ని అంశములలో ఉండేది. గురుదేవులతోపాటు గడిపే ఈ సాధనా క్షణాలు అతి విశిష్టమైనవి. ఈక్షణాలలో శాస్త్రములు కేవలం సంకేతం ద్వారా చెప్పే అనేక సత్యముల సాక్షాత్కారము జరిగేది. విశ్వములోని ఏసాధనా శాస్త్రములలోకూడా వీటిని గురించి పూర్తి వివరణ లేదు. యదార్ధ సాధన శాస్త్రములలో ఉండదుకూడా. ఇది పూర్తిగా గురుగమ్యమే. శాస్త్రగమ్యముకాదు. దీనిమీద ఎల్లప్పుడూ గురుగత ప్రాణులైన శిష్యులకి మాత్రమే అధికారమున్నది. మాతాజీ యొక్క అగాధమైన సమర్పణ మరియు పరిపూర్ణ నివేదన ఆమెకు సర్వదా గోపనీయమైన ఈ యోగసాధనలకు అధికారిని చేసింది.

నియమిత యోగసాధనల ప్రగాఢత మరియు సఘనత వల్ల ఆమె సూక్ష్మ





శరీరము అతి తేజస్వి మరియు ప్రచండ ఊర్జ కలిగినది అయినది. గురుదేవుల ద్వారా చెప్పబడిన ముఖ్యమైన యోగవిధానముల ద్వారా ఆమె అతి సులభంగా స్థూల శరీరమునుండి సూక్ష్మ శరీరమును వేరుచేసుకోగలిగేది. ఇటువంటి పరిస్థితులలో గురుదేవులు ఆమె స్థూల శరీరమును రక్షిస్తూ ఉండేవారు అప్పుడు లోకలోకాంతరములకు వెళ్ళి అవసరమైన తత్త్వములను సంపాదించుకుని వచ్చేది. శిష్యులు మరియు సంతానము యొక్క పిలుపుకుకూడా ప్రత్యుత్తరమిచ్చేది. గురుదేవుల సాన్నిధ్యములో యోగసాధనా తీవ్రత వలన ఆమె సూక్ష్మ శరీరం యొక్క క్రియాశీలత ఉత్తరోత్తరా పెరుగుతూ వెళ్ళింది. కారణ శరీరము కూడా ప్రభతోకూడి ఇంకా ప్రఖరము అవ్వటం మొదలిడినది. ఆమె యొక్క సాధనా ఘనత్వం ఎంత పెరిగిందంటే ఆమె అన్ని రకాలా పరమ సమర్ధురాలైంది.

ఈస్థితి మొదటికంటే చాలా భిన్నముగ ఉంది. దీనిని తెలుసుకొని అర్ధము చేసుకొనుట సులభంకాదు. దీని గురించి ఆమె స్వయముగా విభిన్న ప్రసంగాలలో ఇచ్చిన సంకేతాలను బట్టి గురుదేవులు ఆమె స్థూల శరీర రక్షణ కొరకు ఆగవల్సిన అవసరం ఉండేది కాదని తెలుస్తోంది. దివ్య మహామంత్రముల కీలక శక్తి మరియు ఆమె మహాశ్చేతన యొక్క సంకల్పం స్థూల దేహరక్షణ కొరకు పర్యాప్తము గురుదేవులు మొదటినుండి యోగము యొక్క సమస్త ఉచ్ఛతమ సాధనలలో పారంగతులు.ఇప్పుడు మాతాజీ కూడా యోగం యొక్క ఉచ్ఛతమ రహస్యాలను అవగతం చేసుకున్నది. స్థితి ఎంత వరకు వచ్చిందంటే ఇంక స్థూల దేహముతో ఏవిధమైన సాధనా చేయవల్సిన అవసరం లేదు. సూక్ష్మ శరీరమునుండే స్వయమేవ అన్నియోగ విభూతులూ పొందగలిగేది. ఈ విలక్షణ స్థితి అతికొద్దిమంది మహాయోగులకు మాత్రమే సులభం.

ఈ పరివర్తిత భావదశలోకూడా నియమిత సాధన కొరకు లేచుట మరియు ఆసనం మీద కూర్చునే బాహ్యకార్యక్రమము అలాగే కొనసాగేవి. కానీ ఆంతరిక సత్యములు మారిపోయాయి. ఆమె గురుదేవులతోపాటు ఇప్పుడుకూడ సాధనకు కూర్చునేది. కానీ విశేష సాధన కొరకుకాదు. ఆయన సాధనాత్మక కార్యక్రమములలో సహకరించడానికి. ఇటువంటి కార్యక్రమములలో శిష్యులు, భక్తుల యొక్క పీడా మరియు వారిమీద వచ్చిన కష్టములను నివారంచుట ప్రముఖమైనవి. దీనికొరకు వారిరువురూ శిష్యుల వద్దకు వచ్చి వారికి ఆశ్వాసన ఇచ్చి, ధైర్యము చెప్పి తన యోగ శక్తితో వారి కష్టములను తృటిలో నివారించేవారు. సంతానముల బాధాతప్త అంతశ్చేతన తమ మహాయోగినీ తల్లియొక్క అనుగ్రహం పొంది అపూర్వ శాంతిని అనుభవించేది.

సాధనా క్షణకాలములోనే అప్పుడప్పుడూ గురుదేవులతో పాటు సూక్ష్మ శరీరముతో దివ్య లోకములు, దివ్య క్షేత్రములు మరియు సామాన్య మానవుల దృష్టికి కనిపించని దివ్య సాధనా కేంద్రములకు ఆమె వెడుతూ ఉండేది. దీనిగురించి ఆమె ఎప్పుడూ ఎవ్వరికీ పూర్తిగా చెప్పలేదు. కానీ గురుదేవుల మహిమను తెలపటానికి అప్పుడప్పుడూ కొన్ని అంశములు ఆవిడ తెలిపేది. అటువంటి ఒక ప్రసంగములో ఆమె ఇలాచెప్పారు. "నాయనా! గురుదేవులెవరో మీకు తెలీదు. ఆయనని ఎప్పుడూ ఒక సామన్య తపస్విగా, సిద్ధునిగా, యోగిగా అనుకొనే తప్పు చేయవద్దు. వారు మానవ దేహములో సాక్షాత్తు ఈశ్వరుడే. ఈ నిజము నేను స్వయముగ నా కళ్ళతో చూశాను. నా సూక్ష్మచేతన స్వయముగా ఈ సత్యమునుకు అనేకమార్లు సాక్షిగా ఉండేది. హిమాలయ వాసులైన సిద్ధగణములు, దివ్యలోకవాసులు వారిని క్షణమాత్రము చూచుటకు తపిస్తారు.





విశేష పరిస్థితులలో వారు వీరిముందుకు వచ్చినప్పుడు వాళ్ళు ఈయన చరణాలకు పువ్వులను సమర్పించి తమని తాము అత్యంత సౌభాగ్యవంతులుగా అనుకుంటారు. ఈ సత్యమును నేను అనేకసార్లు ఆయనతోపాటు ఉండి స్వయముగా చూసాను." మాతాజీ ఈ మాటలువిని భావవిహ్వలులై తండ్రిని గురించి పిల్లలకు తల్లితప్ప స్పష్టముగా ఎవరు చెప్పగలరు అనుకునేవారు.

గురుదేవుల దివ్య స్వరూపం గురించి స్పష్టముగా చెప్పే మాతాజీ తన గురించి ఏమీ చెప్పేదికాదు. మౌనంగా ఉండేది. ఎప్పుడైనా విశేష పరిస్థితులలో చాల చెప్పదల్చుకున్నప్పుడు ఇంత మాత్రమే చెప్పేది. ఆధ్యాత్మికత చెప్పబడేది, వినేదికాదు. ఇది అనుభవంలోకి తెచ్చుకోవల్సిన విషయం. ఇన్ని పుస్తకాలు వ్రాయబడినా లేక చదువబడినా దీని సత్యము సాధన యొక్క అనుభూతుల ద్వారానే తెలుసుకోగలం. ఈసత్యములుకూడా ఎలా ఉంటాయంటే దానిగురించి తెల్సిన వాళ్ళు చెపుతూ ఉంటే ఒక రహస్యమయ నవలలోని కథ చెపుతున్నారా! అనిపిస్తుంది. అందువల్ల తెలివైన వాళ్ళు దీనిగురించి ఎవరికీ, ఎక్కడా ఏమీ చెప్పరు. చాలా అవసరమనుకుంటే దాని తత్త్వదర్శనము లేక సిద్ధాంతముల గురించి చెపుతారు. చెప్పవల్సిన ముఖ్యమైన విషయంకూడా అంతేకదా! అవి అర్థమైతే అన్నీ అర్థమైపోతాయి.

తన మాటలను వివరిస్తూ మాతాజీ సాధనా ప్రసంగములు ఎంత రహస్యంగ ఉంచితే అంత మంచిదని చెప్పేవారు. చర్చిస్తే దాని బలం తగ్గుతుంది. ఇలా చెపుతూ ఆమె తన మాటలను కొనసాగించేది. ఇప్పుడు నావిషయమే తీసుకోండి. నేను ఏం చేశాను? ఎవరికి ఏం తెలుసు? అఖండ జ్యోతి సంస్థాన్‌లో ఉన్నప్పుడు అర్ధరాత్రికి ముందే లేచేదాన్ని. తరచూ రాత్రిళ్ళు గురుదేవులతో పాటు సాధనలో

గడిపేదాన్ని. కానీ ఇంట్లో ఉన్న మిగతా వాళ్ళు లేచేముందే సాధననుంచి లేచేదాన్ని.ఆతరువాత వారందరూ నిద్ర లేచిన తరువాత మళ్ళా స్నానం చేసేదాన్ని. ఈస్నానంతో రాత్రంతా సాధన వలన కలిగిన వేడి శాంతించేది. అంతేకాక అందరూ ఆమె ఇప్పుడే నిద్ర లేచిందనుకునేవారు. ఇంత ఆలశ్యంగా స్నానం చేస్తుందేమిటని అనుకునేవారు. నన్ను ఇంకా అడిగినప్పుడు వారి మాటలకు ఔనని తలూపేదాన్ని. కానీ అసలైన విషయం ఇంకొకటి. ఆరోజులలో గురుదేవులతోపాటు నేను పూర్తిగ ప్రగాఢతతో తన్మయత్వముతో మరియు తత్పరతతో సాధన చేస్తూ ఉండేదాన్ని. అవి అత్యంత అద్భుతమైన రోజులు. శరీరం ఈలోకంలోఉన్నా చేతన ఎక్కడో ఉండేది. నాసర్వస్వమూ గురూజీలో కరిగిపోతూ ఉండేది. ఆమెయొక్క ఈ మాటలు వినేవాళ్ళకి శివశక్తుల అంతర్ మిలన భావానుభూతులు, సత్యమూ స్పష్టమయ్యేది.

**భక్తిమతి మీరాబాయి తన ఆద్యులైన శ్రీకృష్ణుల పేమ్రలో నిరంతరం భావనిమగ్నమై ఉండేది. ఒక పూర్ణిమ రాత్రి చంద్రుని వెన్నెల అన్నివైపులా వెదజల్లబడుతున్నప్పుడు ఆమె తన గదిలోపల ఇంకొక దివ్యసృష్టి జ్యోత్స యొక్కఆనందం అనుభవించుచున్నది. ఇంతలో మహల్‌లో ఉన్న ఒక దాసి వచ్చి ధ్యానమగ్న మీరాను బయటనుంచి పిలిచినది. బాయీసా! బయటికి వచ్చిచూడు ఎంత అందమైన రాత్రో! అనేకసార్లు పిలిచిన తరువాత మీరా ఇలా అన్నది " నేను ఏ పరమ సౌందర్యములో మునిగి ఉన్నానో పప్రంచం యొక్క సమస్త సౌందర్యమూ కల్సికూడా దానికాలిగోటికి సరిపోదు. ఒక్కసారి నాహృదయము లోకి దూరిచూడు. భగవత్ భక్తిలో ఈ పప్రంచానికి అతీతమైన ఎంత అందమున్నదో!**





## శివశక్తుల యొక్క అద్భుత అంతర్ మిలన

యోగ సాధన యొక్క పరమ ప్రగాఢతలో శివశక్తులు పరస్పరం అంతర్లీన మయ్యారు. శివశక్తుల ఈ అంతర్మిలన రెండు విధములుగా ప్రకటితమయినది. తన మొదటి రూపముగా మహాయోగిని మాతాజీ అంతస్థ కుండలినీ మహాశక్తి పరిపూర్ణ జాగరణ తరువాత విభిన్న చక్రముల బేధన చేసుకుంటూ వాటిని మేలుకొలుపుతూ సహస్రారంలో ఉన్న మహాశివునితో వెళ్ళి కల్సింది. యోగ సాధకులకు చాలా అద్భుతమైన మరియు దుర్లభమైన సత్యము జరుగుట వలన మాతాజీ యొక్క పరిపూర్ణ అస్తిత్వం యోగైశ్వర్యము యొక్క భాండాగారమైనది. యోగం యొక్క ఉచ్ఛస్తరీయ విభూతులు మరియు సిద్ధులు ఆమె వ్యక్తిత్వము యొక్క వివిధ ఆయామములనుంచి అనాయాసముగా ప్రకటితమవటం మొదలుపెట్టాయి. శివశక్తుల మహాకలయిక యొక్క వేరొక రకము కూడా మాతాజీ జీవితంలో చాలా స్పష్టముగా జరిగినది. దీనిచర్చ సాధారణంగ ఏ యోగశాస్త్రములోనూ దొరకదు. దీనిలో శివస్వరూపమైన గురుదేవుల ఆత్మ చేతనా శక్తి స్వరూపమైన మాతాజీ ఆత్మ చేతనలో కరిగిపోయి ఏకారమయ్యేను.

వచ్చి వెళ్ళే వారు ఆమెను కలిసేవారు. ఆసత్యమును అనుభవించి ఆశ్చర్య చకితులయ్యేవారు. వారికి ఒక విషయం చాలా లోతుగా అనుభంలోకి వచ్చేది. అదేమిటంటే గురుదేవులు మాతాజీ చూడటానికి ఇద్దరుగా ఉన్నా వాస్తవానికి వారిలో ఒకే ప్రాణప్రవాహం, ఒకే భావచేతనా క్రియాశీలముగా ఉన్నవి. ఇటువంటి అనుభూతి సాధారణముగా ప్రతిరోజు వారికి అనుభవం లోకి వచ్చేది. వారిలో వారు పరస్పరం దీనిగురించి చర్చించుకునేవారుకూడా. వారిలో వారిలా

అనుకునేవారు " నేనీ విషయం గురూజీకి చెప్పాను. అదిమాతాజీ వరకు ఎలా వెళ్ళింది? ఇప్పుడు గురూజీ ఇంకా తపోభూమిలోనే ఉన్నారుకదా లేక ఈ మాటలు అఖండ జ్యోతి సంస్థాన్‌లో మాతాజీకి చెప్పాను. తపోభూమిలో కూర్చుని ఉన్న గురుదేవులకి ఎలా తెల్సింది? ఆరోజులలో అక్కడ టెలిఫోన్స్‌లాంటివి కూడా లేవు. అందువలనీ విషయాలు టెలిఫోన్‌ద్వారా చెప్పేశారని అనుకోవటాకీ లేదు. చాలా బుద్ధికుశలురు, తాత్వికులు గురుదేవులు మాతాజీ యొక్క ఆత్మచేతన, అంతర్ కలయికా సత్యములు స్వీకరించవలసి వచ్చేది. అనేకసార్లు కొంతమంది తమ అనుభవాలను రెండు, మూడుసార్లు పరీక్షించుకునేవారు. మహారాష్ట్ర నివాశియైన విష్ణు నారాయణ గోవరీకర్ అటువంటి వారిలో ఒకరు. ఈయన గాయత్రీ తపోభూమిలో నిర్వహించబడే శిబిరాలకు తరచూ వస్తూ ఉండేవారు. ఈసారి వచ్చినప్పుడు ఆయన మనసు అనేక ఇంటి సంబంధమైన సమస్యలతో నిండి ఉన్నది. మనస్సును ఎంత బుజ్జగించినప్పటికి అది వినకుండా మళ్ళీ మళ్ళీ సమస్యల వలయంలో ఇరుక్కుపోయేది. శిబిరం యొక్క రెండవరోజు ఆయన భోజనం చేయుటకు అఖండజ్యోతి సంస్థాన్‌లోకి వెళ్ళినప్పుడు ఆయన మనస్థితి ఈ విధంగానే ఉన్నది. తనమీద తను ఎంత నియంత్రణ చేసుకుందా మనుకున్నా ఉద్విగ్నత ఏవిధంగానూ మనసును వదిలేదికాదు.

ఈ ఉద్విగ్న మనస్థితిలో ఆయన భోజనానికి కూర్చున్నారు. మాతాజీ స్వయముగా తన చేతులతో ఆయనకు భోజనము వడ్డించింది. అన్నము





వడ్డిస్తూ అంతర్యామి అయిన తల్లి ఆయన విహ్వల మనస్థితిని గుర్తించింది. ఆమె చాలా ప్రేమగా ఇలా అన్నది " నాయనా! నువ్విప్పుడు నాదగ్గరికి వచ్చేశావు. నువ్వు ఏవిధంగానూ ఖంగారు పడవల్సిన పనిలేదు. నీకష్టములను మేము తొలగించగలం. నీవు హాయిగా భోజనం చేయి." మాతాజీ ఈ మాటల ప్రభావము ఆయనమీద ఎంత మాత్రమూ పడలేదు. అలాగే అన్యమనస్క భావనలతో భోజనం చేస్తున్నారు. విష్ణు నారాయణ ఇలా బాధగా ఉండటం చూసిన మాతాజీ ఇలా అన్నారు" నాకు తెలుసు నాయనా! నీవు చాలా కష్టాలలో ఉన్నావు. ఒకవైపు పొలమునకు సంబంధించిన కోర్టుకేసు నడుస్తున్నది. దుకాణమూ మూతపడింది. నీభార్యా రోగగ్రస్థమైనది. కూతురికి పెళ్ళి చెయ్యటానికి ఏవిధంగానూ వీలు పడటంలేదు. ఇన్నికష్టాలు ఒకేసారి మీదపడినప్పుడు ఎవరైనా గాభరా పడటం సహజం. కానీ తల్లిదగ్గరికి వచ్చాక ఆమె పిల్లలు చింతాక్రాంతులై ఉంటే ఇంక తల్లి ఉండి ఏమి లాభం?"

మాతాజీ ఈ మాటలు ఆయనను ఆశ్యర్యచకితులను చేశాయి. ఆయనకి అన్నింటంకంటే ఆశ్చర్యం ఎక్కడ వచ్చిందంటే ఈవిషయాలు ఆయన ఎవరికీ చెప్పలేదు. ఇక్కడి కొచ్చిన దగ్గరనుండి ఆక్షణం వరకు ఎవరితోనూ తన సమస్యల గురించి చర్చించలేదు. మరి మాతాజీకి ఈవిషయాలన్నీ ఎలా తెలిశాయి? ప్రశ్నకు -జవాబుగా ఆమెను గురించి ఎంతవరకు ఆలోచించగలిగారంటే మాతాజీ కేవలం గురూజీ ధర్మపత్నేకాదు. ఆమె ఖచ్చితంగా మహాయోగిని. ఇలా ఆలోచించుకుని ఆయన నిశ్చింతగా భోజనం చేశారు. చేతులూ మూతి కడుగు కొని మాతాజీకి ప్రణామం చేసుకుని గాయత్రీ తపోభూమి వైపుకు వెళ్ళిరి. ఆయన మాతాజీకి

ప్రణామము చేస్తున్నప్పుడు ఆయన కన్నులలో నీరు తిరిగాయి. మాతాజీ యొక్క వరదాయి అభయముద్రను చూసి ఆయనకు చాలా ధైర్యము, ఓదార్పు లభించింది.

కానీ ఇంకా ఆయనని ఆశ్చర్యపరిచే సంఘటనల శృంఖల పూర్తికాలేదు. ఆయన అలా తపొభూమికి రాగానే గురూజీ యజ్ఞశాలలో పచార్లు చేస్తూ కనిపించారు. ఆయనకు ప్రణామం చేయడానికి వెళ్ళారు. గురుదేవులకు ప్రణామము చేసిన విష్ణు నారాయణ నిలబడగానే గురుదేవులన్నారు " నాయనా! బాధపడవల్సిన పనిలేదు. మాతాజీ నీ సమస్యలన్నీ తనమీద వేసుకున్నప్పుడు ఇంక చింతించవల్సిన అవసరమేమున్నది? నీవు ఆమెమీద నమ్మకముంచుకో. ఆమె పరమ సమర్ధురాలు. ఆమె అన్నదంటే అన్నీ సవ్యంగా జరుగుతాయి. నమ్మకముంచుకో." గురూజీ మాటలు విష్ణు నారాయణుని మళ్ళీ ఆశ్చర్యచకితుని చేశాయి. అఖండజ్యోతి సంస్థాన్‌లో మాతాజీ చెప్పిన మాటలు గురుదేవులకి ఎలా తెలిశాయో ఆయనకు అర్ధం కాలేదు. ఆయన ఆశ్చర్యాన్ని దూరం చేస్తూ గురూజీ ఇలా అన్నారు " నేనూ మాతాజీ ఇద్దరముకాదు, బయటనుంచి చూస్తే ఇరువురుగా కనిపిస్తాం. లోపలనుంచి చూస్తే నిజానికి మేమిరువురమూ ఒకటే.

గురూజీ మాటలు ఆయననింకా ఆశ్చర్యములో పడేసాయి. ఆయన మాటలమీద నమ్మకముంచు కొనుట తప్ప చేయగలిగింది ఏమీలేదుకదా! కానీ మానవీయ మనసులో ఇంకా ఎక్కడొ ఒకమూల సందేహమున్నది. ఈ సందేహము నివారించుకొనుటకు ఆయన శిబిరములో ఉన్న రోజులలో ఏదోవిధంగా ప్రయత్నిస్తూనే ఉన్నారు. ప్రతిసారి ఆయనకి సందేహ నివృత్తి జరుగుతూనే ఉన్నది. గురుదేవులే మాతాజీ - మాతాజీయే గురుదేవులన్న సత్యము పలుమార్లు





ప్రమాణీకరించబడింది. ఆయన తన అనుభవాలను శిబిరమునకు వచ్చిన ఇతరులతో చర్చించినప్పుడు అందరూ నవ్వారు. ఎందుకు నవ్వుతున్నారని అడిగినప్పుడు వారందరూ ఇలా అన్నారు " ఇదికూడా ఆలోచించవల్సిన విషయమా! మాకు మొదటే తెలుసు. గురూజీ- మాతాజీ వారిరువురూ వేరనుకోవటం పెద్దభ్రమ. ఇరువురూ ఒకటే." వీరందరి మాటలు విన్న విష్ణు నారాయణుని సందేహం తీరింది. ఇంటికి తిరిగి వచ్చాక మాతాజీమీద ఆయనశ్రద్ధ 100రెట్లు పెరిగింది. ఎందువలనంటే - అనుకోని అనేక సంఘటనల వలన ఆయన అన్ని సమస్యలూ ఒకదాని తరువాత ఒకటి తీరినవి.

ఆయన తన అనుభవములను గురుదేవులకు వ్రాసిన ఉత్తరములలో వివరించారు. ఆరోజులలో ఎందరో దానిని చదివారు. విష్ణు నారాయణలాంటి అనేకులు మాతాజీ కరుణను అనుభవించుటేకాక గురూజీ మరియు మాతాజీ ఒకే ఆత్మ చేతనయొక్క రెండు రూపాలనే సత్యమును తెలుసుకున్నారు. మధ్యప్రదేశ్‌లో ఒక గ్రామీణ ప్రాంతంలొ నివశించే ఒక భక్తురాలైన శివరాణిదేవి అనుభూతి ఆ సంబంధంలో చాలా లోతైనది. అల్ప శిక్షితురాలైన ఈ భక్తురాలు చాలా సాధనా పరాయణురాలు. బ్రాహ్మీ ముహూర్తంనుంచి 3గంటలపాటు నిత్యమూ సాధన చేయుట ఆమె నియమము. గాయత్రీ మహామంత్రం యొక్క ప్రతి అక్షరమును అత్యంత భావపూర్ణరీతిలొ జపించేది. ఆమె ఆచరణా, వ్యవహారాలలోకూడా అసాధారణమైన పవిత్రత ఉండేది. జపం చేస్తున్నప్పుడేకాక రోజులో ఇతర గృహకృత్యములు చేస్తున్నప్పుడు కూడా ఆమె మానసికంగా గాయత్రీ మంత్ర జపం చేసేది. మరియు సూర్యమండలిస్థిత గాయత్రీ ధ్యానం చేస్తూండేది.

తన నియమిత సాధనలో ఒకరోజు లోతైన ధ్యానములో లీనమైనది. ప్రగాఢ ధ్యానం యొక్క ఈభావదశలో సూర్యమండలస్థిత మాత గాయత్రీ రూపం మాతాజీగా మారటం చూసింది. అనంత ఆకాశంలో కేవలం మాతాజీ యొక్క తేజోమయమూర్తి విరాజమానమై ఉన్నది. అఖిల బ్రహ్మాండములో ఉన్న గ్రహనక్షత్రములన్నియూ ఆమె చుట్టూరా తిరుగుచున్నవి. మెల్లిమెల్లిగా అన్ని ఆమెలో లీనమైపోయాయి. చూస్తూచూస్తూ ఉండగానే పరమపూజ్య గురుదేవుల దివ్యమూర్తి ఆకాంతినుండి బహిర్గతమౌతూ కనిపించింది. మరికొద్దిసేపు అయిన తరువాత ఇద్దరూ కల్సి కనిపించారు. ధ్యానస్థితినుండి లేచిన తరువాత కూడా ఈ విచిత్రానుభూతి ఆమెను ఆవహించి ఉండెను. ఆమెకు దీనిఅర్థమేమీ తెలియలేదు. చాలా రోజుల తరువాత గాయత్రీ తపోభూమిలో నిర్వహించబడిన ఒక శిబిరానికి వచ్చినప్పుడు ఈవిషయం ఆమె పరమపూజ్య గురుదేవులతొ చర్చించినది. జవాబుగా ఆయన గంభీరముగ ఇలా అన్నారు " అమ్మాయి శక్తి స్వరూప ఆదిశక్తి అయిన తల్లే ఈసృష్టి యొక్క జనని. ఆమెకు అనేక రూపాలున్నాయి. మన భావనలు ఎలా ఉంటాయో అటువంటి ఆకృతే కనిపిస్తుంది. మాతాజీమీద నీభావనలు సవ్యంగానే ఉన్నాయి. నేను ఆమెనుంచి వేరుగాలేను. ఆమెను ధ్యానించుటన్న గురుసత్తా ఋషియుగ్మములతో ఏకాకారం చెందుట. ఆ భావనలను ఇంకా ప్రగాఢం చేసుకో. " గురుదేవుల ఈ గూఢ ఆధ్యాత్మిక రహస్యము ఆమెకు ఎంత అర్థమైందో తెలియదుకాని ఆమె మనసు యొక్క లోతులలో ఆ మహాశక్తి యొక్క సంచాలనా సామర్థ్యము తప్పక అనుభూతి చెంది ఉంటుంది.





## సంచాలనా సామర్థ్య లౌకిక ప్రాకట్యము

మొదటిసారి గురుదేవులు హిమాలయాలకు వెళ్లినప్పుడు గాయత్రీ తపోభూమి యొక్క క్రియాకలాపాలు ఇంకా విస్తరించలేదు. అన్ని పనులకు కేంద్రము అఖండజ్యోతి సంస్థానమే. ప్రతి నెలా నిర్ణయించబడిన తేదికి అఖండజ్యోతి పత్రిక ప్రచురణ తప్ప మరే విశేషమైన ఇతర బాధ్యతలు లేవు. మిషన్ యొక్క విశేషమైన ప్రచారమూ లేదు కనుక వచ్చే వారు కూడా చాలా తక్కువగా ఉండేవారు. కానీ రెండవసారి హిమాలయాలకు బయలుదేరే ముందు పరిస్థితులు చాలా మారిపోయాయి.1953లో గాయత్రీ తపోభూమి నిర్మించబడడం వలన శ్రద్ధాళువులు, జిజ్ఞాస కలవారు నిరంతరం శిబిరమునకు రావటం ఒక నియమిత ప్రక్రియగా మారినది. 1958వ సంవత్సరములో సహస్రకుండీ యజ్ఞ ఆయోజన వలన కూడా పరిస్థితులు చాలా మారాయి. దీని వలన దేశములో అనేక బుద్ధి జీవులు, సాధకులు, రాజనీతిజ్ఞులు మరియు విశిష్ట జనులకు గురుదేవుల యొక్క దైవీస్వరూపం తెలియబడటం వలన తరుచూ వీరుకూడా వస్తూండేవారు.

పరిస్థితులలో బహు ఆయామీ పరివర్తన వలన ఒక సమర్థ సంచాలకుని అవసరం ప్రతి నిత్యమూ ఉన్నది. గురుదేవుల అనుపస్థితిలో ఈ గురుతర బాధ్యత మాతాజీ నిర్వహించవలసి ఉన్నది. కానీ చాలా రోజులనుంచీ కార్యకర్తల మనసులో చాలా శంకలు, కుశంకలూ ఉండేవి. సీదాసాదాగా అతి సాధారణ సరళ జీవనయాపన చేసే మాతాజీ ఇంత గురుతర బాధ్యతను ఎలా నిర్వహించగలరు? ఈ కార్యకర్తలందరూ మాతాజీ యొక్క భావపక్షముతో పరిచితులైనా ఆమె యొక్క బుద్ధికుశలత మరియు లోకవ్యవహార దక్షత గురించి అపరిచితులే. దీనిగురించి వారిమధ్యలో జరిగే చర్చలు చాలా నిరాశాజనకంగా, నిరుత్సాహ పూర్వకంగా

ఉండేవి. ఒక్కొక్కసారి వీరు గురుదేవులు వెళ్ళిపోయిన తరువాత మిషన్ పూర్తిగా ఛిన్నాభిన్నమై పోతుందనేవారు. ఒక్కోసారి, గురుదేవులు ఈ విధంగా మాతాజీ చేతిలో అంతా అప్పగించి వెళ్ళటం మంచిదికాదన్నారు. అందరికి తిండి పెట్టడం ఒక ఎత్తు, కాని ఇంతపెద్ద వ్యవస్థ నడపటం మరొక ఎత్తు. తమ హిమాలయ యాత్రకి ముందు ఇటువంటి చర్చలు గురుదేవుల చెవిని బడ్డాయి. చిరునవ్వు నవ్వి ఇలా అన్నారు, " శంక కుశంకలు చేసేవారికి మాతాజీ గురించి ఏమితెలుసు? ఆమె సామర్థ్యం ఏమిటి? ఆమె ఎవరు? తన శక్తిసామర్థ్యముల ఒక అంశతో అందరిని సమర్థులను చేయగలిగే మాతాజీని నేను బాగా ఎరుగుదును."

మాతాజీ యొక్క దివ్యస్వరూపమూ, ఆమె యొక్క దైవీసామర్థ్యము బాగుగా తెలిసిన గురుదేవులు నిశ్చింతగా హిమాలయాలకు వెళ్ళారు. గురుదేవులు హిమాలయాకు వెళ్ళిపోయిన తరువాత మాతాజీ మిషన్ యొక్క పూర్తి బాధ్యతలు తానే తీసుకుంది. ఆరోజులలో ఇంటి కుటుంబ బాధ్యతలు కూడా చాలా ఉండేవి. పిల్లలు ఇంకా చదువుకుంటున్నారు. వారినుంచి ఆమెకు పెద్ద సహాయం దొరకదు. కేవలం తనమీద మాత్రమే ఆధారపడి ఆమె సాధనలు చేయుట, గృహకార్యాలు చేయుట, ఉత్తరములు వ్రాయుట, అఖండజ్యోతి పత్రిక సంపాదన, గాయత్రీ తపోభూమి కార్యక్రమములు చేసేది. ఈ పనులు చేయుటకు కార్యకర్తలున్నా అందరూ సహకరించేవారుకాదు. మాతాజీ యొక్క దైవీస్వరూపం తెలియకపోవుట మరియు శ్రద్ధా భక్తులు లోపించటం వలన చాలామంది యొక్క మనస్థితులు ప్రమాదకరంగా తయారయ్యాయి. తమ యొక్క విక్షిప్త మానసిక స్థితి వలన వారు చేయకూడని పనులుకూడా చేసేవారు.

తన ఆరాధ్యుని పట్ల పరిపూర్ణ నిష్ఠతో మాతాజీ పగలూ రాత్రి పనిలో నిమగ్నమై ఉండేది. ఇల్లు మరియు మిషన్ యొక్క అనేక కార్యక్రమములతోపాటు





ఆమెమీద కష్టాలలో ఉన్న శిష్యులకు, భక్తులకు ఆధ్యాత్మిక శక్తితో సహాయం చేసే బాధ్యతకూడా ఉంది. ఆమె ఎప్పుడూ ఏమిటి చేస్తుంది? అనేది ఆమెకు దగ్గరున్న వాళ్ళకి కూడా తెలిసేదికాదు. అందరికీ తెలిసేది ఏమిటంటే అన్ని పనులు సరిగా జరగవల్సినట్లే, సరియైన కాలములో జరిగిపోతున్నవని. మాతాజీ యొక్క ఈదైవీ సంచాలనా శక్తికి కుబుద్ధిగల వారు దిగ్భ్రాంతి చెందేవారు. వీరు సహకరిస్తామనే పేరుతో విరోధము, విద్వేషము అను ప్రతికూల పరిస్థితులను కల్పిస్తూండే వారు. మాతాజీ వీరి షడియంత్రపూర్ణ గతివిధులు తెలిసికూడా వారియొక్క ఈ బుద్ధిహీన సంతానం మీద కరుణయే కలిగి ఉండేది. ఈ కుపుత్రుల మీద కూడా తల్లియొక్క వాత్సల్యములో ఏవిధమైనా తరుగుదలా రాలేదు.

ఆరోజులలోనే ఒకసారి గాయత్రీ తపోభూమిలో కార్యకర్తల మధ్య దెబ్బలాట జరిగింది. ఈవ్యర్థమైన దెబ్బలాట నివారించుటకు మాతాజీయే స్వయముగా వెళ్ళవలసి వచ్చింది. ఆమె వెళ్ళారు. వారందరినీ ఒకచోట కూర్చోబెట్టారు. అందరూ స్థిమితంగా కూర్చున్నాక ఆమె చెప్పటం మొదలెట్టారు, " నాయనలరా! నాకు మీలొప్రతి ఒక్కరి గురించి బాగా తెలుసు. మీరిన్ని రోజులబట్టి ఏం చేస్తున్నారో అది కూడా చాలా బాగా తెలుసు. ఇంతమందిలో వారి పేరు చెప్పి వారు సిగ్గుపడేలా చేయను. కానీ మీలో ప్రతిఒక్కరూ ఏమి చేశారో తెలుపుతాను. దానివలన మీరు నాకెంత తెలుసో అంచనా వేసుకోవచ్చు". అని, మాతాజీ ప్రతి ఒక్క కార్యకర్త యొక్క తప్పొప్పుల పట్టిక ఇవ్వడం మొదలు పెట్టారు. ఆర్థిక అస్తవ్యస్థతతో పాటు విద్వేష విరోధముల కుచక్రములను కూడా ఆమె ఒకదాని తరువాత ఒకటి చెప్పటం మొదలెట్టింది. ఆమె చెప్పేటప్పుడు వినేవారు సిగ్గుతో తల వంచుకున్నారు. అంతా చెప్పిన తరువాత, "నాయనలారా! నేను ఇంత వరకు మౌనంగా ఉండటానికి కారణం నాకంతా తెలియకకాదు. మీరుచేస్తున్న తప్పిదాలు, తప్పుడు పనులు నాకు తెలుసు. ఏమీ అనకుండా ఉండటానికి కారణం నేను తల్లిని కనుక. అమ్మ ఎట్టి

పరిస్థితులలోనూ తన సంతానాన్ని ప్రేమిస్తుంది. పిల్లలు ఎంతటివారైనా సరే. ఇంక ఈ మిషన్ పని అంటారా! దీనికి భగవంతుడే జన్మనిచ్చాడు. ఆయనే దీనిని పెంచుకుంటాడు. ఎంతమంది స్వార్ధముతో అయినా లేక తమ కుటిలత్వముతోనైనా నిరోధించినా ఇది అభివృద్ధి చెందవల్సినదేకదా!"

మాతాజీ మాటలువిన్న అందరూ అవాక్కైనారు. వీరిలో ఎవరి భావనలైతే ఇంకా పూర్తిగా చనిపోలేదో, మరేకారణం వలననైనా లొంగిపోయి దారితప్పారో వారు ఏడుస్తూ మాతాజీ చరణాల మీద పడి క్షమాబిక్ష వేడారు. మాతాజీ కూడా ప్రేమతో అజ్ఞానులైన తన ఈ పిల్లల శిరస్సులను ప్రేమతొ నిమిరి క్షమించేసింది. ఇంకా కొంత మంది మనస్సులలో కల్మషం ఉంది. వారుముందు అసలా విషయం మాతాజీకి ఎలా తెలిసిందో తెలుసుకోవటానికి ప్రయత్నించారు. ఈప్రయత్నంలో అలసి పోయిన తరువాత వారికి మాతాజీ యొక్క దివ్య శక్తుల మీద నమ్మకం ఏర్పడవలసి వచ్చింది. అయినా వారు తమ ప్రవర్తనను మార్చుకొనటానికి ఇష్టపడలేదు. వారు ద్వేషపూరిత కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ మహాశక్తి సంచాలనా సామర్ధ్యము వలన మిషను యొక్క సంపూర్ణ కార్యకలాపాలు సునియోజిత మరియు సునియంత్రిత రీతిలో కొనసాగుతూనే ఉన్నాయి.

ఈమధ్య కాలంలోనే గురుదేవుల హిమాలయయాత్ర పూర్తైంది. ఆయన అనుకున్న సమయానికి తిరిగి వచ్చారు. ఆయన రాగానే మాతాజీ మిషన్ సంచాలనా సూత్రాలను తిరిగి ఆయనకు అప్పచెప్పారు. ఎవరూ ఏమీ చెప్పకుండా అంతర్యామియైన గురుదేవులకు పరిస్థితులు అర్ధమయ్యాయి. ఆయన దోషులను కఠినంగా దండించేందుకు నిశ్చయం తీసుకున్నారు. ఇక్కడకూడా తల్లి యొక్క మమత అడ్డుకున్నది. ఆమె గురుదేవులతో ఇలా అన్నారు, ఇంక ఊరుకొండి.





ఎంతైనా వారు నాపిల్లలే. గురుదేవుల మిషను యొక్క రాబోయే రోజులలో విస్తారం గురించి నచ్చచెపితే చాలా బాధతో దుఃఖపూరిత మనసుతో రాజీ పడింది. కానీ ఒక షరతు పెట్టింది. వారికి క్రొత్త జీవితం మొదలు పెట్టించి వారికి సరిపోయే ధనమును మరియు మీరు రాసిన మౌలిక మరియు అనువాదిత సాహిత్య ప్రచురణల అధికారమును వారికివ్వండి. వారి మాటలువిని గురుదేవులు నవ్వి ఇలా అన్నారు, "నీ యొక్క మమత ముందు త్రిలోక స్వామియైనా లొంగవల్సిందే. ఇంక నేనెంతటి వాడిని? మీరెలా కోరుకుంటారో అలాగే జరుగుతుంది. అంతా మాతాజీ సహజ సంవేదనానుసారమే జరిగింది. ఏ ఆత్మదానులు (అన్నీ వదులుకుని గురువుగారి దగ్గరకు వచ్చారొ) వేరు చేయబడ్డారో వారు తమ హృదయాలలో మాతాజీ పట్ల ప్రేమానుభూతిని తీసుకుని వెళ్ళారు. మాతాజీ దివ్యశక్తులు మరియు గురుదేవుల తపశ్శక్తితో మిషనుకు నూతన శక్తి వచ్చింది. సంవత్సరములు గడుస్తున్నకొద్ది మహాశక్తి యొక్క దివ్య సాధనా స్థలముగా శాంతికుంజ్ స్థాపనకు పృష్ఠభూమి తయారౌతున్నది.

**రాబిరీయా పరమ తపస్విని. ఆమె చాల సాదాసీదాగా తమ జీవితాన్ని గడిపింది. ఒక ధనవంతుడు ఆమె చిల్లు గిన్నెను, చిరిగిన బట్టలనూ చూసి మీరింత గొప్ప మహాత్ములై ఉండికూడా ఇటాంటి చిల్లున్న, చినిగిపోయిన సామానులతో జీవిస్తున్నారు. నాకిది నచ్చలేదు. మీరు ఆజ్ఞాపిస్తే మీకు కావల్సిన అన్ని వ్యవస్థలు చేయగలుగుతాను. ధనవంతుడి మాటలువిని ఆమె నవ్వింది. అతనికి అర్ధమయ్యేలా ఆమె ఇలా అంది. ఈ సంపూర్ణ జగత్తు నా ప్రభువు యొక్క రాజ్యము. ఆయునను వదిలి నేను ఇంకొకరిని ఎందుకడుగుతాను? ఎలా అడుగుతాను? మీరు నాగురించి బాధపడవద్దు. నాకవసరమైనప్పుడు నాస్వామి చేతులతో నేనేతీసుకుంటాను.**

## దివ్యసాధనా స్థలిని ఎన్నుకొనుట

మహాశక్తి దివ్యసాధనా స్థలిగా శాంతికుంజ్ నిర్మాణ పరికల్పన పరమపూజ్య గురుదేవుల రెండవ హిమాలయ యాత్రలోనే నిర్ణయించబడింది. ఈవిశిష్ట అవధిలోనే మార్గదర్శక సత్తా దీని అవసరం మరియు ఈవిధమైన నిర్మాణము యొక్క స్పష్టమైన రూపురేఖలాయనకు చెప్పారు. హిమాలయాలలో ఎవ్వరూ చేరుకోలేని, వీలులేని గుహలలో యుగయుగాలనుంచీ తపస్సు చేసుకుంటున్న దివ్యదేహధారి ఋషులుకూడా దీనికి అంగీకరించారు. గురుదేవుల ఈ రెండవ హిమాలయయాత్ర (1960-61) మొదటి దానికంటే అనేక కోణాలలో చాలా మహత్వపూర్ణమైనది. ఈసారి ఆయనకు తమ మార్గదర్శకునితోపాటు హిమాలయాలలోని దివ్యఋషుల యొక్క చేతనత్వము యొక్క దర్శనం కూడా లభించటమేకాక, వారితో కల్సి ఆలోచించి వారిసలహాలు పొందే విశేషమైన వీలుకూడా లభించింది. విశ్వవ్యాప్తంగా జరుగుతున్న అనేక విభిన్న సంఘటనలు మరియు పృధ్వీగ్రహం యొక్క భవితవ్యతను గురించి విశేషముగా చర్చలు జరిగాయి. భారతభూమి యొక్క సంకట పూరితమైన వర్తమానము మరియు భారతదేశం యొక్క దీర్ఘకాలిక ఉజ్వల భవిష్యత్తు ఆయనకు అర్థమైంది. అంతేకాక ఈవిషయంలో ఆయన పాత్రకూడా నిర్ధారణ చెయ్యబడింది.

ఇదేకాలంలో రాబోయే రోజులలో గురుదేవుల పాత్ర పూర్తిగా పరోక్షంగానే ఉంటుందని నిర్ధారణ చెయ్యబడింది. జీవితంలో 60 సంవత్సరములు పూర్తి అయ్యాక హిమాలయాల ఋషి తంత్రముతో కల్సి తీవ్రమైన(గహన) ఆధ్యాత్మిక ప్రయోగాలు చేస్తూ పృధ్వీగ్రహము యొక్క నూతన భాగ్యమునకు మరియు భవిష్య నిర్మాణానికి నిరంతరం ప్రయత్నశీలురై ఉంటారు. ప్రత్యక్ష బాధ్యతలు మహాశక్తి రూపంలో మాతాజీ స్వయముగా నిర్వహిస్తారు. ఈప్రత్యక్ష బాధ్యత పూర్తిగా





స్వీకరించినప్పుడే ఆయన అవతార కార్యక్రమము ప్రారంభించబడి విస్తరిస్తుంది. ఈ కార్యక్రమాలకి మధుర అంత ఉపయుక్త స్థలం కాదు. మహాశక్తి తన ప్రతీ అవతార లీలలో హిమాలయాల సురమ్య నీడలో గంగ ఒడ్డునే తన తపస్థలిగా ఎన్నుకున్నది. ఈసారికూడా అదే మంచిది. ఆమె ఏ భూమిని తన దివ్యసాధనా స్థలిగా ఎన్నుకుంటుందో అదే స్థానము భవిష్యత్తులో సంపూర్ణ ప్రపంచానికి శక్తినిచ్చే ఊర్జా అనుదాన కేంద్రముగా మారుతుంది. తమయొక్క నిర్ధారణలలో ఈయుగము కొరకు విధి రచించిన యుగ ప్రత్యావర్తనా విధానములో మహాశక్తియే ప్రధాన పాత్ర వహిస్తుందని ఋషి తంత్రమే స్వయంగా స్పష్టం చేసింది. ఋషిగణములు మరియు దివ్యలోకములో ఉన్న దేవతా శక్తులు ఆమెకు ప్రత్యక్షంగా లేక పరోక్షంగా సహకరిస్తాయి.

హిమాలయాలలోని ఋషి తంత్ర నిర్ణయానుసారం గురుదేవులు అవసరమైన కార్యక్రమాలు నిర్ణయించుకుంటూ తపశ్చర్య యొక్క అవధి పూర్తి చేసుకుని ఆదివ్య విభూతుల అనుమతినిపొంది మధురకు తిరిగి వచ్చారు. మళ్ళీ హిమాలయయాత్రకు వెళ్ళేముందు(3వసారి) ఆయన ఇక్కడ చాలా పనులు పూర్తి చేయవల్సి ఉన్నది. ఇల్లు, కుటుంబ బాధ్యతలతోపాటు గాయత్రీ తపోభూమి యొక్క వ్యవస్థను బిగించవల్సి ఉన్నది. తిరిగి వచ్చిన తరువాత మాతాజీతో విపులంగా దీనిగురించి చెప్పటానికి ముందే ఆమె నాకు, “మీయొక్క మరియు హిమాలయాలలో తపశ్చర్యలో లీనమైన ఋషుల ప్రతి ఆదేశము స్వీకారమే ” అని అన్నారు. గురుదేవులకి మాతాజీ యొక్క అంతశ్చేతనలో జరిగే ప్రతీస్పందన మరియు ప్రతీకదలిక మాతాజీ తన అంతఃకరణలో అనుభూతి చెందుతుందని తెలుసు. అందువల్ల ఏమి చెప్పకుండా మాతాజీకి అన్నీ తెల్సిపోవుట ఆశ్చర్యముకాదు. కానీ మధురలో విస్తరించి ఉన్న తన

యొక్క మమకారం యొక్క బంధనాలు ఇంత తేలిగ్గా వదులుకోవటానికి ఎలా సమ్మతించిందని ఆశ్చర్యపోయారు.

మాతాజీ మహాశక్తి స్వరూపమని ఆయనకి స్పష్టంగా తెలుసు. ఆమెలో మాతృత్వపు శక్తీ ఉన్నది. ధృఢత్వము యొక్క శక్తీ ఉన్నది. ఆమె భావస్వరూపిణియేకాక సంకల్పమయీకూడా. శక్తియొక్క ఎన్ని స్వరూపాలున్నాయో అన్నీ ఆమెయొక్క ఆత్మ చేతనలో ప్రోది చేయబడున్నాయి. జీవితం యొక్క వివిధ రూపాలు ఆశక్తిమయీ స్పర్శనుపొంది తమంతట తామే శక్తీ కేంద్రములుగా మారిపోతాయి. మమతామయి యొక్క అగాధ మమతలో ఏవిధమైన దుర్బలత్వానికీ చోటులేదు. ఆమె ఎప్పుడూ బలహీనురాలవ్వదు. తన పిల్లలు బలహీనులుగా ఉండుటకిష్టపడదు. మాతాజీ యొక్క ఈ సత్యస్వరూపముతో సుపరిచితులైన గురుదేవులు క్రొత్తదిశలో ఆలోచించుట మొదలెట్టిరి. ఆయన యొక్క ప్రణాళికను పూర్తి చేయుటకు దేవశక్తులే స్వయముగా పాత్రతగల వ్యక్తుల్ని ఒక్కచోట చేర్చటం మొదలెట్టాయి.నాలుగు- ఐదు సంవత్సరములలోనే గాయత్రీ తపోభూమి బాధ్యతలు చేపట్టి దానిని బాగా నిర్వహించటానికి పండిత లీలాపత శర్మ, వీరేశ్వర ఉపాధ్యాయ, ద్వారకా ప్రసాద్ చైతన్య మొదలగు సుపాత్రులు మరియు సమర్పితులు అయిన కార్యకర్తల బృందం తయారైంది. వీరందరికి గురుదేవులు మరియు మాతాజీ ఆరాధ్యులే. వీరియొక్క ప్రతీకోరిక వారికి ఎట్టి పరిస్థితుల్లోను శిరోధార్యమే. వీడ్కోలు సమ్మేళనము యొక్క విరాట్ వ్యవస్థాతంత్రము కూడా వీరే నిర్వహించిరి. ఈకార్యక్రమము 17నుంచీ 20 జూన్ 1971లో జరగవలసి ఉన్నది.

ఇక్కడి పరిస్థితులు సమగ్రముగా ఒక వ్యవస్థలోకి వచ్చినా భవిష్య





కార్యక్రమాలకు ఉపయుక్త స్థలము ఇంకా కొనుగోలు చేయవలసి ఉన్నది. ధ్యాన స్థితిలో గురుదేవులు మరియు మాతాజీ దేవభూమి హరిద్వార్‌లో ఉన్న ఈ విశిష్ట స్థలమును ముందుగానే గుర్తించారు. అంతేకాక వేలాది సంవత్సరాలకి పూర్వము ఈ దివ్యభూమి లోనే తపోనిరతులై ఉన్న మహర్షి విశ్వామిత్రుల అంతఃకరణములో దేవమాత గాయత్రీ యుగశక్తి రూపంగా అవతరించింది. మాతా గాయత్రీ యొక్క ఈ అవతరణే మహర్షి విశ్వామిత్రుని బ్రహ్మర్షిని చేసింది. ఈదివ్య స్థలంలో వారు ఘనీభవించిన ఆధ్యాత్మిక వెలుగు అన్నివైపులకి పొంగుతూ విస్తరించుట చూశారు. కానీ ప్రగాఢ ధ్యానములో అనేకానేక ఆధ్యాత్మిక అనుభూతులను స్ఫురింప చేసే ఈస్థలం హరిద్వార్‌లో ఎక్కడున్నది? అదింకా తెలుసుకోవలసి ఉన్నది.

దీనిని తెలుసుకోవటానికి గురుదేవులు తమ యాత్ర మొదలెట్టిరి. మాతాజీ బలవంతంమీద తమ పెద్ద కొడుకు ఓంప్రకాష్‌ని గురుగామ్‌లో కలిసి గాజియాబాగ్ వచ్చారు. ఇక్కడ ఆయన పెద్దల్లుడు రామేశ్వర ఉపాధ్యాయ నివశిస్తున్నారు. ఉపాధ్యాయగారు దేవాత్ములైన తమ మామగారి ఆగమనం చూసి ఎదురేగి స్వాగతం పలికారు. ఆసమయంలో గురువుగారి చేతులలో ఒకచిన్న బెడ్డింగు మరియు ఒక చిన్న రేకుపెట్టె ఉన్నది. గురుదేవులు పెట్టె తెరిచి మాతాజీ పంపిన చిన్నా పొన్నా వస్తువులు వారికప్పచెప్పి తరువాత కార్యక్రమము గురించి మాట్లాడారు. అన్ని మాటలు విని ఉపాధ్యాయజీ ఆయనతోపాటు రావటా నికి సమ్మతించారు. సాయంత్రం రైలులో ఇరువురు హరిద్వార్‌కు బయలు దేరారు. హరిద్వార్ చేరి వీరు హరికీపైడి మరియు భీమ్‌గోడ మధ్యలో గంగానది ఎదురుగా ఉన్న ధర్మశాలలో దిగారు. తరువాత అనేకమంది ఏజంట్‌లను కలిసి అనేక

స్థలాలు చూసారు.

ఈస్థలములన్నీ చూసిన తరువాత గురుదేవులు వీనిని (ఏజంట్‌లను) సప్తసరోవరం దగ్గిర ఏదైనా భూమి ఉన్నదేమో చూడమన్నారు. ఆయన మాటలకి మొదట ఈ ఏజంట్‌లు, హరిద్వార్ ఊరినుంచి ఇంతదూరంలో భూమి తీసుకొనుటలో ఉండే బాధలు, కష్టాలు, నష్టాలు వివరించారు. అయినా వత్తిడి చేసిన మీదట వీరు గురుదేవులని తీసుకుని సప్త సరోవరమునకు వచ్చారు. అక్కడనుంచి కొంచం ముందుకెళ్లాక గురుదేవులు మాతాజీతోపాటు తమ సాధన యొక్క ప్రగాఢ ధ్యానస్థితిలో దర్శించిన స్థలాన్ని గుర్తించారు. కానీ ఆభూమి ఏవిధముగానూ ఉచితముగా లేదు. ఇది చాలా బురద ప్రదేశము. ఒకచిన్న కాలువకూడ ఈస్థలం మధ్యనుంచి ప్రవహించుచున్నది. ఆయన ఈభూమిని ఇష్టపడినప్పుడు భూమిని కొనుగోలు చేయించే ఏజంట్ వీరి ముఖము వంక చూస్తూ ఉండిపోయాడు. అతను గురుదేవులకు నచ్చచెప్పడానికి ఎంతో ప్రయత్నించారు. కానీ గురుదేవులాయన మాటలు వినలేదు. ఎందుకంటే అప్పుడాయన తన దివ్యదృష్టితో ఆభూమిలో ఘనీభవించి వ్యాపించి ఉన్న ఆధ్యాత్మిక ప్రకాశమును చూస్తున్నారు. ఆయన ఏజంట్‌తో నాకీ భూమియే కావాలి. దానికి కావల్సిన కొనుగోలు వ్యవస్థ ఏర్పాటు చేయండని చెప్పారు.

గురుదేవులు ఈవిధంగా బలవంతం చేసినప్పుడు నిర్ణీత కాలంలో జులై 1968లో 1 1/2ఎకరాల స్థలము 19,000రూ॥లకు కొనుగోలు చేయబడింది. ఇక్కడే తరువాత రోజులలో మహాశక్తి యొక్క దివ్యసాధనాస్థలి గాయత్రీ తీర్థ్ అవతరించనున్నది. భూమికొన్న కొద్ది కాలం తరువాత నిర్మాణ కార్యక్రమాలు మొదలెట్టారు. గురుదేవులు మధ్యమధ్యలో వచ్చిచూచి వెళుతూ ఉండేవారు.





అంతేకాక మాతాజీతోపాటు మధురలోని వ్యవస్థకు ఒక సమగ్ర అంతిమ రూపమునిచ్చుచుండిరి. ఇల్లు మరియు కుటుంబ బాధ్యతలని కూడా ఈకాలంలోనే పూర్తి చేయవలసి ఉన్నది. దానిలో భాగంగా ఆయన మొదటి కుమారులు సతీష్ (మృత్యుంజయశర్మ) పెళ్ళి చేసిరి. మెల్లిమెల్లిగా ఆయనకు అఖండ జ్యోతి సంస్థాన్ బాధ్యతలు ఇవ్వటం మెదలెట్టిరి. కోడలు నిర్మల మాతాజీకి ఇంటి పనులలో సహకరించడం మొదలు పెట్టింది. మాతాజీ ఆమెకు మెల్లిమెల్లిగా ఇంటి బాధ్యతలను అప్పచెప్పటం మొదలెట్టింది. అన్ని వ్యవస్థలు, బాధ్యతలు పూర్తి చేసుకుని చివరి చరణముగా పుత్రీశైలో(శైలబాల) కొరకు సుయోగ్యుడు, సంస్కారవంతుడు అయిన వరుడిని వెతుక్కున్నారు. ఈ అన్వేషణలో గురుదేవుల, మాతాజీల లోతైన భవిష్యదృష్టి ఉన్నది. విధిరాతలో మాతాజీ యొక్క కూతురి పెండ్లి మరియు శాంతికుంజ్‌లో నివశించటం మొదలుపెట్టుట సుమారు ఒకేకాలంలో జరగాలని వ్రాయబడుంది. బహుశ దీనివెనకాతల మహాశక్తి యొక్క స్వసంకల్పం క్రియాశీలమై ఉన్నదేమో!

**1960 లో పాచ్రీన భారతదేశం యొక్క నిజమైన పూజారి, గొప్ప వేద పండితుడు పండిత దామోదర్ సాత్వలేకర్ అరవిందాశమ్రానికి వచ్చారు. ఆశమ్రానికి వచ్చిన తరువాత వీరు 'సీమాను' కలిసారు. తనయొక్క ఈకలయికలో ఆయన సీమాను అడిగారు. "మాతాజీ -సాధనలో సరళమైన విధానం ఏమిటి? తల్లి నవ్వుతూ ఇలా అనెను "హృదయమును శిశువువలె సరళమును చేసుకొని జగన్మాతను పిలుచుట. 'మా! మా!! అని పిలుచుటకంటే సులభమైన, సరళమైన ఇతర సాధనమేదీ లేనేలేదు. ఈవిధంగ చేస్తే వ్యక్తి తనంతటతానే జగన్మాత కృప, కరుణ పొందుటకు అధికారి, అర్హుడు అవుతాడు.**

## భావపూర్ణ వీడ్కోలు తీసుకుని శాంతికుంజ్‌కి వచ్చుట

శాంతికుంజ్‌కి వచ్చేకొద్ది రోజుల ముందు మమతామయి మాతాజీ మాతృత్వం అతి కఠినమైన పరిక్షలను ఎదుర్కొనినది. పరీక్షయొక్క ఈ ఘడియలు ఉప్పొంగి జాలువారే వ్యాకులమైనా, బాధాకరమైన భావనలతో నిండి ఉంది. మధుర వదిలేముందు గురుదేవులు ఒక విశాలమైన వీడ్కోలు సమారోహమును ఏర్పాటు చేసారు. దీనివలన తన మూడవ హిమాలయ యాత్రకి వెళ్ళేముందు పరిజనులందరూ ఆయనని కలుసుకోగలిగారు. గురుదేవులు తన మనస్సులోని మాటని పరిజనులకు చెప్పగలుగుతారు. గురుదేవులు వీరి మనస్సులోని మాట వినగలుగుతారు. ఈహిమాలయాల యాత్ర ఇంతకుముందు యాత్రలకంటే అసాధారణ మైనది. ఎందువల్లనంటే గురుదేవులు ఈసారి హిమాలయాలకి వెళ్ళారంటే తిరిగి వస్తారా? రారా? తెలియదు. లేక తమ మార్గదర్శక సత్తా ఆజ్ఞానుసారం  అక్కడే ఆయన వద్దనే ఉండి విశ్వకళ్యాణము కోసం తపస్సు చేస్తారా? ఎవరినైతే తమ అంగ అవయవాలనుకున్నారో తన ప్రాణశక్తిని ధారపోసి ఎవరిని పోషించారో వారినుంచి వీడ్కోలు తీసుకొనుటనేది గురుదేవులకి చాలా హృదయ విదారకమైన విషయము. తన హృదయములోని ఈబాధను గత 1 1/2 సంవత్సరములనుంచీ అఖండజ్యోతి పత్రికలో పరిజనులకు తెలుపుతూ వచ్చారు.

భావమయీ మాతాజీ అన్నింటినీ భరిస్తూ మౌనంగా ఉన్నది. ఆమెయొక్క హృదయ వేదన గురుదేవుల వ్యధకంటే అనేకరెట్లు ఎక్కువ. ఎందుకంటే ఆమె తల్లి. ఆమె హృదయములో ఎగిసే భావనలు సముద్రము కంటే లోతైనవి. ఆకాశంకంటే విశాలమైనవి. ఎవరి సంపూర్ణ అస్తిత్వం, కరుణా, కోమల సంవేదనల ఘనీభవించిన స్వరూపమో ఆభావమయీ జగదాంబ ఈరోజులలో ఒకదాని తరువాత ఒకటి అనేక భావనాత్మక ఆఘాతములను వరుసగా భరించుచున్నారు. అన్నింటికంటే ముందు ఆమె తన కడుపున పండిన ముద్దుల బిడ్డ శైలో (





శైలబాలకి)కి వీడ్కోలివ్వాలి. గాయత్రీ జయంతి (3 -జూన్- 1971) నాడు జరిగిన ఈ పెండ్లి ఆమెకు ఆనందంతో కూడిన పులకింత, బాధతో కూడిన కనీళ్ళు రెండూ ఒక్కుమ్మడిగా వచ్చినవి. పులకింత ఎందుకంటే తన కుమార్తె యొక్క అత్తవారింటి సభ్యుల యొక్క గుణములతో వారికి పూర్తి పరిచయం ఉండుట వలన నిశ్చింత. ఆమెకు అల్లుడు డాక్టరు ప్రణవ్‌పాండ్య యోగ్యతకల సుపాత్రుడని తెలుసు. అతనిలో అన్నీ దైవీ సంభావనలున్నాయని తెలుసు. అతని సాన్నిధ్యంలో తన కూతురు అన్ని విధాలా సుఖంగ ఉంటుందని తన జీవిత పూర్ణత్వాన్ని పొందుతుందని ఆమెకు చాలా బాగా తెలుసు. కానీ తన ముద్దుల కూతురు అత్తవారింటి నుంచి మొదటిసారి వీడ్కోలు తీసుకుని పుట్టింటికి తీసుకు వచ్చినప్పుడు ఆమెకు స్వాగతం పలకటానికి తాను మధురలో ఉండనని బాగా తెలుసు. అప్పుడామె గంగానది ఒడిలో హిమాలయాల నీడలో ఉన్న దివ్య సాధనాస్థలి శాంతికుంజ్‌లో ఏకాంత సాధనలా నిమగ్నమై ఉంటుందని తెలుసు.

కేవలం కూతురు వేరగుటయేకాదు, కొడుకు, కోడలుతో కూడా దూరమవ్వాల్సి ఉంది. అలా  చిన్న వయసులోనే వారిమీద అఖండజ్యోతి సంస్థాన్ యొక్క గురుతర బాధ్యత ఇచ్చివెళుతోందనీ తెలుసు. కొడుకు సతీష్‌కు (మృత్యుంజయశర్మ) అప్పటికి పని చేయుటలో ఏవిధమైన అనుభవమూ లేదు. కోడలు నిర్మల ఇప్పటికీ ఆమెమీదే ఇంటి పనులకు ఆధారపడున్నది. అమ్మాజీయే (మాతాజీ) ఆమెకు సర్వస్వము. కానీ తల్లి తన ఈ పిల్లలనుంచి వేరగుట తప్పదు. ఆమె, ఇంకా రెండు సంవత్సరాలు కూడా నిండని, తన చిన్నారి ముద్దుల మనుమరాలైన గుడియానుంచీ కూడా వీడ్కోలు తీసుకోవల్సి ఉన్నది. ఆమె ఈ మధ్యనే చిన్నచిన్న అడుగులు వేయుట నేర్చుకొనుచున్నది. అతి కష్టముమీద ఆగిఆగి ఆమెను అమ్మాజీ అని పిలుచుట నేర్చుకొనుచున్నది. మాతాజీ యొక్క ఒడి ఆమెకు సర్వ ప్రపంచము. కొంతసేపు ఆమె మాతాజీకి దూరంగా ఉంటె ఏడ్చిరాగాలు పెట్టేది. ఆమె పెద్దపెద్ద కనులలో కన్నీరు ప్రవహించేది. భావమయీ మాతాజీ స్వయంగా కన్నీరు నింపుకుంటూ విలపిస్తున్నా తన బిడ్డలనుంచి వేరగుట తప్పదు.

జీవితంలో లెక్కలేనన్ని బాధలని చాలా తేలికగా నవ్వుతూ భరించే మాతాజీనీ ఆ వ్యాకుల భావనలు ఈరోజులలో చలింపచేసెను. తనతోపాటుండే పిల్లలుకాక విశ్వజనని అయిన తనకు అనేకమంది పిల్లలున్నారు. వారు ప్రతీక్షణం ఆమెను మాతాజీ మాతాజీ అని పిలుస్తూ అలసటను ఎరిగేవారు కారు. సుఖములో, దుఃఖములో క్లిష్ట పరిస్థితులలో, ఆపదలలో వారికి కేవలం అమ్మా! అని పిలుచుట మాత్రమే తెలుసు. ఇటువంటి పిల్లలందరూ ఆమెకు వీడ్కోలు ఇచ్చుటకు వచ్చి ఉన్నారు. అందరి కళ్ళు తడిగా ఉండి కన్నీళ్ళతో నిండి ఉన్నాయి. వయసులో తేడా ఉన్నా భావనలలో ఏమీతేడా లేదు. తండ్రి మమ్ములను వదిలి మహా తపస్సు కొరకు హిమాలయాలకు వెళుతున్నారు, ఈ పిల్లల కొరకు నీవైనా ఉండిపో అమ్మా అనే వ్యాకుల భావనలు అందరిలోనూ మెదులుతున్నాయి. ఎవరూ మాట్లాడుటలేదు. రోదిస్తున్నారు. గుక్కపెట్టి ఏడుస్తున్నారు. అందరి మనః ప్రాణాలలో మహా హాహాకారం నిండి ఉన్నది. తన అగణిత సంతానముల ఈ పరిస్థితి జగదంబను వ్యాకుల పరచుచున్నది. తన ప్రాణప్రియమైన సంతానము ఈ విధంగా వెక్కివెక్కి కదలి కదలి ఏడ్చుట చూసి సామాన్యురాలైన తల్లే శాంతంగా ఉండలేదుకదా! మరి ఆమె భావమయీ భగవతీకదా! పిల్లలే ఆమె జీవితం. తమ తీవ్ర వేదనను హృదయాలలోనే దాచుకుని అసంఖ్యాక హృదయాలు తమ మాతృమూర్తి ఏకాంత సాధనకు వీడ్కోలు ఇచ్చుచున్నవి. అందరికీ తెలుసు ఇంక ఆమె హరిద్వార్‌లో ఉంటారనీ. ఇక ఎంతో అవసరమైతేనే తప్ప ఆమె వారితో సంపర్కం పెట్టుకొనదని. కానీ ఆరోజులలో హరిద్వార్‌లో మధురలోలాంటి వీలులేదుకదా!

ఎడబాటు యొక్క ఈ కరుణ ఉద్రేకములో ఇంకొక మహా వీడ్కోలు ఇవ్వవలసి ఉంది. వీడ్కోలు యొక్క ఈ మహాతరుణంలో అందరూ ఒకరికొకరు వీడ్కోలు ఇచ్చుకుంటున్నప్పుడు మాతాజీ కూడా తమ ఆరాధ్యునికి వీడ్కోలు ఇవ్వవలసి ఉన్నది. నిజమే! ఈ వీడ్కోలు మధురలోనేకాక హరిద్వార్‌లోని శాంతికుంజ్ చేరిన తరువాత ఇవ్వవలసి ఉంది. గురుదేవులు అందరి నుంచి





వీడ్కోలు తీసుకుని ఆమెతోపాటు శాంతికుంజ్ రావల్సి ఉంది. అదే జరిగింది. పొంగుతూ, తుళ్ళుతూ వెదజల్లబడుతూ సర్వవ్యాపి అవుతున్న కన్నీళ్ళతో గురుదేవులు, మాతాజీల వద్ద వీడ్కోలు తీసుకుని, వారి యొక్క ముద్దుల గారాల కూతురు తన సౌభాగ్య సింధూరమైన డాక్టర్ ప్రణవ్ పాండ్య మరియు అత్తవారి కుటుంబ సభ్యులతోపాటు మెట్టినింటికి తరలివెళ్ళింది. పరిజనులు మహాతూఫాన్‌లో సుడిగుండంలోని బడబాగ్నిలో చిక్కుకొని బాధపడుతూ ఒక్కొక్కరు వీడ్కోలు తీసుకున్నారు. గాయత్రి తపోభూమి కార్యకర్తలు, పండిత లీలాపత శర్మ మార్గదర్శనంలో అక్కడుండియే కర్తవ్యము నిర్వహించవలసి ఉంది. వారి భావనలు ఎంత కొట్టుకుంటున్నా మర్యాదా ప్రభు శ్రీరామ్ మరియు మాతా భగవతితోపాటు వెళ్ళటానికి అనుమతి లేదు. ప్రభువు యొక్క అనుశాసన శిరోధార్యము చేస్తూ వారందరూ అక్కడే కర్మనిరతులైరి.

గురుదేవులతోపాటు మమతామయి మాతాజీ శాంతికుంజ్‌కు బయలుదేరిరి. వారితోపాటుగా అనేక సంవత్సరములు తపఃసాధనా సిద్ధి కలిగిన అఖండ దీపమును సంరక్షిస్తూ తీసికెళ్ళటానికి ఇద్దరు, ముగ్గురు కార్యకర్తలు వారితోపాటు వెళ్ళిరి. ఈ యాత్రకుడా సమాప్తమైనది. శాంతికుంజ్‌లో గురుదేవులు కొద్ది రోజులున్నప్పటికీ మాతాజీ వారిని తపము కొరకు హిమాలయాలకు పంపటానికి వీడ్కోలు ఇవ్వవల్సిందేకదా! ఇల్లు, కుటుంబ సభ్యులు, తమ స్వజనులు, పరిజనులు ఒక్కొక్కరేకాక అందరూ ఒక్కసారే దూరమయ్యారు. ఎవరి కనుసొంజ్ఞ మాత్రముచేత అందరినీ తక్షణం వదిలేసిందో ఆయనయే ఈరోజు ఆమెను వదిలి సుదూర హిమాలయాలకి తపస్సు చేయటానికి వెళ్ళుతున్నారు. ఈఎడబాటు చాలా హృదయ విదారకం. వీడ్కోలు యొక్క ఈక్షణాలు చాలా బాధా పూరితమైనవి. కానీ ఈకరుణ, వేదనా భరించవల్సిందేకదా! విశ్వ హితము కొరకు తన ఆరాధ్యుని నుండి వీడ్కోలనే మహావిషం శాంతముగా త్రాగుటతప్ప ఇంకొక మార్గమేలేదు.

ఒకరోజు ప్రొద్దుటే గురుదేవులు హిమాలయాలకి వెళ్ళిపోయారు. ఆయన

వెళ్ళేటప్పుడు మాతాజీ తప్ప మిగతావారందరూ గాఢనిద్రలో ఉండిరి. మాతాజీ వారు మేల్కొంచిన తరువాత అందరిని ఓదార్చి ధైర్యం చెప్పారు. మాతాజీ నుండి ఓదార్పునుపొంది అందరూ ఎవరిళ్ళకు వారు వెళ్ళిపోయారు. విశ్వజనని మాతాజీతో ఉండి ఆమెకు సేవ చేసుకునే సౌభాగ్యం దొరికిన ఇద్దరు, ముగ్గురు మాత్రమే ఉండిపోయిరి. మాతాజీ తన ఆరాధ్యుని గురించి ఆలోచిస్తూ శాంతికుంజ్‌లో తన ప్రారంభిక జీవితమును వీరితొ గడుపు చుండెను. ఆకాలంలో శాంతికుంజ్ ఇంత విస్తృతము, విశాలమూ కాదు. 2,3 గదులుండేవి. ఈనాడక్కడ అఖండ దీపం స్థాపించబడున్నది. నీటి కొరకు ఒక బావి ఉండేది. ఒక ఆవు ఉండేది. దాని నెయ్యితో పరమపూజ్య గురుదేవుల సాధనతో సిద్ధించబడిన జ్యోతి దృశ్య, అదృశ్య జగత్తును ప్రకాశితము చేసేది. శాంతికుంజ్ యొక్క సంపూర్ణ వాతావరణము పురాణాలలో వర్ణించబడిన ప్రాచీన తపస్వీ ఋషుల ఆశ్రమమువలె ఉన్నది. ఆరోజులలో ఇక్కడికి ఎవరూ వచ్చేవారుకాదు. మాతాజీ యొక్క సాధనే ఇక్కడ జరిగే సమస్త క్రియాకార్యకలాపాలకి కేంద్రం. ఆమెయొక్క సాధనతో సమస్త గాయత్రీ పరివారమునకు ప్రాణము మరియు ప్రకాశము లభించింది.

**ఆనందమయిామాత ఎక్కువ చదువుకోలేదు. ఆమె ధార్మిక గ్రంధములను అధ్యయనము చేయలేదు. కానీ ఆమె గొప్పగొప్ప మహాత్ములు, మరియు విద్వాంసుల ప్రశ్నలకు నిరంతరం జవాబిస్తూ ఉండేది. ఒకసారి ఢాకాలో దార్శనికుల సమ్మేళనం జరుగుతున్నది. సుప్రసిద్ధ దర్శన శాస్త్ర మహేంద్రా సర్కార్ ఇలా ప్రశ్నించెను." మా! మీరు దర్శన శాస్త్ర అధ్యయనం చేశారా?" ఎందుకు?అని ఆమె అడిగింది. మహేంద్ర సర్కార్ ఇలా అన్నారు " మిమ్మల్ని ఎన్ని ప్రశ్నలడిగారో దానికి మీరిచ్చిన జవాబులన్నీకూడా దర్శన శాస్త్రమునకు అనుకూలంగానే ఉన్నవి. ఇది ఎలా సంభవం అని తెలుసుకోగోరుచున్నాను నేను".**

**ఈప్రశ్నకు జవాబుగా మా ఆనందమాయి నవ్వుతూ ఇలా అంది - నాయనా! ఈ సమస్త అస్తిత్వము ఒక విరాట్ గ్రంధము. దీనిని స్వయంగా ఆదిశక్తి రచించెను. ఆమె అనుగ్రహంతో ఎవరికి ఈ గ్రంధము అర్ధమౌతుందో వారికిక ఏమీ తెలుసుకొనుటకు మిగలదు.**





## ప్రగాఢమవుతున్న సిద్ధిధాత్రి 'మాతాజీ' సాధన

పరమపూజ్య గురుదేవుల హిమాలయ ప్రస్థానం తరువాత మాతాజీ సంపూర్ణ జీవితంలో తపస్సుయొక్క సఘనత ఆవహించింది. ఈతపస్సు యొక్క ఊర్జా స్పందనలతో శాంతికుంజ్ యొక్క కణకణము అలౌకిక దివ్యత్వముతో ఉద్భాసితమైనది. భగవాన్ మహాశివునివలె గురుదేవులు హిమాయాల అంతరాలలో తన ఆత్మచేతన యొక్క కైలాస శిఖరముమీద తపోలీనులై ఉన్నారు. శాంతికుంజ్ యొక్క దివ్యభూమిలో భగవతి ఆదిశక్తివలె మాతాజీ తన అంశభూత శక్తులతోపాటు సాధనలలో లీనమై ఉన్నది.ఆరోజులలో కొలది క్షణాలైనా సరే శాంతికుంజ్ వచ్చిఉండి మాతాజీని చూసి ఆమెతో పాటు కొద్ది క్షణాలు లేక రోజులు గడిపిన వారు ధన్యులు. ఈభావనలు యొక్క అలౌకికతను తమ హృదయాంతరాళాలలో సాక్షాత్కరింప చేసుకుంటున్న మీరుకూడా ధన్యులే.

నిజముగా అవన్నీ అలౌకికమైనవే, ఈరోజులలో దానిని ఊహించుకొనలేము కూడా.అప్పుడు శాంతికుంజ్ దరిదాపులలో మనుష్యుల సమూహము, వాహనాలూ కనిపించేవి కావు. సర్వత్రా ఒక లోతైన ఆధ్యాత్మిక శాంతి పరచుకొని ఉండేది. శాంతికుంజ్‌లోకూడా ఈనాటి భవనాల విస్తారం, కార్యకర్తల పెద్దసంఖ్యాలేదు. మహా అయితే, ముగ్గురు కార్యకర్తలుండే వారు. శారదా మరియు రుక్మిణి అనే పేరుగల ఇద్దరు స్త్రీలు భోజనము మొదలగు వాటిలో సహకరించడానికుండేవారు. ఈమొదటి రోజులలో మాతాజీతోపాటు 6గురు బాలికలు ఉండేవారు. వీరిసంఖ్య పెరిగి తరువాత 12 అయ్యింది. వారియొక్క పవిత్రత, సరళత మరియు గాయత్రీ సాధనకు వీరి సమర్పిత భావంచూస్తే మాతాజీయే స్వయముగా తన ప్రాణశక్తిని విభజించుకుని ఈ కుమారీ రూపం దాల్చినదా అనిపించేది. బాలికల చదువు-సంధ్యలు, తినటం, త్రాగటం మొదలగు

అన్ని ఏర్పాట్లూ మాతాజీయే స్వయముగా చూసుకొనేది. ఈ బాలికలు వారి నిర్దేశనలో తమ దైనిక కృత్యములేకాక అఖండ దీపం యొక్క సిద్ధజ్యోతి సాన్నిధ్యములో సాధన చేసెడివారు.

3,4 గదులుకల ఈ శాంతికుంజ్ ప్రాచీన ఋషుల తపోవనములానే కనిపించేది. మనసులు సహజంగానే ఆకర్షించే పచ్చదనము, పచ్చని కుంజముల ఛాయ, కొంచెం చిన్నవైనా ఫలములు, నీడనిచ్చే చెట్లు అన్నీ కలిసి ఇక్కడ వాతావరణములో అత్యంత నిర్మల సౌందర్యము సృష్టించినవి. అసలేవిధమైన గోలాలేదు. శబ్దముల పేరిట అప్పుడప్పుడు మాతాజీ సాన్నిధ్యంలో ఉండే బాలికల మృదుమందహాస శబ్దములు లేక అప్పుడప్పుడూ ఆవుల యొక్క అంబారవములు వినిపించేవి. కానీ ఇది వాతావరణం యొక్క శాంతిలో మధురతను నింపేవి. అప్పుడు పగలుకూడా వినిపించే గంగామాత ప్రవాహం యొక్క కలకల ధ్వని ఆశ్రమ వాతావరణములా తమ స్వర్గీయ సంగీతముతో మధురిమను సృష్టించేవి. ఆగంతకులు అసలుండేవారుకారు. ఎప్పుడో నెలల తరబడి తరువాత ఒకటో అరో వక్తి వస్తే గొప్ప. ఆశ్రమములో మాతాజీ మరియు అక్కడ నివసించే కొద్దిమంది కొరకు అవసరమయ్యే నిత్యావసర వస్తువులు అవసరమైనప్పుడు కార్యకర్తలు హరిద్వార్, జ్వాలాపూర్‌కి వెళ్ళి తెచ్చేవారు. ఈవెళ్ళటంకూడ సాధారణంగా కాలినడకనే జరిగేది. అప్పుడప్పుడు కొద్దిపాటి దూరం వరకు బస్సు దొరికేది.

మాతాజీ యొక్క దినచర్యలో తపసాధనలతోపాటు తన పరిజనుల ఉత్తరములకు ప్రత్యుత్తరములిచ్చుట, అఖండ జ్యోతి పత్రిక యొక్క సంపాదన చేయుట, అందరికీ భోజనం పెట్టుట వంటి పనులుండేవి. ఈ పనులన్నింటితోపాటు తనతో ఉండే బాలికలు, తమ ఇంటినుండి, తల్లిదండ్రుల నుండి దూరంగా వచ్చామనే బాధ కలుగకుండ చూసుకునేది. దానిలా భాగంగా





ప్రతిరోజు ఏదో ఒక విశేషమైన ఆహార పదార్థం స్వయంగా చేసి వాళ్ళకి తినిపించుట మొదలగు కార్యక్రమములు ఉండేవి. ఈవిధంగా మాతాజీ, దైనందిన కార్యక్రమములలో పూర్తిగా నిమగ్నమై ఉండేది. ఆమె యొక్క వ్యస్థత చూసి చుట్టుప్రక్కల వారికి ఆమె ఎప్పుడు సాధన చేసేదో తెలిసేది కాదు. అసలు చేస్తోందా? లేక చేస్తే ఏలా చేస్తోంది? కానీ అంతఃకరణాలను తొలిచే ఈప్రశ్నల భ్రాంతిలా పడేవారికికూడా ఆమెయొక్క ఆధ్యాత్మిక శక్తి సిద్ధుల గురించి తెలుసు. కానీ తమ యొక్క ఈభ్రాంతిలో వారు సత్యమును గుర్తించే స్థితిలో లేరు.

ఇటువంటి, ఇంకా జీవించి ఉన్న, తన పేరు బయటపెట్టడానికి సంకోచిస్తున్న ఒక పరిజనుడు, ఒక రోజు, నసుగుతూ మాతాజీని అడగనే అడిగాడు. “మాతాజీ మీరు స్వయముగానే సిద్ధిధాత్రి. మరిమీరు స్వయముగా సాధన చేయవల్సిన అవసరమేమిటి?” ఈప్రశ్నతోపాటు ఆయన మెల్లగా భయపడుతూ మీరు సాధన ఎప్పుడు చేస్తారో తెలియదే అనికూడా అడిగేశాడు. అంతర్యామి మాతాజీ ఈప్రశ్నలు విని ముందు చిరునవ్వు నవ్వి తరువాత మెల్లగా నవ్వింది. ఏంచేస్తావు ఇవంతా తెలుసుకొని?అని అడిగింది. కానీ అతని దయనీయమైన మొహాన్ని చూసి చెప్పింది. ‘చూడు నాయనా నీవు ఈవిషయాలన్నీ సరిగ అర్ధము చేసుకొనలేవు. నీ కళ్ళు చాలా బలహీనమైనవి. అవి నాసాధనను చూడలేవు.’ అయినానీవు మొండిగా అడుగుతున్నావు కనుక కొంచెం వివరంగా చెపుతాను.

చూడు, ఈ పిల్లలూ నేనూ కలిసి సాధన చేస్తాము. ఈపిల్లల సాధన స్థూలమైనది. నా సాధన సూక్ష్మమైనది. నేను ఏంచేసినా సూక్ష్మ శరీరముతొ, సూక్ష్మ లోకాలలో చేస్తాను. సాధారణంగా మనుష్యులకి ఇవి కనిపించవు. అర్ధమవ్వదు. కానీ తద్వారా బ్రహ్మాండములో విస్తరించిఉన్న శక్తి ప్రవాహమునుంచి అనంత శక్తిని సంపాదించుకోగలం. ఇది సూక్ష్మ శరీరముతో చేసే సాధన. దీనిని గురించిన చర్చ సాధనకు సంబంధించిన ఏ పుస్తకములోనూ లేదు. కానీ ఈవిధంగా చేయబడే శక్తి సముపార్జనకు సార్ధకత ఎప్పుడుంటుందంటే, దాని అవతరణ కొరకు ఉచితమైన

ఆధారభూమి ఉంటేనే. ఈ ఆధారభూమి నిర్మాణం ఈ ఆడపిల్లల ద్వారా నా సంరక్షణలో జరిగే గాయత్రీ పురశ్చరణల శృంఖలాలలో జరుగుచున్నది. ఈ మాటలు నీకెంత అర్ధమౌతున్నాయో నాకు తెలియదు కానీ ఒకటి మాత్రం తెలుసుకో. ఈరోజులలో ఇక్కడ జరుగుతున్నది అద్భుతమైనది. ఈ పవిత్రభూమి పాత్రతపెంచి దీనిని ఆధ్యాత్మిక ఊర్జా భాండాగార గృహముగా చేయుచున్నాను. దీని ఉపయోగం ముందు ముందు ఉంటుంది.

తన మాటలను వివరిస్తూ మాతాజీ కొంతసేపు ఆగింది. మళ్ళీ ఇలా అన్నది నీవింకొక మాట అడిగావు. మాతాజీ మీరు సాధనలు చెయ్యవల్సిన అవసరమేమిటని? నిజానికి నాకు సాధనలు చెయ్యవల్సిన అవసరంలేదు. అది నా స్వభావం. దీని అవసరం నాకు లేదు. పిల్లలైన మీకున్నది. పిల్లలంటే పిల్లలేకదా! తెలిసో తెలియకో వారి ద్వారా ఎన్నో పాపాలు జరిగిపోతూంటాయి. వాటి ఫలితాలు అనుభవిస్తున్నప్పుడు," మాతాజీ! రక్షించు రక్షించు" అని అరుస్తారు. ఇంక పిల్లలెలా ఉన్నా, మట్టి, బురద, మలమూత్రములతోనిండి ఉన్నా నాకు పిల్లలంటే పిల్లలేకదా! నేను వారి తల్లిని. వారుఎలా ఉన్నా నాకు ప్రియులే. నాయీ పిల్లలను కష్టములనుంచీ రక్షించడానికి నేను చాలా చెయ్యవల్సి ఉంది. పిల్లలు తప్పు చేస్తారు. వారి తల్లినైనందు వలన ప్రాయశ్చిత్తం నేను చేసుకోవల్సి వస్తుంది. దీనికొరకు నిరంతరం నేను సాధన చేయవలసి వస్తుంది.

మాతాజీ చెప్పిన ఈ మాటలు విని అతని కళ్ళు నీటితో నిండాయి. అతడు ఆమె వాత్సల్యం యొక్క అనంత విస్తారముచూసి నిశ్చేష్టుడయ్యెను. మాతాజీ తన భావములలో లీనమై ఇలా చెప్పసాగింది. నాయనా! నేను ఈ క్షేత్రములో, ఈచుట్టు పక్కల విస్తరించి ఉన్న స్థలములో అత్యద్భుతమైన మార్పులను చేయటంలో నిమగ్నురాలయి వున్నాను.నా సంకల్పవిస్తారము వల్ల ఈ భూమి ఆధ్యాత్మిక ఊర్జా యొక్క అక్షయకోశాగారమౌతుంది. ముందు ముందు ఇదిచాలా





విస్తరించబడుతుంది. ఇక్కడనుంచే చాలా పెద్దపెద్ద కార్యక్రమాలు జరుగుతాయి. ఆసమయంలో చూసేవారు ఆశ్చర్యచకితులౌతారు. శాంతికుంజ్‌లో అన్ని పనులు వాటంతటవే ఎలా జరిగిపోతున్నాయి? శాంతికుంజ్ ఏపని తన చేతులోకి తీసుకున్నా అది దానంతటదే జరిగిపోతుంది. నిజానికవి వాటంతటవే జరగవు. ఈనాడు నేను కూడబెడుతున్న ఆధ్యాత్మిక ఊర్జాయొక్క ఒక అంశతో ఇవి జరుగుతాయి. వ్యక్తులు ఇక్కడికి వచ్చి శ్రద్ధా భావనలతో సాధనలు చేసుకుంటారు. వారికి అనాయాసముగా ప్రాణ ప్రత్యావర్తన జరుగుతుంది. తన సాధనల యొక్క రహస్య కథలోని కొన్ని అంశములను తెలుపుతూ మాతాజీ హఠాత్తుగా లేచి నుంచుంది. బహుశ ఆమె తన భవిష్యత్ కార్యక్రమాలకు గతి ఇవ్వవలసి ఉన్నదేమో!

శ్రీరామకృష్ణ పరమహంస గొంతుకు క్యాన్సర్ వచ్చింది. అప్పుడు అక్కడికి వచ్చిన శశిధర చూడామణి ఇలా అన్నారు " స్వామీజీ మీరు మీమనసుని ఏకాగ్రము చేసి రోగమాపో! రోగమాపో ! అంటే మీ రోగం తప్పక తగ్గుతుంది గదా!". పరమహంస ఇలా అన్నారు "నాకు సచ్చిదానంద స్వరూపి అమ్మను భరించడానికి ఇవ్వబడిన హృదయాన్ని సంసారిక పనులకు ఎందుకుపయోగించాలి? అనేకమంది శిష్యులకి ఆజవాబు నచ్చలేదు. వారంతా కలిసి మీరు అమ్మతోనే చెప్పండి రోగవిముక్తులని చేయమని అన్నారు. అప్పుడు ఆయన చిరునవ్వి నవ్వి ఇలా అన్నారు " అలాంటి మూర్ఖత్వం నేను ఎందుకు చేస్తాను? మా దయామయి. సర్వజ్ఞురాలు మరియు సర్వసమర్థురాలు. ఆమెకు నామేలు కొరకు ఏది ఉచితమనిపించిందో అదే చేస్తుంది. నేను ఆమె వ్యవస్థలో చేయెందుకు పెట్టాలి?"

## గురుదేవుల పునరాగమనము మరియు ప్రాణప్రత్యావర్తన

ప్రత్యావర్తితమవుతున్న ప్రాణములతో మాతాజీ మరియు గురుదేవుల మధ్య భావసంవేదములు జరుగుచున్నవి. శుభ్ర ధవళ హిమశిఖరముగల హిమాలయాల అంతరాలలో తపోలీనులైన గురుదేవులు మరియు హరిద్వార్‌లో దివ్యసాధనాస్థలి శాంతికుంజ్‌లో సాధనలో లీనమైన మాతాజీ ఒకరి పరిస్థితిని ఒకరు భావదశలో, తమతమ హృదయలోతులలో నిరంతరం అనుభవించేవారు. ఇరువురి కర్తవ్యము కఠోరమే. ఇరువురి సాధన అత్యంత ప్రచండమైనవే. మాతాజీ గాయత్రీ పరివార్ పరిజనులకు ప్రేమ, మమత ఇవ్వటము, వారి కష్టములలో పాలుపంచుకొనుటతోపాటు శాంతికుంజ్ భవిష్యత్తు కొరకు ఆధ్యాత్మిక ఊర్జా యొక్క అక్షయకోశాగారము సమకూర్చుటలో నిమగ్నురాలై ఉన్నది. ఆరోజులలో పొరుగు దేశముల వారు తమ కుటిల రాజనీతితో మన దేశము మీద దురాక్రమణ చేస్తున్నప్పుడు ఆ ఆసురీ శక్తులకు ప్రచండమైన ఎదురుదెబ్బ తీసే సన్నాహాలలో గురుదేవులు ఉన్నారు.

1971లో చలికాలం ప్రారంభమైనప్పుడు దేశము చాలా క్లిష్ట పరిస్థుతులో ఉన్నది. సైన్యము సరిహద్దుల వద్ద వేరువేరు స్థలములలో యుద్ధము చేయుచున్నది. తూర్పు పాకిస్తాన్‌లో జరుగుచున్న అమానవీయ, అమానుషాల కారణంగా భారతదేశమువైపు పరిగెట్టుకుని వచ్చుచున్న శరణార్థులకు సముచిత సహాయము చేయుటకు దేశము యొక్క ధైర్యవంతులైన సైనికులు కంకణం కట్టుకున్నారు. దేశమునకు ఇదిచాలా కఠిన కాలము. సమస్యల ఈ జటిల చక్ర వ్యూహములో అనేక అంతర్గత చక్రములున్నవి. దేశము యొక్క రాజకీయ వేత్తలను కూటనీతి ద్వారా లొంగదీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈరోజు ప్రపంచంలో ఎంతో శక్తివంతమైనదిగా చెప్పబడుతున్న దేశము ఆరోజులలో శత్రువులకు సహాయమందించుటలో నిమగ్నమై ఉన్నది. అంతేకాక వారి సర్వశక్తివంతమైన





దానిగా చెప్పబడుతున్న ఏడవ యుద్ధ నౌకల సమూహము కూడా ముందుకు దూసుకు వస్తోంది. యుద్ధ వార్తలు వింటున్న చిన్నా పెద్దా అంతా ఇప్పుడు ఏంజరుగుతుందో అత్యంత ఉత్కంఠతతో ఎదురు చూస్తూ ఉన్నారు.

అకస్మాత్తుగా సంఘటనల శృంఖలలో అనూహ్యమైన మార్పు వచ్చి ఆట మొత్తం తిరగబడింది. క్రొత్త చరిత్రే కాదు, క్రొత్త ప్రపంచం కూడా రచింపబడింది. ప్రపంచ చరిత్రలో బహుశ మొదటిసారి 93,000 మంది సైనికులు సైన్యాధిపతితో సహా మోకాళ్ళపైవంగి ఆత్మసమర్పణ చేసుకున్నారు. ప్రపంచ పటములో కొత్త రేఖలు గీయబడ్డాయి, ఒక క్రొత్తదేశానికి నూతన ఆకృతి ఇవ్వబడినది. భారతదేశం విజయోత్సవమును, బంగ్లాదేశ్ జన్మదినోత్సవమును జరుపుకున్నాయి. దేశములోని రాజకీయ నాయకులు మొదలు సామాన్య నాగరికుల వరకు ఏదో చమత్కారము జరిగిందనే అనుభూతి చెందారు. ఏడవ యుద్ధనౌకల సమూహము ఎలా తిరిగి వెళ్ళింది? ఇంతపెద్ద సంఖ్యలో సైన్యము ఎలా ఆత్మసమర్పణ చేసుకున్నది? ఇటువంటి ప్రశ్నలకు సామాన్య బుద్ధి సమాధానము ఇవ్వటంలో అసమర్ధురాలౌతుంది. అందరూ ఇది భారతదేశ దివ్యశక్తుల చమత్కారమన్నారు.

ఏరోజులలో ఇదంతా జరిగినదో అప్పుడు డాక్టర్ అమల్ కుమార్ దత్తా అనే ఒక పరిజనుడు శాంతికుంజ్ యొక్క వరిష్ఠ కార్యకర్త మరియు బ్రహ్మవర్చస్‌శోధ్ సంస్థాన్‌లో ఉన్నారో అప్పుడు మాతాజీని కలుసుకొనుటకు వచ్చారు. మాతాజీని కలిసినపుడు ఆయన " మాతాజీ మీరు విన్నారా? భారతదేశము యుద్ధములో గెలిచింది." మాతాజీ చాలా మెల్లిగా జవాబిచ్చారు "అవును నాయనా! విన్నాను. చూశానుకూడా." ఆయనకు కొద్దిగా ఆశ్చర్యమేసింది. వినటం నిజమే. చూడటం ఏమిటి? ఆయన మాతాజీని పూర్తిగా విషయం వివరించమని పట్టుబట్టాడు. దానికి జవాబుగా ఆమె ఇలా అన్నారు " ఇప్పుడు జరిగిన యుద్ధము రెండు విధాలుగా జరిగినది. ఒకటి మన సైనికులు

యుద్ధములో చాలా విశిష్టమైన ధైర్యసాహసాలు చూపించారు. మన సైనికుల యొక్క ఈ యుద్ధ ప్రతిభను ఎంత కొనియాడినా తక్కువే. కానీ ఈ దెబ్బలాటలో హిమాలయములలోని ఋషిసత్తాకూడా బ్రహ్మాండంగా పాలుపంచుకొన్నది. దానిలో గురుదేవుల పాత్ర చాలా ముఖ్యమైనది. ఆయన తన తపశక్తితో శత్రువుల షడ్యంత్రమును ముక్కలు ముక్కలు చేసారు. ఇదంతా నేను స్వయముగా, ప్రత్యక్ష్యముగా కళ్ళతో చూసాను."

ఆరోజులలోని అనేక సంస్మరణలలో ఒక ముఖ్యమైన సంస్మరణ గురించి కొన్నాళ్ళ తరువాత మాతాజీయే స్వయముగానే తెలిపింది. ఆసంఘటనలో మమతామయి తల్లియొక్క వాత్సల్యము ప్రస్ఫుటిత మగుచున్నది. మాటలలో తమ జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆమె ఇలా అన్నారు " గురుదేవులు 1971లో హిమాలయాలకు వెళ్ళినప్పుడు ఇంక అందరూ ఆయన తిరిగి రారు అనే అనుకున్నారు. బంగ్లాదేశ్ యుద్ధము జరిగిన తరువాతకూడా ఆయన ఉద్దేశ్యము అలానే ఉన్నది. కానీ ఇక్కడ అందరూ బాధపడుతున్నారు. గురూజీ ఎప్పుడు తిరిగొస్తారు? ఎవరు ఉత్తరం వ్రాసినా ఇదే ప్రశ్న అడిగేవారు. మమ్మల్ని ఎప్పుడు కలుస్తారు? పిల్లల యొక్క ఈ ఆవేదన నన్ను చాలా బాధపెట్టేది. నాయొక్క కష్టాల గురించి నేనెప్పుడూ బాధపడేదాన్నికాదు. అది ఎంత పెద్దదైనా! కానీ నాపిల్లల దుఃఖము నేను భరించలేకపోయాను. వారు దుఃఖితులుగా ఉండటం నేను చూడలేను. అమ్మనికదా! పిల్లల ఈకష్టములతో నాబాధ ఎంత ఎక్కువైందంటే గురూజీని ప్రార్ధనచేస్తున్నప్పుడు నానోటినుండి కేక వెలువడింది. ఈకేకవిన్న కొంతమంది మాతాజీకి జబ్బుచేసింది అనుకున్నారు. కానీ గురూజీ నన్ను సరిగానే అర్ధం చేసుకుని తిరిగి వచ్చారు. ఆయన నాప్రార్ధన స్వీకరించి తమ ప్రణాలికను మార్చుకున్నారు."

తిరిగి వచ్చిన తరువాత గురుదేవులు అన్నింటికంటే ముందు సుదూరముగా నివసిస్తున్న ప్రవాసీ పరిజనుల పిలుపుకి జవాబుగా ఆఫ్రికా వెళ్ళారు. 1972లో





గురుదేవులు ఈయాత్ర ఓడ ప్రయాణము ద్వారా చేశారు. ఆయన ఈయాత్ర పైకి చాలా సాధారణంగా కనిపించినా ఆంతరికముగా అసాధారణ అనుభూతులతో నిండి ఉన్నది. అక్కడనుంచీ తిరిగి వచ్చాక ఆయన 1973నుండీ ఐదు రోజులపాటు జరిగే ప్రాణప్రత్యావర్తన శిబిరములు ఏర్పాటుచేసారు. శాంతికుంజ్‌లో ఏర్పాటు చేయబడిన మొదటి శిబిరం ఇదే. దీనిలో దేశమంతటా ఉన్న పరిజనులు పాలుపంచుకుని తమ ప్రాణములు ప్రత్యావర్తన చెందే అనుభూతి పొందారు. ఈప్రాణ ప్రత్యావర్తనములలో పాలుపంచుకున్న పరిజనులలో అనేకులు నేడు శాంతికుంజ్ మరియు బ్రహ్మవర్చస్‌లలో వరిష్ఠ కార్యకర్తలుగా ఉన్నారు. ఎవరైతే శాంతికుంజ్‌కు రాలేని పరిస్థితులలో ఉన్నారో వారుకూడా తమతమ క్షేత్రములలో మిషన్ యొక్క కార్యకలాపాలలో పరిపూర్ణముగా నిమగ్నమైనారు.

ప్రాణము యొక్క ఈప్రత్యావర్తన అన్ని విధములా విచిత్రమైనది. ఈ ఐదు రోజులలో ఏకాంతములో ఉంటూ సాధకులు గురుదేవుల ద్వారా చెప్పబడిన అనేక సరళమైన కానీ అత్యంత ప్రభావము ఇచ్చు సాధనలు చేసేవారు. ఈసాధనల ఉద్దేశ్యము సాధకుల ప్రాణములను ఉచ్ఛస్తరీయ ఆధ్యాత్మిక తత్వములను గ్రహించగలిగేటట్లు చేయుట, తద్వారా గురుదేవుల మహాప్రాణములలోని అతి స్వల్ప అంశము గ్రహించి, ధారణ చేయుటలో సమర్ధులౌతారు. సాధనయొక్క ఈ అవధిలో ప్రతీ సాధకుడు గురుదేవుల దగ్గరికి వచ్చి చర్చించుకొనుటకు, సలహా పొందుటకు పూర్తి అవకాశము ఉండేది. ఆ సాధనలో భోజనము మరియు ఔషధీ కల్పము ద్వారా మాతాజీ యొక్క ప్రాణసుధ లభించేది. మాతాజీ ఈవిధముగా తమ పిల్లలకు తమ తపస్సు యొక్క అంశము అనుగ్రహించేది.

ఈప్రత్యావర్తన శిబిరం మొదలుకొని సుమారు ఒక పది సంవత్సరముల వ్యవధిలో శాంతికుంజ్‌లో రకరకాల సాధనా సత్రములు నిర్వహించబడ్డాయి. దీనిలో పాలుపంచుకున్న దేశములోని వేలాదిమంది సాధకులు పరమపూజ్య గురుదేవులతోపాటు మాతాజీ యొక్క తపఃశక్తి మరియు యోగవిభూతుల

సాక్షాత్కారము పొందారు. వీరందరూ సర్వసిద్ధి ధాత్రి మాతాజీ ద్వారా ఇవ్వబడిన అనుదానముల వలన లాభాములు పొందిరి. ఈ అవధి శాంతికుంజ్‌యొక్క స్వర్ణిమకాలాలలో ఒకటి. ఆ అవధిలో 1978లో మాతాజీకి సహకరించడానికి శైలదీదీ మరియు డాక్టర్ ప్రణవ పాండ్యాల ఆగమనం జరిగింది. ఆధ్యాత్మికత యొక్క వైజ్ఞానిక ఆయామములు ప్రతిష్ఠించుకోవటానికి బ్రహ్మవర్చస్‌శోధ్ సంస్థాన్ స్థాపించబడింది. దీనితోపాటు ఆదిశక్తి జగదంబను యుగశక్తిగా ప్రతిష్టించుటకు పరమపూజ్య గురుదేవులు ఒక క్రొత్త అభియానమును మొదలెట్టారు. ఇది యుగనిర్మాణ మిషన్ ఆదిశక్తి ద్వారా సంచాలితమవుతోందని సర్వులకు తెలియచేసే ప్రకటన. దీనిని ముందుకు నడిపించటానికి గురుదేవులు స్వయముగా దేశమంతటా యాత్రలు చేసారు. మొదటి చరణములో సంపూర్ణ దేశములో ఎన్నుకోబడ్డ పవిత్ర తీర్థస్థలాలలో 24 శక్తి పీఠములు స్థాపించబడ్డాయి. తరువాత వీటి సంఖ్య పెరుగుతూ వెళ్ళింది. గురుదేవులు ఈ కార్యక్రమములో నిమగ్నమై ఉన్నప్పుడు మాతాజీ మిషన్ మరియు శాంతికుంజ్ సూత్రసంచాలికగా బాధ్యత తీసుకున్నారు.

**ఒక గురువు దగ్గిర ఇద్దరు శిష్యులున్నారు. ఇద్దరూ ఈశ్వర భక్తులు. ఈశ్వరోపాసన తరువాత వీరు ఆశ్రమములోని రోగుల చికిత్సలో గురువుకి సహాయపడేవారు. ఒకరోజు ఉపాసనా సమయంలో ఒక కష్టపీడితుడైన రోగి వచ్చాడు. గురువు పూజ చేస్తున్న శిష్యులను పిలిచాడు. శిష్యులు బదులు చెప్పారు -ఇంకా కొంత పూజ చేయవలసి ఉన్నది. పూజ పూర్తైపోగానే వచ్చేస్తాము అని.**

**గురూజీ మళ్ళీ మనిషిని పంపించి పిలిచారు. ఈసారి శిష్యులు వచ్చారు. కానీ ఈవిధముగా పూజ పూర్తి అవకుండా తక్షణము రమ్మనుట వారికి నచ్చలేదని తెలిపారు. గురువిలా అన్నారు “నేను మిమ్ములను ఈవ్యక్తి సేవకొరకు పిలిపించాను. పార్థనలు దేవతలు కూడా చేసుకోగలరు. కానీ బాధపడే వారికి మనిషి మాత్రమే సహాయపడగలడు. సేవ పార్థనకంటే చాలా గొప్పది. ఎందువల నన్నగా దేవతలు సేవ చేయలేరు. శిష్యులు చాలా సిగ్గుపడిరి. ఆరోజునుంచీ పార్థనకంటే సేవకు ఎక్కువ పాముఖ్య మివ్వటం మొదలిడిరి.**





## శాంతికుంజ్ యొక్క సమగ్ర సూత్ర సంచాలన

మాతాజీ శాంతికుంజ్ వచ్చినప్పటి నుండీ సూత్ర సంచాలికగా బాధ్యతలన్నీ తీసుకున్నా, గురుదేవులు హిమాలయాల నుండి తిరిగి వచ్చిన తరువాత ఆమె మళ్ళీ తనకి తాను ఇదివరకు వలె పరోక్షముగా పనులు చూసుకొనుట ప్రారంభించింది. ఇలా చేయుటకు కారణము అయోగ్యత కాదు, శ్రేయ, యశ, కామనలు లేకుండా తన గురువు, మార్గదర్శకుడు, ఆరాధ్యుడు పట్ల పరిపూర్ణ సమర్పిత సాధికగా జీవించి, ఒక ఆదర్శముగా నిలబడదలచుట. ఆమె స్వయముగా జీవించి తన పిల్లలకి శిష్యత్వం అంటే ఏమిటి? శిష్యుడు ఎలా ఉంటాడు? సాధనలో సమర్పణ యొక్క ప్రాముఖ్యము ఏమిటి? మొదలగునవి చెప్పి, నేర్పించదలచుకున్నది. సర్వేశ్వరి అమ్మ కంటే ఇతరులెవ్వరు తన పిల్లలకు ఇటువంటి త్యాగమైన, కష్టపూరితమైన, ఆదర్శవంతమైన జీవితమును జీవించుట నేర్పించగలరు? ఆధ్యాత్మ సాధకులకు మాతాజీ యొక్క ఈ జీవనశైలి ఎంత ఆదర్శవంతమైనా, మిషనుకు మాత్రం ఆమెయొక్క కుశల నేతృత్వ అవసరము చాలా ఉన్నది. గురుదేవులు హిమాలయములనుండి తను పూర్ణ ఏకాంతంలో నిరంతరం ఉచ్ఛస్థాయి ఆధ్యాత్మిక ప్రయోగములలో నిమగ్నమై ఉంటారనే షరతుమీద మాత్రమే తిరిగి వచ్చారు.

అందువల్ల గురుదేవులు మాతాజీకి ఎప్పటికప్పుడు కేవలము శాంతికుంజ్ బాధ్యతలే కాక సంపూర్ణ మిషన్ సూత్ర సంచాలన చేయుటకుకూడా శిక్షణ ఇస్తూ, ప్రోత్సహించేవారుకూడా. శక్తి పీఠములలో ఆదిశక్తి యొక్క ప్రాణప్రతిష్ట చేయుటకు ఆయన ఊరూరా తిరుగుతున్నప్పుడు ఆయన దీనిగురించి ఇంకా ఎక్కువ వత్తిడి

తీసుకొచ్చారు. యాత్రల యొక్క ఆ కాలములో ఆయన మాతాజీకి ప్రతిరోజు ఒక ఉత్తరం వ్రాసి తన కార్యక్రమముల వివరణ పంపించేవారు. ఉత్తరముల బట్వాడాలో అడ్డదిడ్డము వచ్చును కనుక చివర వ్రాసిన ఉత్తరము ముందుగా, ముందు వ్రాసిన ఉత్తరము తరవాత అందే ప్రమాదమున్నది. కనుక ఆయన ప్రతి ఉత్తరముమీద పత్ర సంఖ్య వ్రాయటం మరచేవారుకారు. ప్రతిరోజు వ్రాయబడిన ఈ ఉత్తరములు శాంతికుంజ్‌లో ఈరోజుకీ భద్రముగా ఉన్నవి. ఈ ఉత్తరములన్నింటిలో సారమైన తత్త్వమును వెతికితే అది ఇలా అనిపిస్తుంది - గురుదేవులు మాతాజీని మిషన్ యొక్క ప్రత్యక్ష సూత్రసంచాలన బాధ్యతలు తీసుకొనటకు తయారు చేస్తున్నారు. ఈ ఉత్తరముల భాష మరియు శైలి తిరిగి తిరిగి ఇదే సత్యమును ధ్వనింపచేస్తున్నాయి. అదేమిటనగా మాతాజీ సూత్రసంచాలన కార్యభారము తన సమర్ధ వంతమైన చేతులలోకి తీసుకొనాలి.

శక్తి పీఠముల కార్యక్రమములు సమాప్తమైన కొద్దికాలములోనే గురుదేవుల మీద ఆసురీ తత్త్వముల ఆక్రమణ జరిగింది. ఆ ఘటన 1984 ప్రారంభంలో జరిగినది. ఆసురీశక్తులు తమ నీచగుణములకు అనుగుణముగా ఉండే ఒక వ్యక్తిని మాధ్యమముగా ఎంచుకొని గురుదేవులపై ఆక్రమణ చేశాయి. ఆకాలంలో శాంతికుంజ్‌లో కల్పసాధనా సత్రములు జరుగుచున్నవి. శిబిరములో పాలుపంచుకునేందుకు వచ్చిన పరిజనులందరూ తమ సాధనాత్మక కార్యక్రమములలో నిమగ్నులైనారు. ఈరోజులలో గురుదేవులు దాదాపు అందరికీ సర్వసులభముగా అందుబాటులో ఉండేవారు. దీనిని ఉపయోగించుకుని ఆదుష్టవ్యక్తి పైకివెళ్ళి ఆయనపై ప్రాణఘాతకమైన ఆక్రమణ చేశాడు. కానీ గురుదేవులు సమర్ధ వంతంగా ప్రతిఘటించుట వలన అతనికి ఎక్కువ సఫలత దొరకలేదు. అతను భయపడి పారిపోయాడు. ఒకవిధముగా కరుణామూర్తి





గురుదేవులే స్వయముగా ఆ పిరికి వాడికి పారిపోవటానికి వీలు కలిగించారు. కానీ ఈ సంఘటనతో ఒక విషయం చాలా స్పష్టముగా తెలిసింది. కారణము ఎవరైనాగానీ ఆసురీ శక్తుల సాహసము ఎంత పెరిగిందంటే దేవశక్తులకు కేంద్రమైన శాంతికుంజములో దూరి దేవశక్తుల మహానాయకుడైన గురుదేవుల మీద ఆక్రమణ చేయుటకు సాహసించగలిగాయి.

ఇది ఒక సవాల్. దీనిని గురుదేవులు చాలా ప్రసన్నంగా స్వీకరించారు. ఆసురీశక్తులను సమర్ధవంతముగా ఎదుర్కొనుటకు సూక్ష్మీకరణ సాధన మొదలెట్టారు. పరిపూర్ణ ఏకాంతంలో జరిగే ఈ సాధన ఉద్దేశ్యము విశ్వముమీద వ్యాపించిఉన్న ఆసురీ ఆటంకమును నిర్జీవము చేయుట. అంతేకాక ప్రపంచంలోని భవిష్య వేత్తలందరూ నొక్కిచెపుతున్న మూడవ ప్రపంచ యుద్ధ సంభావనలను పూర్తిగా అంతం చేయుట. 1984 రామనవమినాడు ఈవిధముగా పరిపూర్ణమైన ప్రణాళికతో గురుదేవులు ఏకాంతములోకి వెళ్ళినప్పుడు మిషన్ యొక్క సూత్ర సంచాలనా బాధ్యత మాతాజీ తీసుకోవలసి వచ్చింది. ఈబాధ్యతతోపాటు ఇంకొక గురుతర బాధ్యత ఆమె మీదున్నది. ఆమె గురుదేవుల ద్వారా చేయబడుతున్న అత్యంత కఠినమైన సూక్ష్మీకరణ సాధనలో ఆయన సమర్ధ సహయోగినిగా కూడా పనిచేయవలసి ఉన్నది. గురుదేవులు ఈ రోజులలో చేస్తున్న సూక్ష్మీకరణ సాధన యోగ, తంత్రముల కలయికతో జరిగే అత్యంత ఉచ్ఛస్తరీయ, గోపనీయ ప్రయోగం.

ఈ కార్యక్రమాల కొరకు గురుదేవులు నాల్గవసారి హిమాలయ యాత్ర చేయవల్సి వచ్చింది. కానీ ఈ యాత్ర సూక్ష్మ శరీరంలో చేశారు. ఈసమయంలో మాతాజీ తమ సమర్ధ సాధనా శక్తిద్వారా గురుదేవుల స్థూల శరీరమును ఆసురీ ప్రకోపములనించి రక్షించారు. ఈ హిమాలయ యాత్రలో గురుదేవుల ద్వారా

జరగవల్సిన అనేక అలౌకిక సాధనల యొక్క విధివిధానములు తెలుపబడ్డాయి. విశ్వహితం కొరకు దీని యొక్క అత్యంత ప్రభావకారి ఫలితాలు తెలియపరచుటయే కాక ఆవశ్యకమైన సాధనలోని మెలకువలన్నీ చెప్పబడ్డాయి. సాధనా కాలంలో ఆసురీ శక్తులు రకరములైన ఉపద్రవములను, విఘ్నములను కల్పించటంలో ఏ అవకాశము వదలవనీ చెప్పబడింది. ఈ విఘ్నములు, ఉపద్రవములే కాక స్వయముగా సూక్ష్మ చేతనతో ఐదు సమర్థ స్వరూపములను తయారు చేసే ఈ ప్రక్రియలో అస్థిత్వములో ఎంతెంత శక్తి విస్ఫోటనములు వస్తాయంటే స్థూల దేహము ఛిన్నా భిన్నమయ్యే ప్రమాదముకూడా ఉంది అని తెలిపారు. ఇటువంటి స్థితిలో గురుదేవుల స్థూల దేహ రక్షణకు, సంరక్షణకు ఒక సమర్థ శక్తి యొక్క దివ్య సంరక్షణ, స్థూలరూపములో చాలా అవసరము. ఈ కార్యక్రమము కేవలం, కేవలం మాతాజీ మాత్రమే చేయగలదు. శక్తి స్వరూపురాలైన మాతాజీ పరమ సమర్థురాలు. అందరికే కాక హిమాలయ వాసులైన ఋషిగణాలకు కూడా పరమ వందనీయురాలు. ఆవిడ సంరక్షణలోనే ఈసాధన సఫలీకృతమవ్వగలదు.

మార్గదర్శక సత్తా మరియు హిమాలయ వాసులైన ఋషి సత్తా యొక్క సమ్మిళిత నిర్దేశానుసారం పరమ పూజ్య గురుదేవులు తన సూక్ష్మీకరణ సాధన యొక్క కార్యక్రమమును తాయారు చేసుకున్నారు. పరమవందనీయ మాతాజీ రెండు రకాల బాధ్యతలు తీసుకోవల్సి వచ్చింది. రాత్రిపూట గురుదేవుల సాధనకు సమర్థ సహయోగము నిచ్చుట, పగలంతా మిషను యొక్క కార్యక్రమములు చూసుకొనుట, అన్నిరకములైన వ్యవస్థలకు మార్గదర్శనం చేయుట, చిన్న, పెద్ద పరిజనులందరి మాటలను శ్రద్ధతో విని వారకేది ఉచితమో అది నిర్ణయించ వలసి వచ్చేది. క్షేత్రములో ఉన్న కార్యరతులైన కార్యకర్తల సమస్యలకు సమాధానం





సూచించవలసి వచ్చేది. ఈ పనులన్నింటితో పాటు కష్టము మరియు బాధలలో ఉన్న పిల్లలను కూడా గమనించుకోవాలి. వారికి అమ్మతప్ప ఇంకేమీ తెలియదు. ఎప్పుడంటే అప్పుడు చిన్నా, పెద్దా ఆపదలకు, కష్టాలకు అమ్మా, అమ్మా అని అరుస్తూ ఉంటారు. గురుదేవుల వద్దకు రకరాకల ఆశలతో వచ్చే వారిని కూడా చూసుకోవాలి. ఈ అమాయకులకు గురుదేవులీ సమయంలో తీవ్ర సాధనలలో ఉన్నారని, ఈ సమయంలో ఆయన ఏకాగ్రతకు భంగం కలిగించటం ఏవిధంగానూ ఉచితంకాదని తెలియదు.

పరమ సమర్థురాలైన వందనీయ మాతాజీ ఒకేసారి ఇన్ని బాధ్యతలను నిర్వహించేది. ఇది చాలా సుందరంగా , అద్భుతంగా నిర్వహించేది. ఏకాంతంలో ఉండే మాతాజీని పరిజనులు 1984లో మొదటిసారిగా టోలీలు వీడ్కోలు తీసుకునే సమయంలో ప్రవచన మంటపంలో మాట్లాడుతూ ఉన్నప్పుడు విని ఆశ్చర్యచకితులయ్యారు. అనర్గళంగా వస్తున్న వాణి, భావపూరితములైన శబ్ద సంయోజనములతో అభివ్యక్తమౌతున్న ఆమె ఆధ్యాత్మిక శక్తి ధార అందరినీ విస్మయులని చేస్తూ ఉల్లాసముతో ముంచెత్తింది. అందరి స్వరములు పరమ వందనీయ మాతాజీకీ జై అనే శబ్దముల చేస్తూ నృత్యము చేశాయి. ఈ సమయములో రెండవ నిజము వెలుగులోకి వచ్చింది. క్షేత్రమునుండి వచ్చే కార్యకర్తలు మాతాజీని కలవగానే అంతర్యామి మాతాజీ తమ సంపూర్ణ యోగశక్తిని వారికి ప్రదర్శించారు. మొదట్లో ఆమె తనను తాను రహస్యముగా ఉంచుకొనే వారు. ఎవరైనా, ఏదైనా సమస్య చెప్పటానికి వచ్చినప్పుడు ఆమె దాదాపుగా అందరినీ గురువుగారిని కలవండి నాయనా అని చెప్పేవారు. వారికి మీ గురించి అంతా చెప్పండి. మీ గురించి నేనూ వారితో చెపుతాను.

కానీ ఈసారి పరిస్థితుల్లో ఒక్కసారిగా అందరికీ మార్పు కనపడింది.

మాతాజీని కలిసిన ప్రతివారికి తమ మాత సూత్ర సంచాలనంతా తన చేతులలోకి తీసుకున్న అనుభూతి కలిగింది. మరియు మాత ఎప్పుడైతే సూత్ర సంచాలిక అయిందో అప్పుడు ఆమె కేవలం ప్రశాసన కర్త, లేక వ్యవస్థాపికో కాదు. ఆమె వ్యవస్థ మరియు ప్రశాసనను మాధ్యమంగా చేసుకుని రెండు చేతులతో తమ మాతృత్వమును, వాత్సల్యమును పంచుతున్నది. పరమ వందనీయ మాతాజీ మిషన్ యొక్క వ్యవస్థ మరియు ప్రశాసనను సామాన్య లౌకిక శక్తులతోపాటు ఉచ్ఛస్తరీయ ఆధ్యాత్మిక శక్తులతో నిర్వహించటము మొదలెట్టారు. అందరిపై ఆశీస్సుల వర్షం కురిపించటం మొదలెట్టారు. సర్వేశ్వరి తమ సమస్త సంతానముపై అతిశయించి కృపాదృష్టిని ప్రసరింప చేయటం మొదలు పెట్టింది. సమస్త సూత్ర సంచాలనముపై ఆమెయొక్క మాతృ భావము ఆవరించింది. ఆమె తనయొక్క పైట చెంగు నీడలో అందరినీ తీసుకుని ఆశీస్సుల వృష్టి కురిపించుచున్నది.

**అరవిందాశ్రమములో శ్రీమాత సాధకులకు చిన్నచిన్న మాటల ద్వారా జీవితంమీద అవగాహన కలిగించేది. ఒకరోజు కొద్దిమంది సాధకులు ఆమెకు ఇలా విన్నవించుకున్నారు. 'అమ్మా! ప్రభుత్వోద్యోగములోకూడా వారానికి ఒకరోజు సెలవు ఉంటుంది. వారి మాటలు విని శ్రీమాత గంభీరురాలై ఇలా అంది. -- మీకు పనియే సాధన. పనినుంచి సెలవు అనగా సాధనల నుంచి సెలువ. ప్రభుత్వ ఉద్యోగుల మాట వేరే. వీరు కేవలం ఆహారం కొరకు పనిచేస్తారు. కానీ ఎవరికైతే పనియే సాధనగా ఉన్నదో వారికి సెలవివ్వటం అనగా సాధన నుంచి సెలవు ఇవ్వటమౌతుంది.**





## సంతానం మీద ప్రేమ, ఆశీర్వచములు కురిపించే తల్లి

మాతాజీ ఆశీర్వాదాల వర్షము పూరమపూజ్య గురుదేవులు ఏకాంత సాధనకి వెళ్లాక చాలా ఎక్కువైనాయి. 1984 రామనవమినుంచి గురుదేవులు సర్వసామాన్యులతో కలవటం పూర్తిగా ఆగిపోయింది. ఈవిశిష్ట సాధనాకాలంలో ఇద్దర్ని మాత్రమే ఎప్పుడైనా కలవటానికే అనుమతించారు. ఇందులో ఒకరు స్వయముగా వందనీయ మాతాజీ. ఆమె ఆయననుంచి సర్వధా అభిన్నము. అంతేకాక ఆమె ప్రాణములు గురుదేవుల సూక్ష్మీకరణ సాధనలో కరిగిపోతున్నవి. సాధన చేస్తున్న గురుదేవుల స్థూల శరీరమునకు తమ దివ్య శక్తులతో సంరక్షణ చేస్తూండేది. రెండవ వ్యక్తి డా॥ప్రణవ్ పాండ్యా. ఆరోజులలో ఆయన గురుదేవుల ముఖ్య సేవకుడు. పి.యే., మరియు ఆయన లేఖన కార్యక్రమములో సహకరించేవారు. ఈగురుతర సేవా కార్యక్రమములో ఆయన మనఃప్రాణాలు తల్లీనముగా ఉండేవి. "సబ్ తే సేవక్ ధరమ కఠోరా" (అన్నిటికంటె కఠోరమైనది సేవాధర్మము) అని చెప్పబడే సేవాధర్మము ఆయన హృదయంలోంచి ఉప్పొంగే భక్తి సంవేదన చాలా తేలికగ మార్చివేసింది. సూక్ష్మీకరణ సాధనా కాలంలో ఆయన పగలంతా సాధారణంగా గురుదేవుల వద్దనే ఉండేవారు.

ఈ కాలంలో, పగలు వందనీయ మాతాజీ పిల్లలకు ప్రేమ, మమత పంచి ఇచ్చేది. వారిమీద తమ ఆశీస్సుల వర్షం కురిపించేది. గురుదేవులు ఏకాంతంలోకి వెళ్ళటం వలన శాంతికుంజ్, బ్రహ్మవర్చస్ మరియు గాయత్రీ తపోభూమిలో ఉండే కార్యకర్తలకే కాక దేశమంతటా ఉన్న పరిజనులకు కూడా గురుదేవులని కలవలేమనే బాధ ఉండేది. మొదటిరోజులలో ఒక తీవ్రమైన బాధ అందరినీ చుట్టి ఉండేది. కానీ మాతాజీ తమ ప్రేమ పూరిత ఆశీస్సులతో అందరిలోనూ

నవ్వు తిరిగి పెదవుల మీదికి వచ్చేటట్లు చేశారు. సాధారణంగా తనను పరోక్షంగా ఉంచుకునే సర్వేశ్వరీ మాత ఈరోజులలో తమ సంతానం యొక్క దుఃఖాన్ని తీసెయ్యటానికి వారిని సంతోషములో ముంచి వేయుటలో నిమగ్నమైంది. ఈకాలంలో జరిగిన అనేక సంఘటనలు మరియు సంస్మరణలు శాంతకుంజ్ మరియు యుగనిర్మాణ మిషన్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డాయి. ఈనాడుకూడా వాటిని స్మరించి పరిజనుల మనస్సు తల్లి ప్రేమతో విహ్వాలమై ఉండేది. హృదయము ఆమెపట్ల శ్రద్ధతో నిండపోతుంది.

ఈరోజులలో మాతాజీని కలిసిన వారి ఆనాటి స్మృతులు నేటికిని వారిని భావవిహ్వాలుని చేస్తాయి. ఇటువంటి కొన్ని స్మృతులు భావనలనబడే సిరాను ఉపయోగించుకుని కాగితాలను తడపటానికి ఉవ్విళ్ళూరుతున్నాయి. ఈరోజులలో ఒక సంస్మరణ రాజస్తాన్‌లోని బారా జనపదంలో వరిష్ట చికిత్సాధికారిగా ఉన్న పరిజనుడిది. గురుదేవులు సూక్ష్మీకరణ సాధనకి వెళ్ళిన తరువాత ఈయన తన కుటుంబంతో శాంతికుంజ్‌కి వచ్చారు. మనసులో ఒక మూల ఈసారి గురుదేవులని కలవలేనేమోనన్న బాధ ఉంది. ఈమానసిక ఉద్వేగంతో ఆయన మాతాజీ దగ్గరికి వెళ్ళినప్పుడు ఆయనకి కలిగిన మొదటి ఆశ్చర్యం ఏమిటంటే మాతాజీ - ఆయనను పేరుపెట్టి పిలుస్తూ, " పూలసింగ్ ఎప్పడొచ్చావు నాయనా!" అని ప్రశ్నించి, తరువాత ఆయన భార్యా పిల్లలని ఒక్కొక్కరిని పేరుపెట్టి పిలుస్తూ అందరి గురించి అడిగారు. ప్రయాణమెలా జరిగిందని కూడ అడిగారు. డాక్టరు పూలసింగ్ యాదవ్ ఇంతకంటే ముందు ఇంత దగ్గరగా ఆమెను కలవలేదు. ఇంతకు ముందెప్పుడు వచ్చినా ఆయన గురుదేవులనే కలిసేవారు. ఈనాడు మాతాజీ మాటలు ఆయనను ఆశ్చర్యపరచాయి.

ఇంకా ఆయన ఎక్కువగా ఆలోచించకముందే మాతాజీ అన్నారు ' ఏమాలోచిస్తున్నావు? తల్లికి తన పిల్లలను పరిచయము చెయ్యవల్సిన





అవసరంలేదు. గురువుగారు లేకపోతేనేమి? నాకు నీ ప్రమోషన్ గురించి జ్ఞాపకముండదా! నీవేమీ బాధ పడవద్దు. నేను నీకు ప్రమోషన్ వచ్చేలా చేస్తాను'. అంతర్యామి మాత యొక్క ఈమాటలు విన్న డాక్టరు పూల్‌సింగ్ కళ్ళు చెమర్చాయి. ఆయన ప్రణామం చేసుకుని క్రిందకి దిగుతూ మాతాజీ తమను తాము తెలుపుకోకపోతే ఆమెను ఎవరు గుర్తించగలరు? గురువుగారు కృపతో చూస్తారు. కానీ మాతాజీ ఆయనకంటే వెయ్యిరెట్లు దయగలవారు. దయాసాగరులైన గురుదేవులు అడిగిన వారిని నిరాశ పరచరు. కానీ మాతాజీ అడగకుండానే అన్నీ ఇచ్చేస్తారు. ఇచ్చికూడా ఇంకా ఏమి అనుకుంటుందంటే నాపిల్లవానికి ఇంకా తక్కువే ఇచ్చాను అని. మాత యొక్క దయా, ప్రేమకు అంతు లేదు. ఈనాటికి డాక్టరు పూల్‌సింగ్ మనసు మాతాజీ యొక్క జ్ఞాపకాలతో నిండిఉంటుంది. ఆయనేమి చెప్పగలరంటే ఏమాత శక్తి పీఠంలో ప్రతిష్టితమై ఉందో ఆమాతే తమ పిల్లలని అనుగ్రహించడానికి ఈవిధంగా ఈరూపంలో అవతరించింది.

ఈజ్ఞాపకాలు ఒకటి కాదు అసంఖ్యాకము, అనంతము. మాతాజీ దగ్గరికి పరిజనులను తీసుకువెళ్ళే శివప్రసాద్ మిశ్రా మొదలగు పరిజనులు రోజూ మాతాజీ ఆశీస్సుల వర్షాలు కురిపించటం చూసేవారు. కలవటానికి వచ్చిన పరిజనుల సమస్యలను వారు చెప్పటానికిముందే మాతాజీ చెప్పివేసి వాటిని నివారించగలనని వారకి విశ్వాసం కలిగించేవారు. దుస్సాధ్యమైన, అసాధ్యమైన రోగాలను, కుటుంబం యొక్క జటిల సమస్యలను సంవత్సరాలనుంచీ కొలిక్కిరాని కోర్టుకేసులను, అమ్మాయి పెళ్ళి మొదలగు అనేక సమస్యలను మాతాజీ తమ తపశక్తితో క్షణాలలో నివారించేవారు. ఆమె దగ్గరికి ఏడుస్తూ వచ్చినవారు నవ్వుతూ వెళ్ళేవారు. ఈప్రభావం క్షణికమైనదికాదు. దీర్ఘకాలం వరకూ ఉండేది. వీరు ఇంటికి వెళ్ళిన తరువాత పరిస్థితులన్నీ అనుకూలంగా మారి కనిపించేవి. ఈమార్పుగురించి సూచన ఉత్తరాల ద్వారా ఇచ్చేవారు. ఒక్కొక్కసారి ఆనందంగా

స్వయంగా పరిగెట్టుకుంటూ వచ్చి మాతాజీ మీయొక్కఅనుగ్రహంతో అన్నీ సర్దుకున్నాయి అని చెప్పేవారు. జవాబుగా ఆమె అనేది, అవును నాయనా నిజమే. కానీ నీవు ఈ మాటను సవరించుకో. తల్లి ఎప్పుడూ పిల్లలమీద అనుగ్రహం చూపదు. వారిని ప్రేమిస్తుంది. ఆమె ఏమి చేసినా పిల్లలమీద ప్రేమతో వివశురాలై చేస్తుంది.

ప్రేమమయీ మాత యొక్క ఈప్రేమకు అంతేలేదు. వాళ్ళు శాంతికుంజ్, బ్రహ్మవర్చస్‌లో నివశించేవారైనా కావచ్చు లేదా బయటనుంచి వచ్చేవారైనా కావచ్చు. ఆమె ప్రేమ నిరంతంరం అందరిమీదా కురిసేది. పిల్లల కిష్టమైన ఆహార పదార్థాలు వండి పెట్టటం ఆమెకు చాలా ఇష్టం. ఎవరూ ఏమీ చెప్పకుండా ఈవిషయం నిరంతరం తనేచూసుకునేది. ఎవరికి బేసన్ హల్వా ఇష్టమో ఎవరికి గాజర్ హల్వా ఇష్టమో, నువ్వుల లడ్డూ, కాకరకాయకూర, సెనగపప్పు ఇలా అనేక రకాలైన తినుబండారాలను ఎవరికి ఏది ఇష్టమో గుర్తుంచుకుని చేసి ఇచ్చేది. ఒక్కొక్కసారి ఎవరికీ ఏమీ చెప్పకుండానే ఆమె స్వయంగా తయారు చేసి తీసుకుని వచ్చేది. లేక తనతో ఉండే ఆడపిల్లలతో తయారు చేయించే వారు. శాంతికుంజ్‌కు వచ్చిన పరిజనులు ఆమెను కలవాలని వచ్చినప్పుడు వారిని తమ దగ్గిర కూర్చోబెట్టుకుని అత్యంత ప్రేమతో తినిపించేది. తినేవాళ్ళు మాతాజీకి ఇవాళ నేను వస్తున్నాని, ఈపదార్థం నాకు చాలా ఇష్టమని ఎలా తెలుసని ఆశ్చర్య పోయేవారు. కానీ ఈఆశ్చర్యం ఎక్కువవసేపు నిలిచేదికాదు. ఎందుకంటే నిరంతర అనుభవాల వలన వారి మాత అంతర్యామి అవటమేకాక యోగం యొక్క దివ్య విభూతి సంపన్నురాలనే నమ్మకం కలిగింది.

రోజల్లా సంతానం మీద ప్రేమ మరియు ఆశీస్సులు కురిపించే మాతాజీ సాయంత్రం అవుతూండగానే గురుదేవుల దగ్గరికి పైకి వెళ్ళిపోయేది. అక్కడ ఆయనతోపాటు సూక్ష్మీకరణ సాధన యొక్క ఉచ్ఛస్థాయీ ప్రయోగాలలో





పాలుపంచుకుంటూ ఉండేది. గురుదేవుల ద్వారా చేయబడు తున్న విశ్వకుండలినీ జాగరణ మరియు పంచవీరభద్రుల నిర్మాణం లాంటి సాధనలు మాతాజీ యొక్క దివ్యశక్తుల సంరక్షణలో జరుగుతూండేవి. ఈసాధన తరువాత గురుదేవులు బయటికి వచ్చినప్పుడు ఈవిశిష్ట సమయమును గురించి చర్చిస్తూ ఇలా అన్నారు, " మీకేకాదు నాకుకూడా మాతాజీ ఆశీస్సులు లభిస్తూ ఉంటాయి." నవ్వుతూ మళ్ళీ ఇలా అన్నారు, "**మాతాజీ తన తల్లి కడుపులోంచి మాతాజీలాగే జన్మించింది. ఆమె మనందరికి కూడా తల్లే.**" కొంతసేపాగి ఆయన తన శరీరమువైపు చూపిస్తూ ఆయననిలా అన్నారు ఈశరీరం ఇన్నాళ్ళు ఆమెయొక్క లాలన, పాలనల వలనే జీవించి ఉన్నది. నా జీవితంలోని క్లిష్టమైన అన్ని ఆధ్మాత్మిక ప్రయోగాలు ఆమె మాతృత్వ సంరక్షణ వలనే సంభవం అయ్యాయి. సూక్ష్మీకరణ సఫలతకూడా ఆమె దివ్య సంరక్షణ ఫలితమే. సాధనా సమయంలో ఆమె తన దివ్యశక్తులతో నిరంతరం నాకు కాపలా కాయకపోతే ఏం చెప్పగలం. ఈశరీరం ఉండేదో! లేదొ! గురుదేవుల ఈసూక్ష్మీకరణ సాధన తరువాత సంవత్సరములు గడుచుటతోపాటు అనేక ఘటనా చక్రములు వేగంగా తిరిగాయి. మారాయి. చివరికి శివుడు మహాశక్తిలో కలిసే సమయము అసన్నమైంది.

**సాధువుని దర్శించడానికి ఆఊరిలోని జనం తండోపతండాలుగా రావటం మొదలెట్టారు. వచ్చిన సాధువుయొక్క చరణాలకు నివేదన పెట్టి ఆయన వచనామృతం ఆస్వాదించడానికి కూర్చుండి పోయేవారు. సాధువిలా అంటున్నాడు - సంసారిక పేమ్ర మిధ్య. స్త్రీ,ఫ్రిల్లలు మొదలగు లౌకిక స్నేహములు, బంధాలు వదిలేసి వ్యక్తి ఆత్మకళ్యాణము కొరకు ఆలోచించాలి. భగవంతుని పేమ్రే నిజమైన పేమ్ర. ఒక చిన్న బాలుడు సాధువు మాటలు చాలా ఏకాగత్రతో వింటున్నాడు. అతనొక చిన్న పశ్న్ర వేశాడు " మహాత్మా నేనెవరిని? అని. నువ్వు ఆత్మవి అని సాధువు సంక్షిప్తంగా జవాబిచ్చాడు. మహరాజా! నా తండి,్ర నా తల్లి రోజల్లా నామేలు గురించే ఆలోచిస్తారు. మరిది ఆత్మ కళ్యాణము కాదా! సర్వత్రా వ్యాపిస్తున్న విశ్వాత్ముని పేమ్రిస్తే అది ఈశ్వర పేమ్ర కాదా! దానికొరకు సంసారమును పరిత్యజించవలెనా? సాధువు మౌనంగా ఉండి పొయాడు. ఏజవాబూ ఇవ్వలేకపోయాడు.**

## మహాశక్తిలో లీనమగుటకు శివుడి సంకల్పము

సూక్ష్మీకరణ సాధన పూర్తైన దగ్గరనుంచి పరమపూజ్య గురుదేవులు శాంతికుంజ్‌తోపాటు సంపూర్ణ యుగనిర్మాణ మిషన్‌ను సరి క్రొత్త ఆయామమునకు తీసికెళ్ళడానికి కటిబద్ధులయ్యారు. దానికొరకు ఆయన తన వ్రాయటం, సాధన మొదలగు నియమిత కార్యక్రమాలతోపాటు కార్యకర్తలకు రకరకాల ప్రశిక్షణ ఇవ్వటం మొదలెట్టారు. రోజల్లా ఒకదానితరువాత ఒకటి కార్యకర్తల సమావేశాలు జరుగుతూండేవి. ఆ సమావేశాలలో ఆయన భవిష్యత్తులో జరగబోయే కార్యక్రమాలను వివరించే వారు. క్రొత్త ప్రణాళికలు వేసేవారు. వారికి అర్థమయ్యేటట్లు చేప్పేవారు. అంతేకాక ఆయన లేక పోయినా ఈ మిషన్ ఎలా విస్తరిస్తుందో తెలిపేవారు. అంతేకాక ఇదెలా నడపబడుతుందో చెప్పేవారు. ఈ పనులన్నీ చేస్తూకూడా ఈయన ఈరోజులలో క్రాంతిధర్మీ సాహిత్యము, క్రొత్తక్రొత్త పుస్తకాలుగా రూపొందిస్తున్నారు. ఈభావనలను కుదిపివేసే సాహిత్య సృజన ఆయన నియమం ప్రకారం వ్రాసేదానికంటే వేరుగా వ్రాసేవారు. ఈ సంవత్సరాలలో గురుదేవులు అన్ని గతివిధులు తీవ్రము నుంచి తీవ్రతరము మరియు తీవ్రతమము అవ్వటం మొదలెట్టాయి. ఉత్తరోత్తరా పెరుగుతున్న ఈతీవ్రతనుచూసి భక్తి సంవేదనలతో స్పందించే హృదయాలు సహజంగానే భగవాన్ శివుడు తన లౌకిక లీలలు సమాప్తి చేసుకుని మహాసమాధిలా లీనమవ్వటానికి ప్రయత్నం చేస్తున్నారని ఊహించగలరు.

శక్తి స్వరూప మాతాజీ, గురుదేవుల శివ సంకల్పం తెలుసుకున్నారు. ఆమెకు మూర్తివంతమైన సత్యరూపుడైన గురుదేవుల సంకల్పములు, ప్రణాళికలు అసత్యము కానేరవని బాగా తెలుసు. ఆమె స్వయముగా ఆయన ప్రణాళికలకు సంపూర్ణముగ సమర్పితమై ఉన్నది. అయినా ఆయనింత కఠోర శ్రమపడటం చూసి ఆమె మాతృహృదయం కలుక్కుమన్నది. ఒకరోజు ఈవిధంగా గురుదేవులు





ప్రొద్దున వ్రాయటం తరువాత కార్యకర్తల సమావేశాలు పెట్టి మధ్యాహ్నం మళ్ళా వ్రాయటానికి కూర్చున్నారు. నిరంతరం అనేక పనులతో పాటు వ్రాయటం వలన ఆయన కళ్ళు బాగా ఎర్రబడ్డాయి. శారీరిక కష్టములు అందరికీ వస్తాయి. అది అవతారము యొక్క శరీరమైనా కావచ్చు. ఆరోజు అత్యధికముగా, నిరంతరముగా వ్రాయటం వలన గురుదేవుల కళ్ళుఎర్రగా కనిపించటం మొదలెట్టాయి. అయినప్పటికీ ఆయన దేహానుభూతి లేకుండా పరమహంస మహాయోగివలె సాయంత్రం వరకూ వ్రాస్తూనే ఉన్నారు. సాయంత్రం మాతాజీ తన పనులన్నీ ముగించుకుని క్రిందనుంచి పైకి వెళ్ళి ఆమె గురుదేవులను ఈ పరిస్థితిలా చూసి చాలా బాధపడింది.

భావబిందువులతో నిండిన కళ్ళతో ఆమె గురుదేవుల కాయితాలన్నింటినీ తీసివేసి వాటినొకచోట పెట్టింది. ఆయనకు తన చేతులతో ఒక గ్లాసుడు నీళ్ళు త్రాగించింది. అప్పుడు ఇలా అడిగారు. "మీరు ఎందుకింత ఎక్కువగా శ్రమపడతారు?" అని. ఈప్రశ్నకు జవాబుగా గురుదేవులు కొంతసేపు మౌనం వహించి నెమ్మదిగా చిరునవ్వుతో ఇలా అన్నారు, "నిజానికి నేను వెళ్ళిపోయే ముందు మిషనును చాలా పటిష్టంగా చేయదలచుకున్నాను. ఈదెబ్బఎంతగట్టిగా తగలాలని నాకోరికంటే దీనితో మిషన్ వందల సంవత్సరములు హాయిగా నడవాలి. ఏవిధమైన అడ్డంకులుకానీ వ్యతిరేకాలుకానీ రాకూడదు. మన పిల్లలు దీనిలోకూర్చుని స్టీరింగ్ పట్టుకుంటే చాలు. వారు ఎక్కువ ఏమీ చేయవల్సిన అవసరంలేదు. అంతా దానంతటదే సజావుగా జరిగిపోతుంది." ఆరోజు ఆయన చెప్పిన ఈ మాటలు మాతాజీకేకాక గురుదేవులకి దగ్గరగా ఉండే మిగతా వ్యక్తులకు వారి యొక్క భావమయ భగవాన్ తమ లౌకికాలను పూర్తిగా సమాప్తి చేయటానికి సంకల్పితులై ఉన్నారని స్పష్టంగా తెలిసింది.

ఈసత్యము తెల్సిన మాతాజీ ఈరోజులలో మిషన్ యొక్క మామూలు

పనులతోపాటు తన ఇల్లు, కుటుంబం యొక్క బాధ్యతలను కూడా తొందరగా పూర్తి చేయటానికి ప్రయత్నించుచున్నది. ఆమె మనుమరాలు గుడియా (మందాకిని) పెద్దదైంది. ఆమెకు యోగ్యుడైన వరుడిని వెతుకుతున్నారు. గుడియా (మందాకిని), చీను(చిన్మై) ఈ ఇద్దరు పిల్లలూ తమ చిన్నతనంనుంచీ మాతాజీ దగ్గరే ఉన్నారు. వారు తమ చిన్నతనమంతా మాతాజీ ఒడిలోను, మరియు గురుదేవుల దగ్గరగా ఉండి ఆడుతూ గడిపారు. గుడియా మాతాజీ శాంతికుంజ్ వచ్చిన కొద్దికాలానికే మధుర నుంచి ఆమె దగ్గరికి వచ్చేసింది. చీను, శైలాదీది మరియు డాక్టరు సాబ్‌తోపాటు వచ్చాడు. వీరు తమతోపాటు తమపిల్లలనుకూడా మాతాజీ, గురుదేవులకి అప్పచెప్పారు. ఈపిల్లల పెంపకంలో మాతాజీయొక్క వాత్సల్య ఛాయ ఉన్నది. వీరిని పెంచి పెద్దచేసి సంస్కార వంతులుగా చేసే బాధ్యత స్వయంగా మాతాజీయే తీసుకుంది. పెద్దైన తరువాత గుడియాకు వరునికూడా మాతాజీయే వెదికారు. డాక్టర్ సాహెబ్ స్నేహశీల, అభిభావకునిగా ఈపనిలో మాతాజీకి సహకరించారు మాత్రమే. 1989వ సంవత్సరము యొక్క మాఘ పూర్ణిమనాడు (ఫిబ్రవరి 20) గుడియా (మందాకిని) చాలా సాదాసీదాగా ఉన్న భావప్రధాన వాతావరణములో మాతాజీని కౌగలించుకుని తన అత్తవారింటికి వెళ్ళింది.

వీటి తరువాత 1989వ సంవత్సములోని మిగతా నెలలలొ గురుదేవుల కార్యక్రమాల తీవ్రత అలాగే కొనసాగింది. సంవత్సరాంతమునకు సంపూర్ణ క్రాంతిధర్మి సాహిత్యము ప్రచురించబడింది. అప్పుడప్పుడు మాటల మధ్యలో ఇక వారు సూక్ష్మ జగత్తుని సవరించడానికి సూక్ష్మలోకాలలో స్థిరపడిపోతానని చెపుతూండేవారు. 1989వ చివరి నెలలో ఒకరోజు ఆయన మంచంమీద పడుకుని మాట్లాడుతూ ఇలా అన్నారు "మీరు మీ చొక్కాలని ఎలా తీసేసుకుంటారొ నేను స్థూల శరీరాన్ని తీసిపారేస్తాను." దీనితరువాత మీరెక్కడుంటా రని కుతూహలంతో అడిగినప్పుడు ఆయనిలా జవాబిచ్చారు "ఇంకెక్కడ? ఇక్కడే పనులన్నీ





చేసుకుంటూ నేను ఒక అంశముతో మాతాజీలోనే ఉంటాను." ఆయన ఈరహస్యమయ మాటలలో ఒక రహస్యపూర్ణ సత్యమున్నది.

1990 వసంత పంచమినాడు పూజ్య గురుదేవులు ఒక కరపత్రము వ్రాసారు. **"వసంత పంచమినాడు మహాకాలుని సందేశము"**. ఈకరపత్రములో ఆయన తను చేయబోయే కార్యక్రమాలను స్పష్టంగా తెలిపారు. ఆయన తన యోజనానుసారం వసంత పంచమినాటినుంచీ ప్రణామ కార్యక్రమాలు పూర్తయ్యాక పరిపూర్ణ ఏకాంతంలోకి వెళ్ళిపోయారు. సంవేదనా శీల హృదయం కలవారికి ఇక వారు ఎక్కువ రోజులు ఈ స్థూల దేహములో ఉండరన్నది తెలియటం మొదలెట్టింది. బాధగా ఉన్నా ఏమీ చేయలేని స్థితి. భావమయీ మాతాజీ చెక్కు చెదరలేదు. గురుదేవుల భౌతిక జీవితం మీద అనంత అనురాగమున్నా ఆమె ఆయన సంకల్పాలకు సమర్పితమై ఉన్నది.తన ఆరాధ్యుని కోరికే ఆమె కోరిక. భరించలేని తన ఆంతరిక బాధను ఎలాగో నొక్కిపెట్టి ఉంచి నిత్యకార్యక్రమాలు చేసుకుంటూ ఉండేది.

ఏప్రిల్ నెల చివరి రోజులలో ఆమె శాంతికుంజ్‌లో కార్యకర్తల సమావేశంలో గురుదేవులు తమ స్థూలదేహము వదిలివేసే శివ సంకల్ప సంకేతములను స్పష్టంగా వివరించి తెలిపారు. అంతేకాక గురుదేవులు ఆమెతో ఇలా అన్నారని కూడా చెప్పారు, "నేను శరీరం వదలి వేసిన తరువాత నీవు సౌభాగ్య సింధూరమును త్యజించవద్దు." మాతాజీ ఇది తెలుపుతూ స్పష్టంగా ఇలా చెప్పారు ' గురుదేవులు నాతో నువ్వు శారదామణిగా ఉన్నప్పుడు ఎలా సౌభాగ్య సింధూరములను ధారణ చేస్తూ ఉండే దానివో అలాగే ఇప్పుడు కూడా ఉండు. శారదా మాతవలె నీవు పిల్లలను చూసుకో. కొలది సంవత్సరాలలో ఈ పిల్లలు సామర్థ్యము గలవారవుతారు. అప్పుడు నీవుకూడా ఈ దేహభారమును వదిలివేయ్యి' అని చెప్పారు. మాతాజీ యొక్క ఈ మాటలు విన్న వారి హృదయాలు విలపించాయి. కూర్చొని ఉన్నవాళ్ళు

ఏమీ మాట్లాడలేదు. గాఢమైన నిట్టూర్పు వదలిరి. ఆ వాతావరణములో నీరవ నిశ్శబ్దత వ్యాపించింది.

ఆరోజు గడిచింది. అలా చాలారోజులు గడిచాయి. ముందే నిర్ణయించుకున్న సమయానికి అంటే 1990 సంవత్సరం జూన్ రెండవ తేదీ పొద్దున సుమారు 8 గంటల సమయాన గాయత్రీ జయంతినాడు గురుదేవులు తమ భౌతిక శరీరమును వదిలిపెట్టిరి. వారి అంతర్ చేతన మహాశక్తిలో లీనమైనది.మాతాజీ ఆ సమయానికి ఆయన ఆదేశానుసారమే ప్రవచన వేదిక మీద ఉన్నది. సంపూర్ణంగా సత్యము తెలిసిన ఆమె ఆ రోజు క్రియాకలాపాలను నిర్ధారిత క్రమములోనే సంతులితంగా చేసింది. సాయంత్రం సూర్యుడు అస్తమించక ముందే మహాయోగి గురుదేవుల తపఃపూత దేహము ఆయన జీవన యజ్ఞ పూర్ణాహుతిగా అగ్నికి సమర్పించబడినది. దేహము భస్మముయిపోగానే, అగ్ని యొక్క తేజము, తాపము పూజ్య గురుదేవుల పరమ తేజస్సు వందనీయ మాతాజీలో కలిసిపోయాయి. ఆమె అవిచల భావముతో తన ప్రభువుయొక్క భౌతిక వియోగము భరిస్తూ మహా తపము కొరకు తయారు అవసాగారు.

గౌరీమా శ్రీరామకృష్ణ దేవుని శిష్యురాలు, ఆమె ఉచ్ఛకోటి సాధకురాలు కనుక ఠాకుర్ శిష్యులు ఆమెను చాలా గౌరవంగా చూసేవారు. ఒకసారి ఆమె తన ఆశ్రమంలో బాలికలకు చదువు చెపుచున్నది. ఎవరూ అడ్డు తలగకుండా తలుపు దగ్గర ఉన్న సేవకునికి నన్ను ఎవరైనా కలవటానికి వస్తే గౌరిమా జగదంబ ఉపాసన చేయుచున్నదని చెప్పమంది. ఇలా చెప్పిన కొద్దిసేపటికే స్వామీ వివేకానంద ఆమెను కలవటానికి వచ్చిరి. సేవకుడు చెప్పమన్న విషయం చెప్పాడు. కానీ వివేకానందుల వారు ఆమెను కలవటానికి లోపలికి వచ్చేశారు. లోపలికి వచ్చి చూస్తే గౌరిమా పూర్ణతన్మయత్వంతో కన్యలకు పాఠము చెప్పటం చూశారు. చాలాసేపు ఆయన అలాగే నిబడి ఉన్నారు. తరువాత గౌరిమా దృష్టి ఆయన మీద పడ్డప్పుడు ఆయన మీ సేవకుడు నాకు నిజమే చెప్పాడు. ఇదే జగన్మాత యొక్క నిజమైన ఉపాసన అని అన్నారు.





## భావ విహ్వల, వియోగము యొక్క మహాతపము చేసే మాతృమూర్తి

ఇంతవరకు చేయబడిన తపశ్చర్యలు మరియు యోగసాధనలు మాతాజీ తన ప్రభువు ఆదేశానుసారం వారి సాన్నిధ్యంలో చేసింది. మధ్యలో వచ్చిన వియోగ క్షణములు పరిమితమై ఉండేవి.(గురుదేవులు హిమాలయాల యాత్రలో ఉన్నప్పుడు) ప్రభువు వెళ్ళారు. కానీ తప్పనిసరిగా తిరిగి వస్తారనే నమ్మకము ఉండేది. ఆయన తిరిగి వచ్చే అవధికూడా ముందే నిశ్చయమై ఉండేది. తన ఆరాధ్యుని సాన్నిధ్యంలో లేక ఆయన తిరిగి వస్తారనే ఆశతో సహింపబడే మహాకష్టము కూడా వందనీయ మాతాజీకి ఆనందదాయకమే. మహా కంటకములను కూడా ఆమె సుకోమల పుష్పాలగానే భావించింది. సహించలేని వేదనకూడా పరమపూజ్య గురుదేవుల సాన్నిధ్యంలో ఆమెకు ఆహ్లాదము నిచ్చేదిగా అయ్యేది. ఇంతవరకు జీవితంలో చాలా కష్టములను ఆమె భరించారు. జీవితములో రకరకాల కష్టాలను భరిస్తూ ఆమె అతి కఠోరమైన తపస్సాధనలను చేశారు. ఆమె సహనశక్తి ఎంత అగాధము, అంతులేనిదంటే గురుదేవులామెను **"సర్వసహ"** అనటం మొదలుపెట్టారు. ఆయన అంటూండేవారు, "మాతాజీ సర్వకష్టసహిష్ణువు" అని. ఆమె అన్ని కష్టాలను, ఆపదలను చాలా తేలికగా నవ్వుతూనే సహిస్తూ ఉండేది. ఆ 'సర్వంసహా'కు కూడా భౌతిక వియోగమనబడే మహాతపస్సు భరింపరానిదిగా అనిపించుచున్నది.

ఈ భరించలేని వేదన కూడా ఆమె చిరునవ్వుతో సహించేది. తనని తాను సంభాళించుకొనుటయేకాక, తన యొక్క అపరిమిత శిష్య సంతానమును కూడా ఓదార్చవలసి వచ్చేది. ప్రేమమూర్తులైన గురుదేవులు ఇక లేరు అనే దుఃఖము అందరి మనస్సులను కలచి వేసింది. వీరిలో చాలామందికి వారి కన్నీళ్ళు నెలల తరబడి ఆరలేదు. వారి భావుకత వారికళ్ళను నిరంతరమూ తడుపుతూ ఉండేది. ఇక ఎలా జీవించాలి అనేది వారికి అర్ధమవుటలేదు. నేడు ఈ మాటలు కొందరికి

విచిత్రముగానూ, అతిశయోక్తిగానూ అనిపించవచ్చు. కానీ గురుదేవులను చూసినవారు, ఆయనను స్పృశించినవారు, ఆయన ప్రేమను పొందినవారు, ఆయన సాన్నిధ్యములో కొన్ని క్షణములు గడిపినవారందరికీ ఈ మాటలు సత్యమని, సత్యముతప్ప ఇంకేమీ కావనీ తెలుస్తుంది. సామాన్య జనుల పరిస్థితి ఇలా ఉంటే భావమయి మాతాజీ యొక్క విహ్వాలత మరియు వ్యాకులత ఊహించుకొనుట సామాన్య జన మానసమునకు పూర్తిగా అసంభవము. ఇంత భయంకర వేదనను భరిస్తూ కూడ, నిత్యము, ఆ రోజులలో ప్రణామము స్వీకరించటానికి కూర్చునేది. తనను కల్సుకొనుటకు వచ్చే వారి కొరకు ఎప్పటిలాగే నిశ్చయమైన సమయం కేటాయించినది. తన పిల్లల కొరకు ఆమె ప్రేమను, ఆశీస్సులను మునిపటికంటే అధికంగా వర్షింప చేసేది.

నిరంతరమూ విస్తరిస్తూన్న మిషన్ యొక్క లెక్కలేనన్ని బాధ్యతలు వహిస్తూ, విశ్వజనని (మాతాజీ) విశ్వకల్యాణము కొరకు అహర్నిశలూ తపస్సు చేయుచున్నది. మధ్యమధ్యలో ఆమె అమాయకులూ, భావుకులూ అయిన పిల్లలకు ధైర్యము కూడా చెప్పేది. వారిని బుజ్జగిస్తూ, ప్రేమగా నిమిరేది. తండ్రి లేనప్పుడు, తల్లికి తన సంతానము మీద ప్రేమ ఇంకా ఎక్కువ సఘనము మరియు సజలమూ అయినది. వీరిమీద ప్రేమను కురిపిస్తూ అప్పుడప్పుడూ తనని ఉదాహరణగా చూపిస్తూ కష్టములను ఎలా సహించాలో వివరించేవారు. సహిష్ణుత అనగానేమిటో అది జీవించటానికి ఎంత అవసరమో తెలిపేవారు. **ఉచ్ఛస్థాయి జీవన ఉద్దేశ్యముల పూర్తి కొరకు కష్టములను సహించుటయే తపశ్చర్యకు ఇంకొక పేరు అని ఆమె తెలిపేవారు.** సహిష్ణులైన వారే తాపసులు కాగలరు. నిజమైన తపస్వికి సహిష్ణుత అతని స్వభావముగా మారిపోతుంది. ఆరోజులలోనే ఆమె అప్పుడప్పుడూ ఇలా అంటూ ఉండేవారు **''సహించే కళను నేర్చుకున్నవారు జీవించే కళ నేర్చుకున్నట్లే.'** ఆమె యొక్క ఈ మాటలు తన నిజ జీవితపు అనుభూతి వ్యక్తపరచేది.

తన అనుభూతుల అమృతము త్రాగించటానికి మాతాజీ అప్పుడప్పుడూ చాలా





వికలురై బాధపడుతోన్న కార్యకర్తలను తనవద్ద కొద్దిసేపు ఉండటానికి పిలిపించేవారు. ఇటువంటి ఒక కార్యకర్తను ఆమె గురుదేవుల 'మహాప్రయాణము' తరువాత రెండు నెలలకు తన వద్దకు పిలిపించారు. నిజానికి అతను ఈ రెండు నెలలలో సరిగా నిద్రపోలేకపోయాడు. అతని నిత్యజీవితపు పనులు చెల్లాచెదరైపోయాయి. గురుదేవులు లేకపోవుట అతను సహించలేక పోతున్నాడు. ఇప్పుడేమౌతుంది? ఎవరు తన జీవితాన్ని సవరిస్తారు? లాంటి ప్రశ్నలు కంటకములు వలె అతనికి గుచ్చుచున్నవి. వికల వేదనతో నిండిన ఈ రోజులలో అతడు ఒకరాత్రి అర్థనిద్రలో ఒకస్వప్నము చూశాడు. అతడు పడుకొని ఉన్నాడు. అతని శిరస్సును వందనీయ మాతాజీ తన వడిలో పెట్టుకొని ఉన్నారు. ఆమె తన చేతులతో అత్యంత ప్రేమతో అతని శిరస్సును నిమురుతూ ఇలా అంటున్నారు 'బాధపడకు. సమయం ఆసన్నమైనప్పుడు నేనే నిన్ను నా వద్దకు పిలిపించుకుంటాను'. ఈ స్వల్ప స్వప్న క్షణాలలో ఏమహిమ ఉన్నదో కానీ, స్వప్నము చూసిన అతనికి రెండు నెలల తరువాత మొదటిసారి సవ్యముగా నిద్రపట్టింది. స్వప్నానంతరమూ కూడా అతనికి దాని అనుభూతి అలాగే ఉన్నది.

ఒకరోజు మధ్యాహ్నము వందనీయ మాతాజీ నిజముగానే అతనిని తనవద్దకు పిలిపించుకొన్నారు. అతనికి ఆమె స్వప్నములో వినిన మాటలు యధాతథంగా మాట్లాడటం చాలా ఆశ్చర్యపోయాడు. తన మాటల క్రమములో ఆమె ఇలా అన్నది. 'నాయనా! తన పిల్లలకు ధైర్యము చెప్పటానికి తల్లికాక ఇంక ఎవరు దగ్గరకు తీసుకుంటారు? ఆమె తప్ప మరి ఎవరు వారివద్దకు వెళ్తారు. మళ్ళీ ఇలా అన్నారు. '' ప్రేమ చాలా గొప్పది కానీ అంతకంటే గొప్పది వేరొకటి ఉన్నది. కర్తవ్యము. ఎవరిని మనం ప్రేమిస్తామో, ఎవరిమీద మనకి అత్యంత శ్రద్ధవున్నదో వారి ఆదేశములను పాటిస్తూ వారియొక్క వియోగ వ్యధను సహిస్తూ వారిద్వారా చెప్పబడిన కర్తవ్యములను, నిరంతరమూ పాటిస్తూ ఉండటమే మహాతపము. ఇటువంటి మహాతపస్వి ఎంత కష్టము వచ్చినా, బాధ వచ్చినా, ప్రపంచంలోని వ్యక్తులు ఏమి అన్నా విచలితుడు అవ్వడు. నీచబుద్ధికలవారి

వ్యంగ్యోక్తులు అతనిని ఏవిధముగానూ మార్గమునించి తప్పించవు,బాధించవు". మాతాజీ యొక్క ఈ వాక్యములలో ఆమె చేయుచున్న మహాతపస్సు యొక్క వ్యాఖ్య ఉన్నది.

ఈ మాటల క్రమములోనే ఆమె గురుదేవులు సామాన్య వ్యక్తివలె చనిపోలేదని తెలిపారు.' ఆయన తనయొక్క విశేషమైన పనిచేయుటకు శరీరము వదలి వెళ్ళవలసి వచ్చింది. ఆయన ఇప్పటికికూడా పరమవీరునివలె, మహానాయకుని వలె అత్యంత నైపుణ్యముతో తన యుద్ధమును కొనసాగిస్తూనే ఉన్నారు. వినాశకరమైన ఆసురీ శక్తులకు ఎదురు దెబ్బ తీస్తున్నారు. మనమందరమూ పవిత్ర జీవితము జీవిస్తూ, ఆయనమీద పరిపూర్ణమైన శ్రద్ధా మరియూ సమర్పణా భావమును ఉంచుకుంటూ మన కర్తవ్యమును నెరవేర్చాలి. ఇదే మన యొక్క తపశ్చర్య.' ఆమె మాటలు వింటున్న అతనికి కనుల ముందు వందనీయ మాతాజీ పరమపూజ్య గురుదేవుల పార్థివ శరీరమునకు అంతిమ ప్రణామము చేస్తూ తన మహా తపస్సంకల్పమును తీసుకొనుచున్న దృశ్యము ప్రత్యక్షమైనది. అవిచాలా అరుదైన భావపూర్ణ క్షణాలు. మాతాజీ గది పక్కన ఉన్న హాలులో గురుదేవుల పార్థివ శరీరాన్ని తీసుకు వెళ్ళటానికి సన్నాహాలు జరుగుతున్నాయి. ఒక్కక్షణం క్రిందట విలపిస్తోన్న మాతాజీ ముఖముమీద హఠాత్తుగా ధృడత్వము యొక్క విలక్షణమైన దీప్తి కనిపించింది. ఆమె నెమ్మదిగా లేచినది. గురుదేవుల నుదిటిమీద తిలకము దిద్దారు. తర్వాత చరణములకు ప్రణామము చేస్తూ, నెమ్మదిగా దృఢమైన స్వరముతో ఇలా అన్నారు.**"హేప్రభూ! నేను నాయొక్క చివరి శ్వాస వరకూ అన్నింటినీ సహిస్తూ, మీ కార్యక్రమమును నెరవేరుస్తాను. మీ ఆదేశములను పాటిస్తాను".**

మాతాజీ మాటలలో ఈనాడు కూడా అదే ధృఢత్వం ఉన్నది. ఆమె వాణి వినేవాళ్ళను చైతన్యవంతులను చేసింది. అతను తన భావనా లోకమునుంచి బయటకు వచ్చాడు. మాతాజీ అతనికి వివరించుచున్నది **"భక్తికేవలమూ భావనలలో ఉండేది మాత్రమేకాదు. ఏడుస్తూ, బాధపడుతూ**





**అకర్మణ్యముగా పడివుండుట భక్తికాదు. తన భగవానుని ఆదేశముమీద క్షణక్షణమూ కరిగిపోతూ, అనునిత్యమూ కాలిపోతూ, అన్నింటినీ సహిస్తూ చనిపోవుటమనేదే భక్తి. ఇటువంటి భక్తి సర్వసమర్థుడైన భగవానునికూడా వివశుడిని చేస్తుంది. ఇటువంటి భక్తిని మించి వేరొక మహాతపస్సు లేదు. దీనివల్ల అపరిమితమైన, అపారమైన శక్తి ఉద్భవిస్తుంది."** భక్తిమయిామాతా తమ సంతానానికి స్వయముగా ఆదర్శముగా నిలిచారు. సర్వేశ్వరీ యొక్క ఈ కథనము ఆమెకు తగినట్లుగా ఉన్నది. ఈ మాటలలో మహాశక్తి మహిమ ప్రకటింపబడుచున్నది.

వాన పస్తము తీసుకొన్న తర్వాత మహారాజు దిలీపుడు భార్యతో కలసి మహర్షి వసిష్ఠుని యొక్క ఆశ్రమానికి వెళ్ళాడు. వసిష్ఠుడు ఆయనను నందినీ అనే ఆవు సేవకు నియమించాడు. నందిని మేతకు అడవికి వెళితే మహారాజు దిలీపుడు ధనుర్బాణములు తీసుకొని ఆ గోవును రక్షించుటకు వెళ్ళేవాడు. భార్యకూడా వెంటవచ్చేది. ఒకరోజు ఒక సింహము నందిని మీద ఆక్రమణచేయుటకు దుమికింది. దిలీపుడు ధనస్సుయొక్క పత్యంచకి (వింటినారి) బాణము ఎక్కుపెట్టెను. సింహము ఆగి ఇలా అనెను 'దిలీప్! నీవు ఎవరిని సింహము అనుకుంటున్నావో! నేను సాధారణ సింహమునుకాదు. భగవాన్ శంకరుని వాహనమును. నీ శస్త్రములు నామీద ఏమీ ప్రభావము చూపించజాలవు' అని అన్నది. దిలీపుడు ఇలా అన్నాడు "హే! వనరాజా మీరు ఎవరైనా సరే నేను నందిని మీద ఏ విధమైన ఆక్రమణ చేయనివ్వను".

వనరాజు ఇలా అన్నాడు. " నీవు నందిని బదులు నీ శరీరము నాకు ఇచ్చి ఆకలి తీరిస్తే ఒప్పకుంటాను"

"సహర్షముగా ఒప్పకుంటున్నాను" దిలీపుడు ఇలా అంటూ తన ధనుర్బాణాలను వదిలి వేశాడు. శిరస్సువంచి కూర్చున్నాడు. ఎంతసేపటికీ ఏ విధమైన అలికిడీ లేకపోతే సింహము నుంచున్న వైపుకు చూశాడు. అక్కడ సింహము లేదు. చిరునవ్వు నవ్వుతున్న మహర్షి వశిష్ఠులవారు ఉన్నారు. వత్సా! నీ సాధనా తపశ్చర్య పూర్తి అయినది. ఇప్పడు నీవు తత్వజ్ఞానము తెలుసుకొనుటకు అధికారివయ్యావు.

## మహాశక్తి మహిమ ప్రకటీకరించబడినది

శాంతికుంజ్, బ్రహ్మవర్చస్ మరియు గాయత్రీ తపోభూమి యొక్క కార్యకర్తలు మరియు గాయత్రీ పరివార్ పరిజనులు, ముందే తమ మాతయొక్క మహిమాన్వితమైన శక్తితో సుపరిచితులు. ఆమెయొక్క శక్తులమీద ఇతరులకి అనుమానాలుండేవి. కానీ బయట వారిని రకరకాల శంకలు, కుశంకలు చుట్టుముట్టి ఉండేవి. ఈమిషన్ ఎవరిద్వారా నిర్వహించబడుతుంది? ఎలా జరుగుతుంది? అని వారాలోచించే వారు. ఇటువంటి మాటలు ముక్కలు ముక్కులుగా అనేకమంది మనోభావాలలో కలసి వందనీయ మాతాజీ వరకు చేరుకునేవి. కానీ మాతాజీ మీద వీటి ప్రభావం పడలేదు. ఆమె బ్రహ్మదీప యజ్ఞం సమాప్తమవగానే తన ఆరాధ్యుని చరణాలకు భావపూరిత శ్రద్ధాంజలి అర్పించడానికి తగు ప్రయత్నాలు చేయటంలో నిమగ్నమైంది. ఆమె దీనిని ఒక విశ్వవ్యాపీ సమారోహంగా రూపొందించడానికి నిశ్చయించుకుంది. తద్వారా ఆమెయేకాక ఆమె సంతానం కూడా తమ ప్రభువుకు తమ భావములు, శ్రద్ధ సమర్పితం చేయగల్గుతారు.

28 ఏప్రియల్ 1990లో బ్రహ్మదీప యజ్ఞములు చేయాలనే సంకల్పమును పరమపూజ్య గురుదేవులు స్వయంగానే నిర్ణయించారు. ఏకాంత వాసంలో ఉన్నప్పటికీ ఆయన ఈ రోజు దగ్గరగా ఉన్న కార్యకర్తల సమావేశము ఏర్పరచి 7-8 జూన్ జ్యేష్ఠ పూర్ణిమనాడు భోపాల్, కోరబా, మజఫర్పూర్, అహ్మదాబాద్, లక్నో మరియు జైపూర్లలో ఈ యజ్ఞములు సుసంపన్నము చేయాలని నిర్ణయించారు. క్రమశిక్షణ కలిగిన ఆయన పరిజనులు తమ సద్గురువు ఆదేశము శిరసావహించి జూన్ 2, 1990 నాడు ఆయన మహాప్రయాణ సమాచారము అందినా తమకు అప్పచెప్పబడిన పనిని పరిపూర్ణంగా చేయుటకు ఏకనిష్టులై పనిచేస్తూనే ఉన్నారు. అందరి భావనలలో **కన్మసాయి, చట్పటాలు**,???? తడబాటులున్నా గురుదేవుల ఆదేశము సర్వోపరి. ఎవరు కూడా గురుదేవుల





ఆదేశాలను నెరవేర్చుటలో ఏ విధమైన ఏమరపాటు చేయలేదు. కానీ అందరి మనస్సులో శాంతికుంజ్ వెళ్ళి తమ ప్రభువుకు శ్రద్ధాంజలి అర్పణ చేయాలని ఉంది, ఆయనకు తమ భావ పుష్పములు అర్పించాలని ఉంది.

తమ బిడ్డల మనో భావములు మాతాజీకి తెలుసు. ఆమెకు తన సంతానముల బాధ తెలుసు. అందుకోసమే ఆమె సంకల్ప శ్రద్ధాంజలి సమారోహము జరపబడుతున్నదని ప్రకటించారు. దీనికి ఏర్పాట్లు చేయడం ఒక సవాలే. జూన్ నెలలో పదిహేను రోజులు మరియు జూలై, ఆగస్ట్, సెప్టెంబరు నెలల వ్యవధి మాత్రమే ఉన్నది. ఇందులో కూడా చాలాకాలం వర్షాకాలం. ఇంత స్వల్ప వ్యవధిలో కుంభమేళా లాంటి కార్యక్రమము నిర్వర్తించవలసి ఉన్నది. కుంభమేళాకి ప్రభుత్వం తన సామర్థ్యంతో, వనరులతో ఒక సంవత్సరము ముందునుంచి ఏర్పాట్లకి ప్రయత్నం మొదలుపెడుతుంది. కానీ ఇక్కడ ఏవిధమైన ప్రభుత్వ సహకారం లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలి. 1990లో ఉత్తర భారత దేశస్తులకు మాత యొక్క ఒక సంకేతం మీదనే, ఆమె సంతానం ఏమి చేయగలదో చూసే అవకాశం వచ్చింది. ఉపాధ్యాయులు, రైతులు, న్యాయాధీశులు, చికిత్సకులు, ఇంజనీర్లు, కలెక్టర్ మొదలగు అధికారులు ఎందరో ఈ మిషన్కి సంబంధించి ఉన్నారు. వీరిలో 20 వేలమంది స్వయం సేవకులుగా సెప్టెంబరుకే వచ్చేశారు. రాగానే ఏ విధమైనటువంటి ఉద్యోగ స్థాయి లేక చదువు స్థాయి, జాతివర్ణముల పట్టింపు లేకుండా అందరూ వారికి ఇవ్వబడిన పనిలో నిమగ్నమయ్యారు.

ఇ.పి.టెంట్, షామ్యానాలు, విద్యుత్ మరియు నీరు మొదలగు వ్యవస్థ, ఎత్తుపల్లాలు ఉన్న స్థలము చదునుచేయుట, భోజనము కొరకు కావలసిన పెద్ద గుంటలు మొదలగునవి ఏర్పాట్లు చేయుట ఇలాంటి అనేక పనులు వీరందరూ కలసి మెలసి పూర్తిచేశారు. ఈ పనులన్నీ చాలా విశాలమైన క్షేత్రంలో ఏర్పాటు చేయబడ్డాయి. పూర్తి హరిద్వార్ నగరం యొక్క పదిహేను మైళ్ళ పొడవు మరియు ఎనిమిది మైళ్ళ వెడల్పు ఉన్న క్షేత్రంలో కన్ఖల్ నుంచి మోతిఛూర్ వరకు ఇరవై నాలుగు నగరములు నిర్మించటానికి వ్యవస్థ చేయబడింది. ఈ పనులవీ

జరుగుతున్నప్పుడు వందనీయ మాతాజీ స్వయంగా మొత్తం క్షేత్రము పర్యటించిరి. ఒక్కొక్క చోట ఆమె కారు దిగి వచ్చి పనిచేస్తున్న వారి ఉత్సాహమును పెంచింది. పనిచేస్తున్న కార్యకర్తలు కూడా ఆమెను తమకు అంత దగ్గరగా రావటం చూసి ఆనందించారు. మాతాజీ ఈ విధంగా  ఒక రోజు హఠాత్తుగా అన్ని చోట్లకి వెళ్ళటం జరిగింది. దీని గురించి అడిగినపుడు మొదట, “పిల్లలు పనిచేస్తున్నారు. నేనక్కడికి వెళితే వాళ్ళకి హుషారుగా ఉంటుంది” అంది.

ఆమెను ఇంత మాత్రమేనా, లేక ఇంకా ఎమైనా ఉన్నదా? అని అడిగినపుడు ఆమె కొంచెం ఆలోచిస్తూ ఇలా చెప్పారు, చూడండి, పిల్లలు పనిచేస్తున్న ప్రదేశాలలో భయంకరమైనటువంటి విషధర సర్పాలున్నాయి. అవి కాటువేస్తే మనిషి మంచినీరు కూడా అడగడు. నేను వాటిని అడక్కనుంచి పంపించి వేయుటకు వెళ్ళాను. నేను ఈ విషజీవాలకు మీరు ఇక్కడ నుంచి వెళ్ళిపొండి అని చెప్పాను. ఇప్పుడు ఇక్కడ పని జరుగుచున్నది. చాలామంది ఇక్కడకు వస్తారు. అటువంటప్పుడు మీరందరు ఇక్కడ ఉండటం మంచిదికాదు అన్నాను. నామాటలు ఆ విషగత ప్రాణులకు అర్ధమయ్యాయి. ఇంకవి వెళ్ళిపోతాయి. అడిగిన వాడికి మాతాజీ మాటలు సమంగా అర్థం కాలేదు కాబోలు. అతను మళ్ళీ అడిగాడు “మాతాజీ ఈ విషజీవులను చంపేయవచ్చుకదా.” ఈ మాట వినగానే మాతాజీ స్వరం చాలా తీవ్రమైనది. “ఏం? ఎందుకు చంపాలి? అవి మీకు ఏ విధమైన హాని కలగజేశాయి? మీరు వారు నివసించే స్థలములను సర్వనాశనము చేయటమేకాక వాటిని చంపుతారు కూడానా? అవి నా సంతానము కాదా ఏమిటి?” మాతాజీ ఈ మాటలు వినేవాడిని కుదిపివేశాయి. మాతాజీ మనుష్యులకే కాక సమస్త ప్రాణులు, వనస్పతులు, పశుపక్ష్యాదులకికూడా తల్లే. అందుకే అవి ఆమె మాటలు వింటాయి. అర్ధం చేసుకుంటాయి. మాతాజీ కూడా అన్ని ప్రాణుల భావాలు అర్థం చేసుకో గల్గుతుంది.

ఇటువంటి మమతామయి మాత యొక్క ప్రేమతో తడిసిన వేలాదిమంది





ప్రజలు శ్రద్ధాంజలి సమారోహం ఏర్పాట్లు చేయటంలో నిమగ్నులైయున్నారు. ఈ ఏర్పాట్ల యొక్క ప్రతి అడుగులో మాతాజీ మహిమ ప్రకటితమవుతూనే ఉన్నది. అనుమానాలున్న కొంతమంది ‘ఇంత విశాల స్థాయిలో ఏర్పాట్లు జరుగుచున్నవి అంతమంది వస్తారా ఏమిటి?’ అని సందేహ పడుతున్నారు. వారి ఆలోచనలలో కొంత అర్ధమున్నది. ఎందుకనగా అప్పుడు అయోధ్య గందరగోళంలో మరియు మండల్ ఆయోగమునకు ప్రతిక్రియగా దేశవ్యాప్తమైన ఆందోళన జరుగుచున్నది. బస్సులు, ట్రైన్స్, కార్లు చివరకు ఫైర్‌బ్రిగెడ్ వాహనాలు కూడా కాల్చి వేయబడుతున్నాయి. రోడ్లు, ప్లాట్‌ఫార్మ్ మీద విచిత్రమైన ఏకాంతమున్నది. మనుష్యుల రాకపోకలు లేవు. కానీ మహాశక్తి మహిమ ఇటువంటి పరిస్థితులలో కూడా తన చమత్కారం చూపించినది. శ్రద్ధాంజలి సమారోహణకి ఎంతమంది వ్యక్తులు రావల్సియున్నారో అందరూ వచ్చారు. ఈ లక్షలాదిమంది మనుష్యులు, మార్గంలో ఏ విధమైన ఉపద్రవము ఎదురవలేదు. ఏవిధమైన జన, ధన హాని జరగలేదు. అక్టోబరు 1 నుంచి 4 వరకు జరిగిన అన్ని కార్యక్రమాలలోను పూర్తిగా పాలుపంచుకున్న పరిజనుల సంఖ్య 5లక్షలు దాటింది. రోజువారిగా ఒక లక్షమందికంటే ఎక్కువ మంది వస్తు, వెళుతూ ఉండేవారు. హరిద్వార్ మొత్తం పసుపు పచ్చని బట్టలు కట్టుకొన్న స్త్రీ పురుషులతో నిండిపోయింది.

నగరం మరియు ఇతర ప్రాంతాల యొక్క పత్రికా విలేకరులు, దూరదర్శన్ మరియు ఆకాశవాణి ప్రతినిధులు అందరూ ఈ సమారోహం యొక్క వ్యవస్థను చూసి ఆశ్చర్యచకితులయ్యారు. ఆనాటి ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ శ్రీ సత్యనారాయణరెడ్డి గారుకూడా ఈ కార్యక్రమానికి వచ్చారు. ఆయన ఈ ఏర్పాట్లన్ని చూసి ఇదంతా ఖచ్చితంగా దివ్యమైనది, దైవీప్రేరణతో జరిగినదని తన భావాలను తెలిపారు. శరత్ పూర్ణిమ సాయంకాలం ఈ దివ్యత ఇంకా ఎక్కువ దీప్తివంతమైంది. సాయంత్రం 6.30 కు దీపయజ్ఞ ప్రారంభానికి ముందే ఆ విశాల సభా ప్రాంగణమంతా పూర్తిగా నిండిపోయింది.1,20,000 దీపముల విరాట్

మహాయజ్ఞం ప్రారంభమైనది. “యన్మమండలం దీప్తికరం విశాలం” స్వరలహరి మధ్య దీపములన్నీ వెలిగాయి. ఈ దృశ్యము కన్నులారా చూడవలసిందే. అది శరత్ పూర్ణిమ రాత్రి కానీ పూర్ణిమ చంద్రుడుకూడా చిన్నచిన్న దీపముల సమన్విత కాంతి మరియు ఊర్జ ముందు చిన్నబోయాడు. మహాశక్తి మహిమ ఈ లెక్కలేనన్ని దీపముల కోటి కోటి జ్యోతి కిరణాల నుంచి ప్రకటితమవుతున్నది.

అక్టోబరు4, 1990 వీడ్కోలు సమయము ఆసన్నమైనది. అందరి హృదయాలు బరువెక్కాయి. మహాశక్తి యొక్క అనేక చమత్కారాలు ఈ రోజులలో చూసే అవకాశము చాలా మందికి వచ్చింది. ఆ చమత్కారాలలో ఒకటి ఎమిటంటే లక్షలాదిమంది నిత్యము భోజనం చేసినా శాంతికుంజ్ అన్న భాండాగారం పరిపూర్ణంగా నిండియున్నది. ఎవరికి ఎక్కడా ఏలోటు రాలేదు. అన్నపూర్ణ ఎలాగ ఎప్పుడు ఈ చమత్కారం చేసినదో తెలియదు! తమ తల్లినుంచి వీడ్కోలు తీసుకుంటున్న పరిజనులందరు మాతాజీ వారి తల్లే కాక పూర్తి దేశానికి తల్లి. ఆమె దేశము యొక్క ప్రాణదాయిని శక్తి అని అనుభూతి చెందారు.

---

**బిందువు సముద్రము యొక్క అంతులేని జలంలో కరిగిపోవుచున్నది. అప్పుడు ఆ బిందువు ఇలా అన్నది. “నా ఉనికిని పోగొట్టుకొనుట సంభవముకాదు. నేను నాఆస్తిత్వమును పోగొట్టుకొనలేను. సముద్రం దానికి నచ్చచెప్పింది. నీలాంటి అసంఖ్య బిందువుల సమన్వయమే నేను, నీవు, నేనూ అన్నదమ్ములతోను, అక్కచెల్లెళ్ళతోనే కదా కలుస్తున్నావు. అప్పుడు నీ యొక్క ఉనికి ఎక్కడ తగ్గింది! అది ఇంకా చాలా ఎక్కువైందికదా.**

**బిందువు సంతోషించలేదు. నేను విడిగానే నా ఉనికిని ఉంచుకుంటాను అంది. సముద్రము బిందువుని సూర్య కిరణముల సహాయము తీసుకొని బాష్పముగా మార్చి మేఘాలలోకి పంపించింది. మేఘాలు కురిసినప్పుడు అది మళ్ళీ బిందువుగా మారింది. ప్రవహిస్తూ మళ్ళీ సముద్రం దగ్గరకే వెళ్ళింది. సముద్రము నవ్వుతూ ఇలా అంది “ చిట్టితల్లీ వేరే ఉనికిని ఉంచుకొనికూడా నీ స్వతంత్ర అస్తిత్వమును నీవు నిలుపుకోలేకపోయావు” నీ ఉద్గమ స్థానాన్ని తెలుసుకో. నీవు సమిష్టిలో ఉత్పన్నమయ్యావు. ఆ ఒడిలోకి చేరుకుంటేనే నీకు శాంతి లభిస్తుంది.**





# సంస్కృతి - సంవేదన రాష్ట్రవ్యాపి విస్తారము

మాతృసత్తా యొక్క రాష్ట్రీయ సంవేదనల యొక్క అనుభూతి ముందు కూడా అందరికీ అప్పుడప్పుడు లభించేది. కానీ శ్రద్ధాంజలి సమారోహము తర్వాత రాష్ట్రము కొరకు ఆమెలో వికలత అధికమైనది. ఎటువంటి అనుష్ఠానముల పరంపర ఆచరిస్తే రాష్ట్రము యొక్క ప్రాణములకు నూతన స్ఫూర్తి లభిస్తుందో, దేశము యొక్క సంస్కృతి సంవేదనలు పూర్తిగా విస్తరించగలవో అని ఆమె నిరంతరం ఆలోచిస్తూ ఉండేది. ఆ రోజులలో తమ దగ్గరున్న వాళ్ళతో ఆమె చర్చిస్తున్నప్పుడు ఈ ఆలోచనలు బహిర్గతమవుతూ ఉండేవి. మిషన్ యొక్క పనులన్నీ చేసుకుంటూ మాతాజీ దేశము పరిష్ఠము చేయుట గురించి నిరంతరము ఆనలోచిస్తూ ఉండేది. ఈ ఆలోచనలతో, చర్చలతో చాలాకాలం గడిచిపోయింది. శాంతికుంజ్ యొక్క క్రియాకలాపాలలో అనేక క్రొత్తకొత్త కార్యక్రమాలు ఈ కాలంలోనే జోడించబడ్డాయి. పరమ వందనీయ మాతాజీ పర్యవేక్షణలో ఆమె సూత్ర సంచాలనతో ముందుకంటే వ్యవస్థ అత్యంత తీవ్రగతితో సజావుగా ముందుకు సాగుచున్నది.

ఈ కాలములోనే ఆమె హిమాలయ యాత్రకు ప్రణాలిక వేసుకుంది. ఈ ఆలోచన హఠాత్తుగా తీసుకున్న నిర్ణయం. మాతాజీ హిమాలయాలకి వెళుతుందని తెలిసి దగ్గరగా ఉన్న పరిజనులు కొద్దిగా భయపడ్డారు. మాతాజీ హిమాలయాలలోనే ఉండిపోవాలని అనుకుంటారేమో అని భయపడ్డారు. అనేక మందికి ఆమె హిమాలయాల హిమ శిఖరముల మధ్య మహాసమాధి తీసుకోదలచుకున్నారా అనే అనుమానంకూడా వచ్చింది. ఎందుకంటే గురుదేవులు లేకపోవటం వల్ల ఆమె మనస్సు ఏ విధంగానూ ప్రపంచంలో నిలబడుటలేదు. అంతర్యామి అయిన జననివద్ద తన పిల్లల మనస్సులోని ఈ అనుమానాలు దాగలేవు. ఆమె నవ్వుతూ ఇలా అన్నది. “గురూజీ లేకుండా ఈ దేహము నిలబెట్టుకోవడం నాకు చాలా

కష్టంగానే ఉంది. కాని నా పిల్లలంటే కూడా ప్రేమ తక్కువగా లేదు. నేను ఇంకా కొన్ని రోజులు మీ కొరకు ఉంటాను. ఇక్కడే శాంతికుంజ్‌లోనే ఉంటాను. హిమాలయాలు వెళ్ళుటకు వేరే కారణాలున్నాయి. అవి నేను తిరిగి వచ్చాక మీకు తెలుస్తుంది."

అందరికి ఈ విధంగా తాను తిరిగి వస్తుందనే నమ్మకం కలిగించాక ఆమె హిమాలయాలలోని గంగోత్రికి యాత్ర మొదలెట్టింది. ఆమెతో పాటు శైలదీది, డాక్టర్ ప్రణవపాండ్యా, చిన్మై మరియు కొంతమంది ఇతర కుటుంబాల వారు వచ్చారు. ఇద్దరు, ముగ్గురు అదృష్టవంతులైన వ్యక్తులుకూడా ఈ యాత్రలో పాలుపంచుకోగల్గారు. హిమశిఖరాల మధ్యకు చేరుకున్న మాతాజీ భావాలలో ఒక విచిత్రమైన మార్పు కనిపించింది. ఆమెను చూసేవారికి ఒక కన్య తన పుట్టింటికి వచ్చినదిగా అనిపించింది. ఈమె తనంతట తానుగాకాక తండ్రి అయిన హిమవంతుని పిలుపుతో ఇక్కడకు వచ్చినట్లు ఉన్నది. కాంతివంతమైన ఆమె ముఖమండలము మీద ఆనందరేఖలు ప్రస్ఫుటితమయ్యాయి. అనేక స్థలములలో ఆమె ఆగి ధ్యానమగ్నురాలైంది. గంగోత్రి వద్ద భగీరథ శిలమీద ఆమె చాలాసేపు ధ్యానమగ్నురాలై కూర్చుంది. ఇక్కడ ధ్యానమునుండి బయటకు వచ్చాక ఆమె ముఖములో ఒక విశేషమైన నిర్దేశము పొందిన ప్రసన్నత కనిపించింది. ఇక్కడే ఆమె యాత్రను విరమించి శాంతికుంజ్‌కు తిరిగి వచ్చారు.

తిరిగి వచ్చాక ఆమె ఒక భవ్యశపథ సమారోహంలో రాష్ట్రవ్యాపి అశ్వమేధ మహాయజ్ఞముల గురించి ప్రకటన చేసింది. ఈ ప్రకటన చేస్తున్నప్పుడే ఈ సందేశము ఆమెకు హిమాలయాలనుండి లభించినదని తెలిపారు. హిమాలయాలలో నివసించే దివ్యశక్తులు దేశము సమర్ధవంతంగాను, శక్తివంతంగాను చేయుటకు అశ్వమేధ మహాయజ్ఞ మహానుష్ఠానాలు చెయ్యాలి, చేసి తీరాలని తెలిపారు. అంతేకాక మాతాజీ మహాయజ్ఞాలకు తాను స్వయంగా వస్తుందని తెలిపింది. ఆమె వస్తుందని తెలిసిన పరిజనుల ఉత్సాహము ఆకాశాన్ని





అందుకుంది. అందరూ తమతమ క్షేత్రాలలో ఈ మహాయజ్ఞమును నిర్వహించుటకు పోటీపడ్డారు. కానీ ఈ అదృష్టం కొన్ని విశేష స్థలములకు మాత్రమే లభించింది. మాతాజీ తన పర్యవేక్షణలొ ఈ మహాయజ్ఞముయొక్క కర్మకాండను తయారు చేయించింది. పరిజనులకు దీని విస్తృత వివరణ ఇచ్చుటకు అఖండ జ్యోతి, సంపాదక మండలి నవంబరు 1992 అఖండజ్యోతి పత్రికకు అశ్వమేధ యజ్ఞ సంపూర్ణ విశేష సంచికగా అందించిరి. క్షేత్రాలలో చాలా విస్తృతమైన ఏర్పాట్లు దీని కొరకు చేయబడ్డాయి. ఈ పనులన్నీ వందనీయ మాతాజీ యొక్క పర్యవేక్షణలో పూర్తిచేయబడ్డాయి.

ఈ ఏర్పాట్లు పూర్తవగానే పరమ వందనీయ మాతాజీ జైపూర్ యొక్క ప్రథమ అశ్వమేధము కొరకు తన యాత్ర ప్రారంభించింది. ఈ యాత్ర భిలాయి (మధ్యప్రదేశ్), గుణ (మధ్యప్రదేశ్), భువనేశ్వర్ (ఒరిస్సా), లక్నో (ఉత్తర్‌ప్రదేశ్), భడౌదా (గుజరాత్), భోపాల్ (మధ్యప్రదేశ్), నాగ్‌పూర్ (మహారాష్ట్ర),బ్రహమపుర్ (ఒరిస్సా), కొరబా (మధ్యప్రదేశ్), పట్నా (బీహార్), కురుక్షేత్ర (హరియానా) మరియు చిత్రకూట (ఉత్తర్‌ప్రదేశ్) మొదలగు స్థలాలలో జరిగే అశ్వమేధ మహాయజ్ఞముల వరకు సాగింది. ఈ స్థలాలన్నింటికి వెళ్ళటానికి ఆ రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ ఆమెకు ప్రభుత్వ విమానమును ఇచ్చింది. ఆమెకు రాజకీయ అతిధిగా సన్మానము ఇవ్వబడినది. దిగ్విజయ్‌సింగ్, లాలూ ప్రసాద్ యాదవ్, బిజూపట్నాయక్, చిమన్‌భాయి పటేల్ మొదలగు అనేక రాష్ట్రముల అప్పటి ముఖ్య మంత్రులు ఆమె వాత్సల్యం పొంది అనుగ్రహితులయ్యారు. అప్పటి మధ్యప్రదేశ్ గవర్నర్ మహమద్ షెఫీ కురైశీ, ఉత్తర్ ప్రదేశ్ యొక్క అప్పటి గవర్నర్ మోతిలాల్ వోరా మరియు ఇప్పటి ప్రధానమంత్రి అప్పటి ప్రతిపక్ష నేత అయిన అటల్ బిహారీ వాజ్‌పేయి మొదలగు అనేక విశిష్ట వ్యక్తులు ఈ అశ్వమేధ కార్యక్రమాలలో పాల్గొని మాతాజీ హృదయములో సంపూర్ణ దేశము కొరకు వాత్సల్యము నిండి ఉందని గుర్తించారు.

మాతాజీ అశ్వమేధ యాత్ర యొక్క అనుభూతులు, జ్ఞాపకాలు అద్భుతమైన అనేక ఖండములు గల గ్రంధముగా ప్రచురించవచ్చు. ఆమె ఎక్కడికి వెళ్ళినా,ఉన్న తక్కువ సమయంలో అక్కడ కార్యక్రమములలొ పాల్గొని, ఆ తరువాత అనేక మందిని కలిసేది. అతి విశిష్ట వ్యక్తులనుంచి అతి సామాన్య వ్యక్తుల వరకు అందరు ఆమెను కలసి ధన్యులయ్యారు. ఇంత సమయం లేకుండా బిజీగా ఉన్నా ఆమె తన భావుకులైన పిల్లలను మరువలేదు. వారి ఆహ్వానముపై వారి ఇళ్ళకు కూడా వెళ్ళింది. దేశములో ఈ విధంగా అనేక ఇళ్ళు ఆమె చరణ ధూళితో తీర్థముగా మారాయి. ఆమె ఆ రోజు ఎక్కడ కూర్చున్నదో ఆ స్థలమును అనేకులు తమ ఉపాసనా క్షేత్రముగా చేసుకున్నారు. వీరు తరువాత రోజులలో అనేక దివ్య అనుభూతులు పొందారు. వారి అంతర్ చేతనలో ఒక అలౌకిక కాంతి అవతరించింది.

ఆమె ఎక్కడికి వెళ్ళినా వరదానాలు, ఆశీస్సులు పంచిపెట్టారు. అనేక స్థలములలో ఆమెను అనేక పాత గుర్తులు చుట్టుముట్టాయి. ఆమె ఇదివరకు కూడా వేరొక రూపముతో అక్కడకు వచ్చినట్లు అనుభూతి చెందేది. చిత్రకూటంలో ఈ సత్యమును అందరు ప్రత్యక్షముగా కళ్ళారా చూశారు. చిత్రకూట అశ్వమేధంలో ఆమె శారీరకంగా చాలా బలహీనముగా ఉన్నది. ఈ శారీరక అశక్తత ఉన్నప్పటికి ప్రభుశ్రీరామ్, మాతాసీతా మరియు తమ్ముడు లక్ష్మణునితోపాటు ఎక్కడికి వెళ్ళాడో ఆ స్థలాలన్నింటికి వెళ్ళింది. ఈ స్థలాలలో వారికి అనేక ఋషిమునుల సాంగత్యము లభించింది. మాతాజీ ఈ స్థలాలన్నింటికి పట్టుబట్టి వెళ్ళింది. కామదగిరి, స్ఫటికశిల, గుప్త గోదావరి మొదలగు అన్ని స్థలాలకి ఆమె అత్యంత శ్రద్ధా భావాలతో నిండిన మనస్సుతో యాత్ర చేశారు. ఈ స్థలాలన్నింటిని ఆమె ఆ చుట్టుపక్కలే ఆమె తన శ్రీరాముడు ఉన్నాడా అన్నట్లు చూసింది. స్ఫటికశిల మీద అయితే ఆమె కొద్దిసేపు కూర్చుందికూడా. కూర్చుంటూ ఇలా అంది 'చూడు! కాలము మారిపోతే ఎంత మార్పు వస్తుందో. త్రేతాయుగంలో ఇంకోలాగా ఉండేది. ఇప్పుడు ఇలా ఉంది'.





విన్నవాళ్ళకి కొంత అర్థమైంది. కొంత అర్థం కాలేదు. మళ్ళీమళ్ళీ అడిగినప్పుడు ఆమె చిన్నగా నవ్వింది అంతే. తమ పిల్లలకు ఆనందాన్నిస్తూ, రాష్ట్రము యొక్క ప్రాణాలలో నూతన స్ఫూర్తి కలిగిస్తూ ఆమె ఈ యాత్ర కొనసాగుతోంది. ఆమె ఈ విధముగా యాత్రలు చేయటం చూచి విదేశాలలో ఉన్న పరిజనుల మనస్సులో వారి మాత వారి వద్దకు కూడా వస్తే బాగుంటుందనే కోరిక తీవ్రమైనది. వారి ఇళ్ళుకూడా విశ్వజనని చరణ ధూళితో తీర్థ భూములుగా మారాలి. తన విదేశీ పిల్లల ఈ పిలుపును ఆమె త్రోసిపుచ్చలేకపోయింది. అందరి యొక్క ప్రబల ప్రేమ కారణంగా విశ్వమాత విశ్వయాత్ర కొరకు తన అంగీకారం తెలిపింది. ఆమె యొక్క వస్తాను అనే మాటతో అనేక హృదయాలు పులకరించి ప్రఫుల్లితమయ్యాయి.

**సుజాత పాయసము ఇచ్చినది. బుద్ధుడు దానిని గహ్రించి పరమ సంతోషము అనుభవించాడు. ఆరోజున సమాధిలోకి వెళ్లిన ఆయన ఏడు రోజులు సమాధిలోనే ఉన్నాడు. సమాధినుంచి బయటకు వచ్చాక ఆయనకు ఆత్మసాక్షాత్కరం అయిపోయినది. పస్రన్న ముఖముతో కూర్చొని ఉన్న భగవాన్ బుద్ధుని చూడటానికి వెళ్ళిన సుజాత చాలా విస్మయము చెందింది. ఏడు రోజులపాటు ఒకే ఆసనంలో ఎలా కూర్చుండగలిగారు అని. అప్పడే ఒక శవాన్ని తీసుకువెళుతూ కొంతమంది వ్యక్తులు కనిపించారు. శవము చూడగానే బుద్ధ భగవానుడు నవ్వడం మొదలుపెట్టాడు.**

**సుజాత పశ్రించింది. యోగిరాజ! నిన్నటి వరకు మీరు శవాన్ని చూస దుఃఖించేవారు కదా, నేడు ఆ దుఃఖము ఎక్కడికి పోయెను?**

**బుద్ధ భగవానుడిలా అన్నాడు " అమ్మాయి! సుఖ దుఃఖములు మనుష్యుని కల్పన మాతమ్రే. నిన్నటివరకు జడ వస్తువులమీద ఆసక్తి ఉండటం వల్ల అవి ఎక్కడ పోగొట్టుకుంటామో అనే భయము ఉండేది.ఆ భయమే దుఃఖానికి కారణము. కాని నేడు నేను జడము యొక్క లక్షణమే గుణపరివర్తన అని తెలుసుకున్నాను. మనము దేనికొరకు దుఃఖిస్తున్నామో అది పరివర్తన చెందేది కాదు. నశించేదికాదు. ఇంక నీవే చెప్ప సనాతన వస్తువుని పొందినవాడు నశించే వస్తువు కొరకు ఎందుకు దుఃఖిస్తారు. సుజాత ఈ జవాబు విని పస్రన్నురాలైంది. తాను కూడా ఆత్మ చింతనలో లీనమైంది.**

# ప్రవాసీ పరిజనులు మమతత్వము నిండిన ప్రేమను పొందిరి

విశ్వమాత విశ్వమంతా విస్తరించి ఉన్న తన పిల్లలకు ప్రేమ పంచడానికి కావల్సిన ఏర్పాట్లు చేయటంలో మునిగి ఉన్నారు. ఆమెకు ఈ పృధ్వి మాత్రమే కాక అనంతానంత కోటి బ్రహ్మాండములు తెలుసు. సూక్ష్మ శరీరంతో అనేక రహస్యమయ యాత్రలు చేసింది. పిల్లల యొక్క ప్రేమతో కూడిన పిలుపు మీద ప్రపంచంలో ఏ మూలకైనా వెళ్ళటం ఆమె స్వభావం. ఒకోసారి స్వప్నముల ద్వారా లేక ఒకోసారి ధ్యానస్థితిలో తన సంతానముల హృదయాలకు అద్భుతమైన తృప్తి నిచ్చేది. కానీ ఈపనులు ఆమె సూక్ష్మ శరీరంతో చేసేవారు. స్థూల శరీరంతో ఆమె ఎప్పుడు ఏ విదేశీ యాత్రలూ చేయలేదు. చేయాలనే కోరిక కూడా ఆమెకి లేదు. ప్రవాసీ పరిజనులు చాలా బలవంతం పెట్టాక ఆమె ఈ విశ్వయాత్ర చేయటానికి ఒప్పుకున్నారు. ఈ యాత్రకి అంగీకారం తెలుపుతూ ఆమె ఇలా అన్నారు " నాకు ఇష్టం లేదు, కానీ పిల్లలు బాధపడుతున్నారు. అందువలన ఒకసారి వారిని వెళ్ళి కలుసుకోవటం మంచిదని అనిపిస్తోంది. వారి మనసులు ఊరట చెందుతాయి."

ఆమె ఈవిధంగా ఒప్పుకున్న తరువాత పాస్‌పోర్టు, వీసా మొదలన వాటిని ప్రభుత్వము ఏర్పాటు చేసింది. విదేశాలలోని కార్యక్రమాల తారీకులు నిర్ణయించబడ్డాయి. ఈక్రమంలో మొదటి అశ్వమేధ మహా యజ్ఞం ఇంగ్లాండులో - లెస్టర్ అనే ప్రదేశంలో 8నుండి 11 జులై 1993న ఏర్పాటు చేయబడింది. 3నుండి 6 మే 1993 వరకు భువనేశ్వర్‌లో అశ్వమేధ కార్యక్రమం ఉంది. ఆ తరువాత సుమారు ఒకటిన్నర నెల మాతాజీ శాంతికుంజ్‌లోనే ఉన్నారు. తరువాత నిర్ధారించబడిన తేదీలలో ఆమె ఇంగ్లాండుకి బయలుదేరారు. ఇంగ్లాడు పరిజనులకు ఆమె రాక వారి కలలు నిజమగుటలాంటిది. వారి ఉపాసన యొక్క అనుభూతి





ప్రత్యక్షముగా సాక్షాత్కరించబడింది. చాలా పెద్ద సంఖ్యలో మాతాజీని తీసుకురావటానికి విమానాశ్రయానికి వచ్చారు. మాతాజీకి జయఘోషలు మరియు పరిజనుల శ్రద్ధతో కూడిన కన్నీళ్ళు విమానాశ్రయంలో పనిచేసే వారిని కూడా శ్రద్ధావంతులని చేశాయి.

ఇప్పటి వరకు ఎంతోమంది సాధు సంతులు భారతదేశం నుండి ఇంగ్లాండు వచ్చారు. వారు పూర్తిగా సన్మానించబడ్డారు. వారి మీద పూష్పాలు, పూల మాలల వర్షం కురిసింది. మరియు జయజయ ధ్వానాలు కూడా వినిపించాయి. కాని వారెవ్వరిమీదా ప్రేమ పూరితమైన ఆర్తి ఇంత తీవ్రంగా కనిపించలేదు. విమానాశ్రయంలో పనిచేసే వారు ఈ తేడాను చాల స్పష్టంగా అనుభూతి చెందారు. వారు ఈ పరిజనులను అడిగారు 'ఈమె ఎవరు ?' అని. ' ఈమె మా తల్లి - ఇక్కడికి వచ్చింది' అని జవాబుగా వచ్చింది. ఈ జవాబులో వారికేమర్ధమైందో తెలీదు కానీ వారిలో అనేకులు షి ఇస్ ద డివైన్ మదర్ అంటూ మాతాజీకి పాదాభివందనం చేశారు. మాతాజీ కూడా వారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. ఆమెకి అందరూ పిల్లలే కదా! ఎవరైనా 'అమ్మా, అమ్మా' అంటూ పరిగెత్తుకుంటూ ఆమె వద్దకు వచ్చిన వారు ఆమెకు ఎంతో ప్రీతి పాత్రులు.

లెస్టర్ కార్యక్రమాలు నిర్ధారిత కాలంలో విశిష్ట విధానాలతో మొదలెట్టబడ్డాయి. శ్రీ కిత్‌వాజ్, లార్డ్ మేయర్, మరియు జాన్‌మూడి మొదలగు వారు ఈ కార్యక్రమంలో విశిష్ట అతిధిలు. ఇక్కడి ప్రభుత్వం మరియు సమాజంలో ఉన్నత ప్రతిష్ట ఉన్న ఈ విశిష్ట వ్యక్తులు మాతాజీ యొక్క మమత మరియు స్పర్శ పొంది అనుగ్రహితులయ్యారు. ఇంగ్లాండు అప్పటి హైకమాండర్ శ్రీలక్ష్మీ మల్ సింఘవి భార్యా సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అశ్వమేధ మహా యజ్ఞం కొరకు నిశ్చయించబడిన విధివిధానాలతోపాటు మాతాజీ వారికి అక్కడ దీక్షకూడా ఇచ్చారు. ఈ దీక్షా కార్యక్రమం అనేక రకాలుగా అద్భుతమైనది,

విలక్షణమైనది కూడా. ఇందులో పాలుపంచుకున్న వారి మనః ప్రాణాలు అనేక విలక్షణ అనుభూతులతో నిండి ఉన్నవి. అనేకులు మంత్రాక్షరములను బంగారు అక్షరములుగా తమలో అవతరించుట చూశారు. కొందరు గాయత్రీ మాతను దర్శించారు. అనేకుల పురాతన అసాధ్య రోగాలు దీక్ష తీసుకోగానే పోయాయి. వీరు విశ్వమాత తమ సమస్త పాపతాపాలను నశింప చేసిందనే సత్యాన్ని అనుభూతి చెందారు.

శైలాదీది మరియు ప్రణవ పాండ్య ఈ కార్యక్రమంలో మాతాజీతో పాటున్నారు. వీరు దీక్ష తీసుకున్న పరిజనుల విలక్షణ అనుభూతులు మాతాజీతో చర్చించినప్పుడు ఆమె ముందు కాసేపు మౌనంగా ఉండి తరువాత ఇలా చెప్పారు "ఈ పిల్లలు నాకు చాలా దూరంగా నివసిస్తున్నారు, మాటిమాటికి శాంతికుంజ్ వరకు పరిగెట్టుకుంటూ రాలేరు. అందుచేత వారిని విశేషంగా చూడవల్సిందేకదా! నేనే స్వయంగా వీరి వద్దకు వచ్చినప్పుడు వీరిని ఉత్తి చేతులతో నేను వెళ్ళనివ్వను కదా! వీరందరూ కష్టాలనుంచీ ముక్తిచెంది నవ్వుతూ ఆనందంతో ఉండటం చూస్తే నా యాత్ర సఫలమైందని అనిపిస్తోంది."

ఇంగ్లాండులో జరిగిన ఈ అద్భుత అనుభూతులను విని టోరంటో (కెనడా) పరిజనులు ఉత్సాహంతో నిండిపోయిరి. వారు ముందుగానే 23 నుంచి 25 జులై 1993 తారీకులలో తమ కార్యక్రమములు నిశ్చయించుకున్నారు. వందనీయ మాతాజీ, శైలదీది మరియు డా॥ ప్రణవ పాండ్యాతోపాటు సమయానికి చేరుకున్నారు. వీరు అక్కడికి రావటానికి కొద్ది రోజులు ముందునుంచీ విపరీతంగా వర్షాలు కురుస్తున్నాయి. కార్యకర్తలు మరియు ఏర్పాట్లు చేసేవారందరూ చాలా గాభరా పడుతున్నారు పనులంతా ఎలా అవుతాయని? ఎలా సంపన్నమౌతుంది? ఎలా సఫలమౌతుందో?అని. వారు గాభరా పడుతూ అనేక మార్లు శాంతికుంజ్‌కి ఫోన్‌లు చేశారు. ఫోనులో మాట్లాడుతూ మాతాజీ వారికి ధైర్యం చెప్పి మీరు భయపడకండి, ధైర్యంగా ఉండండి, నేను





వస్తున్నాను. నేను అక్కడికి రాగానే అంతా సవ్యంగానే జరుగుతుంది అన్నారు. నిజంగానే అలానే జరిగింది. తెంపులేకుండా ఎన్నో రోజుల నుండీ కురుస్తున్న విపరీత వర్షం ఆగిపోయింది. ఈ కార్యక్రమాలలో అంటేరియా కెనడా యొక్క అప్పటి ప్రధానమంత్రి కేంప్ బెల్ మరియు ఆయన మంత్రిమండలి సహయోగులు చాలా సహకారాన్ని అందించారు. ఏర్పాట్లలో సక్రియ గాయత్రీ పరిజనులతో పాటు ఇతర సంఘాల కార్యకర్తలుకూడా ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. ఈవిధంగా పాలుపంచుకున్న వారందరికి మాతాజీ తపశ్శక్తి యొక్క అనేక చమత్కారాలను వారి జీవితంలో ప్రత్యక్షంగా చవిచూశారు.

కెనడా నుంచి తిరిగి వచ్చిన మాతాజీ 19 నుండి 22 ఆగస్ట్ 1993వ సంవత్సరంలో అమెరికాలో లాస్ ఏంజల్స్‌లో జరగబోయే అశ్వమేధ మహా యజ్ఞానికి బయలుదేరారు. డాక్టరు ప్రణవ పాండ్య మరియు శైలదీదీతోపాటు జరిగిన ఈయాత్ర ఇది వరకటి విదేశీ యాత్రాలతో పోలిస్తే చాలా ఉత్సాహవంతంగా జరిగింది. పశ్చిమ తీరాలలో ఉన్న అమెరికా పరిజనులు మాతాజీని తమ మధ్య చూడటానికి చాలా ఉత్సాహంగా ఉండిరి. వారు ప్రాణప్రదంగా 1008 యజ్ఞకుండాల మహా యజ్ఞానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. అమెరికా యొక్క ఏ నగరంలోనూ ఆ రోజులలో ఇంత బృహత్ యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించటం అంత సులభం కాదు. శ్రీకాళీ చరణ్ శర్మ నేతృత్వంలో వెళ్ళిన కార్యకర్తల టోలి చాలా శ్రమించారు. వారి హృదయంలో మాతృ మూర్తిపై ఎంత శ్రద్ధ కలిగి ఉన్నదంటే కష్టసాధ్యమైన పనులు సులభంగా జరిగిపోతూ ఉండేవి. మాతాజీ అక్కడికి చేరుకుంటూనే వాతావరణంలో దివ్యత్వం నిండిపోయింది. అన్ని కార్యక్రమాలు మాతాజీ దైవీ సంరక్షణలో చాలా బాగా జరిగాయి.

యజ్ఞస్థలిలో దీక్ష తీసుకొనటానికి సుమారు 30,000 మంది వచ్చారు. అక్కడ అందరూ మాతాజీ దీక్ష ఇచ్చేటప్పుడు తమ సంతానం యొక్క కష్టాలన్నీ

తీసేస్తుందని, అంతేకాక వారికి అనేక రకాలైన ఆధ్యాత్మిక అనుభూతులను అందచేస్తారని విన్నారు. ఆరోజున వారు విన్నవన్నీ యదార్ధముగా, ప్రత్యక్షముగా అనుభవించారు. అనేకమంది అనేక రకాలుగా వరదానాలు, అనుదానాలూ పొందారు. మాతాజీ నోటినుంచి ఉచ్ఛరించబడిన గాయత్రీ మహా మంత్రం నిజంగా వారి ప్రాణాలకు ప్రశాంతత చేకూర్చింది. అమెరికాలోని మారుమూల ప్రాంతాలవారు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. హిందీ భాష తెలియని వారు కూడా వారి హృదయాలలో మాతాజీ యొక్క భావపూరిత ఉద్బోధన హృదయంగమము చేసుకున్నారు. ఈ కార్యక్రమాలలో అనేకమందికి వరదానాలు కురిపించే తల్లి నిరంతంరం తన సంతానాల బాధ అనే విషమును తాను స్వీకరిస్తూ ఉన్నది.

**పాచ్రీన పరంపర కంటే వివేక శీలతకు పామ్రుఖ్యత నిచ్చే సోకట్రీస్‌కు ఆ దేశపు న్యాయ వ్యవస్థ మృత్యుదండన విధించింది. సోకట్రీస్ శిష్యులు తమ గురువుగారి పాణ్రాలను రక్షించడానికి పయ్రుత్నించారు. వారిని జైలునుంచి తప్పించడానికి అనేక ఏర్పాట్లు చేశారు.**

**సంతోషంగా ఈ విషయాన్ని ఆయనకి వివరించడానికి జైలుకి ఒక శిష్యుడు వచ్చాడు. పూర్తిగా విషయాన్ని చెప్పాడు. తన పాణ్ర రక్షణ కొరకు చేసే పయ్రుత్నాలను చూసి గురువు ఆనందిస్తాడని అనుకున్నాడు.**

**సోకట్రీస్ జాగత్ర్తగా అన్నీ విన్నాడు. దుఃఖితుడై ఇలా అన్నాడు. “నా శరీరముకంటే ఆదర్శమే నాకు శేష్ఠం. నేను చనిపోయినా నా ఆదర్శాలు జీవించి ఉంటే అదే ఉత్తమం. కానీ ఆదర్శాలను పోగొట్టుకొని నేను జీవించినా అది మృత్యువు కంటే ఎక్కువ బాధాకరం. నామీద విశ్వాసం కల జైలులో పనిచేసేవారిని మోసగించి వారికి పమ్రాదం తెచ్చే పనిని నేను చేయను. ఏదేశములో ఉంటున్నానో ఆ దేశపు న్యాయ వ్యవస్థను ఉల్లంఘించను. కర్తవ్యమే నాకు పాణ్రాలకంటే ఇష్టం’. తప్పించే యోచనకుస్వస్త చెప్పబండింది. సోకట్రీస్ నవ్వుతూ విషాపానం చేశారు. మృత్యువును సంతోషంగా ఆలింగనం చేసుకుంటూ ఇలా అన్నారు ‘ పత్రి మంచి వ్యక్తి ఆపద వచ్చినప్పుడు కర్తవ్యంనుంచి, ధర్మం నుంచి విచలితుడు కాకుండా ఉండటమే ఉచితం.’**





## మహామాయ తన యోగమాయను సమీకరించుకుంటున్నారు

సంతానాల బాధలను, దుఃఖములను నిరంతరం విషాపానం చేయటం వలన వందనీయ మాతాజీ యొక్క ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. వారి దేహం నిరంతరం వ్యాధిగ్రస్తమైనది. చివరికి 16నుంచి 20 ఏప్రియల్ 1994 చిత్రకూటంలో జరగబోయే అశ్వమేధ మహా యజ్ఞానికి ఆమె వెళ్ళే స్థితిలో లేరు. అప్పటికే ఆమె ఆరోగ్యం పూర్తిగా పాడైపోయింది. వెళ్ళాలా? వద్దా? అనే మీమాంసలో పడ్డారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని చూస్తూ దగ్గరగా ఉన్నవారు మాతాజీ మీరు ఇలాంటి పరిస్థితులలో పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని ప్రాధేయపడ్డారు. చాలాసేపు వారందరి మాటలూ ఆమె విన్నారు. తరువాత ఆమె ఇలా అన్నారు, ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందో అలాగే ఉండనియ్యండి. కాని నేనీసారి అక్కడికి వెడతాను. ఈ వంకతో నేను మళ్ళీ చిత్రకూటాన్ని చూడగలుగుతాను. దీని తరువాత ఎవరికి తెలుసు నేను ఎక్కడికైనా వెళ్ళగలుగుతానో? వెళ్ళలేనో? ఆమె ఈ మాటలు విన్న తరువాత ఇంక ఎవ్వరికీ ఏమీ చెప్పే సాహసం లేదు. యాత్రకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అనుకున్న సమయానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం ద్వారా పంపించబడిన విమానంలో జాలీగ్రాంట్ విమానాశ్రయం నుంచి బయలుదేరారు.

చిత్రకూటము చేరిన తరువాత ఆమె శరీరం అన్ని కష్టాలను మరచి పోయినట్లైనది. ఆమె శరీరం ఆమెది కాదన్నట్లు ప్రవర్తించారు. ఈ యాత్రలో ఆమెతోపాటు శైలదీదీ, ప్రణవ పాండ్య, వీరి సుపుత్రుడు చిన్మయ, మాతాజీ మానస పుత్రిక దుర్గాదీదీ ఉన్నారు. వారందరికి మాతాజీ శారీరక బాధలు పూర్తిగా తెలుసు. అందువల్ల తన శారీరక బాధలనుంచి ఈ విధంగా మనస్సును పూర్తిగా మార్చుకోవటం ఎవరైనా ఎలా చేయగలరు? నమ్మశక్యం కాదు. గీతలో చెప్పబడిన స్థిత ప్రజ్ఞ స్థితి గురించి చాలామంది చదివి ఉంటారు. ఇప్పుడు మాతాజీ స్థితిని

చూసి ఆ సత్యమును దర్శించారు. ఈ దేహాతీత స్థితిలోనే ఆమె చిత్రకూట అశ్వమేధం యొక్క కార్యక్రమములన్నియూ పూర్తిచేసిరి. అనేక మంది శ్రద్ధాళువులకు దీక్షనిచ్చి వారికి ముక్తి మార్గం తెరిచారు. అనేకమంది మీద తమ ఆశీస్సుల వర్షం కురిపించారు.

ఈవిధంగా మాతాజీ తమ అనుగ్రహ వర్షం కురిపించటం చూసి సమస్త ప్రాణుల భవరోగం హరించగలిగే దయామయి జనని తన దేహాన్ని కూడా స్వయంగా రోగ విముక్తముగా చేసుకున్నారని అనుకున్నారు. అందరి బలవంతం మీదా ఆమె ఉత్సాహ పూర్వకంగా తీర్థభూమి చిత్రకూటంలో ఉన్న విభిన్న స్థలాలను దర్శించే కార్యక్రమాన్ని రూపొందించారు. కామదగిరి, స్ఫటికశిల మొదలగు స్థలాలలో ఆమె కొద్దిసేపు భావసమాధిలో నిమగ్నురాలయ్యారు. గుప్త గోదావరి బయట మాతాజీ కారు ఆగినప్పుడు ఆ చుట్టుప్రక్కలనుంచి10, 12, సంవత్సరముల వయస్సు గల బాలిక పరిగెట్టుకుంటూ వచ్చింది. ఆమె చేతిలో కొన్ని అడవి పండ్లు, కొంత చిల్లర డబ్బులూ ఉన్నాయి. మాతాజీ కారు దిగగానే ఆమె ముందుకొచ్చి నిలబడినది. మాతాజీ దగ్గరున్న వాళ్ళు ఏమైనా అనేముందే ఆ బాలిక ఇలా అంది' మీరు శాంతికుంజ్ మాతాజీయే కదా! నేను చాలా రోజులనుంచి శాంతికుంజ్ హరిద్వార్ మాతాజీ వస్తున్నారని వింటున్నాను.' బాలిక యొక్క ఈ అమాయకపు మాటలు విని మాతాజీ అనునమ్మా 'నేను ఆమెనే' అని అన్నారు.

మాతాజీ మాటలు విని ఆ బాలిక పులకించి పోయింది. మీకు తెలుసా నేను రెండు రోజుల క్రిందట ఒక కల చూశాను. సీతామాత మళ్ళీ చిత్రకూటం వచ్చిందని. మెలకువ వచ్చాక శాంతికుంజ్ మాతాజీయే మా యొక్క సీతా మాత అయితే ఆమె తప్పని సరిగా ఇక్కడికి గుప్త గోదావరికి వస్తుందనుకున్నాను. చూశారా మరి? మీరు వచ్చేశారు. బాలిక యొక్క ఈ బాల శ్రద్ధకు మాతాజీ భావవిహ్వాలై బాలిక అత్యంత ప్రేమతో ఇచ్చిన ఆ వస్తువులను స్వీకరించి ఆమె శిరస్సు మీద ప్రేమతో నిమిరారు. ఆ అమ్మాయి వెళ్ళిపోయింది. మాతాజీ తన





పరివారంతోపాటు గుప్త గోదావరి గుహలోకి వెళ్ళారు. దీనితో ఆమె ఈ తీర్థ యాత్ర పూర్తైంది. భవ్య దీప యజ్ఞం తరువాత యజ్ఞ స్థలం నుంచి వీడ్కోలు తీసుకుని మాతాజీ శాంతికుంజ్‌కి తిరిగి వచ్చిరి.

శాంతికుంజ్‌కు రాగానే ఆమె యొక్క రోగం తిరగ బెట్టింది. దగ్గరున్న పరిజనులు డాక్టర్ ప్రణవ పాండ్య నిర్దేశనములో మాతాజీ సేవలో నిమగ్నులై ఉన్నారు. విశేషజ్ఞులైన వైద్యులనికూడా పిలిపించి చూపించారు. అందరి కోరిక మీదా మాతాజీ ఆసుపత్రిలో చేరటానికి ఒప్పుకున్నారు. ఆ మేరకు మాతాజీ కొన్ని రోజులు ఆగ్రాలో ఉన్నారు. తరువాత కొన్ని రోజులు ఢిల్లీలో ఉన్నారు. వైద్యులు చేయగలిగిందంతా చేస్తున్నారు. వైద్య రంగంలోని క్రొత్తక్రొత్త విధానాలని కూడా ఉపయోగించారు. కానీ మాతాజీకి వచ్చిన జబ్బు విలక్షణమైనది. క్రొత్తక్రొత్త రోగాల పొరలు ఒకదాని తరువాత ఒకటి బయట పడ్డాయి. మాతాజీ వారందరూ ప్రయత్నించటం, బాధపడటం చూస్తూనే ఉన్నారు. శైలదీదీతోపాటు మాతాజీ సుపుత్రులు మృత్యుంజయ శర్మకూడా ప్రాణప్రదంగా తన జన్మదాత్రి సేవలో నిమగ్నులై ఉన్నారు. అందరి అన్ని ప్రయత్నాలు నిష్ఫలమై పోతూన్నాయి. చాలా రోజులు గడిచిన తరువాత ఆమె ఇలా అన్నారు చూడండి మీరు చాలా విసిగిపోయారు కానీ నన్ను శాంతికుంజ్‌కి తీసుకు వెళ్ళండి. మీరు చేయదలచుకున్న సేవలు అక్కడికే తీసుకు వెళ్ళి చేయండి అని.

ఆమెను చూసి అందరికి మహా మాయ తన యోగమాయను సమీకరించుకుంటున్నారని అర్థమైంది. వారి ఆదేశాన్ని అనుసరించి ఆమెను శాంతికుంజ్‌కి తీసుకొచ్చారు. ప్రసన్నంగా ఆమె భరించరాని వేదనను అనుభవించారు. **యస్మిన్ స్థితేన దుఃఖేన గురుణాపి విచాల్యతే** అను గీతా వాక్యం ఆరోజులలో ఆమె జీవితంలో పూర్తిగా చరితార్థమగుచున్నది. ఆత్మ చేతనలో స్థిరమైపోయినప్పుడు దేహం ఒక పొరలాగ ఉంటుంది. అంతకంటే ఎక్కువకాదు. ఆ మధ్యలో ఆమెకి రెండు శస్త్రచికిత్సలుకూడా జరిగాయి. ఆ

పుండ్లుకూడా ఇంకా పూర్తిగా మానలేదు. కానీ ఆ బాధలన్నింటికీ అతీతంగానే ఆమె ఉన్నది. ఇచ్ఛామయి తన ఇచ్ఛతోనే తన అసంఖ్యాక సంతానం యొక్క కష్టాలను తనమీదనే వేసుకున్నారు. తన పిల్లల కష్టాలను తన మీదకు తీసుకుని కూడా ఆమె చాలా ప్రసన్నంగా ఉన్నారు. దేహం యొక్క భరించరాని ఈ వ్యధ ఆమె యొక్క అంతఃకరణమును ఏవిధంగానూ స్పృశించలేదు.

జబ్బుచేసిన ఆ రోజులలో అందరూ ఎవరికి వారు వారికి చేతనైన రీతిలో సపరి చర్యలు చేస్తున్నారు. బంధుమిత్రుల రాకపోకలు జరుగుతున్నాయి. శాంతికుంజ్, గాయత్రీ తపోభూమి కార్యకర్తలు, ఆదరణీయ పండిత లీలాపత గారు మొదలగు గాయత్రీ పరివార్ పరిజనులు ఆదిమాతను తమ మాతాజీ ఆరోగ్యం కొరకు ప్రార్థన చేయుచున్నారు. ఇవి చాలా విశిష్టమైన క్షణాలు. ఈక్షణాలలో మాతాజీ మనువడు చిన్మె మరియు వారి మనుమరాలు మృణాళినికి మాతాజీ యొక్క విశేష సాన్నిధ్యం లభించింది. చిన్న చిన్న సేవా కార్యక్రమాలు చేస్తూ ఆ పిల్లలు చాలా పొద్దుపోయే దాకా వారి దగ్గరే కూర్చుని ఉండేవారు. అప్పుడప్పుడు 'అమ్మాజీ! మీరు ఎప్పటికి కోలుకుంటారని' అడిగేవారు. జవాబుగా ఆమె నవ్వి ఇంకేం కోలుకుంటాను? ఇక వెళ్ళిపోయే సమయం దగ్గరికి వచ్చిందనే వారు. ఈ మాటలు విన్న పిల్లలు **ఉదాసీనులయ్యేవారు.** వారికి ఏమి చెయ్యాలో, ఏమి అనాలో తెలిసేది కాదు. ఎవరైతే అనేకుల అసాధ్య జటిల రోగాలను తన యోగశక్తితో నివారించారో ఈ రోజు ఆమె రోగ శయ్యమీద పడుకుని ఉన్నారు.

మాటలలో ఒకరోజు రాత్రి చిన్మె మాతాజీని అడిగాడు, 'అమ్మాజీ మీరు చాలామంది కష్టాలను మీమీద తీసుకున్నారు. మీ కష్టాలను ఎవరైనా తన మీదకి తీసుకోవచ్చుకదా'? జవాబుగా మాతాజీ చిరునవ్వు నవ్వారు. కొంతసేపు ఆగి ఇలా అన్నారు, తల్లి తన సంతానం యొక్క కష్టాలను తన మీదకు తీసుకుంటుంది కాని తల్లి కష్టాలు పిల్లలు తమ మీదకు ఎందుకు తీసుకుంటారు? ఒకవేళ





వాళ్ళలా చేయదలచుకున్నా నేనెందుకు వారినలా చేయనిస్తాను? నేను బ్రతికుండగా నా పిల్లలు కష్టపడటం ఎన్నటికీ జరగదు. భరించరాని అనంతమైన బాధ ఉన్నా ఈ క్షణాలలో కూడా ఆమె వాత్సల్యం ఇదివరకటి కంటే చాలా ఎక్కువైంది. దగ్గరున్న వాళ్ళను ఆమె చాలా ముద్దు చేసేవారు. దగ్గరలేని వారి గురించి నిరంతరం అడుగుతూ ఉండేవారు. వారి క్షేమసమాచారాలు తెలుసుకుంటూ ఉండేవారు. వాత్సల్య వితరణ చేస్తూ భావమయీ మాత తన జబ్బుని ఒక విశిష్ట యోగసాధనగా మార్చుకున్నారు. ఈ సాధన చేస్తూ ఆమె ప్రాణాలు తన ఆరాధ్యునితో మహా మిలన కొరకు మహా ప్రయాణం చేయుటకు సన్నాహాలు చేయుచున్నారు.

పైన ఎత్తులో చెట్టుకొమ్మ చివర వ్రేలాడుచున్న కొబ్బరికాయ క్రింద నదిలో పడి ఉన్న రాయిని చూసి అసహ్యించుకుంటూ ఇలా అన్నది " అరిగిపోయి అరిగిపోయి చనిపోతావుకానీ నది యొక్క కాళ్ళు వదలవుకదా! అవమానానికికూడా హద్దుంది. నన్ను చూడు స్వాభిమానంగా ఎంత ఉన్నత స్థితిలో ఆనందంగా ఉన్నానో?

రాయి ఏమీ మాట్లాడలేదు. మౌనంగా కొబ్బరికాయ మాట విన్నది. కొంత కాలం తరువాత నదిలోని ఆ రాయి సాలగ్రామ రూపంలో పూజా వేదిక మీద ప్రతిష్టితమై ఉన్నది. ఆ సాలగ్రామానికి పూజ చేయటానికి నివేదనగా ఈ కొబ్బరికాయ తీసుకు రాబడినది. కొబ్బరికాయ మనస్సులోనే కోపగించుకున్నది. రాయి కొబ్బరికాయ భావనలను తెలుసుకొని ఇలా అన్నది. ఓ నారికేళమా చూశావా? అరగదీయబడుతూ సమర్పణ చేసుకుంటే ఏ పరిణామాలు వస్తాయో? మరి అహంకారం యొక్క మదముతో ఉన్న వారి గతి ఏమౌతుందో తెలిసినదా? అని.

## మహామిలన కొరకు మహా ప్రయాణ సమయము

వందనీయ మాతాజీ మనసులో తన అసంఖ్యాక సంతానమును గురించి చాలా వ్యాకులతతొ ఉంది. ఆమెకు తెలుసు తను ఈవిధముగా వెళ్ళిపోతే పిల్లలు తట్టుకోలేరని. కానీ ఏమి చేయాలి? దేహము త్యజించవల్సిన ఆవశ్యకత కూడా ఉంది. పరమపూజ్య గురుదేవుల సంకేతములు ఆమెకు మళ్ళీమళ్ళీ వినిపిస్తున్నాయి. ఆ సంకేతములలో ఒకే స్వరముంది.' పిల్లలందరూ ఇప్పుడు పరిపక్వ స్థితికి చేరుకున్నారు. వారిని ఇక వారి కాళ్ళపై నిలబడనివ్వాలి. ఇక మీరు మీ స్థూల శరీరమును విడిచి ఇక్కడ సూక్ష్మ జగత్తులో తపస్సు చేయవల్సి ఉంది. విశ్వకళ్యాణము కొరకు ఇది అనివార్యము'. గురుదేవుల ఇలాంటి సంకేత స్వరములను మాతాజీ గత కొన్ని నెలలుగా అనుభూతి చెందుతున్నారు. స్వయముగా ఆమె మనసు, అంతఃకరణముకూడా గురుదేవుల కొరకు నిరంతరం వికలమౌతూనే ఉన్నాయి. కానీ వారి వ్యక్తిగతమైన వికలత ఎల్లప్పుడూ వారి సహజమైన మాతృత్వముతొ కప్పబడిపోయేది. ఆమె మాతృ భావము మిగతా అన్ని భావములను కప్పేస్తోంది.

ఈ వాక్యము వ్రాస్తున్నప్పుడు ఒకటి బాగా గుర్తుకు వస్తోంది. శ్రద్ధాంజలీ సమారోహము తరువాత 1991 మే నెలలో మాతాజీ బ్రహ్మవర్చస్ వచ్చారు. మధ్యాహ్నం దాటి ఉంటుంది. బ్రహ్మవర్చస్‌లో నిర్మితమైన యజ్ఞశాల వద్ద నీడగా ఉంది. అక్కడే ఆమె కుర్చీవేసుకుని కూర్చున్నారు. అక్కడున్న కార్యకర్తలందరూ ఆమెకు అటూఇటూ నిలబడున్నారు. ఆమె ఒక్కొక్కరిని కుశల ప్రశ్నలు అడిగారు. ఆమె మాటలలో " నేను శ్రద్ధాంజలి సమారోహము తరువాతే వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నాను. ఎవరి కైతే నా ప్రతి శ్వాసనూ అర్పించనో వారు వెళ్ళిపోయిన తరువాత నాకర్తవ్యం నా తరుపున మీ అందరి తరుపున శ్రద్ధాంజలిగా





సమర్పించాలనుకున్నాను. ఆతరువాత నేనూ ఎక్కడైతే ఆయన ఉన్నారో అక్కడికే వెళ్ళిపోవాలి. కానీ ప్రణవ్ ఒప్పుకోలేదు." మాతాజీ! మేము గురుదేవులు లేరనే బాధనుండి ఇంకా తేరుకోలేదు. మీరుకూడా వెళ్ళిపోతే పరిస్థితి ఏమిటి అని" అన్నాడు. అతను సరిగానే చెపుతున్నాడు అని అనిపించింది. మీకోసం 3, 3 1/4 సంత్సరములు ఉందామనుకున్నాను.

ఏ సంతానము కొరకు చింతతో ఆమె ఇన్ని సంవత్సరములు దేహాన్ని నిలబెట్టుకున్నదో ఆ చింత ఆమె శరీరం వదిలే ముందు కూడా ఉంది. ఆమె చింత మిషను ఎలా నడుస్తుందనే విషయం గురించి కాదు, కారణం ఆమె మిషన్‌ను నడిపేది భగవంతుడే అని ప్రతీక్షణము చెపుతూనే ఉన్నారు. అది ఆమెకు తెలుసు. భగవానుని సంకల్పానుసారం అది దానంతటదే నడుస్తుంది. నడుస్తూనే ఉంటుంది. ఆమె చెపుతూ ఉండేది "నాయనా! దీని వేళ్ళల్లో గురుదేవుల తపస్సు, ఊర్జా ఎంతలా నిండి ఉన్నదంటే ఇది ఎట్టి పరిస్థితులలోను చెడిపోదు. దీనిని పడగొట్టాలనే ప్రయత్నాలు చేసేవారే తప్పక పడిపోతారు" అని. ఆమె ఆశించేదేమిటంటే ఆమె ప్రేమనే బంధంతో సంపూర్ణ గాయత్రీ పరివార్‌ను ఎలా బంధించి ఉంచారో, ఆ బంధం అలానే ఉండాలి అని.

ఆ కారణముగా మహాప్రయాణానికి కొద్ది రోజులముందు శాంతికుంజ్‌లోని వరిష్ఠ కార్యకర్తలందరినీ ఒక్కొక్కరిగా పిలిచారు. వారి వ్యక్తిగత జీవితముల గురించి అడిగారు. వారికి ధైర్యాన్ని ఇచ్చారు. మరియు ఇలా అన్నారు, "చూడండి మీరంతా పెద్దవారయ్యారు. మీ తమ్ముళ్ళు, చెళ్ళెళ్ళు ఏదైనా తప్పుచేస్తే వారికి నచ్చచెప్పండి. కొద్దిగా దండించండికూడా. కానీ వారిని మీ కౌగిలిలోనే ఉంచండి. వారికి ప్రేమలో ఏవిధమైన లోటూ తెలియనివ్వవద్దు. ఎవరికీ తమ తల్లిదండ్రులని, ఇంటిని విడచి వచ్చాము అని అనిపించరాదు. ఇక్కడ వారికి ఎవ్వరూ లేరని అనిపించకూడదు."

ఈవిధముగా అన్ని విధాలా నచ్చచెప్పిన తరువాత తమ గురించి ఇలా చెప్పారు " నేను మనుష్య శరీరం ధరించాను. కానీ మీరు నన్ను మానవ శరీరధారిలా చూడకండి. చూడండి గంగానదిలో చందమామ బింబాన్ని చూసి అందులోని చిన్నచిన్న చేపపిల్లలు ఆనందంతో అటూ ఇటూ గంతులు వేస్తూ అనుకుంటాయి, ఈ చందమామ మనలో ఒకరని. కానీ తెల్లవారగానే చంద్రుడు అస్తమించగానే అప్పుడు వాటికి తమ మొదటిస్థితే వస్తుంది, గంతులన్నీ అయిపోయాక శిధిలత వస్తుంది. వీటికి ఏమీ అర్థం కాదు." ఈ మాటలతో మాతాజీ అందరికి సంకేతాల ద్వారా తమ స్వరూపము బోధపరచారు. ఎవరైతే తమతో ఎక్కువ కాలం గడిపారో వారర్థం చేసుకోవాలి ఆమెఎవరో? అందరికీ ఈవిధంగా అర్థమయ్యేటట్లు చెప్పి ఆమె మౌనందాల్చి, మౌనంతోపాటుగా కొన్ని విశిష్ట యోగిక క్రియలద్వారా తమ ఆత్మచేతనను దేహమునుండి విడదీయటం ప్రారంభించారు. దీనితోపాటు క్రమంగా ఆమె దేహస్మృతి శూన్యం కావటం ప్రారంభించింది.

గడుస్తున క్షణాలతోపాటు ఆమె తన ప్రభువుతో మహామిలనము కొరకు నిశ్చయించుకున్న సమయము సమీపించింది. భాద్రపద పూర్ణిమ(19) సెప్టెంబర్ 1994 అందరికీ ఆమె ముఖమండలముపై ఒక అలౌకిక భావాంతరం అగుపించింది. ఏప్రదేశములో ఆమె పడుకుని ఉన్నదో అక్కడి వాతావరణము ముందురోజులతొ పోల్చి చూస్తే పూర్తిగా మారిపోయినట్లు అనిపించింది. దివ్యమైన సూక్ష్మ స్పందనలు అక్కడ సఘనమైనాయి. దేవతాశక్తులన్నీ ఆమె చుట్టూ ఉపస్థితమైనట్లుగా అనిపించింది. ఏవిధమైన కృత్రిమత లేకుండా అక్కడ దివ్యసుగంధము వ్యాపించింది. అక్కడున్న వారందరికీ అది అనుభవంలోకి వచ్చింది. లోతైన మౌనంలో ఉన్న మాతాజీ ప్రాతఃకాలమునుండి ధ్యానస్థులై ఉన్నారు. ముఖమండలముపై ప్రదీప్తమైన దివ్యకాంతివల్ల మాతాజీ





ముందుకంటే ఆరోగ్యముగా ఉన్నారనిపించింది. మరొక విధంగా చెప్పాలంటే గడచిన రోజులతో పోలిస్తే ఆమె మొదటిసారి చాలా ఎక్కువగా తన నిజరూపములో (స్వ-స్థితిలో) లీనమయ్యారు.

వాతావరణములో అంతా లోతైన నీరవత(నిశ్శబ్దము) ఆవహించి ఉంది. అందరూ యంత్రములవలె తమపని తాము చేసుకుంటూ ఉన్నారు. ఎవరికీ ఏమీ అంతుచిక్కటం లేదు. ధ్యానస్థితులైన మాతాజీ మూర్తీభవించిన ప్రశాంతి వలె విరాజిల్లుచున్నది. ఆమె ముఖమండలంపై ఒక అనిర్వచనీయమైన శాంతి మరియు ఆనందము యొక్క దీప్తి కనపడుతోంది. మహాకాళి మహాకాలుని ధ్యానంలో నిమగ్నురాలై ఉంది. ఈసమయానికి సాక్షులుగా ఉన్నవారెంతో సౌభాగ్యవంతులు. ఎవరైతే గతకొద్ది నెలలుగా తమ ప్రియమైన అమ్మకు ఏకాగ్రతతో భక్తిపూర్ణ ప్రణామము సమర్పించుకుంటున్నారో వారికికూడా ఈ సౌభాగ్యములో కొంత భాగం అందింది. అమ్మ వెళ్ళిపోతుంది అనే అనుభూతికి ఎవరి చెక్కిళ్ళు తడవకుండా ఉంటాయి? ఈ క్షణాలలో కూడ వారి ధ్యానస్థ చేతన మాతయొక్క చరణాలకు తమ భావాంజలులు సమర్పించుకుంటూనే ఉంది.

మధ్యాహ్నం 11:40 సమయములో పరిజనులందరి ధ్యానములో ఒక దృశ్యము చాలా స్పష్టంగా కనపడింది. ఈ అద్భుత అనుభవంలో వారు అనుభవించిందేమిటంటే పరమపూజ్య గురుదేవులు తమ లీలాసంగినిని అమర ధామమునకు తీసుకువెళ్ళటానికి వచ్చారు. అనేక దేవశక్తులు, ఋషిగణాలు గురుదేవులను అనుసరించి ఉన్నాయి. అందరి దృష్టి మాతాజీ మీదే లగ్నమై ఉంది. క్షణాలు గడుస్తున్నాయి. 11:50. ఆ సమయంలో మాతాజీ స్థూలదేహము స్వల్పంగా కంపించింది. మరియు వెంటనే ఆదిశక్తి తమ పరమ పురుష పురుషోత్తమునితో పాటు విరాజమానురాలై ఉంది. అందరి హృదయాలలో

వేదనారాగం ఆలాపించబడింది. చుట్టుప్రక్కలంతా కదలికలేని స్తబ్దత ఆవహించింది. ఈస్తబ్దత చాలా అలౌకికరీతిలో మాతాభగవతి, మహాకాళి భగవానుడైన మహాకాలునితో మహామిలనము చెంది మహాప్రయాణము సాగించిందనే సత్యమును చాటింది. వారి తపఃపూరితమైన దేహమును అంతిమ దర్శనం చేసుకొనుటకు శిష్యులు, భక్తులు వారి సంతానము గుంపులు గుంపులుగా వచ్చిరి. దాదాపు 24 గంటలపాటు అంతిమ దర్శన కార్యక్రమము కొనసాగింది. తరువాత అంటే 20 సెప్టెంబర్ 1994 మహాశక్తికి ఆవాసముగా నిల్చిన ఆమె స్థూల దేహము చితాగ్ని యొక్క తేజములో విలీనమైపోయింది. ప్రతినిత్యము తన పిల్లలకి దర్శనమిచ్చే మాత ఇప్పుడు ధ్యానగమ్యము అయినది. కానీ పిల్లలకు ఆమె ఇచ్చిన ఆశ్వాసన మాత్రం ఇంకా వినపడుతూనే ఉంది.

**వాయు దేవులు కోపించి ఇలా అన్నారు మంచుకణమా! మీకు నన్ను పత్రిరోధించుటలో భయము అనిపించటంలేదా! నాశనము చేస్తాను మిమ్మల్ని లేదంటే దారి వదిలి పక్కకు వెళ్ళండి. మంచుబిందువు చేతులు జోడించి ఇలా అంది 'మహాపురుషా! మీరుండగా మేము నాశనమెలా అవుతాము? మాజన్మ మీవలననే జరిగింది'. ఇలా చెప్పినప్పటికి మరుత్తుని కోర్ధము పోలేదు.**

**విషయమేమీలేదు. ఒకేఒక్క అహంకారము. కానీ దీని అంతము ఎక్కడ? వాయు దేవుడు వేగంగా ఆకమ్రణ చేసాడు. మంచుబిందువులు జారి భూమిమీద పడ్డాయి. కానీ వాయుదేవుని అంతస్సీతలతను గహ్రించిన మంచుబిందువులు దూర్వాదళముపై తమ ఉనికి చాటుకున్నాయి. వాయుదేవుడు తిరిగి చూసి తన పరాజయానికి లజ్జితుడయ్యాడు. అటూఇటూ తిరిగి పయ్రత్నాలు చేసాడుకానీ మంచుబిందువుల సంఖ్యతగ్గలేదు. ఆకాశం ఇదిచూసి అన్నది "వ్యర్ధంగా ఎందుకు పయ్రత్నం చేస్తావు? వాయుదేవా! బలిదానము యొక్క శక్తి అంత గొప్పది. ఒకటి నష్టమైనా దాని వెంటనే 1000 పుడతాయి. అలా జరగనిచో పప్రంచంలో న్యాయము, ధైర్యమూ, నిజాయితీ, మంచితనము ఇంకా ఎలా జీవించి ఉంటాయి? వాయుదేవుడు ఓటమిని అంగీకరించి మంచుబిందువులని తక్కువగా చూడటం మానివేశాడు.**





## తన యొక్క సంతానమునకు మాతాజీ ఆశ్వాసన

దేహము లేనప్పటికీ దూరం కాననీ మాతాజీ చెప్పారు. ఆమె పిల్లలు ఆమెను పిలవగానే వారు మాతాజీ యొక్క పైటచెంగు ఛాయ మరియు స్పర్శ అనుభూతి చెందుతారు. భావమయి అయిన జగదంబ యొక్క పరాచేతన వలెనె మాతాజీ యొక్క ఆశ్వాసనకూడా శాశ్వతము, అమరము మరియు విడదీయరానిది. ఆమె తన జీవితకాలంలో అనేక సమయములలో అనేక మాటలు చెప్పారు. వీటిలో కొన్ని పూర్తిగా వ్యక్తిగతమైనవి, కొన్ని సార్వకాలికము మరియు సార్వభౌమము అయినవి. ఇవి అందరి కొరకు చెప్పబడినవి. ఆమె ప్రేమతో ఉచ్చరించిన ఈ మాటలు మన జీవితములోని అనేక సమస్యలకు సమాధానములు. ఆమె మాటలు పదే-పదే గుర్తుచేసుకుంటే ఆమె మనని నిరాధారముగా వదిలి వేయలేదని తెలుస్తుంది. ఆమె ప్రేమ, గారాబము అన్నింటికంటే మించి ఆమె యొక్క సమర్థశక్తి మనతోటే ఉంది. అంతేకాక ఆమె స్వయముగా మన దగ్గిరలోనే ఉంది. ఈ సత్యమును అనుభవపూర్వకముగా తెలుసుకోవాలంటే హృదయాంతరాళములలోంచి 'అమ్మా' అని ఆర్తిగా పిలిస్తె చాలు. అమ్మ అనే ఈ మంత్రము సృష్టి బీజము, మంత్రరాజము మరియు మహామంత్రము. దీనిని మాతాజీ మనకొరకు స్వయముగా జాగృతము మరియు చైతన్యవంతమూ చేశారు.

ఆమె తన పిల్లలను వదిలి వెళ్ళను అని ఎన్ని సార్లు తమ శ్రీముఖముతో అన్నారో లెక్కించలేము. దేహము అందరిదీ నశిస్తుంది, నాదీ నశిస్తుంది. దేహము యొక్క ధర్మమే జన్మించి నశించుట, అందువలన నాదీ నశిస్తుంది. నేను మాత్రం ఎలా ఉన్నానో అలానే ఉంటాను! మీలో ఎవరైనా సరే, ఎప్పుడైనా సరే "అమ్మ! అమ్మ!!" అని పిలుస్తారో అప్పుడు నేను పరుగుపరుగున వస్తాను. ఆమె

తన మాటలు ఇంకా విశదపరస్తూ ఇలా అన్నారు " ఇప్పుడుకూడా మీరు పిలవగానే నేను వస్తున్నానా!లేదా! మీరు పిలవగానే నేను వస్తాను. దేహము ఇక్కడే శాంతికుంజ్‌లోనే ఉంటుంది." ఆమె తన దేహము వంక చూపుతూ చెపుతున్నారు. "ఈ దేహముంటేనేమి? లేకపోతేనేమి? ఏమీ తేడా ఉండదు. అందువల్ల మాతాజీ ఈరోజున ఉన్నారు, రేపు ఉండరు అని మీరెవ్వరూ చింతించవల్సిన అవసరములేదు. అరే! మాతాజీ ఇవాళ ఉన్నారు. ఎప్పటికీ ఉంటారు. దేహము లేనప్పుడూ మాతాజీ ఉంది. దేహము లేనప్పటికీ మాతాజీ ఎప్పటికీ ఉంటుంది. మాపిల్లలు ఎప్పుడు పిలిస్తే అప్పుడు పరుగున వస్తాను."

"ఈ పిలవటం ఎలా? మాతాజీ!" ఒక సమయంలో ఒక భక్తుడు అడిగిన ప్రశ్న. ఇదివిని మాతాజీ నవ్వుతూ ఇలా అన్నారు " అమ్మను పిలవటానికి కూడా విధివిధానాలుంటాయా? అదేంటి నాయనా! అమ్మను పిలటం ఎలా అనేది మాటలు రాని బిడ్డకు కూడా తెలుసు. నువ్వు గమనించావా? అమ్మని పిలవటం చేతకాని వాళ్ళు అమ్మ గుర్తుకురాగానే గుక్క పెట్టి ఏడుస్తారు. వారికి అమ్మను ఈవిధంగానే పిలవటం తెలుసు. ఈపిలుపు ఎవరికి అర్థమైనా కాకపోయినా అమ్మకి తెలుస్తుంది. ఆమెను ఈవిధంగా పిలవగానే తక్షణమే ఆమె చేతిలోని అన్ని పనులను వదిలేసి పరుగు పరుగున వచ్చి బిడ్డను వడిలోకి తీసుకుంటుంది. తన హృదయములోని ప్రేమనంతటినీ వానిపై కురిపిస్తుంది." ఇలా చెపుతూ ఆమె నవ్వి అన్నారు. "నాయనా! తన పిల్లలు మూగవారైనా, చెవిటి వారైన కూడా అమ్మకి తన పిల్లల భావాలు అర్థమౌతుంది. అమ్మని పిలవటానికి ఏమీ అవసరంలేదు. ఆర్తినిండిన హృదయం చాలు. భావవిహ్వలత చాలు. తల్లీ బిడ్డల బంధమే అలాంటిది నాయనా".

తన సంతానము కొరకు ప్రాణములను సైతం ఇవ్వగలిగే మాతాజీ తన





విషయంలో మౌనంగా వహించేవారు. ఏదైనా అవసరమొచ్చినప్పుడు ఆమె ఇలా అనేవారు, సరే! మంచిది నాయనా! మేము గురుదేవులకి చెపుతాము. లేదంటే గాయత్రీ మాతను ప్రార్థిస్తాం అని అనేవారు. కొన్ని అరుదైన క్షణములలో ఆమె తన స్వరూపము ప్రకటితముకూడా చేసేవారు. ఇలా చేయటంలో ప్రక్కనున్న వారి పాత్రత తక్కువ, ఆమె కృపయే ఎక్కువగా ఉండేది. ఒకసారి ఇలా జరిగింది. అది 1992 నాటిమాట. ఆరోజు మధ్యాహ్నం కలిసేవారి సంఖ్య తక్కువగా ఉండటంతో ఆమెకు త్వరగా విశ్రాంతి దొరికింది. అందరికంటే చివరగా ఒక కార్యకం వచ్చాడు. ఇంక దర్శనార్థులు ఎవరూ లేరు. అందువల ఆమె అతనిని కూర్చోబెట్టుకున్నారు. అతనికి కూడా మాతాజీతో కొద్ది క్షణాలు గడిపేందుకు అవకాశం చిక్కినందుకు చాలా సంతోషంగా ఉంది. సంతోషకరమైన ఈ క్షణాలలో అతడు తన మనసులోని మాటను అడుగుతూ "మాతాజీ నేను నా పూజాస్థలములో ఒకేఒక చిన్న గాయత్రీమాత పటం పెట్టుకున్నాను. దానితోపాటు గురువుగారిదీ మీది చిత్రపటాలు పెట్టుకున్నాను. ధ్యానసమయంలో మీఇద్దరిలోనే సూర్యుడు మరియు గాయత్రీమాతను మహాకాలుడు మరియు మహాకాళిని ఊహించుకుంటున్నాను. ఇది సరియేనా!" ప్రత్యుత్తరమిచ్చుటకు ముందు కొన్ని క్షణాలు మౌనం వహించి మాతాజీ ఇలా చెప్పారు, నాయనా! ఇది వ్యక్తి యొక్క శ్రద్ధ, భావసంవేదనలపై ఆధారపడుంటుంది. నీకు ఎవరిపైన దృష్టి ఎంత ఎక్కువగా ఉంటుందో అంతే లోతుగా వారి మీద ధ్యానం చేస్కోగలుగుతావు. నీవు నీ సాధనింకా ప్రగాఢం చేసుకోవల్సి ఉంటుంది. గాయత్రీ మాతను గురుదేవులు సాక్షాత్కరింపచేసుకొన్నారు కనక వారి మీద ధ్యానం, సవితా ధ్యానము కన్నా సులభముగా చేస్కోగలుగుతావు. అదేవిధంగా వారు మాకు కూడా ఆరాధ్యులే

కనుక వారి శక్తి మాకూ లభించింది. నాధ్యానం నిన్ను వారివరకు, గాయత్రీ మాత వరకు త్వరగా తీసికు వెళ్ళగలుగుతుంది. **ఎవరు గురుదేవులో వారే నేను. నేను ఎవరో వారే గురుదేవులు. మా ఇద్దరికీ బేధము లేదు.**" మాతాజీ ఈవిధంగా చెప్పటంతో అతను భావవిహ్వలుడైనాడు. కొంతసేపటివరకు మాతాజీ ఇంకా ఏం అడగాలో అతనికి తెలియనేలేదు. ఆ తరువాత నెమ్మదిగా ఇలా అడిగాడు ,"మాతాజీ మీ దయవలన అసంఖ్యాకుల లౌకిక కష్టములు నివారించబడుతున్నవి. మరి మీ దయతో జీవులకు ముక్తికూడా లభిస్తుందా!" ఈప్రశ్న విన్న మాతాజీ ఆత్మలీనులై ఇలా చెప్పారు. అన్నీ మాత కృపతోనే జరుగుతాయి. సంకట నివారణ, స్వర్గం, మోక్షము అన్నీ కూడా ఆమె కృపతో సంభవమౌతాయి. నేను కేవలం నిమిత్తమాత్రురాలిని.

మహాశక్తి యొక్క ఈవచనములను శ్రద్ధగా విన్న తరువాత అడుగుతున్న వ్యక్తి తన అనుమాన నివృత్తికై మరొక ప్రశ్న వేసాడు. మాతాజీ, వేదాంతము మొదలగు శాస్త్రములందు జ్ఞానం లభించిన తరువాతనే మోక్షం లభించునని చెప్తారు. మాతాజీ ఇలా జవాబిచ్చింది, "కానీ ఈ జ్ఞానం కూడా ఆదిశక్తి మాత యొక్క కృపలేనిదే లభించదు. అక్కడ వరకూ చేర్చుటకు మాతృశక్తి రూపంలో గురుసత్తాయే సర్వాధిక సామర్థ్యము కలది. ఎప్పుడైతే జీవిపై మాతయొక్క కృప కలుగుతుందో అప్పుడు జ్ఞానము ప్రాప్తిస్తుంది. తరువాత మోక్షము దూరం కాదు. దేవీసప్తశతిలో ఇలా వ్రాశారు-

**సైషా ప్రసన్నా వరదా నృణాం భవతి ముక్తయే।**

**సావిద్యా పరమా ముక్తేర్హేతు భూతా సనాతనీ॥**

**సంసార బంధహేతుశ్చ సైవ సర్వేశ్వరేశ్వరీ॥**





ఆమె ప్రసన్నురాలైన తరువాత మనుషులకు ముక్తి కొరకు వరాదానాలిస్తుంది. ఆమెయే పరావిద్య. సంసారబంధము మరియు మోక్షమునకు కారణభూతురాలు. సనాతనదేవీ మరియు సంపూర్ణ ఈశ్వరులకుకూడా అధీశ్వరి." దేవీసప్తశతి ఉదాహరణగా చెపుతూ ఆరోజలలో మాతాజీ పరోక్షంగా తన శిష్యులకు మాతృశక్తి యొక్క లీలాసందోహనము మరియు అందు తమ భూమికను గురించికూడా చెప్పేశారు. ఆమె వచనములను విన్నవానికి చెవులందు అమృతము పోసినటున్నది. అతను ధైర్యాన్ని కూడదీసుకుని ఇంకొక ప్రశ్న వేశాడు - మాతాజీ దేవీసప్తశతి మాత ఆదిశక్తి యొక్క చరిత్ర కధయేనా! దీనిని పఠించుట అన్నది ఒక ఉత్కృష్ట సాధనగా చెపుతారు. లక్షలాదిమంది ప్రతీరోజు దీనిని పఠించి తమ మనోవాంఛితములను పొందుచున్నారు. అదేవిధంగా తమ పిల్లలు మీ యొక్క జీవితకధను ఒక పారాయణ రూపంలో చేసుకోవచ్చునా! **"నాయనా! సమయం వచ్చినప్పుడు మా ఇద్దరి జీవిత కథ అందరి సమక్షంలోకి వస్తుంది. ఈలీలా ప్రసంగములను చదువుట స్వయంగా గురుసత్తాను సాక్షాత్కరింప చేసుకొనటతో సమానము. అదీకాక నేను అమ్మను. నన్ను ఎవరైనా ఎప్పుడైనా, నేను ఉన్నా లేకపోయినా, ఈశరీరము లేకపోయినప్పటికీ కూడా గుర్తుచేసుకుంటే చాలు సమీపంలో ఉంటాను. వారి కష్టములను శమింపచేయుటకు ప్రయత్నము చేస్తాను. యోగక్షేమములను వహిస్తాను."**

మాతాజీ చెపుతూ ఉంటారు "ఏది ఏమైననూ మనమామెను పిలుచుట నేర్చుకోవాలి. ఆమె చెప్పే వారు నాయనా! జీవితమున్నంత వరకు కష్టములు వస్తూనే ఉంటాయి. సంకటములు, సమస్యలూ కూడా ఎదురౌతూంటాయి. కానీ మీరు వాటికి భయపడవద్దు. సమస్యఎంత పెద్దదీ మరియు

వికృతమైనప్పటికీ ఒకటి గుర్తుంచుకోండి - నాకు ఒక తల్లి ఉంది. ఆమె ఎల్లప్పుడూ నావెనుకనే ఉంది. " మాతాజీ యొక్క ఆశ్వాసన తర్వాత కూడా మనము బాధ పడటానిక ఇంకా ఏదైనా కారణం మిగిలి ఉంటుందా? ఈ ఆశ్వాసన ఆమెను కొన్ని క్షణాలు కలుసుకున్న వారికీ వర్తిస్తుంది. అంతే కాక భౌతికంగా కలవని వారికి కూడా వర్తిస్తుంది. ఎందుకంటె వారు తరచు చెప్తూ ఉండేవారు నేను నా దేహము లేనప్పుడు కూడా శాంతికుంజ్‌కి రాబోయే పిల్లల గురించి పూర్తిగా తెలుసు. నన్ను భౌతికంగా కలిసిన వారికంటే, వారి మీదే ప్రేమ ఎక్కువ ఉంటుంది. వారిని నేను నా స్నేహ ఛాయలో పూర్తిగా ఉంచి సురక్షితంగా సంరక్షిస్తూ ఉంటాను. నన్ను ఎప్పుడు ఎవరు గుర్తుచేసుకుంటారో వెంటనే వారి అభీష్టములను తీరుస్తాను. ఇంతటి కరుణామూర్తియైన మాత పట్ల విలువ తెలియని సంతతి తెలిసీ తెలియక చేసిన తప్పులకు ఈ రోజువారు ఆ క్షమామూర్తి పాదములచెంత క్షమాభిక్ష పెట్టమని నిలబడి ఉన్నారు.

ఆచార్య మహీధర్ ఆత్మజ్ఞానముపై కోరికతో ఇల్లు వదిలి విరక్తులయ్యారు. ఆయన తల్లి ఇంటిలో చాలా కష్టపడుతున్నది. ఇతనికి ఆధ్యాసలేదు. చాలా రోజులు తపసాధన చేసిన తరువాత కూడా ఆయనకు పూర్ణత్వము ప్రాప్తించలేదు. అప్పుడాయన ఇంటికి వచ్చాడు. బిడ్డను చూసిన తల్లి సంతోషానికి అవధులులేవు. నాయనా నువ్వు దుఃఖితుల దుఃఖాన్ని గుర్తించావు. నీకు పూర్ణత్వము వచ్చింది అన్నది. మాత యొక్క ఆశీర్వాదముతోనే మహీధరునకు వేదజ్ఞానం ప్రాప్తించింది. ఆయన 4 వేదముల భాష్యము రచించే గౌరవం దక్కింది.





# శిష్యుల కరుణ కొరకు యాచన - క్షమా ప్రార్థన

మమ్మొలను క్షమించండి అమ్మ! చాలా లోతైన ఆత్మపీడ మరియు సఘన అంతర్వేదనతో మేము ఈ యాచన చేస్తున్నాము. ఈ రోజు మీరు స్థూలరూపములో మా మధ్యలేరు. కానీ మీతో గడిపిన క్షణాల యొక్క కోమలమైన అనుభూతితో హృదయము నిండిపోయింది. మీతో గడిపిన క్షణాల యొక్క స్పర్శ జ్ఞప్తికి వచ్చి మనసు అనేక అనుభూతులతో నిండుతోంది. అప్పుడప్పుడూ మమ్మల్ని చూసుకుని మాకు మా మీదే విశ్వాసము లేకుండా ఉంది. మేము విశ్వసించలేకపోతున్నాము ఈ చేతులేనా, ఆ సర్వేశ్వరి మాత యొక్క శ్రీచరణములను తాకినవి! ఇది ఆ మాతయొక్క చరణములపై వంగిన శిరస్సేనా! దీనిమీదేనా అమ్మ తన కృపాపూరిత వరదహస్తము ఉంచినది. ఈ వ్యథ ఏ ఒక్కరిదో కాదు. మీ అసంఖ్యాకులైన పిల్లలది. వీరు తమ అంతర్ గగనములో దట్టముగా కమ్ముకుని ఏకధారగా కురుస్తున్న మీ జ్ఞాపకాల వర్షంలో తడుస్తున్నారు. వారికి మీతో మాట్లాడిన క్షణాలు, మిమ్ముొలను కలిసిన క్షణాలు, మీ చేతితో తినుటకు ఏమైనా తీసుకొనుట అన్నీ జ్ఞప్తికి వస్తున్నాయి.

అమ్మ ! మీ జ్ఞాపకాలు చాలా రూపాలలో ఉన్నాయి, అన్నీ చెక్కుచెదరనివి, అనూహ్యమైనవి, అద్భుతమైనవి. మాలో చాలామందిని గురుదేవులు అనేక పనుల గురించి పిలుస్తూ ఉంటారు. మాకు మా అలసత్వము, బాధ్యతా రాహిత్యమువల్ల అప్పుడప్పుడూ తిట్లు, దండన కూడా లభించేవి. మెట్లు దిగుతూనే మేము మీ గదిలోకి ప్రవేశించేవారము. మీరు మమ్ముచూసి నవ్వుతూ అనేవారు 'ఏమిటి ఈరోజు రోజూకంటే కొంచెము ఎక్కువే దండన లభించిందా' సరే పదండి ఏమీ ఫరవాలేదు, ఇప్పుడు మీరంతా ఏదైనా కొంచెం త్రాగటానికి, తినడానికి తీసుకోండి". ఇటువంటి సందర్భము ఒకటికాదు అనేక సందర్భాలు మనసుని నింపేశాయి. మీ ప్రేమ, వాత్సల్యము అనేక రూపాలలో మనసు ముంగిట తమ

నిత్య సౌరభాన్ని వెదజల్లుతున్నాయి. మీ ద్వారా దండన విధించటం అసలు జరగనే జరగదు. ఒకవేళ జరిగినా చాలా తక్కువ సందర్భాలు. ఆ సందర్భంలో మీరు ఎంత దండించినా అంతకంటే ఎక్కువ దగ్గరికి తీసేవారు. మాకు మళ్ళీ వచ్చి నచ్చజెప్పేవారు. ఇలా దండించటములోనే మాకు చాలా మంచి జరుగుతుందని, అంతేకాదు దండన తరువాత తప్పనిసరిగా మీ ముందర కూర్చుండబెట్టుకొని తినడానికి ఏవో పెట్టేవారు.

హే భావమయీ! మేము మీ భావామృతో నిండిన మాతృత్వమును ఎలా? ఏవిధంగా? మరియు ఎంత అని చర్చ చేసుకుంటాము? ఇది ఎల్లలు లేని అనంతమైన కథ. మాలాంటి అజ్ఞానులైన బాలకులే కాదు, దివ్యలోకములలోని దేవగణములు కూడా దీనిని పూర్తిగా వివరించుటలో అసమర్థులే. ఈక్షణాలలో మేము అనుభవిస్తున్నది మేము మీ కోమల హృదయాన్ని తెలిసో తెలియకో చాలా రకాలుగా మిమ్ము బాధించాము, కష్టాన్ని కలిగించాము అనే బాధ. మీరు ఇవన్నీ భరించి మా మొండితనాన్ని, పెంకితనాన్ని తృప్తిపరుస్తూ మా హితము కోసమే తపన పడేవారు. దీనిని మేము మా సౌభాగ్యమనుకుని గర్వించేవారము. దీనివల్ల మీరు ఎంత కష్టపడతారు అనే ఆలోచన మాకు ఆ సమయములలో కొంచెంకూడా రాలేదు. నిజంగా అమ్మా! ఈ రోజు మేము చేసిన దానికి సిగ్గుపడుతున్నాము. మాకు ఆ రోజులు బాగా గుర్తున్నాయి. మేము మా అజ్ఞాన బాలస్వభావముతో మీతో పోట్లాడాము. కానీ బదులుగా మీరు కొట్టడము, తిట్టడము బదులు మీ పూర్తి ప్రేమను మాకు అందించారు. మేము తప్పులూ చేశాము, గొడవా చేశాము, అలిగాము కూడా. కానీ మీరు మాపై నిరంతర సహృదయ కృపాదృష్టితో ఉన్నారు. మర్చిపోయి కూడా మాపై ఎప్పుడూ కోప్పడలేదు. కానీ ఇది మాకు తెలుసు, మీరు కుపితులైతే ఈ మూడు లోకాలలో మాకు శరణు ఇచ్చి మమ్ము రక్షించేవారెవరూ లేరు. మాకు ఎక్కడా చోటు కూడా ఉండదు అని.

పనులతో, మాటలతో, ఆలోచనలతో చేసిన మా అపరాధములు చాలా





ఉన్నాయి, వీటిలో ప్రతి ఒక్కటీ క్షమించరానిదే. క్రూర కర్మలలో ప్రవీణురాలైన **కాలదేవత**, నిర్దయలో నిష్ణాతురాలైన **విధి**యొక్క గతి మా యొక్క ఏ తప్పునీ క్షమించదని మాకు తెలుసు. వారినుంచి మేము ఆశించటముకూడా లేదు. మాయొక్క ప్రతి ఆశయొక్క కేంద్రబిందువు మీరే. ఇప్పటి వరకు మేము ప్రతి అవసరానికి అమ్మా అమ్మా అని పిలుచుట నేర్చుకున్నాము. ఇవాళ మళ్ళీ మిమ్ము అమ్మా! అమ్మా! అని పిలిచి మా సమస్త కృత్యములను, మా సమస్త అపరాధములను క్షమించమని వేడుకుంటున్నాము. మీ ముంగిట లోనికి వచ్చిన ప్రతి యాచకుని జోలె నింపే మాతా! ఈరోజు పిల్లలము అయిన మాయొక్క జోలి మీ క్షమతో నింపు అమ్మ. మీ యొక్క క్షమాశక్తియే మా జీవిత నౌకను చివరికంటాలాగగలదు. మమ్ము భవసాగరమునుంచి దాటించగలదు.

హే మాతా! మా ద్వారా ఏ అపరాధము జరిగినప్పటికీ, ఏ విధముగానూ క్షమించవీలులేనిదైనా, దండనకూడా మీరే విధించండి. మమ్ము క్రూరకాలము నకు, నిష్ఠురత నిండిన విధి పాశమునకు వదలివేయకండి. మాకు ఏదైనా శిక్ష విధించండి, కానీ మీనుంచి దూరము చేయవద్దు. మీ చరణ సాన్నిధ్యము నుంచి మేము ఎప్పుడూ, ఏ పరిస్థితులలోనూ దూరము కాదలుచుకోలేదు. మీ కృపాపూర్వక భావనలో మా కష్టములను భరిస్తాము. మా నోటినుండి ఏ శబ్దమూ రానివ్వము. ఏనాడూ నిస్పృహ చెందము. ఏ విధమైన ఆరోపణలు చేయము. మీరు లేక, మీనుంచి కొద్దిదూరములోఉన్నా సర్వశ్రేయములు, సౌభాగ్యములు మాకు వద్దు. ఈ తుచ్ఛమైన ధన, వైభవములు, యశఃప్రతిష్టలు, పదసన్మానములు గురించి ఎవరు అడిగారు? మాతా! మీ పదములు వదలి మాకు ఇంద్రపదము, సృష్టికర్తయైన బ్రహ్మ పదముకూడా వద్దు. దండనయైనా, పురస్కారమైనా మా సమస్త సంసారము మీ శ్రీ చరణముల వద్దే నిండివుంది. మా మనో బుద్ధులు, మీ గురించి తప్ప మిగతావి ఏవీ ఆలోచించి అర్థము చేసుకోవటములో అసమర్థములే అవుతాయి.

మొదట్లో మీరు స్థూల దేహముతో ఉన్నప్పుడు, పిల్లలము మేము అలిగినపుడు మీరు మమ్ము అనునయిస్తూ ఉండేవారు. ఈ రోజు సూక్ష్మ శరీరముతో ఉన్నారు. కానీ మామీద అలిగి మీరు వెళ్ళారేమోనని మా మనసు శంకిస్తుంది. భౌతిక జీవితములో అనేక త్రాళ్ళతో కట్టివేయబడిన ఈ మనసు మీ సూక్ష్మ చేతనా స్పర్శను గ్రహించుటకు అసమర్ధమవుతుంది. కానీ మిమ్ములను వెతుకుటలోనే నిరంతరము లగ్నమై ఉంటాయి. మీరు జీవించి ఉన్న సమయ ములో దీనికి మిమ్ము రోజూ చూసే అలవాటు ఉంది. మాకు ఇంకా సరిగా అర్ధము కావటములేదు- పిల్లలపై ప్రాణాలు పెట్టే అమ్మ అకస్మాత్తుగా సూక్ష్మీకృతము ఎందుకు అయింది? ఆమె మాపై అలిగి వెళ్ళలేదుకదా! అనేది. కానీ హృదయ భావన మాత్రం విశ్వాసంగా చెప్తోంది వాత్సల్యమయి మాత తన సంతానము మీద ఎప్పుడూ అలగదు. ఆమె ఏదో ముఖ్యమైన విశేష ప్రయోజనము కొరకే మన స్థూల చక్షువులకు దూరమయింది అని.

స్వప్నములో మీ దివ్యమైన జ్ఞప్తి రాగానే ఈ విశ్వాసము బలపడుతుంది. అదే చిరునవ్వుతో మందహాసముతో, ప్రసన్నతతో ప్రదీప్తమైన దివ్య భవ్యమూర్తి. అదే చిరపరిచిత వాత్సల్యముతో నిండిన రూపం. అదే స్నేహమయ ఆశ్వాసన, అదే ప్రేమపూరిత వాక్కు. లేవగానే అరే! అమ్మ మన ప్రక్కనే ఉందే అనిపిస్తుంది. అంతే అమ్మ మన చర్మచక్షువులకే దూరమయింది. ఆమె సూక్ష్మ చేతన విరాట్ రూపములో విస్తారమై, ఆచ్ఛాదన వలె మనపై తన నీడను ప్రసరింప చేస్తోంది. కష్టాలలో, ఆపత్సమయాలలో, సమస్యలలో, బాధలలో ఎప్పుడైనా మన ప్రాణము పిలిస్తే ఆ సర్వశక్తిమయి తన సమస్త శక్తులతో ప్రత్యక్షమవుతుంది. మాత యొక్క స్మరణ మాత్రముతోనే క్రూరమైన కాలము కూడా వేస్తున్న అడుగు వెనకకు తీసుకుంటుంది. నిజమే కద మాతా! మహాకాళీ యొక్క పిల్లలను, పాపం కాలమేమి చేయగలదు? దీనికొరకు జగదంబ యొక్క ఒక్క హుంకారమే చాలు. ఈ సత్యమును పిల్లలమైన మేము ఈ చిన్న





జీవిత కాలములోనే ఎన్నోసార్లు అనుభూతి చెందాము.

సమస్త కోరికలను తీర్చే ఓ కామేశ్వరీ మాతా! మీరు మీ పిల్లల యొక్క ప్రతి కోరికను తీర్చారు. మేము ఏమి కోరితే అది మాకు ప్రసాదించారు. ప్రతినిత్యము మీ వరదానములను అనుభూతి చెందుచున్న మాకు ఇప్పుడు ఏదీ అసంభవముకాదు అనే విషయము అనుభవ జన్యమవుతున్నది. మేము ఏది కోరినా మా అమ్మ ఇస్తుంది అనే ఈ విశ్వాసముతో, హేమాతా! మేము మిమ్ము చివరిగా అర్ధిస్తున్నాము. మాకు ఇంకెవ్వరూ వద్దు. మీరొక్కరే మాకు చాలు. మీరే మాకు కావాలి. కేవలం మీరు మాత్రమే కావాలి. వణుకుతున్న మా హృదయములు మరియు నీరు నిండిన మా నయనాల మీద దృష్టి ఉంచి మీరు మమ్ము మీ ఒడిలోకి తీసుకోండి. సంసారమనే భీషణారణ్యములో దారి తప్పి ఓ మాతా! ఇప్పుడు మా శరీరము, మనసు పూర్తిగా నలిగి పోయాయి, ముక్క ముక్కలైనాయి. వేదనతో అణువణువు వ్యధ చెంది ఉంది. హే! వాత్సల్యమయి! ఈసమయంలో కేవలం నీ ఒడియే మాకు రక్షణివ్వగలదు. హే! భావమయీ భగవతి! మా అతీతములో చేసిన తప్పులను, భవిష్యత్తులో చేయబోయే తప్పులన్నింటినీ క్షమించమని ప్రార్ధన చేస్తున్నాము. మాకు మీఒడి మాత్రమే కావాలి. మా జీవిత శేషము శ్వాస ఉన్నంత వరకూ పూర్తిగా మీకు సమర్పించాలనే సంకల్పం చేస్తున్నాం.

**రామకృష్ణ పరమహంస యొక్క తల్లి వృద్ధావస్థలో కాళీఘాట్‌లో ఉంటున్నది. రాణి రాసమణి యొక్క అల్లుడు అక్కడామెకు జీవనం కొరకు అన్ని ఏర్పాట్లు చేయాలనుకున్నాడు. అప్పుడామె అన్నది " రోజూ ఉదయముననే గంగా స్నానం చేసి కాళీమాత పస్రాదం తీసుకుంటున్నాను. నాకదే చాలు. చాలా బత్రిమిలాడిన మీదట ఆమెకు రెండు పైసలు పెట్టి ఒక తాంబూలం తెచ్చి ఇవ్వమని అడిగింది. ఆమె కోరిక తీర్చారు. ఇది విని ఆమె అన్నది " ఇటువంటి త్యాగమే లేకపోతే పరమహంస ఎలా జన్మిస్తారు."**

## గురుసత్తా మహా ప్రయాణము తరువాత, మాతృసత్తా సందేశము

(పరమ వందనీయ మాతాజీ యొక్క ఈ వచనామృతము గురుసత్తా మహా ప్రయాణము అయిన తరువాత 14వ రోజున (16.6.90) ఇచ్చిన ప్రవచనము నుంచి తీసుకోబడింది.)

**గాయత్రీ మంత్రం నాతోపాటు ఉచ్ఛరించండి.**

మీకందరికీ ఈ మిషన్ ఎంత తీవ్రవేగంతో విస్తరిస్తోందో తెలుస్తోందా? మీరందరూ అందులో ఎలా పాలుపంచుకోవాలి? మీ యొక్క ధైర్యము, సాహసము దీనికియ్యండి. బలహీనతలుకానీ, ఏడ్చి పెడబొబ్బలు పెట్టటం కానీ చెయ్యవద్దు. భావన మరియు భావుకతలో చాలా తేడా ఉంది. భావుకత బలహీనతను, పిరికితనాన్ని నేర్పుతుంది. కానీ మరి భావనో?

భావన మనకి మన ఆరాధ్య దైవానికి సమర్పణ ఎలా చేసుకోవాలో తెలుపుతుంది. దానికి మనమేం చేయాలోకూడా తెలుపుతుంది. మీకు గుర్తున్నదా? మీరు మీ ఇంటినుంచి మధురగానీ, హరిద్వార్‌కానీ వచ్చినప్పుడు మీలో ఏ భావనలున్నాయో? గురుదేవుల కొరకు, గురుదేవుల కార్యక్రమముల కొరకు మిషన్ కొరకు, సమాజ సేవ కొరకు, రాష్ట్ర ఉద్ధరణ కొరకు మేము జీవితాంతం ఈ పనులు చేయటానికి సంకల్పిస్తున్నామనేకదా! ఇవేకదా అప్పుడు మీ భావనలు?

నాయనా! నేను మీతో ఇంకో మాట చెప్తున్నాను. మళ్ళీ మళ్ళీ చెపుతున్నాను. ఇది వరకు మీలో ఏ భావనలు ఉన్నవో ఈ క్షణములో కూడా మీలో అవే భావనలు ఉండవలెను. మనం గురుదేవులలో కల్సిపోయాక, వారు మనలో కల్సిపోయాక ఏకాకారము అయిపోయాముకదా! అయిపోయాక ఇంక వేర్పాటనేది ఎక్కడుంటుంది? మధ్యమధ్యలో మనలో కుసంస్కారములు అంకురి స్తూంటాయి. ఆ కుసంస్కారాలను మనమే తీసేసుకోవాలి. వాటికి బదులు మంచి సంస్కారాలు వికసించాలి. నా యొక్క ప్రతీ కార్యకర్త





శక్తివంతుడవ్వాలి. హనుమంతుడి వలె, అర్జునుడి వలె, ఏకలవ్యుడి వలె, శివాజీ వలె మన కార్యకర్తల ఆలోచనా విధానం, శీలము చాలా ఉచ్ఛస్థాయిలో ఉండాలి. ఆలోచనలెలా ఉంటే శీలము అలాగే తయారవుతుంది. శీలమెలా ఉంటే పనితీరు అలా తయారవుతుంది. పనితీరు బట్టి వాతావరణము నిర్మించబడుతూ ఉంటుంది.

### గురూజీలాగా తయారవ్వు

గురూజీ ఈవిధముగా తనను తాను మలచుకున్నారు కదా! బాల్య కాలంనుంచే తన ఆలోచనలను ఒక స్వయంసేవకుని వలె మలచుకున్నారు. ఆయన ఎక్కడ పని చేసినా అక్కడ ఆయనను అందరూ పొగిడేవారు. సైనిక పత్రికలో పని చేస్తున్నప్పుడు బజారు వెల్తున్నప్పుడు తనకంటే పెద్దవారైన వారందరి దగ్గరికి వెళ్ళి, మీకేమైనా పనుందా?, అని అడిగేవారు. వారు మా భార్యకు ప్రసవ కాలం ఆసన్నమైనది. మంచి దాయీనీ చూసిపెట్టు అనేవారు. ఇంకా ఏమైనా కావాలా? అంటే మా వద్ద మంచం లేదు, అది కావాలని అనేవారు. సరే మంచాన్ని ఏర్పాటు చేస్తాను అనేవారు. ఇంతకీ నేను చెప్పదలచుకున్నది ఏంటంటే - వారిలో ఈ స్వయం సేవక వృత్తి పెరుగుతూ వచ్చింది. వారి జీవితంలో మొదటినుంచీ ఈ కరుణ, త్యాగము, సంవేదనా నిండి ఉండేవి. నేను ఒక సంఘటన వినిపించాను. బహుశ మన కార్యకర్తలందరూ ఆరోజు విని ఉంటారు.

నాయనా! నేను మీకు ఒక పావురం సంఘటన తెలిపాను. ఒక హరిజన మహిళ గురించీ తెలిపాను. ఆమె కురుపులో పురుగులు పడ్డాయి. ఆయన దానిని కడిగి కట్టుకట్టారు. కావాలంటే మీరు శ్రీ రామకృష్ణ పరమహంసతో ఈ సంఘటనలు పోల్చుకోండి. లేక మరియే ఇతర మహాను భావులతోనైనా సరే! ఎవరు ఋషి అయినా, మహాత్ముడైనా, సమాజ సుధారకుడైనా వారి అంతఃకరణలో కరుణ ఉదయిస్తుంది. విశ్వకళ్యాణము కొరకు ఈ కరుణ ఉదయించినప్పుడు అతడు

తనను తాను సంపూర్ణముగా సమర్పణ చేసుకుంటారు. సమర్పణ చేసుకోగానే శ్రద్ధ సహజంగా వస్తుంది. నటించటం వలన ఏమీ రాదు. నటన కొద్ది రోజులలోనే బయట పడిపోతుంది. అప్పుడందరూ ఒకరికొకరు దూరమైపోతారు. నటనలేదూ అంటే, మీకందరి సహకారం లభించి తీరాలి. ప్రబల శ్రద్ధ లభించి తీరాలి. సహాయం లభించి తీరాలి. మీరే చూశారుకదా! మన చిన్న చిన్న పిల్లలు, అమాయకులైన ఏమీ తెలియని చిన్న పిల్లలు, కార్యకర్తలు సమాజంలోకి వెళ్ళినప్పుడు ఎంతలా వారిని సత్కరిస్తున్నారో? ఈ ఆదరణ మీదా? మీదికాదు. ఇది అర్థం చేసుకోవాలి. ఇది నా పురుషార్థమే అనే అహంకారమున్న వారు ఇది గుర్తుంచుకోండి. ఇది మన గొప్పతనం కాదు. నాయనా! ఇది ఆ పరమపూజ్య గురుదేవుల గొప్పతనం. ఆయన తన పూర్తి జీవితాన్ని లోక కళ్యాణము కొరకు, రాష్ట్ర ఉద్ధరణ కొరకు సమర్పించుకున్నారు. తన చివరి క్షణాలలోకూడా వారు ఒకటే మాటన్నారు. ఈ విచార క్రాంతి విశ్వమంతా వ్యాపించాలి. అనగానే జరగవుకదా!

## వాటి కొరకు జీవిస్తేనే సంకల్పాలు పూర్తి అవుతాయి

తీసుకున్న సంకల్పాలు వాటి అంతట అవి పూర్తికావుకదా! అవ్వవుకదా! నాకు ఈ మధ్య రాత్రిళ్ళు నిద్ర రావటం లేదు. తీసుకున్న సంకల్పాలు అసంపూర్ణంగా ఉండవుకదా! అని ఆలోచిస్తున్నాను. ఎందుకంటే నా రోమరోమంలో నిండి ఉన్నది నా ఆరాధ్య దైవం యొక్క పనే కదా! పని ఆయనది. శరీరం నాది. ఇందులో ఏ అనుమానమూ లేదు. శరీరం నాదైనా బలము ఆయనదే కదా! ఎప్పుడైతే మనలో ఈ శక్తి వస్తుందో, ఈ సాహసం వస్తుందో ఇచ్చేవాళ్ళు వేరు, చేసే వాళ్ళం మనము. ఇంక పనెలా ఆగుతుంది? నేను- అనే మాట రాకూడదు. మీకు తెలియదు గురుదేవులెప్పుడూ ఈ మాట ఉచ్ఛరించేవారు కాదు. నాయనా నీ కొరకు భగవంతుణ్ణి ప్రార్థిస్తాను. అంతా సరైపోతుంది. ఇతరుల యొక్క కష్టాలను తీసుకున్న





ఆయనెప్పుడూ 'నేను' చేస్తాను అనలేదు. 'నేను' అని ఆయనెప్పుడూ అనలేదు. ఒకసారి ఒక కార్యకర్త తన విద్యార్థిని తీసుకొచ్చి, గురూజీ ఇతనికి భూతం పట్టిందని అన్నాడు. అవునా! భూతమా! ఎలాంటి భూతము? ఇప్పుడే చూస్తాను నీ భూతాన్ని. రెండు లాఠీ దెబ్బలు నీ కిస్తాను. పది లాఠీ దెబ్బలు వీడికిస్తాను. చదువుకున్న వాడివి, ప్రొఫెసర్‌వి అయ్యుండి నీవు భూతం పట్టిందంటావా? అన్నారు అంతే.

ఇదే విధంగా ఒకసారి నా దగ్గర ఒకమ్మాయి ఉండేది. ఆ అమ్మాయి ఒకసారి నిద్ర పోయింది. నా దగ్గరున్న మిగతా అమ్మాయిలు మాతాజీ ఈ అమ్మాయికి భూతం పట్టిందన్నారు. నేను ఇప్పుడే ఆ దయ్యాన్ని దింపుతానన్నాను. ఒక లాఠీ తీసుకుని లేస్తావా! లేక నీ నడుం మీద ఒక దెబ్బ వేసేదా? అన్నాను. తక్షణమే ఆ అమ్మాయి లేచి కూర్చుంది. అసలు దెయ్యం ఉంటే కదా! ఇదంతా నటన. ఇతరులు దానిని ప్రోత్సహించినప్పుడు దానికి బలం వస్తుంది.

**గురుదేవులెప్పుడూ నాకిది కనిపించింది, నాకీ పని చేయమని మహాత్ములు చెప్పారని ఎప్పుడూ చెప్పలేదు. ఒకటి మాత్రం ఆయన ఖచ్చితంగా అనేవారు, భావ సంవేదనల రూపంలో నాకొక దిశ కనిపిస్తుంది. ఒక జ్యోతి కనిపిస్తుంది. దాని ఆధారంగా నేను తీసుకునే సంకల్పాలు పూర్తైపోతూంటాయి.** నా గురుదేవుల అనుగ్రహం నాకు లభిస్తూంటుంది. ఇలా గురుదేవులు నిరంతరం అంటూండే వారు తప్ప, నాకీ అనుభూతి వచ్చింది, నాకిది కనిపించింది అని అనేవారు కాదు. అందువల్ల నాయనలారా! మీలో ఎవరికైనా ఇలాంటి అహంకారాలుంటే దయచేసి మనస్సులోంచి పీకిపారెయ్యండి. అనుభూతులు చెప్పుకునేవి కావు. అవి సంవేదనలు. నిన్న మొన్నటి మాట. నేను స్నానం చేసుండగా, 'శైలో' అని పిలుపు పెద్దగా వినిపించింది. నాతో గురుదేవులు ఏదైనా చెప్పదల్చుకున్నప్పుడు నన్ను

శైలో అని పిలిచేవారు. నాకర్థమైంది ఆయనేదో చెప్పదలచుకున్నారని. నేను త్వరగా స్నానం పూర్తి చేసుకుని వచ్చేసరికి నాకర్థమైంది ఆయనేం చెప్పదలచుకున్నారో. ఇప్పుడు కూడా నాకు స్వప్నంలో , జాగృదావస్థలో కూడా నాకిరుప్రక్కలా ఆయనున్నారనే భావన స్పష్టంగా తెలుస్తోంది. నా అడుగులు తడబడుతున్నప్పుడు నా చెయ్యి పుచ్చుకుని ' పద' అన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. నేను ప్రతిజ్ఞ తీసుకున్నాను. ఆయన 'పద' అన్నారు. నడవక తప్పదుకదా! నేను నాటిన ఈ వృక్షాలు ఎండిపోకూడదు అని ఆయన అన్నారు. అందువల్ల ధైర్యంతో, సాహసంతోనూ కన్నీళ్ళు తుడుచుకుంటూ ముందుకు వెళ్ళాల్సిందే.

ప్రతీ పిల్లవాడిని ముందుకు తీసుకెళ్ళాల్సిందే నాయనా. నీకే కష్టం వచ్చినా, దుఃఖం వచ్చినా నేను నాప్రాణమిచ్చైనా దానిని నివారిస్తాను. అథవా ఆధ్యాత్మిక దృష్టితో నివారణ చేస్తాను, శక్తితో నివారణ చేస్తాను. లౌకిక దృష్టితో నివారణ చేస్తాను. నీవు నా పిల్లవాడివి. నీకొరకు నాప్రాణాలనైనా ఇస్తాను. దీనిపై భిన్నాభిప్రాయాలు లేవు. నీలో దోష దుర్గుణాలుంటే వాటిని తొలగించటానికి నేను ఏవిధంగానూ సంకోచించను. నాయనా ! గురుదేవులు దీని గురించి ఎప్పుడు వెసులుబాటు ఇచ్చేవారుకాదు. ఇంతవరకు నేను వెసులు బాటులు ఇస్తూ వచ్చేదాన్ని. ఇంక ఇవ్వను. ఎందుకంటే ఆయన' నేను' నీలో ఉన్నానని అన్నారు. ఆయన నాలో పూర్తిగా నిండి ఉంటే నేను-- 'మాతాజీ ' మరియు 'గురూజీ' ఇద్దరి వలె ప్రవర్తించాలి. ఈ రెండు పాత్రలూ నేనే వెయ్యాలి. ఎందుకంటే మిషన్ కార్యక్రమాలు దెబ్బతినకూడదుకదా? ఎక్కడైనా అలాంటి బీజాలు కనపడితే ఆ బీజాలను సమూలంగా కాల్చివేస్తాను. ఖచ్చితంగా అదే చేస్తాను. మోహం లేకుండా చేస్తాను, వారెవ్వరైనరా కావచ్చు.

## బ్రాహ్మణ బీజాలు కావాలి

నాకు బ్రాహ్మణ బీజాలు కావాలి. అనగా బ్రాహ్మణ ప్రవృత్తి. బ్రాహ్మణోచిత జీవనం జీవించాలి. ఇదే గురుదేవుల ఉద్దేశ్యం. ఇక్కడ కూర్చున్న మీరంతా





బ్రాహ్మణులే. మీకు అవసనరపు వనరులు ఏమీ లేవుకదా! నీవు బ్రాహ్మణుడివే. ఎక్కడైనా, ఎప్పుడైనా ఆలోచనలలో తేడా వస్తే సవరించుకో. రాబోయే కాలంలో ఎంతో పని చెయ్యవల్సి ఉన్నది. నేను మీ సాహసాన్ని చూశాను. ఆ రోజులలో కొంతమంది పిల్లలు బయటికి వెళ్ళారు. నాలో ఒక బాధ ఉంది. ఈ పిల్లలకి గురుదేవుల అంతిమ దర్శనానికి కూడా వీలు దొరకలేదే అని. ఆ పిల్లలు ఇక్కడ లేరన్న బాధ, వారి వేదన నాకు తెల్సు. ఎందుకంటే నేను కూడా ఆ ఆలోచనలతోనే బాధ పడుతున్నానుకదా! కానీ మీరు చేసిన పనే గురూజీ యొక్క దర్శనం. గురూజీ వెయ్యికళ్ళతో, లక్ష కళ్ళతో మెచ్చుకున్నారు, ఆశీర్వాదాలిచ్చారు, నా పిల్లలెంత సాహసవంతులో కదా! అని. ఇలాంటి విషమ పరిస్థితులలోకూడా నా పిల్లలు మనోబలం కోల్పోలేదు. నాయనా! మనం బలం తెచ్చుకోవాలి. ఇతరుల కివ్వాలి. మనం లేవాలి, ఇతరులని లేపాలి. ఎక్కడా ఆలోచనలలో దోషాలు రాకూడదు. ఏం మాట్లాడుకోవాలి? పరస్పరం మంచి చెడ్డలు కనుక్కోండి. ఒకరి కష్టాలలో ఒకరు సహాయ పడకపోతే ఇంకెవరొస్తారు? నేనిక్కడ కూర్చుని ఉన్నాను కదా! నాకు చెప్పకపోతే ఎలా తెలుస్తుంది? నేను మీ తల్లిని. ఏ దుఃఖం వచ్చినా, కష్టం వచ్చినా తక్షణమే నా దగ్గరికి రండి. మీ కష్టాలు నివారింపబడతాయి. మీలో మీరే నివారించుకోగలిగితే ఇంకా మంచిది. అందరూ కల్సిమెల్సి ఉండటం, అందరి కష్టనష్టాలలో పాలుపంచుకోవటం తప్పని సరిగా చేసుకోండి. కానీ ఒక పనిలో కలవకండి. ఇతరుల మీద చాడీలు చెప్పటం... నాకివంటే పరమ అసహ్యం. గురూజీ ఇలాంటి మాటలు ఎవరు చెప్పినా వినేవారుకారు. ఒక్కొక్కసారి కొన్ని ఉత్తరాలు వస్తే- ఈ ఉత్తరం వచ్చింది. మీకు వినిపించేదా? అనేదాన్ని. 'ఆ ఏముంది- ఇలా ఇవ్వు - అని తీసుకుని చెత్తబుట్టలో పారేసేవారు'. ఆయన ఇటువంటి ఉత్తరాలకి ఏవిధమైన ప్రాముఖ్యతను ఇచ్చేవారుకాదు? అది కార్యకర్తల ఉత్తరమైనా కావచ్చు, లేదా ఇతర శాఖలనుంచి పోటీల గురించి కానీ, ఒకరి కొకరు చిన్న చూపు చూసే ఉత్తరమైనా కావచ్చు. పని చెయ్యటానికి

పోటీ ఉండాలి. ఎలాంటి పోటీ ఉండాలి? ఆలస్య ప్రమాదాలలో కాదు? నిద్రపోవటానికి కాదు. కానీ గురుదేవులు చెప్పేవారే అలాంటి పోటీ కావాలి. ఆయన ఇలా అనేవారు, 8 గంటలు నౌకరు పని చేస్తాడు, 12 గంటలు స్వయం సేవకుడు పని చేసాడు, ప్రొప్రైటర్ 16 గంటలు పని చేస్తాడు, మీరెవరు? అలాంటి పోటీ కావాలి.  ఇక్కడ కూర్చున్న వారందరూ ప్రొప్రైటర్‌లే. ప్రతి ఒక్కరూ ప్రొప్రైటర్‌లే.  ఎక్కువ తక్కువలు లేవిక్కడ. ముందు వచ్చిన కొంత మందికి కొంత అనుభవముంటుంది. ఈ అనుభవం ద్వారా పనులుకూడా మనమే చేసుకోవాలికదా! ప్రతి ఒక్కరిని పిలుస్తూ కూర్చోం కదా?

మనం ఒక దిశ నిర్దేశక బృందాన్ని తయారు చేసుకోవాలి. అది సంచాలన చేస్తుంది. మీరేం చెయ్యాలో తెలుపుతుంది. భావనాత్మకంగా నాకు డబ్బు లేని వాడైనా, ఉన్న వాడైనా, చిన్న వాడైనా, పెద్దవాడైనా అందరూ సమానమే. తల్లి యొక్క మమత తన సంతానంలో వాడు ప్రొఫెసర్ అయినా, రిక్షావాడైనా ఒక్కలాగే ఉంటుంది. తల్లి ప్రేమలో ఏ ఒక్కరి మీదా విశేషమైన ప్రేమాభిమానాలు ఉండవు. ఉంటే ఇంక ఆమె తల్లి ఎలా అవుతుంది? నిజమే. కొంతమంది తరచూ వస్తూంటారు. కొంత మందిని తరచూ పిలుస్తూంటాం. పని కొరకు పిలిపించుట తప్పదు కదా! తప్పని సరిగా పిలవాల్సిందే కదా! పిలిచి పనులు చెప్పాల్సిందే కదా! 500 మంది ఉన్నారు. ఒక్కొక్కరిని పిలుచుకుంటూ ఎలా కూర్చునేది? ఇంకా నాకు పనులుంటాయి కదా ! ఎవరేపని చేస్తారో వారితో ఆ పనే కదా చేయిస్తాము. ఉత్తరాల ద్వారా సంబంధమున్న వారైనా అవుట్ పుట్ ఉంటేనే నాకు సంతోషం. బాధ్యత ఏమీ లేకుండా ఉంటే ఎలా? రెండు ఉత్తరాలు వ్రాసానంటే అది మీకూ నాకూ కూడా సిగ్గుచేటే. మిషన్ ద్వారా పోషింపబడుతూ, మిషన్ మీద భారమంతా వేస్తూ ఒక గంట కూడా పని చేయకుండా ఉంటే  ఎలా? ఈ విధమైన నీచ, పనికిరాని ప్రవృత్తి వదులుకోవాలి. ఉత్సాహం తెచ్చుకోవాలి.





## తప్పులు తెలుసుకొని పూర్ణులవ్వండి

నాయనాలారా! ఇంత వరకు మీలో కొన్ని లోపాలుండి ఉండవచ్చు. కానీ రాబోయే కాలంలో ఇంకవి ఉండకూడదు. చాలా గురుతర బాధ్యతలని చేపట్టవలసి ఉన్నది. ఎన్ని బాధ్యతలో. లెక్కలేనన్ని. వ్రాయటం చేతనైన వారు ఇక మీ ప్రతిభ చూపించండి. పని, భావనలు అన్ని రకాలుగా కార్యక్రమాలు చేపట్టండి. ఎంత బావుంటుందో? నాయనలారా! గురుదేవులు రోజుకి  మూడు , నాలుగు వ్యాసాలు వ్రాసేవారు. సాధారణంగ ఆయనకి ఏమీ అయ్యేదికాదు. ఒకసారి ఆయన కాలికి దెబ్బ తగిలింది. ఏమయ్యింది అంటే - ఒకసారి వరండాలోకి కోతులు వచ్చాయి. వాటిని పారద్రోలటంలో ఆయన కాలు మడత పడింది. కాలు వాచింది. సెప్టిక్ అయ్యింది. జ్వరం కూడా వచ్చింది. అక్కడ మూంజ్‌తో చేసిన చాపలుండేవి. కొంచెం లావుగా ఉండేవి. ఈయన దానిమీద కూర్చుని వ్రాసేవారు. దానిలో ఒక గుంట ఏర్పడింది. ఎందువల్లన? కూర్చుని కూర్చుని వ్రాస్తూ ఉండటం వల్ల. ఆయనలా ఎంతసేపు వ్రాసే వారంటే నాకు ఆశ్చర్యమేసేది. ఆయనకి శరీర స్మృతి ఉండేది కాదు. అంత పని చేసేవారాయన. మీరాయన శిష్యులు. ఆయన పుత్రులు, పుత్రికలు, నా పిల్లలు. మీలో కూడా అలాంటి చేతనత్వమే జాగృతం కావాలి. గురుదేవుల ఆశీస్సులు మీకు పరిపూర్ణంగా లభిస్తాయి.

నా మమత కూడా మీకు నిరంతరం లభిస్తుంది. కానీ అల్లరి చేస్తే, గందరగోళం చేస్తే నాకు కోపం కూడా వస్తుంది. కటు సంభాషణ వలన కోపం కాక ఇంకేం వస్తుంది? కాదండి, తేలులాగా కాటు వేయకుండా ఉండలేం. వద్దమ్మా! నాలిక మీద తేనె పూసుకోండి. ఎప్పుడో వచ్చినా కూడా మీ అహంకారాలు చూపిస్తారు. బాసిజం చూపిస్తారు. ఇక్కడెవరూ బాసిజం చూపించవద్దు. ఇక్కడ నమ్రతగా ఉండాలి. నమ్రత చాలా గొప్పది. గురుదేవులు చాలా నమ్రతగా ఉండేవారు.

నేను - ఈ చేతులతో మీ అందరి అంట్లు కడుగుతూ, బట్టలు ఉతుకుతూ, ఆరేస్తూ దశాబ్దాలు గడిచాయి. నా పాత కార్యకర్తలకి తెలుసు. నేను పిల్లల(కార్యకర్తల)కి ఎలా సేవ చేశానో. ఇప్పుడు కదా! ఇంత సుదూర యాత్ర చెయ్యగలిగాను. మీకేం తెలుసు? గురుదేవులు పరిజనులను తమతోపాటు భుజముల మీద చేతులు వేసి-- పద, యమునా నది ఒడ్డున కూర్చుందాం అని తీసుకువెళ్ళే వారు. వారి భుజం మీద కండువా ఉండేది. అది నేల మీద వేసి వారిని కూర్చోమనే వారు. ఇదే ఆత్మీయతా అంటే. కలిసి పోవుట అంటే అంతే తప్ప వేదిక మీద కూర్చోవటం కాదు. వారెవరు? ఓహో! ఓహోహో! ఈయన చాలా గొప్పాయన. ఈయన గొప్ప మహంత్. పీఠాధిపతి....ఓహోహో! ఓహోహో! వీరి మాటలు వినండి. ఓహోహో! ఓహోహో! సరే నాయనా! నీవు నీ మాటలు వినుకుంటావో, గురూజీ మాటలు వింటావో. నాయనా! నువ్వెప్పుడూ కూడా గురుదేవుల మాటలే విను. గురుదేవుల మాటలు వినేవాడెప్పుడూ నమ్రతగా ఉంటాడు. వాడు అందరితోనూ కల్సి పోతూంటాడు. ఇంత వరకు ఆచరించని వారెవరైనా ఉంటే గురుదేవుల జీవితంలోని ఈ భాగాన్ని అనుకరించండి. ఎవరు దీనిని పాటించగలరో వారికి నా మెప్పులూ, అనంతమైన ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉంటాయి.

### అందరికీ ప్రేమను పంచు - ఆత్మీయతనందించు

అందరిని ఆత్మవత్‌గా భావించండి. మీకంటే చిన్న వారిని ప్రేమించండి. మీ కంటే పెద్ద వారిని గౌరవించండి. ఎవరికి ఇక గురుదేవుల పార్థివ శరీరంతో ఇక్కడ లేరనే భావన రానివ్వకండి. ఇక్కడ కొందరు నిర్జీవులున్నారనేటట్టు ప్రవర్తించకండి. వీరిలో జీవం లేదనే భావన రానివ్వకండి. అందరికి గురుదేవుల వలె ప్రేమను, ఆత్మీయతను పంచండి. నేను చాలా సార్లు నా దగ్గరున్న పిల్లలని విసుక్కుంటూ ఉంటాను. క్రిందనున్న వాళ్ళ విషయం నాకు తెలియదుకానీ





పైన నా దగ్గరున్న ఇద్దరి ముగ్గురు పిల్లలను చాలా కోపగించుకుంటాను. ఏమి చెయ్యను? అది నా స్వభావం కాకపోయినా అలా చెయ్యవల్సి వస్తోంది. ఎందుకంటే నా దగ్గరకు పంపించే వారిని గొర్రెలు, మేకలు వలె పంపుతారు. అది తప్పు. గౌరవంగా మర్యాదగా వారిని నా దగ్గరికి తోడ్కొని రండి. తొందర పెట్టండి కానీ మాట తియ్యగా ఉండాలి. అప్పుడేమౌతుంది? మిమ్మలందరూ గౌరవిస్తారు. ప్రేమిస్తారు, పొగుడుతారు. నాలుక మీద రెండు రకాల మాధుర్యం ఉంటుంది, ఒకటి ప్రకృతి ఇచ్చినది, స్వాభావికమైనది. రెండవది కాకా పట్టే వాక్చతురత. కాకా అనేది స్వార్ధపరమైనది మరియు హేయమైనది. నీ లేమిని చూపిస్తుంది. మనం లేనివారం కాకూడదు. అహంకరించకూడదు. మిషన్ మీ ద్వారా, మీ భుజ స్కంధాల మీద నడుస్తుంది కనుక మీరందరూ (కార్యకర్తలందరూ) గురుదేవుల ఫోటో కాపీగా మారాలి. మీరందరూ గురుదేవుల పిల్లలు. మరి మీ స్వభావం గురూజీలాగే ఉండాలి. దీనర్థం గురూజీ 'మహంత్'అని కాదు. గురుదేవులెప్పుడూ నేను మహంత్ నని చెప్పుకొనలేదు. అనాటి మన పాత పరిజనులను అడగండి. వారందరూ ఒకటే అంటారు, గురుదేవులు మమ్మల్ని ప్రేమించినంతగా ఇతరులెవ్వరూ మమ్మల్ని ప్రేమించలేదు. గురుదేవులందరినీ ఒకే దృష్టితో చూసేవారు. అందరికీ ఒకేలాగ పని అప్పచెప్పేవారు. కానీ కాస్త వయస్సు వచ్చాక విస్సుక్కునే వారు తప్ప వారికి మనసులో ఎవరిమీద కోపం లేదు. ఆఖరికి వారిని ద్వేషించే వారికి కూడా మేలే చేసేవారు. ఆయనెప్పుడూ 'నాతో వీళ్ళిలా ప్రవర్తించారు కనుక వీరిపై నేను పగతీర్చుకోవాలి' అని అనలేదు. అందరి పట్ల ప్రేమతోనే వ్యవహరించేవారు. ఎన్నడో కానీ విసుక్కోలేదు. కేవలం తను పని చేసే వేగాన్ని పెంచారు. తమ సమయాన్ని వృథా చేసుకోకుండా శ్రేష్టమైన ఆలోచనలతో నియామకం చేసేవారు. వాడెలాగు కుళ్ళుతున్నాడు. వాడితోపాటు మనమెందుకు కుళ్ళాలి? మనకి మిషన్‌ను నడిపేబాధ్యతుంది, మనలో ప్రఖరత

ఉండాలి. తీవ్రత ఉండాలి. నమ్రత ఉండాలి. బలం ఉండాలి. సాహసమూ ఉండాలి.

నాయనలారా! మీరు అందువల్ల పిరికి వాళ్ళుగా మారకూడదు. ఎవరైనా వచ్చేసి ఏవైనా చేస్తే మేము సాధుసంతులం కనుక వారు ఇటునుంచి ఒక దెబ్బా అటునుంచి ఒక దెబ్బా వేస్తే, సహించి ఊరుకోకూడదు. ఇటువంటి బలహీనులైన మహాత్ములుగా మీరు మారకండి. నేను చాలా సార్లు చెప్పాను మీరు లాఠీని ఉపయోగించుకోగలగాలి. ఇది పురుషార్థమునకు ప్రతీక. అన్ని ఆశ్రమాల కళ్ళు మనమీదే ఉన్నాయి. అందరికీ ఇక్కడ ఉన్నది శవాలుకాదు, ప్రాణవంతులున్నారని అనిపించాలి. మొన్నెవరో అంటున్నారు ' మందిరానికెళ్ళాం, అక్కడ గంట ఎవరో తీసికెళ్ళారుట. అక్కడెవరుంటున్నారు? ఖచ్చితంగా నిర్జీవులే ఉంటున్నారు. వారికి మేమిక్కడ ఉంటున్నాము. ఇక్కడ సామానులని ఎవరో ఎత్తుకుపోతున్నారనే ధ్యాసకూడా లేదు. నాయనా! మన దగ్గరందరూ ప్రాణవంతులే ఉండాలి తప్ప నిర్జీవులు ఉండరాదు.

### రెండు మహత్తరమైన సంకల్పాలు

సరే! ఇంకొక విషయం మాట్లాడుకుందాం. ఇది చాలా పెద్ద విషయం. ఆ రోజు నేను మీతో రెండు సంకల్పాల గురించి చెప్పాను గదా! అవునా, కాదా? నేను తిరిగి వాటినే చెపుతున్నాను. మనం రెండు సంకల్పాలు తీసుకున్నాం. నా ఉద్దేశ్యం వాటిని పూర్తి చేయటానికి ఆయన సహాయం చేస్తారు. అప్పుడే అవి పూర్తి అవుతాయి కూడా. నా మనస్సు ఏంమంటుందంటే ఆయన తప్పక సహాయ పడతారని. ఎందుకంటే ఆయన అనుకున్న ప్రతి పనీ పూర్తైనట్లే ఈ రెండు సంకల్పాలు కూడా పూర్తవుతాయి. నేనారోజు చెప్పాను ఒక భవ్యమైన శ్రద్ధాంజలీ సమారోహం చేసుకుంటామని. దాని కొరకు మీ కాళ్ళలో వేగం పెరగాలి. మీ





ధైర్య సాహసాలు రెట్టింపవ్వాలి. చూడు నాయనా! నాకు ధైర్యం సన్నగిల్లలేదు. అప్పుడప్పుడు కళ్ళలో నీరు వస్తుంది, కానీ ఆపుకుంటున్నాను. ఇవాళ ఒక పాట పాడుతున్నప్పుడు నన్ను నేను ఆపుకోలేకపోయాను. లోలోపలే కన్నీరు కారుస్తున్నాను. ఎదుటి వారికి మాతాజీ కన్నులలో కన్నీరున్నట్లే తెలీదు. ఏం చేస్తాం నాయనా! 50 సంవత్సరాలు ఎవరితో జీవించానో వారినెలా మరువగలను? ఉహూ! వారిని మరువలేను. అయినా నేను లోపలనుంచి ఎంత ధైర్యంగా, కఠోరంగా ఉండగలనంటే ఈ కన్నీళ్ళను మరచిపోతాను. ఈ కన్నీళ్ళు తుడిచి వేసుకుంటాను. వారి ఉద్దేశ్యం ఏదైతే ఉన్నదో, లక్ష్యమేదైతే ఉన్నదో దాని గురించి మనమిప్పుడు ప్రాణమిచ్చైనా పని చెయ్యాలి. ఈ భూమిలోనే ఆయన కలిసిపోయారు. ఇందులోనే నేనూ కల్సిపోవాలని ఉంది. మీక్కూడా ఇదే లక్ష్యం కావాలి. ఇంక ఇక్కడికి శాంతికుంజ్‌కి వచ్చేశాక కోరికలు కోరకూడదు. అంటే మన మర్యాద పోకూడదు. మనసులో ఏదో ఉంచుకుని శరీరం ఇంకోలాగ ఉండకూడదు. మనసులో ఉన్న దానినే శరీరం ఆచరించాలి. మనసుని పరిశుద్ధం చేసుకోండి. అప్పుడే మీ భావనలూ, సమర్పణా శుద్ధమౌతాయి. ఇంతవరకూ మీ సమర్పణ బానే ఉంది. ముందు ముందు ఏమౌతుందో. నాయనా ఇక ముందుకూడా మీరందరూ ఇలాగే ఉండండి. శుద్ధమైన భావనలతో, పవిత్రమైన సమర్పణతో.

ఇంక 3 నెలలే మిగిలి పోయాయి. 3 నెలలంటే ఎంత? చాలా తక్కువ. మీరందరూ రాత్రీ పగలూ పని చెయ్యాల్సి వస్తుంది. రాత్రి పగలు ఏకం చేసినప్పుడే మనం పని పూర్తి చెయ్యగలుగుతాం. హాయిగా పడుకుంటే పనులు జరుగుతాయా? జరగవు నాయనా. చిన్నచిన్న పనులకే ఎంతో సమయం పడుతున్నది. ఈ యజ్ఞాలయినాయికదా? ఇవి ఎంతమంది రాత్రనకా, పగలనకా పని చేస్తే సఫలమైనాయి? కానీ అవేమి పెద్ద పనులు కావు. కానీ ఈ పనో? ఎంత

విశాలమైనదో! అంతరాష్ట్రీయ స్థాయిలో జరగవల్సిన పని ఇది. అంతరాష్ట్రీయ పని అంత సులభంగా జరుగుతుందా ఏంటి? రెండు సంకల్పాలు. ఒకటి- స్మారకం కట్టాలని. అదంత సులభంగా అవ్వదు కదా! అయినా నేను దానిని చూసుకుంటాను. అనుకున్న ఈ శ్రద్ధాంజలి కార్యక్రమం కొరకు మీ మనస్సులూ, శరీరాలను కూడా సంపూర్ణ సమర్పణ చేయవలెను. దాని కొరకు మీ భావనలూ, ధైర్య సాహసాలు సంపూర్ణంగా సమర్పణ చేయ్యాలి. భావనలు లేకుండా ఏ పనీ అవ్వదు. ఇది లేకుండా మనం భగవంతునికూడా పూజించలేం. చేతిలో మాల ఉండవచ్చుకాక. కానీ మన బుద్ధి ఇంకొకవైపు ఉంటే? ఎందుకుంటుంది? ఎందుకంటే భగవంతుడి మీద మనకుండాల్సిన ఉదాత్త భావాలు, సమర్పణా కరుణా లేనే లేవు. ఇంక మనం భగవంతుడిని ఎలా పూజించగలం? ఈ విధంగా మనం భగవంతుడు చెప్పిన మార్గంలో నడవగలమా! భగవంతుడు చెప్పిన మార్గంలో నడవకపోతే మనం దారి తప్పుతాం. దారి తప్పితే బాధ్యతలను వదిలి పారిపోయే మానసిక స్థితికి చేరుకుంటాం. ఉపాసన, సాధనా, ఆరాధనలు ఒకదానికొకటి పూరకములు.

## మూడు యోగాలు జీవితంలో అనివార్యమే

ఉపాసన అనగా భగవంతుని సమీపంలో కూర్చుని ఉండుట. ఆయనతో కలిసిపోవుట. అనుభూతి చెందుట. కరుణ ఆవిర్భవించుట. దయ ఏర్పడుట. ఇవన్నీ ఏమిటి? ఇవన్నీ భక్తి యొక్క స్వరూపాలే. పరిశుద్ధ మనస్సు కలవారికి దయ, కరుణ, సంవేదనలు ఉన్నవారు చాలా ఉన్నత స్థితికి ఎదుగుతారు. ఏవిధంగా? వాల్మీకివలె. ఒక పక్షి జంట బాధతో విల విల లాడటం చూశాడు. ఆయనలోని కరుణ పెల్లుబికింది. సంత్ తులసీ దాస్‌కి కూడా అలానే కరుణ బహిర్గతమైనది. ఇటువంటి వ్యక్తి జన కళ్యాణం కోసం సమర్పితుడౌతాడు.





తన జీవితాన్ని ధన్యం చేసుకుంటాడు.

సాధన అనగా తన జీవితంలో చాలా పైకి ఎదుగుట. సాధకుడు జన సేవలో నిమగ్నమౌతాడు. జన సేవ మన ముఖ్య సేవ. దాని కొరకే గురుదేవులు జన్మించారు. జీవితాంతం ఆయన చేసిందదేకదా! ఆయన చేసినంత ఉపాసన, పెన్నుతోనూ తక్కువ చెయ్యలేదు. అంతకంటే తక్కువ సమాజానికి చెయ్యలేదు. తల్లి గాయత్రీ దేవి మీద ఎంత శ్రద్ధ ఉండేదో, అంతకంటే ఎక్కువ రచనల మీద ఉండేది. అంతకంటే ఎక్కువ సమాజ సేవ కొరకు ఉండేది. ఆయనకు సమాజాన్ని చాలా ఎత్తుకు తీసుకుని వెళ్ళాలని ఉండేది. వారు సమాజానికి, దేశానికి చాలా ఉన్నతమైన నాగరికతనివ్వాలని అనుకున్నారు. ఇదే వారి ఉద్దేశ్యం. వారి జీవితమంతా దీనికొరకే వెచ్చించబడింది. ఇదేమిటి? ఇదే సాధనంటే.

ఆరాధన అనగా సమాజ సేవ. ఈ మూడూ ఒకదానికొకటి పూరకాలు. మనం నిత్యమూ ఉపాసన చేసి తీరాల్సిందే. మన కార్యకర్తలు రోజూ అరగంట ఉపాసన చేసి తీరాల్సిందే. నేను రోజంతా మీరు మాల తీసుకుని కూర్చోమనను. కూర్చుంటే పనులెవరు చేస్తారు? కానీ అందులో పూర్తిగా లీనమైపో. పూర్తి ఆనందానుభూతిని చెందు. మన అఖండ జ్యోతి కార్యాలయంలో ఒక చిత్రపటమున్నది. అది ఇప్పుడూ ఉంది. గురూజీ దానిముందు ఉపాసనకి కూర్చుంటే ఆరు గంటలు ఎప్పుడు గడిచిపోయేవో తెలిసేదికాదు. దాని తరువాత రోజంతా పని చేసేవారు. ఆరుగంటల ఉపాసన మీకు అక్కర్లేదుకానీ అరగంట కూర్చుంటే చాలు. భోజనానికి ముందు అరగంట నిత్యమూ ఉపాసన చేసుకోండి. ఆ తరువాత మీజీవితాన్ని శోధన చేసుకోండి. ఎక్కడెక్కడ లోట్లున్నాయో గమనించుకోండి. వాటినెలాగ సవరించుకోవాలో ప్రణాళిక

వేసుకొని సవరించుకోండి.

నాయనా! ఏ వ్యక్తికీ తన తప్పులు కనిపించవు. ఏరోజు మన తప్పులు మనకి కనిపిస్తాయో ఆరోజు ఆ వ్యక్తి ఎంత ఎదిగిపోతాడో గదా! మనకి ఇతరుల లోట్లు కనిపిస్తాయి.

ఫలాని వారిలో ఆలోటున్నది, ఫలానా వారిలో ఈ లోటున్నది అని అనటమే తప్ప మనలో ఎన్ని లోటు పాట్లున్నాయో మనకి తెలీదు. మనలోని ప్రతి కార్యకర్త తనలోని లోట్లు వెతికి వెతికి బహిర్గతం చేసుకోవాలి. ఇతరులని అడగండి, అన్నా, ఇవాళ నాతో ఏవిధమైనా దుర్యవహారం జరగలేదు కదా! నాలో ఏ కటుత్వమూ రాలేదు కదా! ఇతరులు నీ లోపాలని తెలిపినప్పుడు అతనిని విసుక్కోకు. అభినందించు. కోపగించుకోకు. ఎవరో ఒకరు నా తప్పు చెపుతున్నారు కదా అని ఆనందించు. వారిని నీలోపాలని తెలియ చెయ్యమని ప్రార్థించు. గురూజీలోని గొప్ప గుణం ఏంటటే వారు ఆర్య సమాజీకులు లేక వేరే ఇతర సంస్థకి చెందినవారైనా తమలోని లోపాలను తెలియచెయ్యటానికి పూర్తి స్వేచ్ఛనిచ్చారు. గురూజీ ఏమనేవారంటే అప్పుడే కదా మనలోపాలు మనకు తెలిసేది. అప్పుడే కదా మనలోని లోపాలను సరి చేసేసుకోగలం. ఆయన అయిదు సంవత్సరముల పిల్లవాడైనా సరే వాడు చెప్పింది సరైనదనిపిస్తే తప్పుని సరిగా ఆ పిల్లవాని మాటలు వినేవారు. అంతేతప్ప నేనింత పెద్ద వాడిని ఇంత చిన్న పిల్లవాడి మాటలు నేనెలా వింటాననే వారుకాదు. వారందరి మాటా వినేవారు.

## సిద్ధాంతముల ప్రభావము పడుతుంది

నాయనా! మీరు జీవితంలో చిన్న వారుగా ఉన్నప్పటికి ఒక సిద్ధాంతమును మీ జీవితంలో దింపుకుంటే దాని ప్రభావము మీమీద చాలా అద్భుతంగా





పనిచేస్తుంది. గాంధీజీ చిన్నవారే. చాలా చిన్న వారే కానీ ఆయన ప్రభావం ఎంత బలంగా ఉంటుంది? మొదట్లో ఒక సాధారణ క్లైంట్ గాంధీజీగారి పై పట్టుకుని నువ్వు వాదించలేకపోతే, నాడబ్బులు తిరిగి ఇచ్చెయ్యి అని నిలదీయగలిగాడు. కానీ తరువాత ఏం జరిగింది? పెద్దపెద్ద వ్యక్తులుకూడా ఆయన ముందు తలదించి నడిచేవారు. ఆయన ఒకే మాటపై ప్రజలు ఇల్లు వదిలివచ్చేసేవారు. ఉరికంబాలపై వ్రేలాడారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని తేవడానికి కటిబద్ధులైనారు. ప్రభావం ఎప్పుడు పడుతుంది? మన జీవితం దానికనుణ్యంగా మార్చుకున్నప్పుడు ఆ ప్రభావం మనపై పడుతుంది. ఆప్రభావం పడుతుందా! అవును నాయనా! తప్పక పడుతుంది. నేను కోరేదేమిటంటే నా ప్రతి కార్యకర్త ఆవిధంగా తయారవుతూ, రాటుదేలుతూ, సరిచేసుకుంటూ, ముందుకు వెళ్ళిపోతూ ఉండాలి. మీరింతమంది కూర్చున్నారు. దాదాపు హాలు మొత్తం నిండారు. దాదాపు 300-350 మందున్నారు. కొంచెం ఎక్కువా తక్కువగా ఉంటారు. ఇంతమంది ఇక్కడనుంచి మెట్ల వరకు కూర్చున్నారు. మన దగ్గిర ఇంత పెద్ద సైన్యముంది?

నాయనా! మనము చాలా సౌభాగ్యవంతులం. మనవద్ద ఇంతమంది కార్యకర్తలున్నారు. మిగతావారి దగ్గిర ఎక్కడున్నారు? ఇద్దరిద్దరూ, ఐదుగురైదుగు రున్నారు. అయినా వారు ఎంత పని చేస్తున్నారు? మనం ఎక్కడ నుంచి ఎక్కడ వరకూ ఎగురుతామో చూస్తూ ఉండండి. రాబోయే రోజులలో మనము ప్రపంచాన్ని కుదిపి పారేస్తాం. మనం మన సాహసాన్ని అలాగే ఉంచుకోవాలి. అప్పుడు మరి మనం మొత్తం ప్రపంచాన్నే మధించి వేయవచ్చు. ఎవరు చేస్తారీ సాహసం? మీరే చేస్తారు. మీ సాహసమే ఈ పని చేయిస్తుంది మరి. నాయనా! నేను శక్తినిస్తాను. ముందు ముందుకు వెళ్ళటమే

మీపని. మీ వీపుపై నేను చేయి ఉంచుతాను. ఇందులో రెండు అభిప్రాయములు ఏమీ లేవు. నేను మిమ్మల్ని ఇదే విధంగా నా హృదయానికి హత్తుకునే ఉంటాను. మీకేవిధమైన లోటూ రానివ్వను. నేను మిమ్మల్ని సంభాళించుకుంటూ వస్తున్నాను. చాలా రోజులుగా వారీపని నా చేతులలోకిచ్చారు. మరిప్పుడు నేను అడుగు వెనక్కి వేస్తానా! లేదు, ఎటువంటి పరిస్థితులు ఎదురైనా సరే, మరిప్పుడు ఈ అడుగులు ముందు ముందుకే వెడతాయి. పరిస్థితులు అంతబాగా లేకుండా ఏమీలేవు.

గురూజీ తరువాత ఏం జరుగుతుంది? అని గనుక మీరు అడిగనట్లైతే గురుదేవుల శరీరం ఎలాగూ వెళ్ళిపోయింది. కానీ ఆయన ఆత్మ ఇక్కడే విరాజమానమై ఉంది. నా దగ్గిర కూడా ఉంది. మీ సమీపంలో ఉంది. మరియు మొత్తం శాంతికుంజ్ అంతటా వ్యాపించి ఉంది. మీరు ముందెలా ఉండేవారో ఇప్పుడూ అలాగే ఉండండి. అయితే 'మాతాజీ ! మరి మీరు లేకపోతే మా పరిస్థితి ఏమిటి'? నాయనా! మీకు నా వాగ్దానము ఏమిటంటే -మీకు ఏవిధమైన ఆటంకమూ కలుగదు. ఆటంకం కేవలం మీ సంకీర్ణతకే కలుగుతుంది. సంకుచితంగా మీరుంటారు. పిరికివారుగా మీరుంటారు. బలహీన హృదయులుగా మీరుంటారు. మరియూ మీరు మొదట సంకల్పం తీసుకున్నారు. ఆ సంకల్పాన్ని అతిక్రమించినట్లైతే ఎటూ కాకుండా పోతారు. మీరీ మట్టిలో కలిసిపోతారు. ఇందులోనే ఉంటారు. ఇందులోనే మరణిస్తారు. ఈ విధంగా మీ మనో బలమును కూడదీసుకోండి. నాయనా! మీ కొరకు గురుదేవులు మీ పాలనా, పోషణకి కావల్సినదంతా ఇచ్చి వెళ్ళారు.

**అడుక్కుతినే వారిగా మారకండి, దేవతలుగా మారండి**

నాయనా! మా యొక్క ఏ ఒక్క కార్యకర్తా అడుక్కుతినేవారు కారు. మా





కార్యకర్తలు త్యాగమూర్తులు మరియు తపస్వీల జాబితాలోకొస్తారు. అడుక్కుతినే వారి జాబితాలోకి రారు. మా పిల్లలను అడుక్కుతినేవారిగా చూసేవారంటే నాకు అసహ్యం. మా పిల్లలు చిన్న చిన్న బహుమానాలకే తమ మనోబలం పోగొట్టు కొనుట కూడా నాకిష్టం ఉండదు. ఇటువంటి మనోభూమిని ధిక్కరిస్తున్నాను. అటువంటి వ్యక్తులని ధిక్కరిస్నున్నాను. కొద్దిరోజుల క్రితం లండన్‌లోని ఒక మహిళ నా వద్దకు వచ్చింది. మాతాజీ నేను కొన్ని వస్తువులు ఇక్కడందరికీ పంచనా అని అడిగింది. నేను చెప్పాను - తల్లీ నీకు నమస్కారం. మా పిల్లల మానసిక స్థితిని చెడగొట్టవద్దు. ఏదైనా ఇవ్వదలచుకుంటే మా పిల్లలకి నేనే ఇస్తాను. నేను సాదా జీవితమే వారికి నేర్పాను. నా పిల్లలు అడుక్కునేవారు కారు. మా దగ్గరుంటే పెడతాము లేదా ఉప్పు, చెపాతీ పెడతాము. మాకు మీ కూరలు, మీ శ్రేష్టమైన మిఠాయిలూ అఖ్ఖర్లేదు. నీవు వీటిని తీసుకుని వెళ్ళి ఎక్కడ కుష్టు రోగులుంటారో అక్కడిచ్చుకో. వీటిని రోగులకూ, అడుక్కునే వారికే ఇచ్చుకో.

కొన్ని ఆశ్రమాలలో ఇదే విధంగా జరుగుతుంది. అక్కడికెవరైనా శేఠ్ వస్తే ఎంతోకొంత పంచి పెడతాడు. మిఠాయిచూసి కుక్క ఎలా ఎగబడుతుందో అలా జనం వారివెంట తిరుగుతూ వారికి జయధ్వానాలు కొడుతూ ఉంటారు. అందుకే ఆమెతో ఇలా అన్నాను 'లేదమ్మా! నువ్వటువంటి ఏదో ఒక ఆశ్రమంలో ఇచ్చిరా. కానీ ఇక్కడ నీవు మా పిల్లలను చెడగొట్టటానికి మాత్రం రావద్దు. ఇక్కడ మా పిల్లల మనోబలం చెడగొట్టవద్దు. నా బిడ్డలైన మీరు స్వార్ధ పరత్వములో, మోహములోనూ ఎప్పుడూ పడవద్దు. నాయనా చాలాసార్లు మన మనోభూమి విచలితం అవుతూ ఉంటుంది. కానీ సంభాళించుకొండి, విచలితం కానివ్వవద్దు. చాలాసార్లు మనసులో అటువంటి వస్తువులని చూసి

ఆకర్షణ కలుగుతుంది. మీరలా కానివ్వకండి. లేదంటే మనం ఇతరుల దృష్టిలో చులకనైపోతాము. భగవంతుడు మనకిచ్చిన దానిలోనే మనం సంతోషం వ్యక్తం చేసుకుందాం. నాయనా మీరీ పద్ధతిలోనే ఉండండి.

## సూక్ష్మ సత్తాయే నిరంతర మార్గ దర్శనం చేస్తుంది

రాబోయే సమయములో ఇంకా మూడు నెలలున్నాయి. ఇక మీ భావములో పురుషార్థములలో ఇప్పుడు మాతాజీకి ఎటువంటి ఉల్లాసము ఉందో అంత ఉల్లాసము, ఉత్సాహము రావాలి. గురూజీ ఎక్కడికి వెళ్ళారు? ఎక్కడికీ వెళ్ళలేదు. మనలోనే ఉన్నారు. శరీరముతో ఉన్నప్పుడు మాత్రము నువ్వు వెళ్ళి ఎప్పుడు కలిశావో చెప్పు కొంచం. ఎవరూ కలిసే వారుకారు. దూరం నుంచి దర్శనం మాత్రమే అయ్యేది. మూడు సంవత్సరములనుంచీ దూరం నుండి కూడా దర్శనం దుర్లభమైంది. మరి మీరు శరీరానికి ఎందుకంత విలువిస్తారు? శరీరానికి విలువివ్వము. ఆయన చేతనత్వానికే విలువిస్తాం. అదే నా శరీరంలోని అణువణువున నిండి ఉంది. అదే మీకు కూడా మార్గదర్శనం చేస్తుంది. ముందుకు నడిపించేందుకు దారి చూపిస్తుంది. మీకు సాహసాన్ని ఇస్తుంది.

ఇదే మాట నేను మీకు ఈరోజు చెప్పాలనుకున్నాను. ఇంకా ఏం చెప్పాలంటే నన్ను చూడండి. ఎందుకంటే 15 రోజులు అయ్యింది. ఈ మధ్యలో గాయత్రీ జయంతినుంచీ నిన్న బుధవారం వరకు నన్ను నేను ఎంతలాగా నిభాయించుకున్నానో? కానీ విచలితురాలిని కాలేదు. కళ్ళలో నీరు తప్పక వచ్చింది. విహ్వలురాలిని కూడా అయ్యాను. కానీ ఏపనీ వదలలేదు. మాతాజీ మాట్లాడే స్థితిలో లేరని ఎవరూ అనకూడదు. నాయనా ఒక గంటనుంచీ చెపుతూనే ఉన్నాను. మామూలుగా 40, 50 నిముషాలు మాట్లాడుతూ





ఉంటాను. మరియు ఇప్పుడు కూడా ఒక గంట అవుతున్నది. 2 నుంచి 2.30 గంటల వరకు అక్కడ కూర్చుని అందరిని కలిసి మాట్లాడి వచ్చాను. కాస్త ఈపెద్ద వయస్సులో అయినా నన్ను కనిపెట్టుకుని ఉండండి. కొంచం ఆలోచించండి. నా శరీరానికి ఎటువంటి పరిస్థితి ఉంటుంది? ఇక్కడ ప్రతిరోజూ రద్దీ ఉంటూనే ఉంటుంది. మరి శరీరము నిస్త్రాణం అవుతుందా! లేదా! రానివ్వండి. కానీ నా మనసులో ధైర్యం ఉంది. ఇందులో రెండు అభిప్రాయములు లేవు. నేను వాగ్దానం చేశాను. అది మరి నేను నిలబెట్టి చూపిస్తాను.

నాయనా! మీరు గురువుగారికి ఏం వాగ్దానము చేశారో అది నిలబెట్టుకోండి. మీరుకూడా మీ సంకల్ప బలాన్ని సరి చేసుకోండి. మరియు ఆలోచనను, చరిత్రను కూడా సరిచేసుకోండి. చెడు ఆలోచనలు వస్తూంటే వాటిని సరిచేసుకోండి. మా పిల్లలందరూ నాకు ప్రియులే. నేను ఎవరినీ తొలగించాలి అని అనుకోలేదు. కానీ గడబిడ జరిగితే మాత్రం ఆ కుళ్ళిన టమాటాను మేము విసిరివేస్తాము. ఇందులో రెండు అభిప్రాయములు లేవు. వారు మాకు ఎంత విరోధులైపోయినా పర్వాలేదు. మాకు దానిచింత ఎంత మాత్రమూ లేదు. ఆయనచే నిర్మించబడిన ఈ వంశమును ఇంకా విస్తరింపచేసి సమర్ధ వంతముగా మరియు విశ్వవ్యాప్తము గావించాలి. దీనిని విశ్వ విస్తారము చేయాలి. ఈ విశ్వ విసార్తములో మీ పాత్రలు ఏమేమిటో నిర్ణయించుకోండి, దానికొరకు మీరు తయారవ్వండి. ఇంతే, ఈ మాటలే నేను చెప్పదలచుకున్నది. ఈ వాక్యములతో నేను నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

ఓం శాంతి.

## సంతానముల సంకల్పము : చరణములపై అనురక్తి కొరకై భావమయ కామన

అమ్మా! మీ సంతానముల సంకల్పాలే మా భావనల సజల ఉద్రేకము, మీ జ్ఞాపకములు ఘనీభవించిన వెంటనే వాటంతటవే కురుస్తాయి. మా అందరికి తనువు, మనస్సు ఇచ్చేది మీరే. మాలో ఏ ఒక్కరి జీవితములోనైనా ఏవైనా ఉపలబ్ధులు కనిపిస్తున్నాయి అంటే అవి అన్నీ మీ ఆశీర్వాద సుఫలితాలే. మీనుండి పొందిన అనుదానములను ఎంతో కొంత భాగము మీకు సమర్పించుటలో పెద్ద గొప్ప ఏమీ లేదు. ఈ సత్యము మనకందరికీ తెలుసు. కానీ మీ సేవ చేయాలనే కోరిక మనస్సు, అంతఃకరణములలో ఎంత బలంగా ఉందంటే మీ కొరకు సంకల్పించుకొనుటలో మమ్ము మేము ఆపుకునే పరిస్థితిలో లేము. ఈ సంకల్పము మీయొక్క కొంత ఋణమీనా తీర్చుకునేందుకు సరిపోదు. కాని ఈ విధముగా చేయుటలో మీ పిల్లలము అనే భావన, హృదయములో ప్రగాఢ ఆనందం, అనుభూతీని ఇస్తుంది. ఈ అనుభూతిని వ్యాఖ్యానించుటకు విశ్వము యొక్క అన్ని భాషల శబ్ద కోశములలోని పదాలన్ని కలిపినా చాలవు.

ఈ చిన్న జీవితములో కొంచం చూశాము, కొంచం విన్నాము. అందులో కొన్ని దృశ్యాలు మనస్సు యొక్క లోతులను స్పృశించాయి. అటువంటి ఒక దృశ్యము ఒక గ్రామీణ వాతావరణములో కనిపిస్తుంది. ఒక మాత పొయ్యిమీద వంట చేస్తూ ఉంటుంది. ఆమె నలుప్రక్కలా ఆడుతున్న పిల్లల మనసులో తమ తల్లిని ఆనంద పరచాలనే కోరిక ఉదయించింది. తల్లికి తెలుసు తన పిల్లలు ఏ విశేషమైన పనీ చేయలేనంత చిన్నవారని. కానీ ఆమె వారి మనసులు తృప్తిపరచటానికి వారిచేత పట్టకార, పాత్రలు, గ్లాసులు తెమ్మని చెప్పటంవంటి చిన్న చిన్న పనులు మరియు ఒక్కొక్కసారి చిన్న వస్తువులు ఇక్కడవి అక్కడ పెట్టడం వంటి పనులుకూడా చెప్తుంది. పిల్లలకు ఇటువంటి పనులు చెప్పటం





వలన మాత యొక్క శ్రమలో ఏవిధమైన తేడారాదు. ఆమె ఎంత చేయాలో అంతా చేస్కోవలసి వస్తుంది. అప్పుడప్పుడు పిల్లలు పడిపోయి అంతా గందరగోళం చేస్తే ఆమె పని ఇంకా పెరుగుతుందేకాని తగ్గదు. కానీ తమ తల్లి పట్ల వారి ప్రేమను చూపించుకోవటానికి పిల్లలు తమ చిన్న అడుగులతో నడుస్తూ చిన్నచిన్న చేతులతో తేలికైన వస్తువులు అమ్మకు ఇస్తారు. అప్పుడు ఆ తల్లి యొక్క సంతోషం వర్ణించడానికి ఏ లేఖకునికి, కవికికూడా మాటలు చాలవు. పిల్లల యొక్క ఈ ఆనందాన్ని చూసి తల్లికూడా పరమ ప్రసన్నురాలౌతుంది.

అమ్మా! మా అందరి సంకల్పములో నిండిన భావన అటువంటిది. ఈ మిషన్‌ను స్వయంగా మహాశక్తి విశ్వమాత అయిన మీరే సంచాలనము చేస్తున్నారు. అందులో ఎప్పుడు? ఎక్కడ? ఎందుకు? ఎలా లోటు జరుగుతుంది!!! ఏ వృక్షము యొక్క మూలములో అయితే యుగావతార గురుదేవులు తమ అనంత తపస్సు యొక్క ఊర్జని మొత్తాన్ని నింపేశారో, దాని వికాసములో ఎప్పుడైనా, ఎక్కడైనా ఎటువంటి ఆలస్యము జరుగుతుంది? మాతా భగవతి, మహాకాళి మరియు పిత మహాకాలుని సంరక్షణలో సురక్షితముగా, సంరక్షితమవుతున్న ఈ మిషన్‌ను వక్ర దృష్టితో చూసే ధైర్యం శని, రాహు, కేతువు వంటి క్రూర, వక్ర అని చెప్పబడే శక్తులకే లేదు. ఇక సామాన్య మానవుని కెక్కడిది? ఈ సమస్త సత్యమును తెలుసుకుని కూడా మేము ఈ ఆకుల వ్యాకుల భావములను మీకు అర్పించాలనుకుంటున్నాము.

మాకు ఇంకా గుర్తున్నది. మీరు జీవన కాలమంతా చెప్పారు- ఈ మొత్తం మిషన్ మీది మరియు పరమ పూజ్య గురుదేవుల శరీరమని. మీరు ఎప్పుడైతే ఉండరో (గురుదేవులు, మీరు) అపుడు ఈ మిషనును వ్యాపకత మరియు విస్తారములో పూజ్య గురుదేవులు మరియు మీ యొక్క ఉనికిని అనుభూతి

చెందుతామని. మా అందరికి సామూహిక సంకల్పములలో ఇదే అనుభూతి నిండిఉంది. మీ జీవిత కాలములో మాలో చాలామందికి మీకు దగ్గరగా ఉండే అదృష్టము లభించలేదు. మాలోచాలామంది మిమ్ములను ఎంతగానో సేవించాలని ఉన్నా సేవించలేకపోయాము. ఆ లోటుని మేము ఈ మిషన్‌కు సేవచేసి తీర్చుకుంటాము. దీనికొరకు మేమంతా ధనము, శ్రమ మరియు మనస్సక్తిని వెచ్చిసాము్తు. మిమ్ములను విచలిత హృదయాలతో మేమంతా అర్థిస్తున్నాము. కరుణామయి మాత! మా యొక్క సేవలను ఈ రూపములో స్వీకరించు.

మీ యొక్క అందరు పిల్లలలో ఎంత యోగ్యత ఉందో మాకు తెలియదు. కానీ మీ వారమే. కేవలం మీ సొంతమే అని చెప్పుకునేంత యోగ్యత మాత్రం ఉంది. మా యొక్క సామూహిక సంకల్పము, ఇదే మూల భావన యొక్క భూమిలో అంకురించింది. మాలో ప్రతి ఒక్కరికీ తెలుసు మీరు సర్వాంతర్యామి అని. మా హృదయాలలోని ప్రేరక శక్తి మీరే అని. మేము ఏమీ చెప్పక పోయినా అన్ని తెలుసుకొనుటలో, అనుభవించుటలో మీరు సమర్థులు. కానీ మీ యొక్క భావనల తృప్తి కొరకు మిమ్మల్ని సాక్షీభూతంగా తీసుకుని మేమంతా ఈ కింది సత్యములను ఆచరించుటకు సంకల్పిస్తున్నాము.

1. మేము ఎల్లప్పుడూ మీ వారమే. మనస్సు, వాక్కు, కర్మ మరియు సంపూర్ణ అంతఃకరణముతో సదా మీ వారమై ఉంటాము.

2. హే దివ్య జననీ! మేమంతా మీ దివ్య బాలకులము, బాలికలముగా తయారగుటకు ప్రయత్నశీలురమవుతాము. మా మనస్సు, వాక్కు, కర్మతో మీకు శోభనివ్వని, అనుకూలముగా లేని ఏవిధమైన పనీ చేయము.

3. మీరు మా అమ్మ. మేము మీ సంతానము. మేము మా పారస్పరిక జీవనము ఇదే భావానుసారం జీవిస్తాము. ఎవరి గురించికూడా కలుషిత ఆలోచనలను లేక ఈర్ష్యా ద్వేషములకు స్థానము నివ్వము. ఎవరివల్లనైనా





పొరపాటుగా అలా జరిగి ఉంటే మీ స్మరణ చేస్తూ ప్రీతి భావముతో వారిని క్షమిస్తాము.

4. ఈ సంపూర్ణ మిషన్‌ను మీ దివ్య శరీరం యొక్క రూపమని అనుభూతి పొందుతాము. దీనిపట్ల ఎప్పుడూ పుణ్య భావముంచుకుంటూ, ధనము, శ్రమ మరియు ప్రతిభను యధాశక్తి అర్పిస్తూనే ఉంటాము.

చాలు మాత! మా యొక్క ఈ 4 సంకల్పములు మా యొక్క పురుషార్థ చతుష్టయమునకు ప్రతీకలు. ఈ చతుర్విధ పురుషార్థములకు ఒకే ఒక ఉద్దేశ్యము. మీ యొక్క కృపాపూర్ణ సాన్నిధ్యమును పొందుటయే. ఒకసారి ఒక కార్యకర్త 'మాతాజీ మీరు మా గురించి సంపూర్ణముగా తెలుసుకున్నారా!' అని ప్రశ్నించెను. ప్రత్యుత్తరముగా మీరు నవ్వుతూ చెప్పారు " నాయనా! నీ ప్రతి కణకణము నాకు పరిచితమే. నువ్వు పుట్టకముందు నీవు ఎక్కడున్నావో,నీ స్థితి ఏమిటో తెలుసు. నువ్వు చేయకూడని ఎన్ని పనులు చేస్తావో తెలుసు. మరియు ఈ శరీరం వదిలేశాక ఎక్కడికి పోతావో కూడా తెలుసు' అన్నారు. వెంటనే అతను ఖంగారుగా అడిగాడు,' మరి నేను ఎక్కడికి వెడతాను మాతాజీ?' మాతాజీ అన్నారు, 'ఎక్కడికి పోతావు. తిరిగి తిరిగి మళ్ళీ నా ఒడిలోకి వస్తావు.' దీని తరువాత కొంచం సేపు మౌనంగా ఉండి మీరు చెప్పారు 'ఈ మిషన్‌తో సంబంధమున్న మీ అందరికీ నేనే జన్మనిచ్చాను. ఈ స్థూల దేహము పరిమితం కాబట్టి మిమ్మల్నందరినీ వేరువేరు ఇళ్ళలో పుట్టించాను. కానీ మీ అందరి అసలైన తల్లిని నేనే!!'

' ఎలాఎలా మీరు పెద్దవారవుతారో అలాఅలా మిమ్ములను నా దగ్గరికి పిలిపించుకుంటాను. ఇప్పటికి మీరు వచ్చారు. ముందు ఇంకా పుత్రులు, పుత్రికలు వస్తారు. మీరందరూ ఈ రూపములో చూశారు. వచ్చేవారు నన్ను

చూడలేకపోవచ్చు. కానీ ఏమి? వారందరికి తల్లిని మాత్రం నేనే. నేనే అందరికి జన్మనిచ్చాను. అంతేకాక చివరికి అందరినీ నేనే నా ఒడిలోకే పిలుచుకుంటాను. నాదివ్యధామానికే.'

హేమాత! మీ మాట ప్రకారం, మా అందరి సంకల్పముల లక్ష్యము ఇదే. మేము ఎంత వరకు జీవించి ఉంటామో అంతవరకు ఈ మిషన్‌ను మీ దివ్య రూపముగా భావించి దీనిని సేవించుకుంటాము. ఎప్పుడు మా దేహము పంచతత్త్వాలలో విలీనమైపోతుందో అపుడు మా అంతశ్చేతన మీలో విలీన మౌతుంది. ఏవిధమైన తొట్రుపాటూ లేకుండా మీవైపు పయనిస్తాము. నడుస్తాము. నడుస్తూనే ఉంటాము. మాకు ఆ శక్తిని-భక్తిని మరియు ప్రగాఢ అనురక్తిని ఇవ్వు మాతా! చివరిగా మీ పావన స్మరణతోపాటు కోటికోటి నమస్సులు తెలియచేస్తూ మా అంతరంగాన్ని సమర్పణ చేసుకుంటున్నాము.

ఓం శ్రీ భగవతీ దేవ్యర్పణమస్తు.

**అమ్మ చెప్పింది 'పిల్లలూ! మీరు ఇప్పుడు తెలివైన వారు అయినారు. స్నానము చేశాక ప్రతిదినము తులసి వృక్షమును పూజించండి. అది మన వంశాచారం'. పిల్లవాడు తర్కించాడు. 'అమ్మా! నీవు ఎంత అమాయకురాలివి? నీకు ఇది కూడా తెలీదా! ఇదిచెట్టుకదా. చెట్లను ఎవరన్నా పూజిస్తారా? ఇందు కోసం సమయమును వ్యర్థం చేయుటలో ఏమి లాభం'?**

**లాభము ఏమంటే నాన్నా శ్రద్ధ ఎప్పుడూ నిరర్థకమవదు. మన జీవితంలో పగ్రతి సాధించుటకు ఆధారము శ్రద్ధయే. శ్రద్ధ చిన్న ఉపాసనతోనే వికశితమౌతుంది. మరియు మహారూపము దాలుస్తుంది. అందువలన ఈ భావము కూడా నిరుపయోగం కాదు.**

**అప్పటినుండి వినోభా భావే పత్రిరోజు తులసికి జలమును ఇవ్వటము మొదలెట్టారు. అమ్మ ఇచ్చే శిక్షణలో ఎంత సత్యమో దాని పమ్రాణము ఇప్పుడూ మన ముందరే ఉంది.**





